ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

#

***Ôèý°ÐéÆæÿ…, Ðèþ*Ça 3, 2001***

వాల్యూం -- **III** నంబరు -- **2**

శకసంవత్సరము - **1922,** ఫాల్గుణ -**12**

*SATURDAY, THE 3rd MARCH, 2001*

VOL-- III No. 2

12 - PHALGUN , 1922 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము ః పధ్నాలుగవ రోజు )

## శనివారము, మార్చి 3, 2001

## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానము అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. జీరో అవర్
4. అర్జీల సమర్పణ
5. ప్రభుత్వ బిల్లు

    2001, ఆంధ్రప్రదేశ్ సహకార స్పిన్నింగ్ మిల్లుల (క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు

6. 2001–2002 సం. నకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన ---రెండవ రోజు

అభ్యర్థన నెం . XXXIII -- అల్పసంఖ్యాకవర్గాల సంక్షేమం
అభ్యర్థన నెం . XXX -- సాంఘిక సంక్షేమం
అభ్యర్థన నెం . XXXV -- మహిళా, శిశు సంక్షేమం
అభ్యర్థన నెం . XXXI -- గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం . XXXIV -- వికలాంగుల సంక్షేమం
అభ్యర్థన నెం . XXXII -- వెనుకబడిన తరగతుల
(ప్రతిపాదించబడినవి)

7. సభా కార్యక్రమము
8. సంతాప ప్రతిపాదన
ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ అహ్మద్ షరీఫ్‌గారి మృతిపట్ల సంతాపం
9. 304వ నియమము క్రింద ప్రస్థావించబడిన అంశము
రాష్ట్రంలో నాఫ్తా ఆధారిత ఐ.పి.పిల నుండి ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేసినందు వల్ల ఎపిజెన్‌కో, ఎ.పి. ట్రాన్స్‌కోలకు వచ్చిన నష్టాలను గురించి (కొనసాగింపు)

----------------

## సభా కార్యాక్రమము

## వాయిదా తీర్మానము అనుమతి గురించి

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) ః అధ్యక్షా, నల్గొండ జిల్లాలోని నార్కెట్‌పల్లి మండలంలో చందుపట్ల గ్రామంలో అప్పుల బాధ భరించలేక ఒక కుటుంబంలోని వారు ఆత్మహత్య చేసుకున్నారు. ఆ కుటుంబంలో ఇద్దరు చనిపోయారు. ఒకరి పరిస్థితి సీరియస్‌గా ఉంది.

MADAM SPEAKER: The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and Sri Sunnam Rajaiah regarding suicide of Smt. Vajje Maremma aged 50 years and Kum. Vajje Renuka aged 18 years of Chendupatla Village, Nakrekal Mandal, Nalgonda District on 28.2.2001 on account of non-repayment of loans, due to which the public are very much agitated has been disallowed.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, చర్చకు అనుమతిస్తే న్యాయం జరుగుతుంది.

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు**
**శ్రీకాకుళం జిల్లాలో దామోదర సాగరం జలాశయం**

ప్రశ్న నెం .121(2040)

సర్వ శ్రీ జి.ఎస్.ఎస్.శివాజి (సోంపేట) , కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) : గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. శ్రీకాకుళం జిల్లాలో దామోదర సాగరం అనే రిజర్వాయరును నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
ఆ. అయితే ఆ వివరాలేమిటి?

**చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కె.ఇ.ప్రభాకర్)**

అ.ఆ. దామోదర సాగరం క్రింద ప్రస్తుతమున్న 81 హెక్టార్ల ఆయకట్టును 348 హెక్టార్లకు పెంచాలనే ప్రతిపాదన చిన్న తరహా సాగునీటి శాఖ చీఫ్ ఇంజనీరు నుండి అందింది. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా శ్రీకాకుళం జిల్లాలో చిన్న నీటి పారుదల శాఖ ద్వారా 50 శాతం ఇరిగేషన్ అవుతుంది. దబార్ సింగి ఎస్టిమేట్స్ 1987లో తయారై అప్పటి నుండి పెండింగులో ఉన్న మాట వాస్తవమేనా? ప్రభుత్వం ఎప్పటికి ఆమోదం తెలిపి , దీని పనులు ప్రారంభిస్తుంది? అదే విధంగా శ్రీకాకుళం జిల్లాలో చిన్న నీటి పారుదల శాఖకు సంబంధించి చాలా చెరువులున్నాయి. గత కొన్ని సంవత్సరాల నుంచి ఎటువంటి మరమ్మత్తులు లేవు. గత ఐదు సంవత్సరాలుగా వర్షాలు లేకపోవడం వల్ల ప్రజలందరు ఎక్కువగా వలసలు వెళ్లిపోతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న చిన్ననీటి పారుదల శాఖ చెరువులను బాగు చేయడానికి ప్రతిపాదన ఏమైనా ఉందా? ఎప్పటి లోగా చేయడానికి ఆలోచన చేస్తారని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ః గౌరవసభ్యులు శ్రీకాకుళం జిల్లాలో ఎన్ని చిన్న నీటి పారుదల వనరులున్నాయని అడిగారు. 1027 చిన్న నీటి పారుదల వనరులున్నాయి. వీటి మూలంగా ఒకలక్షా అరవై వేల నాలుగు వందల ఎకరాల ఆయకట్టు సాగు అవుతుంది. ప్రస్తుతం దామోదరసాగరం చెరువు క్రింద 81 హెక్టార్లతో ఆయకట్టు ఉంది. దీనిని ఎక్కువ చేయాలనే ఉద్దేశ్యంతో నాబార్డుకి ప్రపోజల్స్ పంపడం జరిగింది. ఇది ఆర్ఐడిఎఫ్ ఫేజ్–6లో చేయడానికి పరిశీలనలో ఉందని తెలియచేస్తున్నాను.

శ్రీ గద్దె బాబురావు (చీపురుపల్లి) ః అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో దామోదర సాగరం ఉంది. ఇది మొట్టమొదట ఎంత ఎస్టిమేట్‌తో తయారు చేశారు? ఇప్పుడు దీని విస్తీర్ణం పెంచిన తరువాత అది మద్యతరహా క్రిందకు వస్తుందా? చిన్న నీటి తరహా క్రిందకు వస్తుందా? నాబార్డుకి పంపించామన్నారు. అనుమతి లభించిందా? ఎప్పటి లోగా అనుమతి లభిస్తుంది? లేదంటే 81 హెక్టార్లకు పరిమితం చేసి వెంటనే పనులు ప్రారంభిస్తారా? 81 హెక్టార్ల పనులు ప్రారంభించడానికి మన దగ్గర నిధులు సమర్థవంతంగా ఉన్నాయా, లేవా?

శ్రీ కె.గణపతిరావు (వునుకూరు) : అధ్యక్షా, నాగావళి నది పైన ఓపెన్ హెడ్ ఛానల్సున్నాయి. అవి ఎన్నో ఏళ్ల నుంచి వేల ఎకరాలకు నీరు అందించిన పరిస్థితి ఉంది. ఓపెన్ హెడ్ ఛానల్సును పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నీటిని ఆదా చేసుకోవడం కోసం చిన్న నీటిపారుదల గుంటలు బాగా ఉపయోగపడుతున్నాయి. ప్రత్యేకించి తిప్పర్తి మండలంలో మామిడాల ఆనకట్ట అనేది గత 50 సంవత్సరాల నుంచి ఉంది.

మేడమ్ స్పీకర్: పర్టెయినింగ్ టు దిస్ క్వశ్చన్ ఓన్లీ.

శ్రీ నోముల నర్సింహయ్య: చిన్న నీటి వనరులకు సంబంధించి చెరువులకు మరమ్మత్తులు ఎన్ని పెండింగులో ఉన్నాయి? అవి ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీ కె.ఇ.ప్రభాకర్: అధ్యక్షా, ఈ బ్రిడ్జికి ఎంత ఖర్చు అని కూడా అడగడం జరిగింది. 1997-98 రేట్ల ప్రకారం రు.195లక్షలు. గౌరవ సభ్యులు ఎంతౌతుందని అడగడం జరిగింది. ఎస్ఎస్ఆర్ రేట్లతో సహా 214.83లక్షల వ్యయం కాగలదని అంచనా వేయడం జరిగింది. నాబార్డు ఆమోదం కొరకై పంపడం జరిగింది. ఆర్ఐడిఎఫ్‌లో ఫేజ్-6 లో చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

**కొత్త విద్యావిషయక నియమావళిని ప్రవేశపెట్టుట**

ప్రశ్న నెం .122(1559)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) : గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. రాష్ట్రంలో నూతన విద్యా కోడ్‌ను ప్రవేశపెట్టే ప్రతిపాధన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?
ఆ. అయితే, ఆ వివరాలేమిటి?

**పాఠశాల విద్యాశాఖమంత్రి (శ్రీ కడియం శ్రీహరి ):**

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఆ మధ్య ముఖ్యమంత్రిగారు స్కూల్ ఎగ్జామ్స్ విషయంలో పదవ తరగతి వరకు ఉన్న ప్రమోషన్ సిస్టమ్‌ని తీసివేసి, ప్రతి సంవత్సరం ఎగ్జామ్ పెట్టాలనే ఆలోచన ఉందని, ఆ విధంగా ప్రతి సంవత్సరం క్లాసెస్‌లో ఎగ్జామ్స్ పెట్టి స్టాండర్డ్సు ఇంప్రూవ్ చేయాలని పేపర్‌లో వచ్చింది. కంటిన్యూగా ప్రమోషన్ ఉండడం వల్ల స్టాండర్డ్సు పడిపోయాయి. అందువల్ల స్టాండర్డ్సును ఇంప్రూవ్ చేయడం కోసం ప్రతి సంవత్సరం ఎగ్జామ్స్ పెట్టాలనే ఆలోచన ఉన్నట్టు పేపర్‌లో వచ్చింది. అది

మానుకున్నారా? మానుకుంటే దానికి కారణాలున్నాయా? ఈ స్టాండర్డ్సు పడిపోయిన విషయం వాస్తవమేనా? దాని విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది?

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఈమధ్యనే స్ట్రాటజీ పేపర్ ఆన్ స్కూల్ ఎడ్యుకేషన్‌ను విడుదల చేయడం జరిగింది. ఆ స్ట్రాటజీ పేపర్‌లో స్కూల్ ఎడ్యుకేషన్ లెవెల్‌లో స్టాండర్డ్సును ఇంప్రూవ్ చేయాలని గుర్తించడం జరిగింది. దానికిగాను ప్రతి సంవత్సరం ఎగ్జామ్స్ నిర్వహించితే ఎప్పటికప్పుడు స్టాండర్డ్‌ను తెలుసుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా టీచర్సు యొక్క పర్ఫార్మెన్స్ కూడా మెజర్ చేయడానికి వీలౌతుందనే ఆలోచనతో, ప్రతి సంవత్సరం ఎగ్జామ్స్ పెట్టాలనే ఆలోచనతో ఉన్నాము. పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది కాని ఏ రకమైన డిటెన్షన్ విధానాన్ని పెట్టాలని అనుకోవడం లేదు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, ప్రతి సంవత్సరం ఎగ్జామినేషన్సు కండక్ట్ చేస్తామంటే, ఏ స్కూల్‌కు ఆ స్కూల్ పేపర్ తయారు చేసి పరీక్షలు నిర్వహిస్తారా? లేకపోతే కామన్ ఎగ్జామ్ ఏదైనా ఉందా? ఎగ్జామినేషన్‌లో వచ్చిన దానిని బట్టి మార్కులు ప్రాపర్‌గా రాకుంటే, ఆస్కూల్ యొక్క టీచర్స్ మీద ఏమి చర్య తీసుకుంటారు? పబ్లిక్ ఎగ్జామినేషన్సు ఏడవ తరగతి, పదవ తరగతులలో గవర్నమెంట్ స్కూల్స్‌లో జీరో శాతం రిజుల్ట్సు వస్తున్నాయి. ఆ స్కూల్స్‌లో ఉన్న టీచర్స్ మీద ఏమైనా చర్య తీసుకుంటున్నారా? క్వాలిఫైడ్ టీచర్స్ ఉండి, స్ట్రెంత్ తక్కువ ఉన్న స్కూల్స్‌లో కూడా జీరో శాతం రిజల్ట్సు వస్తున్న చోట్ల ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది?

ఉ.8 .40

శ్రీ జి . అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం)! ః అధ్యక్షా, మీరు చదువుకునేటప్పుడు డిటెన్షన్ పద్ధతి వుండేదా . ఆ సందర్భంలో డిఇవొ ఇన్‌స్పెక్షన్ పీరియాడికల్‌గా జరిగేది . తరువాత సీనియర్ ఇన్‌స్పెకరుతో జరిగేది . తరువాత, డిఇవొ, సీనియర్ ఇన్‌స్పెక్టరు ఇన్‌స్పెక్షన్‌కు వస్తారు . వారు వేసిన క్వశ్చన్స్‌కు చెప్పిన సమాధానాలు చూసి బాగా వుంటె, ఆ టీచరుకు రిపోర్టు వ్రాసేవారు . ఆ విధంగ ఆ పరిస్థితి వుండేది . ఈ డెటెన్షన్ అనేది స్టూడెంట్సును ప్లీజ్ చేయడానికి గతంలో తీసివేశారు . దాని వల్ల స్టాండర్డ్సు పడిపోయాయి . అందుకు మంత్రిగారు ఎలాగూ రిఫామ్స్ చేస్తున్నారు కాబట్టి ఇన్‌ది ఇంటరెస్టు ఆఫ్‌ది స్టూడెంట్స్ డిటెన్షన్ పద్ధతి గురించి స్టడి చేసి వారితో మాట్లాడి డిటెన్షన్ పద్ధతి పెట్టడం మంచిది అని ప్రయత్నం చేస్తున్నారు . డిఇవొ లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి టీచర్సు యొక్క పర్‌ఫార్‌మెన్సును జడ్జిచేయాలి . శ్రీ కడియం శ్రీ హరిగారు – అంటె నాకు చాలా ఇష్టం . రిఫారమ్స్ అన్నారు కాబట్టి ఆ పని చే యాలని కోరుతున్నాను

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి (మడకశిర) ః గౌరవనీయులైన మంత్రిగారు మొదటి ప్రశ్నకు లేదు అన్నారు . రెండవ ప్రశ్నకు తావు లేదు అన్నారు . కావి వివరణ ఇస్తూ ఆలోచన చేస్తున్నామని అన్నారు . ఈ పరీక్ష నిర్వహించడం లేదు అన్నారు . కాంట్రాడిక్టరిగా సమాధానవం ఇవ్వడం సరైంది కాదు . ఒకటి అడుగుతున్నాను . ఈరోజు ప్రైవేటు స్కూల్సులో చదువుతున్నవారు ధనవంతుల పిల్లలు వారు ముందుకు పోతున్నారు . గవర్నమెంటు స్కూల్సులో చదువుతున్న వారికి స్టాండర్డ్సు లేకుండా పోవడం వల్ల వారు కాంపిటేషన్‌లో కంపిట్ చేయలేకుండా పోతున్నారు . ఒకటవ తరగతి నిండి 10వ తరగతి వరకు మంత్లి టెస్టులు పెట్టే ఆలోచన మీరు చేస్తారా? అది ఇంప్లిమెంటు చేస్తూరా? రెండవది – ఈరోజు పాత సిలబస్ కంటిన్యూ చేయడం కాకుండా, కొత్త పద్ధతి వస్తుంది . 20 – 30 మందిని నియమించినా, వారికిచ్చిన బోధన – బోధన చేసే కెపాసిటి తగ్గిపోయింది . కాబట్టి, వారికి ఓరియెంటేషన్ ప్రతి 6 నెలలకు, 3 నెలలకు చేసే ఆలోచన వుందా? మూడవది – ప్రశ్నాపత్నం ఒకదానిని చూడండి – పంపిస్తున్నాని . జిల్లాపరిషత్తు హైస్కూలు నర్సిపూడి అనేది ఈస్టుగోదావరి జిల్లాలో వుంది . అక్కడ ఇచ్చిన ప్రశ్నాపత్రం లో సైకిల్ సింబంల్ వుంది .

ఇలా గవర్నమెంటు స్కూల్సులో వస్తున్నాయి . ఇది ఏవిధంగా జరిగింది . దీని మేద ఎంక్వయిరి చేయిస్తారా? ఇక్కడ నుంచి విద్యార్థులను పార్టీ ప్రాచరం కోసం మీరు వాడుకుంటున్నారా? దీనిని ఎంక్వయిరి చేస్తారా? ఎంతలోపల రిపోర్టు తెప్పించి సభకు తెలుపుతారని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ) : హైస్కూలు స్థాయిలో కంప్యూటర్ కోర్సులు ప్రవేశపెట్టే ఆలోచన వుందా? అయితే ఏ తరగతి నిండి ప్రవేశపెడుతున్నారు . ఎందుకంటె, పిల్లలు బవి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి అనేక విషయాలలో పెంపొంధించడానికి ఏదైనా, క్లాసెస్ అదనంగా పెట్టే ఆలోచన వుందా? దాదాపు 10 సంవత్సరాల క్రితం ఇంటర్నల్ ఎసెస్‌మెంటు అని ఎసెస్‌మెంటు టెస్టులు, క్వార్టరుకు, హాఫ్ ఇయర్‌లికి ఎగ్జామ్స్ వుండేవి . వాటి నించి 50 పర్సెంటు మార్కులు వేసేవారు . దానిని పునరుద్దరించడానికి ఏదైనా ప్రయత్నం చేస్తున్నదా?

శ్రీ ఆనం వివెకానంద రెడ్డి (నెల్లూరు) : విద్య ఈ రోజు విధిగా మారిపోయింది మేడమ్ . ఎలిమెంటరి స్కూలు, అప్పర్ ప్రైమరి స్కూలు, హైస్కూలు వీటిలో విద్యా బోధనా సిబ్బంధికి సంబంధించిన ఖాళీలు ఎక్కువగా వున్నాయి . సైన్సు, మ్యాథమెటిక్స్, లాంగ్వెజెస్‌లలో బోధనా సిబ్బంధి సరిగా లేనందువల్ల వారు హైస్కూలులో కొంత ఇబ్బంది పడుతున్నారు . సిలబస్ కంప్లిట్ కావడం లేదు . ముఖ్యంగా, ప్రభుత్వ పాఠశాలల్లో , మునిపిపాలిటిల్లోగాని, జిల్లాపరిషత్తు పాఠశాలల్లోగాని కనీసం ఫర్నిచరు కూడా సరిగా లేదు . ముఖ్యంగా, గరల్స్ వుండే స్కూల్సులో టాయిలెట్స్ కూడా సరిగా లేవు . ఐఎలెసిఎస్ కింద జరుగుతున్న కార్యక్రమంలో కొన్ని కోట్ల రూపాయలు ఇంటిగ్రెటెడ్ సానిటేషన్ చేస్తున్నారు . అటువంటి వాటిలో ఆ స్కూల్సులో టాయిలెట్స్ కు ఖర్చు పెడితే కొంతవరకు బాగుంటుంది . ఆ కార్యక్రమంలో కొన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి . అటువంటిది కాకుండా ఆ డబ్బును పిల్లలకోసం స్కూల్సులో ఖర్చు చేస్తే కనీసం టాయిలెట్స్ వసతి ఏర్పడుతుంది అని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . వారికి ఫర్నిచరు, మరియు టాయిలెట్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదన మీ దగ్గర వుందా? తెలియచేయాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్ . స్వామిదాస్ (తిరువూరు) : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు గత 10 సంవత్సరాల నుంచి హైస్కూలు నుంచి గ్రాంటు ఇన్ ఏడ్ లోకి అడ్మిట్ కాకుండా వుండడం వల్ల స్టాండర్డ్సు పడిపోయాయి . ముఖ్యంగా అప్పర్ ప్రైమరి స్కూల్సు, హైస్కూల్సు చేశారు . ఒక్క బిఇడి కలిగినవారికి, సెకండరి స్కూల్సు వారికి మెయిన్‌టెయిన్ అవుతున్నది . త్వరలో ఈ హైస్కూల్సుకు గ్రాంటు ఇన్ ఏడ్‌లోకి అడ్మిట్ చేయాలి . చాలా స్కూల్సులో ఎవరు అయితే టౌనుకు దగ్గరగా వున్న స్కూల్సులో టీచర్సు ఎక్కువగా వున్నారు . విద్యార్థులకు తక్కువగా వున్నారు . అక్కడి పోస్టులు పోనీయకుండా వుండడానికి హాజరు పట్టీలో అటెండెన్సు మెయిన్‌టెనెన్సు చేస్తున్నారు . మెయిన్‌టెనెన్సుకు సరిపడిన విద్యార్థులు క్లాసులో వుండడం లేదు . ప్రతి మండలంలో కూడా 15 – 20 మంది టీచర్సు ఎక్సెస్‌గా వుండే పరిస్థితి ఇ వుంది . దానిని సర్వే చేసి, అక్కడ వున్న టీచర్సును తగ్గించి హైస్కూల్సుకు పంపించే కార్యక్రమం చేయాల్సిందిగా మిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ) : మినిష్టరుగారు స్టేట్‌మెంటు కు వారు చెప్పిన సమాధానంలో చాలా కాంట్రడిక్టరిగా వుంది . స్ట్రటజీ పత్రంలో విద్యాభ్యాసంలో మార్పులు వున్నాయని చెప్పారు . జవాబులో మాత్రం ఏమీ లేదని చెప్పారు . యూనివర్సల్ ఎడ్యుకేషన్ కొరకు ఈ అక్షరాస్యతను పెంచడానికి అన్నిరకాలుగా ప్రోత్సహిస్తామని చెప్పితున్నారు . ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో వున్న ప్రైమరి స్కూల్సు, అప్పర్ ప్రైమరి స్కూల్సును అప్‌గ్రెడెషన్ కొరకు కార్పస్ ఫండు అడుగుతున్నారు . కార్పస్ ఫండు ఇవ్వలేని పరిస్థితుల్లో చాలా గ్రామాలలో ప్రైమరి స్కూల్సులగానే మిగిలిపోతున్నాయి .

అటువంటి గ్రామీణ ప్రాంతాల్లోని స్కూల్సు నుంచి కార్పస్ ఫండు వేవ్ చేసి విద్యను ప్రోత్సహించి సౌకర్యాలను కల్పించే ఆలోచన వుందా? రెండవది – ఈ స్టూడెంట్సు టీచర్సు రేషియో ఏది అయితే మీరు ఫిక్సు చేశారో ఆ రేషియో ఇంతవరకు పూర్తిస్థాయిలొ అమలులోకి రాలేదు . కాబట్టి, దానిని ఎప్పటివరకు అమలులోకి తెసా? ఈరోజు జన్మభూమి కార్యక్రమాలలో ఏన్నో ఇబ్బంధులు విద్యార్థులకు ఏర్పడుతున్నాయనే మాట చెప్పడం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే వారిని ఎగ్జంప్టు చేసే ఆలోచన వుందా? స్పోర్ట్సును కూడా ఎక్స్ట్రా కర్రికులర్ ఎక్టివిటిగా తీసుకుంటారా? ...

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) ః రాష్ట్ర వ్యాప్తంగా వున్న అప్పర్ ప్రైమరి స్కూల్సులో, హై స్కూల్సులలో స్వీపర్ పోస్టులలో వున్న వారు చనిపోతున్నారు . కాబట్టి పారిశుభ్రత నిర్వహించే వారి ఖాళీలు ఎన్నో ఉన్నాయి . వాటిని భర్తిచేస్తారా?

శ్రీ ఎన్ . స్వామిదాస్ ః ఐఎల్ సిఎస్ – మరియు ఐసిఎస్ లో ప్రైవేటు స్కూల్సులో ఎస్సి, ఎస్టి, బిసి . పిల్లలను చేర్చుకోవంలేదు . రిజర్వేషన్సు పాటించడం లేదు . దీనికి గౌరవమంత్రిగారు చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను .

ఉ. 8.50

శ్రీ కడియం శ్రీహరి ః గౌరవ సభ్యులు చాలా విషయాలు అడిగారు. తమరు పర్మిషన్ ఇస్తే అన్నిటికీ చెబుతాను.

మేడమ్ స్పీకర్ః మీ వద్ద సమాచారం ఉంటే చెప్పండి.

శ్రీ కడియం శ్రీహరిః ఇంద్రసేనా రెడ్డిగారు అడిగారు. స్ట్రేటజీ పేపర్ గురించి అడిగారు. అన్ని సెక్షన్స్ నుంచి ఓపీనియన్స్, సజెషన్స్ వచ్చిన తరువాత గవర్నమెంట్ పాలసీని ప్రకటించింది. దాని మీద ఏం చేస్తున్నామో ఇప్పుడు ఇక్కడ చెప్పడానికి వీలు కాదు. వర్క్ షాప్స్, సెమినార్స్ కండక్ట్ చెయ్యాలని అనుకుంటూన్నాము. డిస్ట్రిక్ట్, స్టేట్ లెవెల్ లో కండక్ట్ చేశాము. ఫర్దర్ గా ఇంటలెక్చ్యువల్స్ తోను, ఎడ్యుకేషనలిస్ట్స్ తోను కాంటాక్ట్ చేసి, వారి అభిప్రాయాలను తెలుసుకుని, విద్యా పాలసీని తయారు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అప్పల సూర్యనారాయణ గారు మాట్లాడుతూ గతంలో డిటెన్షన్ పద్ధతి ఉండేది, దాని గురించి ఆలోచిస్తారా అన్నారు. అది సరైనది కాదు. దేశ వ్యాప్తంగా ఎడ్యుకేషన్ విధానం మీద చర్చ జరిగింది. దేశంలో గల నిపుణులు డిటెన్షన్ విధానం సరైనది కాదు, ఎన్ రోల్ మెంట్ తక్కువగా ఉండి, డ్రాపవుట్స్ ఎక్కువగా ఉంటాయి కనుక ప్రవేశపెట్టరాదనే అభిప్రాయం సర్వేలో వచ్చింది. నిపుణుల అభిప్రాయం కూడా అదే. అదీ కాక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 10వ తరగతి వరకు ఎటువంటి పరీక్షలు లేకుండా చెయ్యాలని ఆలోచిస్తున్నది. దానిని, నిపుణుల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని ఆ రకమైన చర్యలు తీసుకోవడం లేదు. రఘువీరా రెడ్డిగారు అడిగారు. మొదటి ప్రశ్నకు లేదు అని చెప్పారని, తరువాత కోడ్ ఉందని అన్నారని, కాంట్రడిక్టరీగా ఉందని అన్నారు. న్యూ ఎడ్యుకేషన్ కోడ్ ఉందా అంటే లేదు అన్నాను. గౌరవ సభ్యులు తప్పుగా అర్థం చేసుకున్నారు. న్యూ ఎడ్యుకేషన్ కోడ్ లేదు. స్ట్రాటజీ పేపర్ కు సంబంధించి సజెషన్స్ ఇవ్వాలని అడిగాము. గవర్నమెంట్ స్కూల్స్ లో స్టాండర్డ్స్ పెంచడానికి వీక్లీ, మంత్లీ టెస్ట్స్ కండక్ట్ చెయ్యాలని చెప్పారు. తప్పకుండా చేస్తాము. విద్యా ప్రమాణాలను, సిలబస్ ను దృష్టిలో పెట్టుకుని టీచర్స్ కు ట్రెయినింగ్ ఇవ్వాలని అన్నారు. ప్రైమరీ, హైస్కూల్స్ లో టీచర్స్ కు ఈ వేసవిలో ట్రెయినింగ్ ఇవ్వాలని ప్రోగ్రాం చేశాము. ట్రైనింగ్ ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. క్వశ్చన్ పేపర్ లో సైకిల్ సింబల్ ఉందన్నారు. నేను కూడా ఇప్పుడే చూశాను. దాని మీద విచారణ చేయిస్తాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః ఇది చాలా సీరియెస్ ఇష్యూ.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, మా నోటీసుకు ఇప్పుడే వచ్చింది. గవర్నమెంట్ ప్రింట్ చేసిన పేపర్ కాదు. జిల్లా పరిషత్ స్కూల్ ముద్ర ఉంది. తప్పకుండా విచారణ చేసి, చర్య తీసుకుంటాము. కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఇంట్రడ్యూస్ చేస్తారా అని అడిగారు. చేస్తాము. వచ్చే ఎకడమిక్ ఇయర్ నుంచీ వొకేషనల్ ఎడ్యుకేషన్‌ను 8వ తరగతి నుంచీ పెట్టాలని అనుకుంటున్నాము. మోరల్ క్లాసెస్ గురించి అడిగారు. బ్రహ్మకుమారీలతో అగ్రిమెంట్ చేశాము. వారితో స్కూల్ ఎడ్యుకేషన్ లెవెల్‌లో మోరల్ వాల్యుస్ గురించి సెపరేట్‌గా క్లాసెస్ కండక్ట్ చెయ్యాలని అనుకున్నాము. మరొకటి కూడా ఆలోచిస్తున్నాము. వచ్చే సమ్మర్‌లో కొందరు టీచర్స్‌ను సెలెక్ట్ చేసి, మౌంట్ అబూకు పంపి, వారికి ట్రెయినింగ్ ఇప్పించి, వారు ఇక్కడకు వచ్చిన తరువాత వారి ద్వారా పిల్లలకు ట్రెయినింగ్ ఇప్పించాలని ఆలోచిస్తున్నాము. వివేకానంద రెడ్డిగారు అడిగారు. వేకెన్సీలు చాలా ఉన్నాయని, ఇబ్బందిగా ఉందని అన్నారు. గడచిన 4, 5 సంవత్సరాలలో 1,05 వేల ఉపాధ్యాయుల పోస్టులు ఫిలప్ చేశాము. 50 వేల విద్యా వాలంటీర్లను అదనంగా ఇచ్చాము. సబ్జెక్ట్‌వైజ్ టీచర్స్ అవసరం అన్నారు. వాస్తవమే. హైస్కూల్స్‌లో గల 2 ఎస్.జి.టి పోస్టులను అప్‌గ్రేడ్ చేసి, ఒక పోస్టు ఇంగ్లీష్‌కు, మరొకటి ఫిజికల్ సైన్స్‌కు ఏర్పాటు చేస్తున్నాము. ఫండ్స్ కూడా ఈ బడ్జెట్‌లో ఇయర్‌మార్క్ చేశాము. సబ్జెక్ట్‌వైజ్‌గా ప్రొవిజన్‌కు ఏర్పాటు చేస్తున్నాము. మంచి సజెషన్ చేశారు. అన్ని గర్ల్స్ హైస్కూల్స్‌లో టాయిలెట్స్ ఏర్పాటు గురించి అడిగారు. దానికి ప్రయారిటీ ఇచ్చి, లేని చోట మూడు, నాలుగు నెలలలో ఫండ్స్ తెప్పించుకుని, టాయిలెట్స్‌ను ఏర్పాటు చేస్తాము. గణపతిరావుగారు అడిగారు. అప్‌గ్రేడ్ అయిన హైస్కూల్స్‌లో గ్రాంట్ ఇన్ ఎయిడ్ రాలేదని అన్నారు. ఈ బడ్జెట్‌లో పెట్టాము. ఇది గవర్నమెంట్ పాలసీ. ఫేస్డ్ మ్యానర్‌ల అన్ని అప్‌గ్రేడ్ అయిన స్కూల్స్‌కు ఇస్తున్నాము. ఆ స్కూల్స్‌లో టీచర్స్‌ను కూడా ఇస్తాము. యూనివర్సలైజేషన్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, అడల్ట్ ఎడ్యుకేషన్ గురించి అడిగారు. ఇది స్టేట్ గవర్నమెంట్ పాలసీ. " ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ " అనే మిషన్‌ను పెట్టాము. ఎలిమెంట రీ అండ్ అడల్ట్ ఎడ్యుకేషన్ 2005 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే దానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. జన్మభూమిలో విద్యార్థులను ఇన్‌వాల్వ్ చేస్తున్నారని చెప్పారు. దీని మీద ఒక డెసిషన్ తీసుకున్నాము. విద్యార్థులను ఇన్‌వాల్వ్ చెయ్యరాదని చెప్పాము. రాబోయే జన్మభూమి కార్యక్రమంలో చెయ్యము. స్కూల్స్ యొక్క అవసరాలను బట్టి ప్రైమరీ స్కూల్స్ నుంచి అప్పర్ ప్రైమరీకి, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ నుంచి హైస్కూల్స్‌కు అప్‌గ్రేడ్ చేస్తున్నారని, మారుమూల ప్రాంతాలలో కార్పస్ ఫండ్ కట్టే పరిస్థితిలో లేరు కనుక దాని గురించి ఎగ్జామిన్ చేస్తారా అని అడిగారు. ఇది గవర్నమెంట్ కన్సిడరేషన్‌లో ఉంది. మేము ఒక పాలసీతో వస్తాము. స్వామి దాసు గారు మాట్లాడుతూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి అడిగారు. అన్ని ప్రయివేట్ స్కూల్స్‌లో కూడా పాటించాలని చెబుతున్నాము. అడుగుతున్నాము.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః సైకిల్ గుర్తు, ...

మేడమ్ స్పీకర్ః నిజమే, ఎంక్వయిరీ చేయిస్తామని చెప్పారు కదా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః ఇంత పవిత్రమైన విద్యాలయాలలో విద్యార్థుల చిన్న మనసులలో రాజకీయాలు ప్రవేశపెట్టడం ఎంత నీచమైన విషయం? సైకిల్ సింబల్ ద్వారా వారి మనసులలో ఒక ముద్ర వెయ్యడానికి, రాజకీయ లబ్ది పొందడానికి ఇంత నికృష్టమైన, దిగజారిన విధానం ఏమిటి? మంత్రిగారు అంటున్నారు. అది గవర్నమెంట్ స్కూల్ కాదని. అది జిల్లాపరిషత్ స్కూల్. చాలా క్యాజువల్‌గా ఎంక్వయిరీ చేయిస్తామని అనడం సరైనది కాదు. నేను అనేది మన విద్యా ప్రమాణాలను కాపాడాలి. ఇటువంటి వాటికి అవకాశం ఇవ్వరాదు. వచ్చే సమావేశం నాటికి దీని మీద ఎంక్వయరీ చేసి, ఎవరు బాధ్యులో గుర్తించి, వారి మీద ఏం చర్యలు తీసుకున్నారో హవుస్‌కు చెబుతారా?

శ్రీ కడియం శ్రీహరిః ఈ ప్రశ్నాపత్రాలు ప్రభుత్వం ముద్రించినవి కాదు. పాఠశాల స్థాయిలో వారు తయారుచేసుకున్నవి. జిల్లా పరిషత్ హైస్కూల్ అనే దాంతో నేను ఏకీభవిస్తున్నాను. నేను వెంటనే ఈ రోజే, విచారణ చేయించి, 12 వ తేదీ సమావేశం నాటికి సమాచారం ఇస్తాను.

**నెల్లూరు జిల్లాలో సర్వేయపల్లి నుండి గొల్లమూడికి లింకు రోడ్డు వేయుట**

ప్రశ్న నెం.123(1642–జె)

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి (సర్వేపల్లి) : గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) నెల్లూరు జిల్లాలో సర్వేపల్లి నుండి గొల్లమూడి వరకు లింక్ రోడ్డును వేసినట్లయితే, సర్వేపల్లి–నెల్లూరు మధ్య దూరం సుమారు 6 కి.మి వరకూ తగ్గగలదన్న మాట వాస్తవమేనా?

ఆ) సదరు రోడ్డు కోసం రు. 1.2 కోట్లు ఖర్చు కాగల అంచనాలను తయారు చేసినదనే విషయం, నాబార్డు నిధులను మంజూరు చేసిందన్న మాట కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఆ పనులను ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ పి. శ్రీనివాస రెడ్డి)**

అ) అవునండీ

ఆ) ఆర్.ఐ.డి.ఎఫ్ క్రింద ఈ ప్రతిపాదనలను చేర్చే విషయం పరిశీలనలో ఉంది

ఇ) ఆర్.ఐ.డి.ఎఫ్ క్రింద చేపట్టే పనులను ఖరారు చేసిన పిదప, ఈ పనిని చేపట్టడమవుతుంది.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డిః మేడమ్ స్పీకర్, ఇది అవసరమైన రోడ్డు. సర్వేపల్లి నుంచి నెల్లూరుకు 22 కి.మి ఉంటుంది. అందులో 16 కి.మి నేషనల్ హైవే క్రింద ఉంది. కలకత్తా నుండి మెడ్రాస్ రోడ్డు. హెవీ ట్రాఫిక్ ఉంటుంది. అంతే కాక రైల్వే ట్రాక్ క్రాస్ చెయ్యాలి. రైతాంగం ఎడ్ల బండ్లను, హెవీ వెహికిల్స్ తీసుకుపోవడానికి కష్టం. గొలగమూడి నుండి సర్వేపల్లి లింక్ రోడ్డు వేస్తే 6 కి.మి షార్ట్ డిస్టెన్స్ అవుతుంది. హైవే వల్ల ఇబ్బంది పోతుంది. 30 వేల జనాభాకు ఉపయోగంగా ఉంటుంది. ఆర్.ఐ.డి.ఎఫ్ ప్రతిపాదనలు చేసే విషయం పరిశీలనలో ఉందన్నారు. మూడ వ ప్రశ్నకు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఇది చేపడితే ప్రభుత్వానికి, మంత్రిగారికి మంచి పేరు వస్తుంది. ఆర్.ఐ.డి.ఎఫ్ 6 వరకూ శాంక్షన్ చేశారు. తరువాత కూడా ఈ దశలు కొనసాగుతాయా? 7,8,9 దశల వరకూ రూరల్‌లో మారుమూల ప్రాంతాలకు రోడ్లు వేసే కార్యక్రమం కొనసాగుతుందా?

శ్రీ పి. శ్రీనివాస రెడ్డిః మేడమ్, చంద్రమోహన్ రెడ్డిగారు రోడ్డు ప్రాముఖ్యత గురించి చెప్పారు. తప్పకుండా ఆర్.ఐ.డి.ఎఫ్ క్రింద చేపట్టే ప్రతిపాదనలు ఉన్నాయి. కనుక ఆ రోడ్డును వెంటనే ప్రారంభిస్తాము. కంటిన్యుయెస్ ప్రోగ్రాం ఉంటుందా అన్నారు. తప్పకుండా ఉంటుంది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః మేడమ్, మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అక్కడి దేవస్థానానికి వారానికి 1 లక్ష మంది వరకూ యాత్రికులు వస్తూంటారు. 10 కి.మి నెల్లూరు నుంచి కొండాయపాలెం ఉంది. అది కూడా నడిచిపోతే 15

నిమిషాలలో పోతాము. అదే స్కూటర్ మీద పోవాలంటే 45 నిమిషాలు పడుతుంది. అక్కడ రోడ్డు వేయించాలి. దేవస్థానం హుండీ ద్వారా నెలకు రు. 3.5 లక్షల నుండి రు. 4 లక్షల వరకూ వస్తుంది. అంత కంటే ఎక్కువ లేదు. దేవస్థానానికి భక్తులు వస్తూ ఉంటారు. గొలగమూడి వెళ్లే రోడ్డు పంచాయతీరాజ్‌ది చెడిపోయింది. ఎర్రమట్టి వేస్తున్నారు. మంచి రోడ్డు వేసే ప్రతిపాదనలు ఉన్నాయా? స్వామిగారు సమాధిలోకి పోకముందు నేను డైరెక్‌గా వారితో ఇంటరాక్ట్ అయినాను. బహుశా ఇక్కడ గల వారెవరూ వారిని కలసి ఉండరు.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డిః సర్వేపల్లి నియోజక వర్గం స్పెసిఫిక్ ఇష్యూ. వారు అడిగిన రోడ్డును ఆర్ అండ్ బికి ఇచ్చాము. రెండవ రోడ్డు విషయంలో అవసరాన్ని బట్టి తప్పకుండా ఆ రోడ్డును ప్రాధాన్యత కలది కాబట్టి ఈ స్కీములో చేర్చడానికి తప్పకుండా ప్రయత్నిస్తాము.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః రెండూ సర్వేపల్లివే. ఒకటి పంచాయతీరాజ్‌ది.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి ః ఓ.కే. ఒకటి ఆర్ అండ్ బిది, మరొకటి పంచాయతీరాజ్‌ది. అవసరాన్ని బట్టి తప్పకుండా చేస్తాము.

( డా. ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఉ. 9.00

**జాతీయ కుటుంబ ప్రయోజన పథకం**

ప్రశ్న నెం.124(905)

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి (వెంకటగిరి) , శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి) , డా. ఎం.వి. మైసూరా రెడ్డి (కమలాపురం) ః గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. కేంద్రప్రభుత్వం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం అందిస్తున్నదా?
ఆ. అయితే, ఈ క్రింద 1998-99లో ఎంత మంది ప్రయోజనం పొందారు?
ఇ. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ప్రారంభమయినప్పటి నుండి ఎంత మొత్తాన్ని మంజూరు చేసింది?

**శ్రీ పి. శ్రీనివాస రెడ్డి**

అ. అవునండీ
ఆ. 1998-99లో 38,617 కుటుంబాలు ప్రయోజనం పొందాయి.
ఇ. కేంద్ర ప్రభుత్వం ఆ పథకం ప్రారంభించినప్పటి నుండీ మంజూరు చేసిన మొత్తాలు సంవత్సరంవారీగా ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| సంవత్సరం | మంజూరైన మొత్తం |
| --- | --- |
| | రు. కోట్లలో |
| 1995-96 | 13.35 |
| 1996-97 | 22.17 |
| 1997-98 | 21.80 |
| 1998-99 | 40.74 |
| 1999-2000 | 30.36 |
| 2000-2001 | 30.11 |
| మొత్తం | 158.53 |

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మిః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం ఇస్తూ, మొదటి ప్రశ్నకు అవును అని చెప్పారు. లెక్కలు చెప్పారు. ఇది పేద ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం. కుటుంబ యజమాని చనిపోతే, ఆ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుంది అని తెలియచేయడం దీని ఉద్దేశం. ఈ స్కీముకు నిర్దేశించిన సూత్రాలేమిటి? మంజూరయిన మొత్తాన్ని పూర్తిగా పంచారా, లేదా? ఏప్రెల్, 1వ తేదీ, 2000 నుంచి చనిపోయిన వారికి ఈ స్కీము వర్తింపచెయ్యరి, అంతకు ముందు క్లోజ్ చెయ్యండి అని జి.వొ పాస్ చేసినట్లు విన్న విషయం ఎంత వరకు వాస్తవం? ఈ ఆదేశాలు రావడం వాస్తవమేనా? అర్హులైన వారికి అందడం లేదనే విషయం చాలా మండలాలలో, నియోజక వర్గాలలో వింటున్నాము. అది ఎంత వరకూ వాస్తవం? కేంద్ర ప్రభుత్వ స్కీముగా గల ఆ నిధులతో అమలు చెయ్యడానికి అడ్డంకులు ఏమిటి? క్రొత్తగా వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఈ పథకంలో ఏవయినా మార్పులు తెచ్చిందా?

శ్రీ పి. శ్రీనివాస రెడ్డిః గౌరవ సభ్యురాలు ఈ పథకం వివరాలు అడిగారు. ఈ పథకం 15.8.95 నుంచి ప్రారంభించారు. దీని క్రింద బిలో పావర్టీ లైన్ కుటుంబాలలో ఎర్నింగ్ మెంబర్ చనిపోతే, ఆ కుటుంబ సభ్యులకు ఈ పథకం క్రింద రు. 10 వేలు ఇవ్వడం జరుగుతుంది. అది కూడా కండిషన్ ఏమంటే, 18 నుంచి 64 సంవత్సరాల లోపు గల వ్యక్తులు, బిలో పావర్టీ లైన్ లో ఉండాలి. సూత్రం అడిగారు. దానిక కేంద్ర ప్రభుత్వం ఒక ఫార్ములాను ఇవాల్వ్ చేసింది. రాష్ట్ర జనాభా గీ ఆ రాష్ట్రంలో పేదరికం పర్సంటేజి, అదే విధంగా ఆ రాష్ట్రంలో గల పేదరికంలో 18 నుండి 64 సంవత్సరాల వయసు గల వ్యక్తులుగీ ఆ సంవత్సరాల లోపల గల చనిపోయిన వ్యక్తులు. దీని ప్రకారం ఎంత మొత్తం వస్తుందో అది. దానిలో 50 శాతం ఇవ్వాలి. ఆ రాష్ట్రానికి అంత మందికి దాని క్రింద నిధులు మంజూరు చేస్తారు. ఇది ఫార్ములా.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. రు. 10 వేలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వాస్తవానికి రు. 10 వేలు ఇవ్వడం లేదు. కేవలం రు. 5 వేలే ఇస్తున్నారు. ఈ విషయం మంత్రిగారి దృషికి వచ్చిందా? ఇప్పటికి ఎంత మంది ఈ పథకం క్రింద సహాయం కోరిన వారున్నారు? ఎంత మందికి ఇచ్చారు? స్పష్టంగా చెప్పాలి. మరొకటి. వాస్తవంగా రు. 10 వేలు ఇవ్వడం లేదు. ఖచ్చితంగా అమలుకావడానికి ఏం చర్యలు తీసుకుంటారు? వాస్తవంగా సరిగ్గా అమలు కావడం లేదని వారి దృష్టికి తెస్తాము. దాని మీద చర్యలు తీసుకుంటారా?

ఉ. 9-10

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు దివాకరరెడ్డిగారు ఈ స్కీము క్రింద రూ. 5,000 ఇస్తున్నారని అన్నారు. ఇప్పుడు రూ. 5,000 ఇవ్వడం లేదు. స్కీము ప్రారంభించినప్పటి నుంచీ కొన్ని సంవత్సరాలు రూ. 5,000లు ఇచ్చారు. తిరిగి 1-8-1998 నుంచి రూ. 5,000 వున్న సొమ్మును రూ. 10,000లకు పెంచడం జరిగింది. ఇప్పుడు మాత్రం రూ. 10,000 ఇస్తున్నారు. ఆ రూ. 10,000 కంటే తక్కువ ఎక్కడా ఇవ్వడం లేదు. ఎక్కడైనా ఆ విధంగా జరిగినట్లు గౌరవ సభ్యులు తెలియజేసినట్లయితే దాని ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది. ఎంత మందికి ఇచ్చారని అడిగారు. 1,78,463 మందికి ఈ స్కీము క్రింద ఇంతవరకు ఇవ్వడం జరిగింది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- ఎన్ని ధరఖాస్తులు వచ్చాయి? ఎన్ని సెటిల్ చేశారు? ఎన్ని పెండింగ్‌లో వున్నాయి? ఇప్పటికీ రూ. 5,000 లే ఇస్తున్నారు.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- పెండింగ్ ధరఖాస్తులు వివిధ మండలాల్లో వున్న మాట వాస్తవమే. కానీ రూ. 10,000లు గాకుండా రూ. 5,000 లు ఇవ్వడమనేది వాస్తవం కాదు. ఎక్కడైనా స్పెసిఫిక్‌గా ఎంఆర్ఓ ఆవిధంగా ఇచ్చినట్లయితే అది ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తే ఆ పేద వారికి అన్యాయం చేసిన అధికారి ఎంతవార్పైనా సరే ఉపేక్షించేది లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఫార్ములాను గౌరవ సభ్యురాలు రాజ్యలక్ష్మిగారు అడిగారు. ఇంతకుముందు ఏ ఫార్ములా ప్రకారం ఇస్తున్నారో వంద శాతం నిధులు కేంద్రానివి అయినప్పటికీ గూడా ఆ ఫార్ములాకు అనుగుణంగానే ఆయా జిల్లాల వారీగా కేటాయింపులు చేయడం జరుగుతుంది.

శ్రీ కె .అచ్చన్నాయుడుః అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వానికి ఏ ఫార్ములా క్రింద గ్రాంటు మంజూరు చేస్తుంది? అదేవిధంగా దివాకర్‌రెడ్డిగారు చెప్పినట్లుగా రూ.5వేలు ఇవ్వడం కాదు, సగం డబ్బు రూపకంగా, సగం బాండ్స్ రూపకంగా ఇస్తున్నారు. ఆ రకంగా ఇవ్వడానికి ప్రభుత్వం ఏదైనా నిబంధన పెట్టిందా? రాష్ట్రంలో ఇంతవరకు అర్హులైన లబ్ధిదారులు ఎంతమంది వున్నారు? వారికి ఎప్పటిలోగా ఈ పథకాన్ని వర్తింపజేస్తారు? సగం బాండ్స్ రూపంలో ఇవ్వాలనే నిబంధన వున్నదా? లేకపోతే కేంద్ర ప్రభుత్వం ఆ రకంగా చేస్తున్నదా? ఆ విషయాన్ని మంత్రిగారు స్పష్టం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు అచ్చన్నాయుడుగారు అడిగిన ప్రశ్నకు నేను సమాధానం ఇంతకుముందే చెప్పాను. మనకు ఇచ్చిన ప్రస్తుత ఫార్ములా ప్రకారంగా మన రాష్ట్రంలో ఏడు కోట్ల పదిహేడు లక్షల జనాభా వున్నట్లుగా నిర్ధారించి ఆ ఫార్ములా ప్రకారంగా పావర్టీ రేషియో 0.317గి0.557 శాతం (18 నుంచి 64 ఏజ్ గ్రూప్ వున్న వాళ్ళు) . ఈవిధంగా వచ్చిన సంఖ్యను 2తో భాగించిన తరూ ఎన్ని యూనిట్లు వస్తాయో అంత మందికి ఇవ్వడం జరుగుతుంది. అన్ని రాష్ట్రాలకు ఇదే ఫార్ములా వున్నది. ఇప్పటికే 1.78 లక్షల మంది దీని క్రింద లబ్ధి పొందడం జరిగింది. అదేవిధంగా వివిధ మండలాల్లో ధరఖాస్తులు పెండింగులో వున్న మాట వాస్తవమే . అవి కూడా అర్హతను బట్టి గుర్తించి రాబోయే రోజుల్లో వారందరికీ ఇవ్వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా .ఎం .వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం క్రింద ఎకనామిక్ సర్వే 1999-2000 సంవత్సరంలో ' Since its incepection 1.22 lakh families were assisted. " అంటే ఇప్పటికే మంత్రిగారు చెప్పినట్లు 99-2000 వరకు వుంటుంది. ఋ్చఋౌ్ట ాజ ఖఒ94.58 ఛిటౌట్చట స్పెండ్ చేశామని ఇచ్చారు. వీరేమో శాంక్షన్ ఎమౌంట్ ఇచ్చారు. ఈ సంవత్సరాల్లో శాంక్షన్ ఎమౌంట్ స్పెండ్ చేసి ది ఎంత? స్పెండ్ చేసిన ఎమౌంట్ ఎందుకు తక్కువ అవుతుంది? పదివేల రూపాయలు నేచురల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీము క్రింద ఇస్తున్నారు, ఇ ది ఎంఆర్ఓ కు మంజూరు చేస్తున్నారు. ఏ కుటుంబం నేచురల్ డిసీజ్ వచ్చి చనిపోయివుంటే, దారిద్ర్య రేఖకు దిగువన వుంటే ఆ కుటుంబాన్ని ఆదుకొని, రూ.10వేల ఎంఆర్ఓ శాంక్షన్

చేస్తున్నారు. అక్కడ ప్రతి మండలంలోనూ ఎన్‌పిబి స్కీము క్రింద ఏ పదివేల రూపాయలు బెనిఫిషియరీకి మంజూరు చేస్తున్నారో, దానిని ఇవ్వడానికి వాళ్లను అధికార్లు కాళ్లు అరిగేలా తిప్పితిప్పి వాళ్ల దగ్గర నుంచి రెండు వేల రూపాయల వరకు వసూలు చేసుకోనిదే ఆ పదివేల రూపాయలు ఇవ్వడం లేదు. మండల ఆఫీసులోని ఈ అవినీతిని అరికట్టి ఆ పేద ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందా?

డా .ఎం .వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం క్రింద ఎకనామిక్ సర్వే 1999-2000 సంవత్సరంలో ' Since its incepection 1.22 lakh families were assisted. " అంటే ఇప్పటికే మంత్రిగారు చెప్పినట్లు 99-2000 వరకు వుంటుంది. అ్ఛరఘౌ్ట్టి ొజ ఖట94.58 ఛిటౌట్చట స్పెండ్ చేశామని ఇచ్చారు. వీరేమో శాంక్షన్ ఎమౌంట్ ఇచ్చారు. ఈ సంవత్సరాల్లో శాంక్షన్ ఎమౌంట్ స్పెండ్ చేసి ది ఎంత? స్పెండ్ చేసిన ఎమౌంట్ ఎందుకు తక్కువ అవుతుంది? పదివేల రూపాయలు నేచురల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీము క్రింద ఇస్తున్నారు, ఇ ది ఎంఆర్ఓ కు మంజూరు చేస్తున్నారు. ఏ కుటుంబం నేచురల్ డిసీజ్ వచ్చి చనిపోయివుంటే, దారిద్ర్య రేఖకు దిగువన వుంటే ఆ కుటుంబాన్ని ఆదుకొని, రూ.10వేల ఎంఆర్ఓ శాంక్షన్ చేస్తున్నారు. అక్కడ ప్రతి మండలంలోనూ ఎన్‌పిబి స్కీము క్రింద ఏ పదివేల రూపాయలు బెనిఫిషియరీకి మంజూరు చేస్తున్నారో, దానిని ఇవ్వడానికి వాళ్లను అధికార్లు కాళ్లు అరిగేలా తిప్పితిప్పి వాళ్ల దగ్గర నుంచి రెండు వేల రూపాయల వరకు వసూలు చేసుకోనిదే ఆ పదివేల రూపాయలు ఇవ్వడం లేదు. మండల ఆఫీసులోని ఈ అవినీతిని అరికట్టి ఆ పేద ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందా?

శ్రీ పి.శ్రీనివాసరెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు మైసూరారెడ్డిగారు చెప్పినట్లుగా ఈ స్కీము క్రింద జనవరి,2000 వరకు 1,78,463 మంది లబ్ధిదారులకు డిస్‌బర్స్ చేసిన అమౌంట్ రూ.158కోట్లు.

డా .ఎం.వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, స్పెండ్ చేసిన అమౌంట్ ...........

శ్రీ ఇ .దయాకర్‌రావు (వర్ధన్నపేట) ః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ వుంటే వారు ఆవిధంగా మధ్యలో లేవడం ఏంటీ?

డా .ఎం .వి. మైసూరారెడ్డిః ఈ సభను వారు నడుపుతున్నారా? లేక మంత్రిగారు నడుపుతున్నారా? నాకు అర్థం కావడం లేదు.

SRI P.SRINIVAS REDDY: The Mandal Revenue Officer is the sanctioning authority. Directగా డబ్బు కేంద్ర ప్రభుత్వం నుంచి డిఆర్‌డిఎస్ కు ఇవ్వడం జరుగుతుంది, అక్కడి నుంచి ఆర్‌డిఓ ద్వారా ఎంఆర్ఓ లకు వస్తుంది, వారు దాన్ని డిస్‌బర్స్ చేస్తారు, దాన్ని దరఖాస్తుదారుని అర్హతనుబట్టి దారిద్ర్య రేఖకు దిగువన ఎర్నింగ్ మెంబర్ వున్నట్లయితే ఇవ్వడం జరుగుతుంది. చెప్పలు అరిగేటట్లు తిరిగినా ఈ డబ్బు రావడం లేదని సభ్యులు అంటున్నారు. అలాంటిది ఏదైనా స్పెసిఫిక్ ఇష్యూ ప్రభుత్వం దృష్టికి తెస్తే ఆ పేద వారికి న్యాయం చేసే విషయంలో ఇక్కడైనా ఇలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లయితే తప్పనిసరిగా వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

ఛైర్మన్ః మైసూరారెడ్డిగారూ, మీరు క్వశ్చన్ ఒకేసారిఅడగాలి. మంత్రిగారు జవాబు చెప్పడం మొదలుపెట్టిన తర్వాత మళ్లీ మీరు మధ్యలో లేస్తే, వారిని నేను కూర్చోబెట్టి మీకు అవకాశం ఇవ్వడం సాధ్యం కాదు. మీరు ఇప్పటికే చాలా టైము తీసుకున్నారు.

డా .ఎం .వి . మైసూరారెడ్డి: నేను రెండు టెర్మ్‌లు శాససనభ్యునిగా చేశాను, ఇది మూడవ టెర్మ్ . క్వశ్చన్ ఎలా వేయాలన్నది విప్ తో నేర్చుకోవలసిన అవసరం లేదు. ఎకనామిక్ సర్వేలో చెప్పినటువంటి అమౌంట్ స్పెండ్ చేసిన దానికి, మంత్రిగారు చెప్పిన దానికి తేడా వున్నది. ఆవిధంగా ఖర్చులో తేడా వున్నది కాబట్టి స్పెండ్ చేశారా? లేదా అని అడిగాను. అంతలోపే విప్‌గారు జోక్యం చేసుకున్నారు. ఆయన చెప్పడం కాదు, తమరు చెబితే మాకు ఏమీ అభ్యంతరం వుండదు.

స్వయంగా కడప జిల్లా, వీరపరాయనిపల్లె మండలంలో ఒక ఎంఆర్ఓ గారు నేచురల్ బెనిఫిట్ స్కీము క్రింద మంజూరైన అమౌంటును లబ్ధిదారునికి చనిపోయినపుడు కూడా ఇవ్వలేదు, తర్వాత జన్మభూమి కార్యక్రమంలో అడిగినా చెక్ ఇవ్వలేదు. తదుపరి వాళ్లు రెండువేల రూపాయలు ఇస్తే ఆ చెక్ మంజూరైంది. దీనికి కట్టుదిట్టమైన చర్యలేమైనా వుంటే వాటిని చేపడతారా? అని అంటే, ఏవైనా వుంటే మా దృష్టికి తీసుకరమ్మన్నారు మంత్రిగారు, ఇప్పుడు జరిగినటువంటి సంఘటనను మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాను. ఇది ఒక్కటే కాదు, నాలుగైదు కేసులు ఈ ఐదారు మాసాల్లోనే నా దృష్టికి వచ్చినవి వున్నాయి. ప్రతిచోటా ఇది జరుగుతూ వున్నది కాబట్టి లబ్ధిదారులకు సంబం ధించిన చెక్కులు వాళ్లకు సక్రమంగా పంపిణీ అయ్యేందుకు ఏమి చర్యలు తీసుకుంటారు?

ఉ. 9.20

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు మైసూరారెడ్డిగారు చెప్పిన వివరాల ప్రకారం , దరఖాస్తుదారుడు దరఖాస్తు పెట్టిన తరువాత ఏడురోజుల లోపల ఎలిజిబిలిటీని బట్టి యివ్వవలసివుంటుంది. దరఖాస్తులు చాలామంది పెట్టుకోవచ్చు. కానీ ఎలిజిబుల్ పర్సన్స్‌కు మాత్రమే యివ్వడం జరుగుతుంది. గ్రామ పరిపాలనాధికారి, అక్కడి అధికారులు రికమండ్ చేస్తే ఏడురోజులలో యంఆర్‌వో కుటుంబ సభ్యులకు చెక్‌ను అందజేయాలి. స్పెసిఫిక్ యిస్యూస్‌కు సంబంధించి వివరాలు అందజేస్తే వారికి న్యాయం చేకూర్చడానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీ యం . ధర్మారావు (హనుమకొండ) : అధ్యక్షా, యన్‌యస్‌బిసి పథకం కేంద్రం ప్రవేశపెట్టిన పథకం . నిరుపేదలకోసం ప్రవేశ పెట్టిన ఈ పథకంలో కేంద్ర వాటా ఎంత? రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత? పేదకుటుంబాలకు సంబంధించి చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు ఆశ్రయం కల్పించడం కోసం ప్రవేశపెట్టిన ఈ పథకానికి సంబంధించి అర్హులను ఎంతమందిని సెలెక్ట్ చేస్తున్నారు? ఎంఆర్‌వోకు ఖచ్చితమైన నిర్దేశాలు వున్నాయా? ప్రతి యంఆర్‌వోకు మండలానికి నెలకు రెండు కుటుంబాలకు మాత్రమే కేటాయించడానికి అధికారం యిచ్చినట్లుగా యంఆర్‌వోలు చెబుతున్నారు. ఎక్కువ మందికి చెల్లించే అవకాశం కల్పించవలసిందిగా మంత్రిగారిని కో రుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, ఇంతకుముందు కూడా చెప్పాను. స్కీము ప్రారంభించినప్పటి నుండి నూటికి నూరు శాతం డబ్బును కేంద్రప్రభుత్వమే యిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ వాటా ఏమీ లేదు. అప్లికేషన్స్‌ను యంఆర్‌వో నుండి రిసీవ్ చేసుకున్న తరువాత వివో గ్రామంలో వున్న ఆయొక్క ఫ్యామిలీ ఎలిజిబిలిటీని బట్టి యంఆర్‌వో కు సిఫార్స్ చేస్తారు. సిఫార్సు చేసిన దాన్నిబట్టి ఎలిజిబిలిటీని బట్టి, నియమనిబంధనలకు లోబడి ఏడురోజుల్లో డబ్బు మంజూరు చేయాలనే నిబంధన వుంది. ఆ విధంగా కార్యక్రమం తీసుకోవడం జరుగుతుంది. ఈ స్కీమ్ క్రింద కేంద్రప్రభుత్వం డైరెక్టుగా నిధులను డిఆర్‌డిఏకి యిస్తుంది. ఆర్‌డివో ద్వారా గ్రాంట్స్ మండలాల వారీగా యివ్వడం జరుగుతుంది.

శ్రీమతి కె. సురేఖ (శ్యాంపేట) : అధ్యక్షా, మంత్రిగారు చెబుతూ వున్న సమాధానాలు అవాస్తవాలుగా కనబడుతున్నాయి. 1995లో శ్రీ పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రిగా వుండగా ప్రవేశపెట్టిన పథకం యిది. కుటుంబ యజమాని చనిపోతే, ఆ

కుటుంబ సభ్యులకు డబ్బు వర్తించే విధంగా గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేయబడ్డాయి. 1995 - 99 సంవత్సరాల మధ్య కాలంలో దాదాపు రు. 40 కోట్లు పంచిపెట్టినట్లుగా రికార్డ్సు వున్నట్లు చెప్పారు. గత ఒకటిన్నర సంవత్సరాల కాలంలో ఒక్కరికి కూడా ఈ పథకం వర్తింపజేయకుండా , ఆయొక్క అప్లికేషన్స్‌ను పెండింగ్‌లో పెట్టుకొని, జనవరి 2000 నుండి 2000 ఏప్రిల్ మధ్యకాలంలో ఒక జీవోను యిస్యూ చేశారు. గతంలో పెండింగ్‌లో వున్న ప్రపోజల్స్ అన్నింటిని క్యాన్సిల్ చేస్తూ, కేవలం 2000 ఏప్రిల్ 1వ తేదీ నుండి చనిపోయిన వారి కుటుంబాలకు వర్తించే విధంగాను, మండలానికి నెలకు రెండు చొప్పున కేటాయించాలని గవర్నమెంట్ జీవో యిస్యూ చేసింది. కేంద్రప్రభుత్వం యిస్తున్న నిధులకు సంబంధించి , వీరు ఈరకంగా జీవో విడుదల చేయడానికి కారణాలు ఏమిటి? గత ఒకటిన్నర సంవత్సరాల కాలంలో చనిపోయిన వారి కుటుంబసభ్యుల పరిస్థితి ఏమిటి? వారికి కూడా ఈ పథకం వర్తించే విధంగా చేస్తూ వారికి కుడా చెక్స్ వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గవర్నమెంట్ ఆ నిధులను వేరే పథకాలకు మళ్లించి , ఈ యొక్క కుటుంబాలకు వర్తించకుండా వుండే విధంగా జీవో యిచ్చిందా? డైవర్ట్ చేసిన ఎమవుంట్‌ను తిరిగి ఆయా కుటుంబాలకు అందే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.చెక్స్ యిచ్చే విషయంలో జన్మభూమి కార్యక్రమానికి లింక్ పెట్టకుండా , ఎప్పుడు ప్రపోజ్ చేస్తే అప్పుడు చెక్స్ యిచ్చే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను. జనాన్ని తిప్పించుకోవడం సరియగు పద్ధతి కాదు.

శ్రీ డి. నాగేందర్: స్పీకర్ సర్, మంత్రిగారు యిచ్చిన సమాధానంలో 'బి' కి సంబంధించి ఆపథకం ద్వారా ప్రయోజనం పొందిన కుటుంబాలు 1998 - 99 సంవత్సరంలో 38,617. వారు యిచ్చిన వివరాలలోనే వుంది. మీ స్టేట్‌మెంట్ ప్రకారమే రు. 38 కోట్లు మీరు ఖర్చు చేసినట్లు వుంది. అధ్యక్షా, 1997 - 98 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుండి రు. 21 కోట్ల 80 లక్షలు, 1998 - 99లో రు. 40 కోట్ల 74 లక్షలు, 1999 - 2000 సంవత్సరంలో రు. 30 కోట్ల 46 లక్షలు, 2000 - 2001 సంవత్సరంలో రు. 30 కోట్ల పైచిలుకు కేంద్రం యిచ్చింది. అంటే సుమారుగా కోటి రూపాయల బ్యాలెన్స్ వుంది. అదనంగా వున్న డబ్బును దారిద్ర్యరేఖకు దిగువన వున్న పేదవారికి యివ్వకుండా డైవర్ట్ చేస్తున్నట్లుగా మాకు సమాచారం వుంది. నిజంగా డైవర్ట్ చేసినట్లయితే ఎంతో దయనీయ పరిస్థితిలో ప్రభుత్వం వుందని చెప్పకతప్పదు. ఇది శవాల మీద మరమరాలు ఏరుకున్న చందంగా వుంది. సుమారు 38 వేలమంది బెనిఫిషరీస్‌కు ఇప్పటివరకు మీరు డబ్బు యిచ్చినట్లుగా చెబుతున్నారు. 1999 నుండి 2001 సంవత్సరం వరకు ఒక్క కుటుంబానికి కూడా డబ్బు యివ్వకపోవడానికి కారణం ఏమిటి? ఒకవేళ యిచ్చినట్లయితే ఎంతమందికి యిచ్చారు? హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఎన్ని కేసులు పెండింగ్‌లో వున్నాయి? ఈ రాష్ట్రంలోని కలెక్టరేట్స్‌లో కేసులు పెండింగ్‌లో వున్నట్లుగా పత్రికల్లో కూడా వచ్చింది. చనిపోయిన వారు చనిపోగా, ఆ యింటిలోని వ్యక్తులు చావుకంటే హీనంగా బ్రతకవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. వారు రు. 10000 కోసం తిరిగి తిరిగి నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. మంత్రిగారేమో ఏడురోజుల్లో సెటిల్ చేస్తామని చెబుతున్నారు. ఏడురోజుల్లో సెటిల్ చేయని కేసులు ఎన్నో వున్నాయి. ఆ వివరాలను టేబుల్ ముందు పెడతారా? వీరిగురించి మానవతా దృక్పథంతో ఆలోచించవలసిన అవసరం మనందరికీ వుంది. బిలో పావర్టీ లైన్ వున్న కుటుంబాలవారు ఎన్నో యిబ్బందులు పడుతున్నారు. చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు ఆర్థికసహాయం అందుతుందనే ఆశతో బ్రతుకుతున్నారు. వారు కూడా చనిపోయాక అందరికీ కలిపి యిస్తారా? ఈ యొక్క కేంద్ర పథకంలో అవకతవకలు జరుగుతున్నాయి. ఈ పథకం ద్వారా డబ్బు యిచ్చే విషయంలో రెవిన్యూ అధికారులు డబ్బు గుంజుతున్నారు. అందులో రు. 5000 సేవింగ్స్ అంటున్నారు. అలా కాకుండా రు. 10000 నగదును నియోజక వర్గ ఎంఎల్ఏల ద్వారా లేదా ఉన్నతాధికారుల ద్వారా నేరుగా లబ్దిదారులకు యివ్వాలే తప్ప స్థానిక సిబ్బందికి యిస్తే 50 శాతం కూడా లబ్దిదారులకు చేరడం లేదు. మండల స్థాయిలో రెవిన్యూ అధికారులలో అవినీతి పెరుగుతోంది. భవిష్యత్తులో పకడ్బందీగా లబ్దిదారులకు డబ్బు లభించే విధంగా ప్రయత్నం చేస్తారా? కుటుంబ యజమాని చనిపోయి ఆరు నెలలు దాటినా డబ్బు లేదనే సాకుతో యివ్వకుండా తాత్సారం చేస్తున్నారు. ఇప్పుడు యిస్తారో, లేదో చెప్పాలి.

ఉ.9.30

డా. జి. కుతూహలమ్మ (వెపంజరి) : అధ్యక్షా, కోర్టుకు కళ్లు, చెవులుండవని అంటారు. ఈ ప్రశ్న మొదలు పెట్టి, మంత్రిగారు జవాబు చెప్పడం మొదలు పెట్టినప్పటి నుండి చేయి ఎత్తే ఉంచాను. చేయి ఎత్తినా, ఆడవాళ్లని చూసి ఇవ్వకుండా ఉంటారో తెలియదు కాని అరచిన వాళ్లకు మాత్రమే ఛాన్స్ ఇస్తున్నారు. మొదటి నుండి చేయి ఎత్తి ఉన్న నాకు ఇంతవరకు ఇవ్వలేదు. కనీసం ఇప్పటికైనా అవకాశం ఇచ్చినందుకు, కోర్టులా కాకుండా, అసెంబ్లీకి కూడ కళ్లు ఉన్నాయని నిరూపించినందుకు చాల థ్యాంక్స్.

అధ్యక్షా, ఇక అసలు విషయానికి వస్తే, మంత్రిగారు జవాబు చెపుతూ, కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకంకు మ్యాచింగ్ గ్రాంట్ ఏమీ లేదు. సెంట్ పర్సెంట్ కేంద్రం నుండి వచ్చే నిధులతోనే ఈ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేయాలి. 1998/99 సంవత్సరంలో 40.74 కోట్ల రూ.లు మంజూరు అయిందని చెప్పారు. 38,617 కుటుంబాలు ఈ పథకం క్రింద ప్రయోజనం పొందడం జరిగింది. ఆ ప్రకారం తీసుకొంటే, ఒక్కొక్క జిల్లాలో 1679 కుటుంబాలు ప్రయోజనం పొందినట్లవుతుంది. మండలాల వారీగా చూసుకొంటే, 20 నుండి 25 కుటుంబాలు మాత్రమే ఈ పథకం క్రింద ప్రయోజనం పొందినట్లవుతుంది. అయితే ఇక్కడ నాకు ఒకొ ధర్మసంకటముంది . అది ఏమిటంటే, ఈ పథకం క్రింద పేద కుటుంబ యజమాని చనిపోతేనే ఆ కుటుంబానికి ఈ ప్రయోజనం వర్తింపచేయాలని ఉంది. అయితే, కొన్ని కుటుంబాల్లో వికలాంగుడైన భర్త ఉండి, అతని భార్యనే కుటుంబ యాజమానురాలై, కూలీ, నాలీ చేసుకొంటూ ఆ కుటుంబాన్ని పోషిస్తూ ఉండి, అకస్మాత్తుగా చనిపోతే, ఆమె భర్త, పిల్లలు నిరాశ్రయులైతే, అటువంటి కుటుంబానికి కూడ ఈ పథకాన్ని వర్తింప చేసే ఉద్దేశ్యం ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి: సోదరీమణి కొండా సురేఖ గారు చెప్పారు మేము ఇచ్చినటువంటి సమాచారం అవాస్తమని. అవాస్తవాలు చెప్పవలసిన అవసరం లేదు. నూటికి నూరుపాళ్లు మేము ఇచ్చిన సమాచారం నిజం. ఇది కేవలం పేద కుటుంబాలను ఈ స్కీమ్ క్రింద ఆదుకోవడానికి ప్రవేశపెట్టిన పథకం. ఈ పథకం క్రింద ఇన్ఎలిజిబుల్ పర్సన్స్ కూడ కొంత మంది దరఖాస్తు చేసుకొంటున్నారు. మండలాల వారీగా ఈ దరఖాస్తుల సంఖ్య ఎక్కువుగా ఉన్నది. తెలిసో, తెలియకో కొంతమంది తమ కుటుంబంలో ఆదాయం సమకూర్చే వ్యక్తి చనిపోతే, అబౌవ్ పావర్టీ లైన్ వారు కూడ దరఖాస్తు చేసుకొంటున్నారు. కాబట్టి అటువంటి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే ఉండవచ్చు. వాటిని పరిశీలించి, ఆమోదించడం జరగదు. కేవలం బిలో పావర్టీ లైన్ కుటుంబంలో సంపాదించే వ్యక్తి చనిపోతేనే ఈ స్కీమ్‌ను వర్తింప చేయడం జరుగుతుంది. నాగేందర్‌గారు చెప్పారు. ఈ సంవత్సరం ఈ స్కీమ్ క్రింద ఇచ్చిన ఫండ్స్‌ను డైవర్ట్ చేశారని. అది అవాస్తవం . ఫండ్స్‌ను డైవర్ట్ చేసే అవకాశమే లేదు. ఈ స్కీమ్ క్రింద కేటాయించిన నిధుల్ని ఆ కార్యక్రమం కొరకే ఖర్చు చేయడం జరుగుతున్నది అని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియపరుస్తున్నాను. ఈ స్కీమ్ క్రింద రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరం జనవరి చివరి వరకు 29,640 మంది ప్రయోజనం పొందగా, హైదరాబాద్ సిటీలో జనాభా ప్రాతిపదిక మీద , నేను ఇంతకు ముందు చెప్పిన ఫార్ములాను అనుసరించి 950 మందికి ప్రయోజనం చేకూర్చడమయింది. రాజయ్యగారు చెప్పారు అవకతవకలు జరిగినట్లుగా వారి దృష్టికి వచ్చిందని. నేను ఇంతకు ముందే మైసూరారెడ్డిగారు అడిగినపుడు చెప్పాను– ఎక్కడైనా అటువంటి అవకతవకలు జరిగితే ఈ సభ దృష్టికి గాని, ప్రభుత్వ దృష్టికి గాని తీసుకొని వస్తే, తప్పకుండా దానిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇది పేద కుటుంబాలను ఆదుకోవడానికి గాను ప్రవేశపెట్టిన పథకం . ఇందులో ఎక్కడ పొరపాట్లు జరిగినా ఉపేక్షించేది లేదు. ఎలిజిబిలిటీ గురించి అడిగారు. నేను ఇంతకు ముందే చెప్పాను. 18 నుండి 64 సంవత్సరాల వయస్సు గల యజమానులు చనిపోయిన బిలో పావర్టీ కుటుంబాలకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింప చేయడం జరుగుతుంది.

# గోదావరి కాలువపైన, ఏలేరు కాలుపైన వంతెనల నిర్మాణం

ప్రశ్న నంబరు 125(2132)

శ్రీమతి పి.అనంతలక్ష్మి (సంపర) ః గౌరవనీయులైన పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) ప్రజల సౌకర్యార్థం తూర్పు గోదావరి జిల్లాలోని సంపర ఇతర నియోజకవర్గాల్లో వివిధ మండలాలను కలుపుతున్న గోదావరి కాలువ, ఏలేరు కాలువలపై వంతెనలను నిర్మించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?
(ఆ) అయితే, పెదపాడు మండలం, పైన గ్రామం వద్ద గోదావరి కాలువపై ఒక అప్రోచ్ రోడ్డుతో ఒక వంతెనను, ఏలేరు కాలువపై తమ్మవరం నుండి కాకినాడ రూరల్ మండలంలోని పండూరు ఆర్ అండ్ బి , రోడ్డు వరకు ఒక అప్రోచ్ రోడ్డుతో ఒక వంతెననూ, సూర్యారావుపేట నుండి కాకినాడ రూరల్ మండలంలోని నేమం జెడ్.పి. రోడ్డు వరకి ఒక అప్రోచ్ రోడ్డుతో ఒక వంతెనను నిర్మిస్తారా?
(ఇ) అయితే, ఆ పనిని ఎప్పుడు ప్రారంభించి, పూర్తి చేస్తారు?

**శ్రీ పి.శ్రీనివాస రెడ్డి:**

(అ) గోదావరి కాలువ, ఏలేరు కాలువలపై గల రోడ్లు, భవనాల శాఖకు చెందినవి.
(ఆ)అవునండీ. తుఫాను వల్ల నష్టపోయిన సూర్యారావుపేట నుండి నేమం వరకు గల పి.ఆర్.రోడ్డుపై ఒక కాజు వేను తిరిగి నిర్మించే విషయాన్ని పరిశీలించడమవుతున్నది.
(ఇ) ఇన్వెస్టిగేషన్లు పూర్తి అయిన పిదప ఈ విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

శ్రీమతి పి. అనంతలక్ష్మీ : అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లా సంపర నియోజకవర్గం పెదపూడి మండలం, పైన గ్రామము వద్ద గోదావరి కాలువపై బ్రిడ్జి నిర్మించవలసి ఉన్నది. ఈ బ్రిడ్జి నిర్మాణం వలన సంపర-రామచంద్రపురం నియోజకవర్గాలను కలుపు మార్గం ఏర్పడును. చాల మంది రైతులకు ఉపయోగపడుతుంది. అవసరమయితే రైతులు శ్రమదానం క్రింద 10 లక్షల రూపాయలు కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. కాబట్టి ఈ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా, ఎ.పి.ఎస్.పి. క్వార్టర్సు నుండి తమ్మవరం మీదుగా పండూరు వెళ్ళు రోడ్డు గతంలో జిల్లాపరిషత్ రోడ్. ఇటీవల ఈ రోడ్డును ఆర్ అండ్ బి వారికి ఇవ్వడమైనది. ఈ రోడ్డుపై తమ్మవరం గ్రామము వద్ద ఏలేరు కాల్వపై గల పైపు కల్వర్టు చిన్నదిగా ఉంది. గతంలో మన ప్రభుత్వము వారు నీటి సంఘాల ఆధ్వర్యంలో ఏలేరు కాల్వను పూర్తిగా వెడల్పు చేసి ఉన్నారు. కాల్వ వెడల్పు అయినందు వలన కల్వర్టు సిమెంట్ తూరలు ఇరుకుగా ఉన్నందు వలన నీటి ప్రవాహామునకు గుర్రపు డెక్క ఆ తూరల్లో చిక్కుకొని, నీటి ప్రవాహానికి అడ్డుగా మారటం వలన దాదాపు 10 గ్రామలు, 10 వేల ఎకరాల పంటకు నష్టం కల్గుతున్నది. కాబట్టి కల్వర్టును తీసివేసి, ఆ స్థానంలో ఒక బ్రిడ్జిని నిర్మించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా అధ్యక్షా, కాకినాడ రూరల్ మండలంలోని సూర్యారావుపేట నుండి నేమం వరకు జిల్లా పరిషత్ రోడ్డు కలదు. 32 లక్షల రూపాయాలతో ఈరోడ్డును పున: నిర్మించుటకు సడక్ యోజన అనే పథకంలో ప్రతిపాదించడమైనది. కానీ ఈ రోడ్డు

మధ్య భాగాన ఎర్ర కాలువ వద్ద సముద్రమున కలిసే వాగుపై ఒక వైపు కల్వర్టు జిల్లా పరిషత్ వారిచే నిర్మించబడినది. వాగు అధిక ప్రవాహము వల్ల పైపు కల్వర్టు సగభాగం కొట్టుకొనిపోయినది. ఇటీవల ఈ వాగులో నుండి శ్రీ ముద్రగడ పద్మనాభం, పార్లమెంట్ సభ్యులు, నేను వెళ్లుతూ ఉండగా పడవ ప్రమాదం జరిగి, మేము మునిగిపోవడం జరిగింది. ఈ విధంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. కాబట్టి ఈ కాలువపైన ఒక బ్రిడ్జిని నిర్మించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యురాలు ఇప్పుడు అడిగిన వాటికి ఇందాకే నేను వివరాలు చెప్పాను. గోదావరి కాలువ, ఏలేరు కాలువ పైన ఉన్న రోడ్లు రెండూ కూడ ఆర్ అండ్ బి డిపార్టుమెంట్‌కు సంబంధించినవి. పంచాయితీరాజ్ డిపార్టుమెంట్‌తో సంబంధం లేదు. పంచాయితీరాజ్ డిపార్టుమెంట్‌కు సంబంధించినది, సూర్యారావుపేట నుండి నేమం పోయే దారిలో ఒక చిన్న కాజ్ వే ఉంది. అది ఇటీవల తుఫానుకు, వరదలకు కొంత వరకు డామేజ్ అయింది. కాబట్టి ఆ కాజ్ వే బదులు ఒక బ్రిడ్జిని కట్టమని గౌరవ సభ్యురాలు అడుగుతున్నారు. అక్కడ ఉన్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని , ఆ గ్రామాల ప్రజల సౌకర్యం కోసం ఆ కార్యక్రమాన్ని తదుపరి బడ్జెట్‌లో కావలసిన నిధులను సమకూర్చుకొని పూర్తి చేస్తామని మీ ద్వారా తెలియపరచుకొంటున్నాను.

CHAIRMAN: Question No.126( 638) is postponed at the request of the Members.

ఉ. 9.40

## పంచాయతీ రాజ్ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల భర్తీ

ప్రశ్న నెం.127 (1640-w)

సర్వశ్రీ జి. చిన్నారెడ్డి (వనపర్తి) , డి.ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్) , ఎం. వెంకటరమణారావు (కూచినపూడి) , ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయలపాడు) , బి.సారయ్య (వరంగల్) . శ్రీమతి గల్లా అరుణ (చంద్రగిరిరి) , సర్వశ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి, కె.హరిబాబు (విశాఖపట్నం) , ఎం. ధర్మారావు, నోముల నరసింహయ్య, సున్నం రాజయ్య, ఎం.వి. మైసూరారెడ్డి ః గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. రాష్ట్రం అంతటా పంచాయతీరాజ్ శాఖలో అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయి?
ఆ. ఈ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది?
ఇ. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను 241 మంది అభ్యర్థులను ఎంపిక చేసి, ఆ పోస్టులను భర్తీ చేసేందుకు జాబితాను ప్రభుత్వానికి పంపిందా?
ఈ. అయితే దానిపై తీసుకున్న చర్య ఏమిటి?

**శ్రీ పి. శ్రీనివాసరెడ్డిః-**

అ. 397 అసిస్టెంటు ఇంజనీర్లు, అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.
ఆ. అవునండి.
ఇ., ఈ . ఈ విషయం ఎస్.ఎల్.పి. నెం. 1271 – 1272/2000 లో సుప్రీంకోర్టు విచారణలో ఉంది.

డా. జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య దినదినం పెరిగిపోతోంది. ఈనాడు చదువుకున్న యువకులు దాదాపు 35 లక్షల మంది ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలలో నమోదు చేసుకున్నారు. అదే కాకుండా పంచాయతీరాజ్ శాఖ ముఖ్యమైనటువంటి శాఖ. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాల చేపట్టవలసిన శాఖ. గ్రామీణ ప్రాంతాలకు కావలసిన మంచినీరు, రోడ్లు, స్కూలు భవనాలు, కమ్యూనిటీ భవనాలు నిర్మించవలసిన శాఖ ఇది. దీనిలో 397 అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రి గారు ఒప్పుకున్నారు. ఈ పోస్టులు ఎంత కాలంగా ఖాళీగా ఉన్నాయి? అదే విధంగా ఇదే రాష్ట్రప్రభుత్వం 9-9-1998వ తేదీన ఎ.పి.పి.ఎస్.సి.కి ఉత్తరం రాస్తూ మాకు 273 మంది అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు కావాలని, మీరు సెలక్టు చేసి పంపించాలనీ రాశారు. ప్రభుత్వం రాసిన ఉత్తరం ప్రకారం సర్వీసు కమిషను వారు ఈ పోస్టులన నోటిఫై చేసి, రిటెన్ ఎగ్జామినేషను కండక్టు చేసి, తదుపరి ఇంటర్వ్యూలు కూడా చేసి 7-1-2000న 241 మంది ఎలిజిబుల్ క్యాండిడేట్సును సెలక్టు చేశారు. చేసి, ఆ లిస్టును 5 రోజుల తర్వాత అనగా 12-1-2000 తేదీన ప్రభుత్వానికి పంపించి, పోస్టింగ్ ఆర్డర్సు ఇవ్వమని అన్నారు. అప్పటినుంచి ప్రభుత్వం పోస్టింగు ఆర్డర్సు ఇవ్వలేదు. ఎందుకు ఈ పోస్టులను ఫిలప్ చేయలేదూ అంటే సుప్రీంకోర్టు కేసు పెండింగు ఉందని అంటున్నారు. మరి సెలెక్టెడ్ క్యాండిడేట్సు సుప్రీంకోర్టుకు ఎందుకు పోవలసివచ్చింది? ఈ క్యాండిడేట్సుకు పోస్టులను భర్తీ చేస్తూ ఆర్డర్సు ఇవ్వకపోవడం వల్ల వారు నిరశనలు, ధర్నాలు చేసి, వీధులు ఊడ్చి, బూట్ పాలిష్ చేసి, మీకిష్టమైన కార్యక్రమం 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమం కూడా చేశారు. అయినా ప్రభుత్వ దృష్టి వీరి మీద పడలేదు. ఇక గత్యంతరం లేక వారు సుప్రీంకోర్టుకు పోయారు.'' మేము సర్వీసు కమిషను వారిచ్చిన లిస్టు ప్రకారం వారం రోజులలో ఈ పోస్టులను భర్తీ చేస్తాము'' అని మాట ఇవ్వండి. వారు సుప్రీంకోర్టులో కేసు విత్‌డ్రా చేసుకునే బాధ్యత మేము తీసుకుంటాము. కాబట్టి ఖచ్చితమైన హామీ ఇవ్వవలసిందిగా మంత్రి గారిని సవినయంగా మనవి చేసుకుంటున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి :- అధ్యక్షా, పంచాయతీరాజ్ రూరల్ వాటర్‌కు సంబంధించి, దీనిలో 3,876 శాంక్షన్డు పోస్టులకు గాను 3,479 మంది పని చేస్తున్నారు. ఇంకా 397 వేకెన్సీస్ ఉన్నాయి. వారన్నట్టుగా మా డిపార్టుమెంటు ద్వారా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పుడు ఫీల్డులో ఎక్కడా కూడా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల కొరత లేదు. పనులు సక్రమం గా జరుగుతున్నాయి. జిల్లాల వరకూ సజావుగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. గౌరవ సభ్యులు, వారెందుకు సుప్రీంకోర్టుకు వెళ్లవలసి వచ్చిందని అడిగేరు. 1995లో ఎపిపిఎస్‌సి ద్వారా కొంతమందిని అనగా 627 మందిని సెలక్టు చేశారు. తిరిగి 1998లో మేము కొంతమంది క్యాండిడేట్సు కావాలన్నపుడు అపుడు సెలక్టుకాగా మిగిలినపోయిన జాబితానుంచి సెలక్టు చేసి పంపించారు. దీనికి వ్యతిరేకంగా ఫ్రెష్ క్యాండిడేట్ శ్రీ రామారావు అనే ఒకతను 27-12-1998న సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషను వేశారు. దాని కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక పిటిషను వేసింది. సుప్రీంకోర్టులో ఉంది కాబట్టి, సబ్‌జుడీస్ కాబట్టి ఇప్పుడే చెప్పలేము.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా కూడా పని కుంటుపడటం లేదని అన్నారు. ఇది చాలా వాస్త వానికి దూరంగా ఉంది. ఒక పక్కన 397 ఖాళీలున్నాయని చెప్పుకుంటూనే, అన్ని పనులూ జరుగుతున్నాయని అంటున్నారు. మా జిల్లాలో 22 ఖాళీలున్నాయి. నా నియోజకవర్గంలో 2 ఏ.ఇ. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆర్.డబ్ల్యు.ఎస్.లో ఒక ఎ.ఇ. లేరు. పని కుంటుపడి వుంది. పని చేసినా రికార్డు చూసే వాళ్లు లేరు. బోరువెల్సు రిపేరు చేయించవలసినవి ఉన్నాయి. మూడు మండలాలకు కలిపి ఒక ఏ.ఇ.ని వేస్తే పనిచేయలేరు సరికదా, మూడు మండలాల్లో హాజరయ్యే పరిస్థితి కూడా ఉండదు. సక్రమంగా పనులు జరుగుతున్నాయంటున్నారు. నిజానికి డబ్బులు లేవు. అందుకుని పనులు చేసే పరిస్థితి లేదు. వారు చెప్పేది వాస్తవం కాదు.

రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ పోస్టులు భర్తీ చేయడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుందీ అని అడిగితే 'ఎస్ సార్' అని అన్నారు. భర్తీ చేస్తున్నారా? సెలక్టు చేసిన ఎఇ లకు ఆర్డర్సు ఇస్తున్నారా? ఎస్సార్ అంటే ఏమిటి? 241 మంది సర్వీసు కమిషను ద్వారా సెలక్టయిన క్యాండిడేట్సు ప్రస్తుతం రోడ్ల మీద తిరుగుతున్నారు. గత అసెంబ్లీలో మేము సభ దృష్టికి తెచ్చాము.

1999 అసెంబ్లీలో పిటిషను ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ దృష్టికి తేవడానికి, ప్రభుత్వం అటెన్షను డ్రా చెయ్యడానికి వారు రోడ్ల మీద బూట్ పాలిష్ చేశారు. మరెప్పుడొస్తుంది ప్రభుత్వానికి కనికరం? ప్రభుత్వం రాసేకనే సర్వీసు కమిషను సెలక్టు చేసింది. మరి పోస్టింగ్ ఆర్డర్సు ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటి? ఇది 241 కుటుంబాలకు సంబంధించింది. వాళ్లు రోడ్ల మీద తిరుగుతున్నారు. వీరిలో ఎస్సి, ఎస్టి క్యాండిడేట్సు కూడా ఉన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులు ఫిలప్ చేయమని అడుగుతున్నాను. సబ్ జుడిస్ అన్నారు. పోస్టింగ్ ఆర్డర్సు ఇస్తామంటే, కోర్టులో కేసు ఉండదు. ఇస్తామని అనండి. ప్రభుత్వం ఖచ్చితంగా ఇప్పుడే చెప్పండి. గౌరవ మంత్రి గారు ఉత్తర్వులు ఇస్తామని ఇన్ రైటింగ్ చెప్పాలి. లేకపోతే వాళ్లు బాధ్యతనుంచి తప్పించుకున్నట్లవుతుంది. సబ్‌జుడిస్ అనకుండా వెంటనే ఆర్డర్సు ఇవ్వాలని కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు 397 వేకెన్సీస్ ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వీసు కమిషను 241 మందిని సెలక్టు చేయడం జరిగింది. కొంతమంది ఇంజనీరింగు గ్రాడ్యుయేట్సు అంతవరకూ పని చేస్తున్న ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలను వదలుకుని,సెలక్షను కొరకు కష్టపడి ప్రిపేరై ఇంటర్వ్యూలో సెలక్టు అయ్యారు. అందువల్ల 397లో కొంతమందినైనా అనగా 241 మందినైనా ఫిలప్ చేయకపోడానికి మీకు కోపం ఏదైనా ఉందా? ప్రతిపక్షనాయకులు పోయిన శాసనసభలో ప్రస్తావించారు. ప్రభుత్వానికి రాశారు. సభ దృష్టికి తెచ్చారు. అయినప్పటికీ జరగ లేదు. ప్రస్తుతం 241 మందినైనా ఫిలప్ చేయండి. మిగతా వేకెన్సీలను తర్వాత చూద్దాము. ఎక్స్‌పెండిచర్ పెరిగిపోతోందని ఏ డిపార్టుమెంటులోనూ మీరు భర్తీ చేయడం లేదు. వైద్య, విద్య, పోలీసు డిపార్టుమెంట్సులో తప్ప ఎక్కడా చేయడం లేదు. పంచాయతీరాజ్ ముఖ్యమైన శాఖ. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి జరగాలంటే అన్ని పోస్టులను భర్తీ చేయాలి. ఎలిజిబుల్ క్యాండిడేట్సు ఉన్నారు. సబ్‌జుడిస్ అని చెప్పి తప్పించుకుంటున్నారు గాని, మీరు ఫిలప్ చేస్తామంటే వారు కేసు విత్‌డ్రా చేసుకుంటారు. మంత్రి గారుఈ విషయంలో మాట ఇప్పించండి.

ఉ . 9 . 50

శ్రీ పి . శ్రీనివాస రెడ్డి : గౌరవసభ్యులకు తమద్వారా మనవిచేసేది ఏమిటంటే అవతల వ్యక్తి సుప్రీంకోర్టుకు వెళ్లడం జరిగింది . ఇక్కడ మీరు సర్దుబాటు చేస్తారా లేదా అనేది కాదు . అది కోర్టు జుడీషియరీ ప్రకారం జరుగుతుంది కనుక దానిపై ఎలాంటి హామీ ఇవ్వ లేను . ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ పనులకు సంబంధించి ఫీల్డ్‌లో కొంతమంది ఉంటారు, ఆఫీసులో కొంతమంది ఉంటారు . ఈ మధ్య ఒకటి రెండు భర్తీచేయవలసి వస్తే తప్పకుండా భర్తీ చేస్తాము . ఎక్కడ కూడా పనులకు ఇబ్బంది లేనివిధంగా, సవ్యంగా జరపడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందని మనవిచేస్తున్నాను . కోర్టు విచారణలో ఉన్నందున, ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టుకు వెళ్లినందున అది సబ్ జుడీస్ అవుతుంది కాబట్టి తరువాత చర్య గురించి ఇప్పుడే చెప్పడం కష్టం .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి (పులివెందల) : అధ్యక్షా, ఇస్యూ సబ్ జుడీస్ ......

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : మీరు ముగ్గురు సభ్యులను ఎలౌ చేసి మా సభ్యులు సిగ్నేటరీలు ఉన్నప్పుడు ఎలౌ చేయకపోతే ఎట్లా ?

CHAIRMAN: After 9.30 a.m., there will be only single supplementary.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, మీరు రెడ్యానాయక్‌గారికి ఇచ్చారు, చిన్నారెడ్డిగారికి ఇచ్చారు . చిన్నారెడ్డిగారు క్వశ్చన్ వేశారు .

ఛైర్మన్ : అది కూడా మానివేద్దామా ? చెప్పండి .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు సబ్ జుడీస్ అనే ఒక ముసుగులో ఉద్యోగాలు పెండింగ్ పెట్టడం చాలా తప్పు . గ్రామాలలో పరిస్థితి చాలా భయంకరంగా ఉంది . రోజురోజుకు నీళ్లు ఎండిపోతున్నాయి . ఇప్పుడు కూడా మొత్తం 350 వేకెన్సీలు ఉంటే 245 భర్తీ చేసున్నా రు కాబట్టి కనీసం వీటినయినా భర్తీ చేయాలి . కోర్టుకు వెళ్లినా వారికి ఉద్యోగాలు ఇవ్వడంలో ఎటువంటి అభ్యంతరం లేదు . ఉద్యోగాలు ఇస్తే కోర్టులో ఉన్నకేసు ఇన్‌ఫర్క్చ్యుయస్ అవుతుంది . We will stand by the Government. ఎటువంటి ఇబ్బంది లేదు . మీరు ఎస్యూరెన్స్ ఇవ్వండి, రేపు పొద్దున వరకు కోర్టు కేసు విత్‌డ్రా చేసుకుంటారు . దానివలన ఎటువంటి పరిస్థితిలోనూ ఇబ్బంది లేదు . ప్రజల ఇబ్బందులు చూడాలి . పంచాయతీ పరిధులలో మంచినీటి సమస్య చాలా ఎక్కువగా ఉంది . ఫీల్డ్ లెవెల్లో కూడా చాలాచోట్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు . మీకు సబ్ జుడీస్ అనే సమస్య రానేరాదు . We will assure that by tomorrow morning it will be got withdrawn.

శ్రీ పి . శ్రీనివాస రెడ్డి : సుప్రీంకోర్టుకు వెళ్లింది అవతల పార్టీ . శ్రీ రామారావు అనే వ్యక్తి అపాయింట్‌మెంట్స్‌కు భిన్నంగా సుప్రీంకోర్టుకు వెళ్లారు . వారు సుప్రీంకోర్టుకు వెళ్లినందుకు రాష్ట్రప్రభుత్వం కూడా వెళ్లడం జరిగింది . వారి పిటీషన్ ఎడ్మిట్ అయింది . కాబట్టి ఎలాంటిచర్య తీసుకోడానికి వీలులేదు . మంచినీటి సమస్యకు సంబంధించి, ఉద్యోగాల కొరత వలన ఎక్కడెక్కడ అవసరం ఉంటే ఆయా మండలాల్లో, ప్రాంతాలలో ఉద్యోగాలు భర్తీ చేసి మంచినీటి తీవ్రతను తగ్గించి అటువంటి సమస్య రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను .

CHAIRMAN: Question No. 129 (2784) is postponed at the request of the Member.

శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్ : ఎపిపిఎస్‌సి సెలక్ట్ చేసి 2 సంవత్సరాలవుతుంది . ఇంకా ఎప్పుడు ఇస్తారు ?

డా . జి . చిన్నారెడ్డి : అధ్యక్షా, 397 ఎఇఇ పోస్టులు ఖాళీగా వున్నప్పుడు దాదాపు రెండు సంవత్సరాల క్రితం సర్వీసు కమీషన్‌కు రాసి ఈ పోస్టులకు తగిన అభ్యర్థులను సెలక్ట్ చేయమని కోరిన తరువాత సర్వీసు కమీషన్ సెలక్ట్ చేసి అభ్యర్థులను పంపిన తరువాత మీరు పోస్టులు భర్తీ చేయకపోవడం పట్ల మేము తీవ్ర అభ్యంతరం తెలియజేస్తున్నాను . మా ప్రొటెస్ట్‌ను తెలియజేస్తున్నాము . ప్రభుత్వం సరైన విధంగా స్పందించడంలేదు . నిరుద్యోగులను ఆదుకోవాలని, గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సమస్యను నివారణలోనూ, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం కుంటుపడుతోంది . ఈ ఉద్యోగ ఖాళీలు ఉండడం పట్ల తీవ్ర నిరసన, ప్రొటెస్ట్ తెలియజేస్తున్నాము .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, మీరు సింగిల్ సప్లిమెంటరీ ఫాలో కండి . మాకు అభ్యంతరం లేదు . మీరు ఒకరికే రెండు మూడు ప్రశ్నలు అడిగిన తరువాత మా సభ్యులు అడగడానికి మీరు ఇస్తామని చెప్పారు . చెప్పిన తరువాత ఇవ్వలేదు .

ఛైర్మన్ : నేను ఇస్తానని చెప్పలేదు . I will very strictly follow. Please, after 9.30 a.m., there will be only single supplementary.

(Interruptions from BJP Members)

ఉదయం 9 . 30 నుండి సింగిల్ సప్లిమెంటరీ తీసుకుంటున్నాము . తమరు దయచేసి వినండి . 9 . 30 వరకు అందరికీ అవకాశం ఇస్తున్నాను . చిన్నారెడ్డిగారు అడిగారు . మధ్యలో రెడ్యానాయక్‌గారికి ఇచ్చాను . ప్రత్యేకంగా వారు ప్రిన్సిపల్‌గా అడిగారు కాబట్టి ఇచ్చాను . పొరబాటు అనుకుంటే I am sorry. He wanted to ask something else, therefore I have given him a chance treating it as an important question. We will confine only to single supplementary. మెయిన్ క్వశ్చన్‌లో పార్ట్ క్రింద ఇచ్చాను . దానిని కూడా సప్లిమెంటరీ అనుకుంటే ఎట్లా ? Please resume your seats.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : ఒకరు ఏదన్నా ఒకరూల్ ఫాలో అయినప్పుడు దాని ప్రకారం పోవాలనే దాంట్లో వున్నాము . తమరు అనేక సందర్భాలలో మన వద్ద ఎవరు మాట్లాడితే వారికి ఇస్తున్నారు . మా సభ్యుల విషయానికి వస్తే మేము ప్రిన్సిపుల్‌గా వుంటాము కాబట్టి మాకు అవ్వడంలేదు . రాజశేఖర రెడ్డిగారు మాట్లాడిన తరువాత తీసుకోమని మీరు చెప్పాక కూర్చున్నాను . మాకు ఇవ్వకుండా వేరే క్వశ్చన్‌కు వెళ్లారు . పొరబాటు మీదగ్గర జరిగిందని మేము చెప్పాలనుకోవడంలేదు . ఈ పద్ధతి సరైనది కాదని మేము ప్రొటెస్ట్ చేస్తూ కూర్చుంటున్నాము .

CHAIRMAN: That is what you are insisting upon.

(INTERRUPTIONS)

We will avoid such type of situation hereinafter.

ఉ.10.00

(బి.జె.పి. సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎం.ధర్మారావు : అధ్యక్షా, మేము ఇస్యూ మీద ప్రొటెస్ట్ చేస్తాము, అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్ : ప్రొటెస్ట్ చేసి కూర్చుంటున్నామని మీ లీడర్ చెప్పారు. అది అయిపోయింది.

డా. ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్) : అధ్యక్షా, ఛెయిర్‌లో మీలాంటి పెద్ద మనిషి వుండగా మాకు అన్యాయం జరగడం చాలా దురదృష్టకరం.

ఛైర్మన్ : మీకు అన్యాయం జరగలేదు.

డా. ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి : మా దాంట్లో నలుగురు సిగ్నేటరీస్ వుంటే, కనీసం ఒక్కసారి కూడా మాకు అవకాశం ఇవ్వలేదు. ఇది 9.30 లోపలే వచ్చింది. అయినా మాకు అవకాశం ఇవ్వలేదు. అందులోనూ, ఇది గతంలో రెయిజ్ చేసింది. ఫస్ట్ నేను రెయిజ్ చేసాను, తరువాత మిగతావారు రెయిజ్ చేసారు. నా పేరు క్రిందకు వెళ్లిపోయింది. మేము అడిగినా ఇవ్వకపోవడం చాలా అన్యాయం.

ఛైర్మన్ : మీరు అడిగిన తరువాత మీతోపాటు మిగతావారు అడగాలని అనుకుంటున్నారా?

డా. ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి : మేము ఏదైనా వేలిడ్ పాయింట్ వుంటేనే మాట్లాడతాము. సమయాన్ని వృథా చేసే అలవాటు మాకు ఎప్పుడూ లేదు.

CHAIRMAN: When the issue is already over, what is the point in re-opening it?

డా. ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి : ఇది గత అసెంబ్లీ సమావేశాలలోనే మాట్లాడాము. నేను అనేది, సబ్-జుడిస్ వుంది కాని, గవర్నమెంట్ తరపున ప్రిజడీస్ కావద్దని. ఒక వ్యక్తి సుప్రీం కోర్టుకు వెళ్లారు, కోర్టు ఆర్డర్ వుంది. ఆ వ్యక్తికి ఒక పోస్టును ఇయర్-మార్క్ చేసి, మిగతా వారిని మిగిలిన పోస్టులలో నింపండి. అతని కేసు తేలేవరకు ఆ పోస్ట్ అలాగే ప్రక్కకు పెట్టండి. మిగతా వారిని అబ్‌జార్బ్ చేయండి. ఇప్పుడు 241 మందీ అక్కడ లేరు. ప్రభుత్వం యొక్క ఆర్డర్స్ కోసం చూసీ, చూసీ, చాలా మంది విదేశాలకు వెళ్లిపోయారు. మహా అయితే 100, 150 మంది వుంటారు. గ్రామాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు, డవలప్‌మెంట్ ఆగిపోయింది. దీని మీద న్యాయం జరగనందుకు నిరసనగా కూర్చుంటున్నాము.

## హనుమకొండ నుండి ఏటూరినాగారం వరకు రోడ్డు వేయుట

ప్రశ్న నెం.130(2013)

శ్రీ పి. వీరయ్య (ములుగు) : గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) వరంగల్లు జిల్లా, హనుమకొండ-ఏటూరు నాగారం కి.మీ.23/0 నుండి కి.మీ.68/4 వరకు ఎ.పి.హెచ్.ఎం., ఇ.సి.ఆర్.పి. క్రింద రోడ్డు వేయడానికి రు.9.00 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసిన మాట వాస్తవమేనా?
(ఆ) ఈ విషయంలో ఏవేని టెండర్లను పిలిచారా?
(ఇ) ఈ పనులను ఎప్పుడు ప్రారంభించి పూర్తి చేస్తారు?

### రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి (శ్రీ కె.విజయ రామారావు)

(అ) అవునండి
(ఆ) అవునండి, టెండర్లను కూడా పిలవడమైంది. ఈ రోడ్డును జాతీయ రహదారిగా ప్రకటించడమైంది. అందుచేత ఎ.పి.హెచ్.ఎం. అండ్ ఇ.సి.ఆర్. ప్రాజక్ట్ క్రింద ఈ పనిని చేపట్టలేకపోయాము.
(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి.వీరయ్య : అధ్యక్షా, ఇది హనుమకొండ నుంచి ఏటూరు నాగారం వరకు వున్న ప్రధానమైన రహదారి. జిల్లా హెడ్‌క్వార్టర్ నుంచి ఏటూరు నాగారం వరకు దాదాపు 110 కి.మీ. వరకు ఒకే దారి మాత్రం వుంది. ఈ రహదారికి గతంలో ఎ.పి.హెచ్.ఎం. అండ్ ఇ.సి.ఆర్.పి. ద్వారా రు.9.00 కోట్లు మంజూరు చేయడం జరిగిందని మంత్రిగారు తెలియజేయడం జరిగింది. అయినా ఇప్పటివరకూ ఆ పనులకు సంబంధించి టెండర్లను పిలవడం వంటి పనులు ఏమీ జరగలేదని మంత్రిగారు

సమాధానం చెప్పడం జరిగింది. అదే విధంగా ఈ రోడ్డును ఎన్.హెచ్.కు డైవర్ట్ చేయడం జరిగిందని కూడా చెప్పడం జరిగింది. ఎన్.హెచ్. ద్వారా అయినా, ఈ పనులను ఎప్పటిలోగా ప్రారంభిస్తారు, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు, గతంలో దీనికి మంజూరైన రు.9.00 కోట్లను ఎక్కడకి డైవర్ట్ చేసారో మంత్రిగారు సరియైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ శ్రీరాంభద్రయ్య (మహబూబాబాద్) : అధ్యక్షా, 120 కి.మీ. దూరం గల, క్రిక్కిరిసిన అడవిలోనుండి వెళ్లే ఇరుకైన దారి హనుమకొండ-ఏటూరు నాగారం రోడ్డు. ఈ రోడ్డుకు చాలా ప్రాముఖ్యత వుంది. మన ఇలవేల్పు అయిన సమ్మక్క, సారక్క దేవతల దర్శనార్థం భక్తులు వెళ్లే ముఖ్యమైన రహదారి. 10 జిల్లాల నుండి, 3 రాష్ట్రాల నుండి వేలాది వాహనాలలో, లక్షలాది మంది ప్రజలు దేవతల దర్శనార్థం ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ముఖ్యమైన రహదారి.

గతంలో ఈ రోడు హజార్డ్ మిటిగేషన్ ప్రాజక్టులో తీసుకోబడింది. ప్రస్తుతం నేషనల్ హైవే స్కీమ్ క్రింద తీసుకున్నందుకు చాలా సంతోషం. అందుకు సంబంధిత మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. నేషనల్ హైవే స్కీమ్‌లో తీసుకున్న ఈ రోడ్డును, రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమంలో చేర్చారా లేదా? ఒకవేళ చేర్చినట్లయితే, ఎప్పుడు పూర్తి చేస్తారు? మా మహబూబాబాద్ నియోజక వర్గంలోని రోడ్లన్నీ చాలా అధ్వాన్న పరిస్థితులలో వున్నాయి. అందుచేత వాటికి తగిన నిధులనిచ్చి రోడ్ల కార్యక్రమం పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.విజయ రామారావు : అధ్యక్షా, రు.9.00 కోట్లు మంజూరు చేయబడిన ముఖ్యమైన రహదారని నేను నా మొదటి జవాబులోనే చెప్పాను. అందుకే దీనిని జాతీయ రహదారిగా చేస్తూ నోటిఫికేషన్ కూడా జారీ చేయడం జరిగిపోయింది. హైదరాబాదు నుంచి వరంగల్లు మీదుగా గోపాలపట్నం వరకు ఇది జాతీయ రహదారిగా డిక్లేర్ అయిపోయింది. అయితే దీనిని ఒరిజినల్‌గా హజార్డ్ మిటిగేషన్ ప్రాజక్ట్ క్రింద చేపట్టడం జరిగింది. పనుల గురించి, 2, 3 సార్లు టెండర్లను పిలిచినా, సరియైన రెస్పాన్స్ రానందువల్ల, ఈ లోపల నేషనల్ హైవేగా చేయడం జరిగింది.

ఎన్.హెచ్. ప్రోగ్రామ్‌లో వైడెనింగ్, తరువాత క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ క్రింద ఈ సంవత్సరం సుమారు రు.8.00 కోట్లకు ప్రపోజల్స్‌ను పంపించడం జరిగింది. హజర్డ్ మిటిగేషన్ ప్రాజక్ట్ క్రింద దీని కోసం ఉద్దేశించబడిన రు.9.00 కోట్లు ఎక్కడా డైవర్ట్ చేయలేదు. ఆ అప్పు మొత్తం తీసుకోలేదు, అది వరల్డ్ బ్యాంకుకు సంబంధించింది. అది మనకు మిగులే తప్ప, దానివల్ల నష్టం కాలేదు. ఆ ప్రాజక్ట్‌లో కంటే కూడా ఇంకా వెడల్పుగా కాని, సమర్ధవంతంగా కాని, పటిష్ఠవంతంగా కాని, నేషనల్ హైవే స్టాండర్డ్స్‌లో ఈ రోడ్డు ఇంప్రూవ్ చేయబడుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ పి.వీరయ్య : మంత్రిగారు రు.9.00 కోట్లు డైవర్ట్ కాలేదని చెప్పడం సంతోషదాయకం. అదే విధంగా ఈ రహదారిని ఎన్.హెచ్.గా మార్చడం జరిగిందని, అప్రూవల్ కూడా అయిపోయిందని చెప్పడం చాలా సంతోషకరమైన విషయం. అయినా ఈ రోడ్డును ఎన్.హెచ్.ద్వారా ఎప్పుడు మంజూరు చేస్తారు? ఎప్పుడు పనులను ప్రారంభిస్తారు, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు అనేది మంత్రిగారు సమాధానం చెప్పాలని, ఖచ్చితమైన హామీని ఇవ్వాలని కూడా తమరిద్వారా స్పెసిఫిక్‌గా కోరుతున్నాను.

ఉ 10.10

శ్రీ కె . విజయ రామారావు : అధ్యక్షా, ఈ రోడ్లను సమర్థవంతంగా, పటిష్టంగా వెడల్పు చేస్తూ అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చాలా చాలా నిర్ణయాలను ప్రపోజ్ చేయడం జరిగింది . ఇవన్నీ గవర్నమెంటాఫ్ ఇండియా నుండి అప్రూవ్ అయి వస్తున్నాయి . త్వరలోనే ఈ సంవత్సరం ఈ పనులు ప్రారంభం చేస్తామని మనవి చేస్తున్నాను . దీనికి ప్రభుత్వం చాలా ప్రాముఖ్యత నిస్తుందని మనవిచేస్తున్నాను .

## మహబూబ్ నగర్ జిల్లా, కల్వకుర్తిలో గుడ్డి, చెవిటి, మూగవారికి ప్రత్యేక పాఠశాలను నెలకొల్పుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .130-ఎ (2784 -ఎన్)

శ్రీ జి . జైపాల్ యాదవ్ (కల్వకుర్తి) : గౌరవనీయులైన గిరిజన సంక్షేమ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ?

అ . మహబూబ్‌నగర్ జిల్లా, కల్వకుర్తి లో గుడ్డి, చెవిటి, మూగవారికి ప్రత్యేక పాఠశాలను నెలకొల్పడానికి సంబంధించిన ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ?

ఆ . అయినచో, ఎప్పటిలోగా వాటిని నెలకొల్పుతారు ?

**గిరిజన వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎం . మణి కుమారి)**

అ . లేదండీ

ఆ . ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ జి . జైపాల్ యాదవ్ : ప్రకృతి శాపం వలన దురదృష్టవంతులైన అంధ, బధిర, వికలాంగులకు రాష్ట్రంలో ఎన్ని పాఠశాలలు వున్నాయి? ఇందులో ఎంతమంది విద్యార్థి విద్యార్థినులు ఉన్నారు ? వారికి ఎన్ని వసతిగృహాలలో ఎటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు ? మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తిలో మరొక పాఠశాల కావాలని కోరడం జరిగింది . మొన్న అక్కడ జరిగిన జాతీయ వికలాంగుల దినోత్సవానికి 1000 మందికి పైగా విద్యార్థులు రావడం జరిగింది . రాష్ట్రం గాని, కేంద్రం గాని వారికి ఏ విధమైన సహాయం కల్పిస్తున్నారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ మతి ఎం . మణికుమారి : అధ్యక్షా, రాష్ట్రంలో మొత్తం వికలాంగులకు 10 పాఠశాలలు ఉన్నాయి . అంధులకు 5, బధిరులకు 5 మొత్తం 1650 మంది విద్యార్థులు విద్య నభ్యసించడం జరుగుతోంది . మహబూబ్ నగర్ జిల్లాలో 100 మందితో 1986 నుండి రెసిడెన్షియల్ పాఠశాలను నిర్వహించడం జరుగుతోంది . బధిరులకు సంబంధించి ప్రత్యేకంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఒకటి, హైదరాబాదులో మరొక రెసిడెన్షియల్ పాఠశాలను నిర్వహించడం జరుగుతోంది వారికి ఎటువంటి వసతులు ఏర్పాటు చేస్తున్నారని అడిగారు . 1 నుండి 7వ తరగతి వరకు చదివే వారికి రు 270 చొప్పున మెస్ చార్జీలు ఇస్తున్నాము . 8 నుండి 10 వ తరగతి చదివే వారికి రు 330 మెస్‌చార్జీలుగా ఇవ్వడం జరుగుతోంది . కల్వకుర్తిలో ఏర్పాటుచేస్తారా అని అడిగారు . ఇప్పటికే మహబూబ్ నగర్‌లో ఉంది కాబట్టి మరల ఇంకొక స్కూలు ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ చేయలేదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . రాష్ట్రంలో మరో 2 స్కూల్స్ ఇటువంటి పాఠశాలలు లేని జిల్లాల్లో ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నామని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, మలక్‌పేటలోని మూగ, బధిర విద్యార్థుల పాఠశాలను అక్కడ నుండి వెకేట్ చేయించాలని ఆదేశాలు ఇచ్చినట్లుగా తెలిసింది. అందుకు నిన్ననే పిటీషన్ స్పీకర్‌గారికి ఇవ్వడం జరిగింది. దీనిని వెకేట్ చేయించి ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు ? మూగవారికి, మాటలు వచ్చినవారికి కూడా అక్కడ ట్రాన్స్‌లేటరు లేకపోవడం వలన రెసిడెన్షియల్ స్కూల్లో చాలా ఇబ్బంది వస్తున్నది. అందువలన ఒక ట్రాన్స్‌లేటరును అక్కడ అపాయింట్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

శ్రీమతి ఎం. మణికుమారి : అధ్యక్షా, అక్కడ మలక్‌పేటలో వెకేట్ చేయిస్తున్నామంటే స్వంత బిల్డింగు అక్కడ లేనందున స్వంతభవనం కట్టించి దానికి షిఫ్ట్ చేయాలనే ఉద్దేశ్యంతో చేయడం జరిగింది. పనిచేస్తున్న హాస్టల్స్‌ను మూసివేసే ప్రతిపాదన లేదు. షిఫ్టింగ్ విషయంలో విద్యార్థుల అభిప్రాయాలను కూడా సేకరించి ఆ విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అది సెంటర్లో ఉంది. గత 30 సంవత్సరాల నుండి అక్కడే వుంది కాబట్టి అక్కడే వసతిగా ఉందని, వారంతా అక్కడే వుండాలని కోరుకుంటున్నారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేదు. ఎందుకు మార్చాలనుకుంటున్నారు ?

శ్రీ మతి ఎం మణికుమారి : అది రెంటెడ్ బిల్డింగ్. స్వంత భవనానికి మార్చాలని ఉద్దేశ్యంతో చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : స్వంత భవనం లేదు.

శ్రీమతి ఎం. మణికుమారి : కట్టాలనే ప్రతిపాదన ఉంది.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : ప్రతిపాదన కొరకు ఇప్పుడే ఖాళీ చేయించడం అన్యాయం కదా ? బయట ఎక్కడయినా బిల్డింగు కట్టి అది దీనికంటే వసతిగా వుండి అక్కడ నుండి మారుస్తున్నారు అంటే అర్థం వుంటుంది గానీ మీకు ఎక్కడో కడతాము ఖాళీ చేయించి అంటే వారికి మాట్లాడడం రాదు. ...

శ్రీమతి ఎం. మణికుమారి : అక్కడే వుండేట్లు పరిశీలిస్తాము.

శ్రీ జి. జైపాల్ యాదవ్ : అధ్యక్షా, కల్వకుర్తిలో సుమారు 20 మండలాల్లో 550 వరకు వికలాంగులు వున్నారు. వారు దూరప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే చాలా కష్టం. అది చాలా వెనుకబడినప్రాంతం, ఎక్కువగా ఎస్‌సి ఎస్‌టిలు వుండే ఏరియా కాబట్టి ఒక డఫ్ అండ్ డంబ్ స్కూలు ప్రారంభించితే బాగుంటుంది. తప్పకుండా దీనిని గురించి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎం మణికుమారి : అధ్యక్షా, ఇప్పటికే మహబూబ్‌నగర్‌లో ఉంది. ఇటువంటి పాఠశాలలు లేని జిల్లాలకు ప్రయారిటీ ఇస్తే బాగుంటుందనే ఉద్దేశ్యం ఉంది. గౌరవసభ్యులు చెప్పినదానికి అక్కడ పరిశీలించి ఎంతమంది ఉన్నారో చూచిన తరువాత పరిశీలించి తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలోని వివిధ ఆసుపత్రులలో వినియోగచార్జీలు వసూలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.130-బి(2783 -సి)

సర్వశ్రీ నోముల నరసింహయ్య, సున్నం రాజయ్యః గౌరవనీయులైన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. వివిధ ఆసుపత్రులలో ' డెవలప్‌మెంట్ కమిటీ ' ల ద్వారా వినియోగ చార్జీలను వసూలుచేస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసునా ?

ఆ. ఆసుపత్రులలో వినియోగచార్జీలను వసూలు చేయడం వలన పేదలు, వైద్యం అవసరం ఉన్నవారికి కనీస వైద్య సదుపాయాన్ని నిరాకరిసున్న విషయం కూడా ప్రభుత్వానికి తెలుసా ?

ఇ. అనారోగ్యాలతో బాధపడుతున్న ప్రజలు తమ అనారోగ్యానికి చికిత్స పొందడం తమ ప్రాథమిక హక్కు అని గుర్తించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

ఈ. లేనట్లయితే, కారణాలు వివరించండి .

**వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి (డా. ఎస్ అరుణ)**

అ. అవునండీ

ఆ. లేదండీ, వినియోగచార్జీలను వసూలుచేయడం వలన పేదలు, వెద్యం అవసరమయిన వారికి కనీస వైద్య సదుపాయాన్ని నిరాకరించడంలేదు . జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులలో తెల్లకార్డులు లేనివ్యక్తుల నుండి మాత్రమే వినియోగ చార్జీలను వసూలుచేయడం జరుగుతున్నది . బోధన ఆసుపత్రులలో అందించే వివిధ సేవలకుగాను లాంఛనంగా రోగులనుండి ఆసుపత్రులు స్వచ్ఛందంగా విరాళాలను వసూలు చేస్తున్నాయి . ఈ విధంగా వసూలు చేసిన మొత్తాన్ని ఆసుపత్రుల అభివృద్ధి కోసం ఖర్చుచేయడం జరుగుతున్నది .

ఇ. ప్రభుత్వం పేదలకు కనీస వైద్య సదుపాయాన్ని అందిస్తున్నది .

ఈ. ఈ ప్రశ్నకు తావులేదు .

శ్రీ సున్నం రాజయ్య ః మంత్రిగారు చెప్పిన సమాధానం సంతృప్తికరంగా లేదు . ఏరియా ఆసుపత్రులు, జిల్లాస్థాయిలో గానీ, రాష్ట్రస్థాయిలో గానీ ఎన్ని ఆసుపత్రులలో చార్జీలు వసూలు చేస్తున్నారు ?. వైట్‌కార్డు లేనివారి దగ్గర నుండి మాత్రమే వసూలు చేస్తున్నారనేది యదార్థం కాదు . అన్ని హాస్పిటల్స్‌లోనూ, ఆపరేషన్ చేయాలన్నా, వైద్యం చేయాలన్నా ఫీజు వసూలు చేయకుండా నడవడంలేదు . యధారాజా తథా ప్రజాగా నడుస్తున్నది .

డా . ఎస్ అరుణ ః మేడమ్, జిల్లాస్థాయి హాస్పిటల్స్‌లో గానీ , ఏరియా ఆసుపత్రులలో గానీ ఆంధ్రప్రదేశ వైద్య విధాన పరిషత్ క్రిందకు తీసుకుని వచ్చి దేశంలోనే మొదటిస్థానానికి తెచ్చేందుకు ప్రయత్నం చేయడం జరుగుతోంది . వీటన్నింటికీ స్పెషల్‌గా చాలా ఖరీదైన అధునాతనమైన ఎక్విప్‌మెంట్ తెచ్చిపెట్టడం జరిగింది . రాబోయేకాలంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎక్విప్‌మెంట్ గాని తప్పనిసరిగా సస్టెయినబుల్‌గా డెవలప్‌మెంటల్‌గా చేసుకోలేకపోతే అవి నిరుపయోగం అయ్యే అవకాశం ఉంది . దానికోసం చాలా మినిమం చార్జీలు వసూలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి వైట్‌కార్డు హోల్డర్లకు, పేదవారికి వారికి వైట్‌కార్డు లేకపోతే అక్కడి సూపరిటెండెంట్ గాని, హెచ్‌డి గానీ చెబితే ఎక్కడా వసూలు చేసే అవకాశం లేదు . బిలో పావర్టీ లైన్ వారికి హాస్పిటల్స్‌లో ఎటువంటి ఫీజు వసూలు చేయడంలేదు . ఇది ఒక సాహసోపేతమైన చర్యగా రాబోయేకాలంలో ఎబవ్ పావర్టీ లైన్ వారి దగ్గర నుండి మినిమం వసూలు చేయకపోతే జిల్లా

లెవెల్లో సరైన వైద్య సదుపాయం చేసే అవకాశం ఉండేందుకు ఖచ్చితంగా ఇటువంటి చర్య చేపట్టడం జరిగింది. ఆ తరువాత మిషనరీ పాడైపోతే చిన్న డెవలప్‌మెంట్ కావాలన్నా చాలా కష్టం అవుతుంది . అందువలన హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ చిన్న చిన్న మొత్తాలను వసూలుచేసి ఎవరికీ ఇవ్వకుండా ఆ హాస్పిటల్‌కే పూర్తిగా ఇవ్వడం కోసం ప్రభుత్వం ఈ డబ్బు ఖర్చు చేస్తుంది . ఇందులో ఎటువంటి సందేహం లేదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

ఉ. 10.20

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి :- అధ్యక్షా, ఈ ప్రశ్నకు మంత్రి గారు సమాధానము చెపుతూ, యూజర్స్ ఛార్జీలను వసూలు చేస్తున్న మాట వాస్తవమని అన్నారు. Is it a fact that in the World Bank Document No.15901, A.P.Agenda for Economic Reforms, it is stated that rise in user charges, particularly at the secondary and tertiary level to recover 15 - 20% of the cost in three years అని ఉన్న మాట వాస్తవమా ? అట్లాగే 24.4.2000 న the present Hon'ble Health Minister stated that the Government proposes to establish patient friendly hospitals by providing accommodation to private hospitals in Government hospitals to extend some of the health services the public sector hospitals are able to provide. Is it a fact? అంటే ప్రభుత్వాసుపత్రులలో ప్రయివేటు ఆసుపత్రులను నుడుపుకోడానికి ' పేషంట్ ఫ్రెండ్లీ' ఆసుపత్రులను నడిపిస్తామని 24.4.2000న మీరు చెప్పారు. ఆ మాటయొక్క అర్థమేమిటి ?

శ్రీ ఇ.దయాకరరావు :- అధ్యక్షా, ప్రభుత్వాసుపత్రులలో పేద వారి నుండి సొమ్ము వసూలు చేయడం లేదని మంత్రి గారు చెప్పారు చాలా సంతోషం. మా ప్రాంతములో ఉన్న ఎమ్.జె.ఎమ్. ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీలో శ్రీ ధర్మారావు గారు, సారయ్యగారు, నేను సభ్యులుగా ఉన్నాము. కొంత సొమ్మును ఉన్నత వర్గాల వారి నుండి వసూలు చేయాలని అన్నాము. కొద్దిగా ఎమ్.జె.ఎమ్. ఆసుపత్రి రూపు రేఖలు మార్చడం జరిగింది. ఆసుపత్రుల్లో ఒకటి, రెండు మాసాల్లో రిటైర్ కాబోతున్న వారిని సూపరింటెండెంట్స్‌గా నియమించడం జరుగుతోంది. దీని వల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. అట్లా కాకుండా మినిమం రెండు సంవత్సరాలైనా సర్వీసు ఉండే వారిని సూపరింటెండెంట్స్‌గా వేస్తే బాగుంటుంది. ఈ విషయం ఆలోచించాలని కోరుతున్నాను.

ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేసే నాల్గవతరగతి సిబ్బందిని జిల్లా మొత్తంలోకి ఎక్కడికైనా బదిలీ చేసే అవకాశాన్ని కల్పించాలి. ఆసుపత్రుల్లో ఏదైనా అవకతవకలకు వారు పాల్పడినప్పుడు సస్పెండ్ చేసి, అక్కడే రి ఇన్‌స్టేట్ చేయడం వల్ల వారికి భయం లేకుండా పోతోంది. కాబట్టి, నాల్గవతరగతి సిబ్బందిని జిల్లా మొత్తంలో ఎక్కడికైనా బదిలీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వాసుపత్రులలో ఉన్న డాక్టర్లు, స్పెషలిస్టుల వేకెన్సీలను వెంటనే బర్తీ చేసి, ఆసుపత్రుల యందు ప్రత్యేక శ్రద్ధని చూపించాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, యూజర్ ఛార్జీలను వైట్ కార్డు హోల్డర్స్ నుండి వసూలు చేస్తున్న మాట వాస్తవమా? కాదా ? చెప్పండి. మేము పబ్లిక్ అకౌంట్స్ కమిటీతో ఏలూరు వెళ్ళినప్పుడు వైట్ కార్డ్ హోల్డర్స్ కలిగి ఉన్న ఎస్.సి., ఎస్.టి. మరియు బి.సి. లకు కూడా మినహాయింపు ఇవ్వడం లేదు. జిల్లా రెవ్యూలో కూడా మేము చెప్పడం జరిగింది. ఉస్మానియా ఆసుపత్రిలో ' ఎకో ' టెస్ట్ నిమిత్తం మూడు వందల రూపాయలు వసూలు చేస్తున్నారు. కార్పోరేటు ఆసుపత్రుల్లో 5

వందల రూపాయలు తీసుకొంటున్నారు. సామాజిక సేవలు చేయాలని రాజ్యాంగం స్ఫూర్తి నిచ్చింది. దీనిని మీరు ఉల్లంఘిస్తున్నారా ? ప్రపంచ బ్యాంకు డాక్యుమెంట్ గురించి డా.మైసూరారెడ్డి గారు ప్రస్తావించారు. ఆ విషయం గురించి కూడా చెప్పాలని కోరుతున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి :- అధ్యక్షా, యూజర్స్ ఛార్జీలను వేయడం వల్ల ఎంత సొమ్ము వసూలౌతోంది. వసూలైన సొమ్మని ఎవ్విధంగా వినియోగిస్తున్నారు ? వసూలు కాబడిన సొమ్ముతో ఎంత ఇక్విప్‌మెంట్ కొన్నారు. యూజర్స్ ఛార్జీలను పెట్టిన తరువాత పేషంట్స్ రావడం లేదని తెలిసింది. అది ఎంతవరకు నిజం . చెప్పాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునితా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) :- అధ్యక్షా, దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారి నుండి మాత్రమే యూజర్స్ ఛార్జీలు వసూలు చేయడం జరుగుతోందని మంత్రి గారు సమాధానం చెప్పారు. ప్రభుత్వాసుపత్రులలో పేద వారికి ఉచితముగా వైద్య సెవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ ఆసుపత్రులను నెలకొల్పడం జరిగింది. కానీ వాస్తవముగా వెళ్లి చూస్తే పరిస్థితులు వేరుగా ఉన్నాయి. డెలివరీ నిమిత్తం ఒక పేద మహిళ ప్రభుత్వాసుపత్రికి వెళితే అక్కడి సిబ్బంది ఇబ్బందులు పెడుతూ, రూ. 5 వందల వరకు వసూలు చేస్తున్నారు. సిబ్బంది ట్రాన్స్‌ఫర్‌లు ప్రభుత్వాసుపత్రుల్లో లేకపోవడం వల్ల గత 20,25 సంవత్సరాలుగా అక్కడే పనిచేయడం వల్ల వారు ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నారు. కాబట్టి, సిబ్బందిని బదిలీ చేసే విధానం పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) :- అధ్యక్షా, యూజర్స్ ఛార్జీల ద్వారా వసూలు చేస్తున్న సొమ్ము ని బ్యాంకులో జమ చేస్తున్నారా ? జమ చేసిన సొమ్మని, విత్‌డ్రా చేయడానికి చెక్ పవర్స్ సూపరింటెండెంట్‌కి ఉన్నాయా ? లేవా ? డెవలప్‌మెంట్ కమిటీలో వేసిన వారికి జాయింట్ చెక్ పవర్ ఉందా ? దీనిపై ఆడిట్ చేస్తున్నారా ? యుటిలైజేషన్ ఎంతవరకు జరుగుతోంది ? నెలకొక పర్యాయమే డ్రా చేస్తున్నారా ? లేక ఎప్పుడు పడితే అప్పుడు డ్రా చేస్తున్నారా ? మంత్రి గారు అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా. ఎస్. అరుణ :- అధ్యక్షా, ఆసుపత్రుల అభివృద్ధి నిమిత్తమే యూజర్స్ ఛార్జెస్ పెట్టడం జరిగింది. మైసూరారెడ్డి గారు మాట్లాడుతూ వరల్డ్ బ్యాంకు డాక్యుమెంట్ నెం. 15901 ప్రకారముగా యూజర్స్ ఛార్జెస్ కలెక్ట్ చేస్తున్న మాట వాస్తమా ? కాదా? అని అడిగారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రయివేటు అసుపత్రులను అలౌ చేస్తున్నారా ? లేదా ? అని కూడా అడిగారు. కొన్ని చోట్ల రౌండ్‌ది క్లాక్ పనిచేసే ఆసుపత్రుల్లో స్పెషలైజేషన్ సర్వీసెస్ యుటిలైజ్ చేసుకోడానికి, గైనాకాలజిస్టులను, పీడియాట్రీషన్‌లను పిలిపించి వారికి రూ.5 వందలు ఇచ్చి, వారి సర్వీసెస్ తీసుకొనే విధంగా జీ.ఓ. జారీచేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ (ఎ.పి.వి.వి.పి) ఆసుపత్రుల్లో 1997-98వ సంవత్సరంలో రూ. 24.29 లక్షలు, 1998-99లో రూ. 31.74 లక్షలు, 1999-2000 సంవత్సరంలో రూ. 55.83 లక్షలు వసూలు చేయడం జరిగింది. వీటితో ప్రత్యేకముగా ఆసుపత్రుల్లో ఎక్విప్‌మెంట్ బాగుచేయించడానికి, పారిశుధ్యం, ఇతర వస్తువులు కొనడానికి ఆ సొమ్ము నంతా ఖర్చు చేయడం జరిగింది. సభ్యులు నోముల నర్శింహయ్య గారు మాట్లాడుతూ 'వైట్ కార్డు హోల్డర్స్'' నుండి సొమ్ము కలెక్ట్ చేస్తున్నామని చెప్పారు. వారి వద్ద నుండి సొమ్ము వసూలు చేసే పరిస్థితి లేదని తెలియజేస్తున్నాను. అటువంటి సంఘటన ప్రత్యేకముగా ఏదైనా ఉంటే అది నా దృష్టికి తీసుకువస్తే, వసూలు చేసిన వారిపై నేను చర్యలు తీసుకొంటాను. పెట్టిన రేట్లను తగ్గిస్తే బాగుంటుందని చెప్పారు. టీచింగ్ ఆసుపత్రుల్లో రేట్స్‌ని ఫిక్స్ చేయడం కుదరలేదు.

ఉ.10.30

ఎందుకంటే కొన్ని ఏరియాస్ అన్‌డెవలప్డ్ ఏరియాస్ ఉన్నాయి, కొన్ని ఏరియాస్ డెవలప్డ్ ఏరియాస్ ఉన్నాయి. వీటిని కొద్దిగా పరిశీలించి అతి తక్కువ రేట్లుకు వచ్చే దానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. యూజర్సు చార్జిల అన్నీ కూడా రాబోయే కాలంలో ఖచ్చితంగా ఆసుపత్రులు సెల్ఫ్ సస్టైన్‌బుల్‌గా ఉండవలసిన అవసరం వుంది. మనం ప్రీవియస్‌గా చూశాము. కాకినాడ ఆసుపత్రిలో యూజర్సు చార్జీలు పెట్టిన తరువాత చాలా డెవలప్ అయినది. అది కూడ ఎక్సేరే,ఎ.సి. మిషన్సు కొనుక్కోడానికి, అప్పుడు 50 శాతం పేషెంట్సు అడ్మిట్ అయ్యేవారు ఇప్పుడు 90 శాతం వరకు పేషెంట్సు అడ్మిట్ అవుతున్నారు. యూజర్సు చార్జీలు పెట్టిన తరువాత పేషెంట్సు కనిపించడం లేదన్నారు అది ఖచ్చితంగా అవాస్తవం . ఎక్కడెక్కడ ఇన్‌స్ట్రుమెంట్సు బాగాలేదో వెంటనే వాటిని రివైవ్ చేశాము. పేషెంట్సుకు కూడా కంఫర్టబుల్‌గా వున్నది. ఎక్విప్‌మెంటు బాగు చేసేవిషయంలో, డాక్టర్సు నియామకం విషయంలో , పారామెడికల్ స్టాఫ్ అవసరమైన చోట ఈ ప్రభుత్వం ఖచ్చితంగా సర్వీస్ చార్జీస్ ఉపయెగించుకొని ముందుకు వెళతామని తమరి ద్వారా తెలియచేస్తు న్నాను.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి: మేడమ్ స్పీకర్ ......

మేడమ్ స్పీకర్: ఐయామ్ నాట్ ఎలౌ యనీబడీ, క్వొశ్చన్ అవర్ ఈజ్ ఓవర్, మైసూరారెడ్డిగారు మీరు ఇచ్చిన నోటీస్ నాకు అందింది. జిరో అవర్ అవనీయండి. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్

## జీరో అవర్

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: అధ్యక్షా, ఈ నాడు నెల్లూరు జిల్లాలో కష్టపడి పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధరకు అమ్మలేని ధైయనీయ పరిస్థితి. రైతు అన్న దాత అని దేశానికి వెన్నుఎముక అని మనందరం పొగుడుతున్నాము. నెల్లూరు జిల్లాలో నాన్‌డెల్టా ఏరియాలో పంటలు ఎండిపోయి కరువు తాండవిస్తూ వున్నది . డెల్టా ఏరియాలో ఆరుగాలం శ్రమించి ధారపోసి అప్పులు చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధరకు అమ్ముకోలేని పరిస్థి తి ముందు ఎన్నడూ లేని విధంగా ఈ రాష్ట్రంలో మా జిల్లాలో ఉందని చెప్పకతప్పదు. ఈ పరిస్థితిని తట్టుకోలేని రైతు ఆత్మహత్యకు పాల్పడుతున్నాడు అంటే పరిస్థితి ఎంత ధైయనీయంగా వున్నదో ఆలోచించవలసిన అవసరం వున్నది. ఇటువంటి పరిస్థితులలో రైతును ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి పంటకు మద్దతు ధర నిర్ణయించింది. ఈ జిల్లాలో సుమారు 16 లక్షల టన్నుల ధాన్యం పండింది. అందులో వినియోగదారుల అవసరాలకు 8 లక్షల టన్నులు పోగా మిగిలిన 8 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ఎఫ్.సి.ఐ. వారికి గోడౌన్‌లు లేక ఆలశ్యం అవుతోంది. రైతు పండించిన ధాన్యానికి క్వింటాలకు కనీస మద్దతు ధర 435 రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఇది మద్దతు ధర మాత్రమే గిట్టుబాటు ధర కాదు. రైతు ఆ ధరకు అమ్ముకోలేక మద్యదళారీలు, మిల్లర్లు మధ్యలో రైతు నష్టపోయి అన్యాయానికి దోపిడికి గురవుతున్నాడు. ఇటీవల మా జిల్లాలో వామపక్షాలు కాంగ్రేస్‌కు సంబంధించిన కిసాన్ సంఘాలు రాజకీయాలకు అతీతంగా అందరు కలసి ధర్నాలు, రాస్తారోకోలు, ఉద్యమాలు నిర్వహించాయి. అందులో నేను కూడా పార్టిసిపేట్ చేయడం జరిగింది. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర లేక నెల్లూరులో ఆత్మకూరు బస్‌స్టాండ్ దగ్గర పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద బస్తాలకు, బస్తాలు తగల పెట్టడం కూడా జరిగింది. ఈ ఉద్యమాల ఫలితంగా ఎఫ్‌సిఐ వారు 16 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. రైతులు వేలాది బస్తాలు కొనుగోలు కేంద్రాలకు తీసుకొనివస్తే నాసిరకం ధాన్యం అని ముద్రవేసి ఇంతవరకు ఒక క్వింటాలు కూడా కొనుగోలు చేయని పరిస్థితి జిల్లాలో ఏర్పడింది. అదే పంటను మిల్లర్లు మిల్లింగ్ చేస్తే ఎఫ్‌సిఐ వాళ్లు కొనుగోలు చేస్తున్నారు.

డా. ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పింది నోటు చేసుకున్నాను పరిశీలించి రైతును ఆదుకొనేందుకు అన్ని చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎం .ధర్మారావు:అధ్యక్షా, ఈ రాష్ట్రంలోని కార్పోరేట్ కళాశాలల్లో ఆత్మహత్యలకు గురవుతున్న విద్యార్థుల గాధ ఇంకా కొనసాగుతోంది. ఈనాడు పత్రికలో ప్రధానమైన అంశంగా 'కమిటీకి వివరాలు ఇవ్వనన్న ఇంటర్‌మీడియట్ బోర్డు' అని వచ్చింది.రాష్ట్ర ప్రభుత్వం అధ్యయన కమిటీ పేరుతోటి కొంతమంది అవినీతి పరులకు స్థానం కల్పించారు. ఇంటర్‌మీడియట్ బోర్డు సెక్రటరీ శ్రీనివాసరావు ఎంక్వైరీ కమిటీ సాఫీగా కొన సాగకుండా ఆటంకపరుస్తున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఎంక్వైరీ కమిటీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ నీరదారెడ్డి 10 అంశాలతో కూడిన ఉత్తరం వ్రాశారు. నీకు తెలియచేయవలసిన అవసరం లేదని కేవలం ఆత్మహత్యలు ఏ విధంగా జరుగుతున్నాయి అని తెలుసుకొనే దానికి అని చెప్పి ప్రత్యుత్తరం ఇంటర్‌మీడియట్ సెక్రటరీ వ్రాశారు. ఈ ఉత్తరప్రత్యుత్తరాలను మీకు పంపిస్తున్నాను. ఈయొక్క ఆత్మహత్యలు సంవత్సరం నుంచి కొనసాగుతుంటే ఈనాడు పత్రికలో ఇంకో అంశంగా రావడం జరిగింది.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, గౌరవ సభ్యులుచెప్పింది నోట్ చేసుకున్నాను. సంబందించిన మంత్రిగారికి తెలియచేస్తా ను. అప్లికేషన్ పంపిస్తామని అంటున్నారు. మాకు పంపిస్తే వుయివిల్ గెట్ ఎంక్వై రీ .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా,

మేడమ్ స్పీకర్: ఇంద్రసేనారెడ్డిగారు జిరో అవర్ గురించి ఏమి అనుకున్నాము సభ్యులు ఎవరు తెలియచేస్తారో, వారి పేరే ప్రభుత్వం నోట్ చేసుకోవడం జరుగుతుంది. వారు చెప్పిన తరువాత మళ్లీ మీరు లేచి చెబుతాము అంటే ఎట్లా? మొన్న ఒక ఇష్యూలో వారు రైజ్ చేసిన తరువాత రాజశేఖరరెడ్డిగారు అడిగితే అప్పుడు చెప్పడం జరిగింది. సేమ్ ఇస్యూ వారే చెబుతారు, వారికే ఇవ్వండి, ఏమి పద్ధతి అండీ.
ఉ.10-40

جناب سید سجاد-میڈم اسپیکر صاحبہ آندھرا پردیش کا ؤایکٹ سلاٹر جو اس وقت گائے کو کاٹ سکتے ہیں- جو وٹنری ڈاکٹر گائے کو اچھی نہیں ہے بیمار ہے بولے تو اس وقت کو کاٹا جاسکتا ہے- جب تک وٹنری ڈاکٹر کوئی سرٹیفیکٹ (Certificate) نہ دے اور جب ڈاکٹر کوئی سرٹیفیکٹ (Certificate) نہیں دے سکتا تو قانونی جرم ہے- وہ اگر ہلتی (Healthy-تندرست) ہے تو نہیں کاٹا جاسکتا ہے- بقر عید کی عید 6 تاریخ کو ہے- بکرے، بھینس، بیل اور دوسرے جانوروں کو حیدر آباد لایا جارہا ہے- اطراف واکناف ابراہیم پٹنم اور نارسنگی جہاں شہر کہ اندر آنے کے راستے ہیں- جہاں اطراف واکناف وشواہندو پریشد اور بجرنگ دل کے لوگوں نے کیمپ (Camp) کئے ہوئے ہیں- میرا حکومت سے مطالبہ ہے کہ ان فرقہ پرست تنظیموں پر نظر رکھیں-

(ONE HONOURABLE MEMBER)

ایک معزز رکن

آپ فرقہ پرست کیسا بولتے بھائی-

جناب سید سجاد- ہم فرقہ پرست برابر بولیں گے، ہم برابر بولیں گے، ہمارے کو حق ہے برابر بولیں گے ہم، ہم برابر بولیں گے، ہم آپ بولے تو خاموش بیٹھنے والے نہیں، ہم برابر بولیں گے، فرقہ پرست ہے- اگر ہلتی (تندرست) نہیں ہو تو بھی لوگ اس سرٹیفیکٹ کو لے کر پھاڑ دے رہیں ہیں- ان کو جو وٹنری ڈاکٹر سرٹیفیکٹ دیتے ہیں اس کو پھاڑا جارہا ہے- ان لوگوں پر نظر رکھیں- جو یہ اقدام کرنے جارہے ہیں اور جو بغیر سرٹیفیکٹ (Certificate) کہ جانور لا رہے ان پر آپ نظر رکھیئے اور ان کو گرفتار کر سکتے ہیں- لیکن سرٹیفیکٹ (Certificate) لانے کے بعد حکومت کا کام ہے کہ وشواہندو پریشد اور بجرنگ دل جو شہر کہ ماحول کو خراب کرنا چاہتے ہیں ان فرقہ پرستوں پر آپ کو نظر رکھنا پڑے گا- پچھلے دو تین سال سے شہر کے اطراف واکناف ان لوگوں نے جو غنڈہ گردی کر رہے ہیں ان پر آپ کو نظر رکھنا چاہیئے، ورنہ ہم خاموش بیٹھنے والے نہیں- ورنہ ہم بھی ان کا جواب دے سکتے ہیں-

محترمہ اسپیکر صاحبہ- yes منسٹر صاحب، منسٹر صاحب

جناب سید سجاد - میں آپ کو کہنا چاہتا ہوں بقر عید ہے (Interruption) آپ بات کیا کر رہے ہیں- آپ بیٹھئے ہم کو جو بولنا ہے ہم برابر بولیں گے، ہم برابر بولیں گے - آپ بیٹھئے ہم کو بولنا ہے بولیں گے -

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోడ్ (మహారాజ్‌గంజ్) :ఏం మాట్లాడుతున్నారు? ఆవులను కోస్తుంటే చూస్తూ ఊరికే ఉండమంటారా?

(బిజేపి. సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ టి.దేవేందర్ గౌడ్: ఇక్కడ గవర్నమెంటు ఉందండీ we will take care of it......దాని గురించి మీరిద్దరూ ఎందుకు వాదులాడుకుంటారు?

ٹی دیویندر گوڑ - جناب آپ بیٹھئے میں بتاتا ہوں -

ٹی یویندر گوڑ - جو سید سجاد ایم ایل اے صاحب بتائے اس کے بارے میں میں معلوم کرتا ہوں- اور یہ زیرو اور ہے آپ جو اشو
ریس ( Rase ) کئے ہیں اس کے بارے میں معلوم کرکے ہم ایکشن لیں گے -

(interruptions)

ٹی دیویندر گوڑ - غنڈہ گردی ہوئی تو اس کو ضرور روکیں گے- ہم لوگ کیا ہو رہا ہے پہلے اس کو معلوم کریں گے-

శ్రీ సున్నం రాజయ్య: మేడమ్ స్పీకర్, ఇది తునికాకుకు సంబంధించిన విషయం .ఏజన్సీ ఏరియాల్లోని గిరిజనులకు ఎండా కాలంలో ఆర్థికంగా ఆదుకునేటటువంటి తునికాకు నా నియోజకవర్గమైన భద్రాచలంలో ఎక్కువగా పండుతుంది. దీనికి సంబంధించి ఫిబ్రవరి ఎండింగ్‌లో మండ కొట్టుడు, కొమ్మ కొట్టుడు వంటి పనులు పూర్తయ్యాక ప్రోనింగ్ పనులు మొదలౌతాయి. ఆ తరువాత ఏప్రిల్ మెదటి వారంలో కోతకొస్తుంది. కాని ఇప్పటి వరకు తునికాకు సేకరణకు సంబంధించిన పనులు మొదలు కాలేదు. ఈ పనులను కొంతమంది కాంట్రాక్టర్లు గిరిజనుల పేరుతో తమకు అప్పగించమని నమోదు చేసుకోవడం జరిగింది. ప్రస్తుతం సేకరణకు సంబంధించిన కేసు కోర్టులో పెండింగ్‌లో ఉన్నది. కోర్టు ఉత్తర్వులు వచ్చేవరకు ప్రభుత్వంసేకరణ చర్యలు ప్రారంభించాలి.ఫలితంగా గిరిజనుల , పేద కుటుంబాల వారికి జీవనాధారం లభిస్తుంది. ఎందుకంటే కాట్రాక్టర్లు పక్కనేవున్న ఛత్తీస్‌గఢ్‌లో తక్కువ ధరలు వేలం పాటలు పాడి మన దగ్గర ధరలు ఎక్కువగా వున్నాయని ఇక్కడి వారిని నిర్లక్ష్య చేస్తున్నారు. అందువల్ల పేద కుటుంబాల వారిని ఆదుకోడానికి వెంటనే చర్యలు చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.అయ్యన్న పాత్రుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది. కోర్టు ఉత్తర్వులు అందిన వెంటనే సీజన్ ప్రారంభమయ్యే లోగా వెంటనే తగినచర్యలు తీసుకోడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతుంది.

శ్రీ కె.మోహనరావు (పాతపట్నం) : అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం నియోజకవర్గంలో హీరమండలంలో ఉన్న గొట్టా బ్యారేజి వద్ద ప్రతి సంవత్సరం జూన్ నెలలో తలుపులు మూసి కెనాల్ ద్వారా నీరు పంపిస్తారు.అక్కడ నీరు అధికం కా వడం వల్ల కల్లకు, జిల్లేడుపేట, అవలింగి, కొమ్మనాపల్లి గ్రామాల్లో గల పల్లపు ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి. ఇలా దాదాపు పది సంవత్సరాల నుండి మునిగిపోవడం వల్ల అక్కడ పంటలు కూడా సరిగా పండకపోవడం వల్ల అక్కడి సన్నకారు రైతులు వలస పోతున్నారు. ఈ మధ్యనే జాయింట్ కలెక్టర్ గారు సర్వే కూడా చేయించడం జరిగింది. ఇంకా కాంపెన్సేషన్ ఇవ్వలేదు. కాబట్టి రెవిన్యూ మంత్రి గారు దయచేసి వారికి తప్పనిసరిగా కాంపెన్సేషన్ ఇచ్చే విషయాన్ని పరిశీలించవలసిందిగా మనవిచేస్తున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I noted what the Hon'be Member has said about the back-waters. We will look into the matter and act as per the rules.

శ్రీ బి.సత్యానంద రావు (కొత్తపేట) : అధ్యక్షా, ఇది మేజర్ ఇరిగేషన్ మినిస్టర్ గారికి సంబంధించిన ప్రశ్న. తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాలోని పది వేల ఎకరాలకు సాగు నీరందించే గోదావరి నదికి గత 25 సంవత్సరాల కాలంలో మున్నెన్నడూ లేనివిధంగాఇన్‌ఫ్లో తగ్గడం వల్ల ఆ పది లక్షల ఎకరాలకు సాగు నీరు అందని పరిస్థితి ఏర్పడింది . తత్ఫలితంగా పంటల దిగుబడి తగ్గిపోయే ప్రమాదం కూడా ఏర్పడబోతోంది. ఈ పరిస్థితిని నివారించడం కోసం సీలేరు, కిన్నెరసాని రిజర్వాయర్ల నుండి సాగు నీరందించేఏర్పాట్లు చేయడం ద్వారా టేలెండ్ ప్రాంతాలలోనూ, ఎత్తు మీద ఉన్న ప్రాంతాలలోనూ సాగు నీరందేలా ఏర్పాట్లు చేయవలసిన అవసరముంది. ఎందుకంటే పంట ఇప్పటికే పాలు పోసుకొని పొట్ట మీద ఉన్నందువల్ల కనీసం మార్చి 15 వరకు ఈ ఏర్పాటు చేయడం జరిగితే కొంతవరకైనా దిగుబడిని పొందే అవకాశముంటుంది. ఈరోజు వరకు సాధారణంగా 15 క్యూసెక్కుల వరకునీరు అందే అవకాశమున్నప్పటికీ ప్రస్తుతం కేవలం 8వేల క్యూసెక్కుల నీటితోనే సరిపెట్టుకోవడం జరుగుతున్నది. కనీసం ఈ మార్చి 15వ తేదీ వరకైనా కిన్నెరసాని, సీలేరు రిజర్వాయర్ల నుండి సాగునీరు అందించే ఏర్పాట్లు చేసినట్లయితే ఈ రబీ పంట దిగుబడి కొంతవరకునా దక్కే అకాశముంటుంది. కాబట్టి ఈ పది లక్షల ఎకరాలకు సంబంధించిన రైతాంగానికి సాగు నీరు అందించే ఏర్పాట్లు చేయవలసిందిగా గౌరవ మంత్రివర్యులను మీ ద్వారాకోరుతున్నాను.

ఉ 10.50

అదేవిధంగా 1988లోనూ, 1994లోను ఈవిధమైన పరిస్థితులు ఏర్పడడం జరిగింది. కావున ఇటువంటి ఇబ్బందులు కలుగకుండా శాశ్వత పరిష్కార మార్గాలు కనుగొని, తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి. కృష్ణయాదవ్: గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయాన్ని సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Now let us take up petitions.

## అర్జీల సమర్పణ

శ్రీ అయ్యాజి వేమ మానెపల్లి (నగరం) : వెస్ట్ గోదావరి జిల్లాలోని గీతా రెసిడెన్షియల్ స్కూల్‌లో వాటర్ ట్యాంక్ కూలిపోవడం వల్ల బాలనాగు అనే విద్యార్థి చనిపోవడం జరిగింది. ఈవిషయాన్ని అధికారులు మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ పిటిషన్‌లో అన్ని వివరాలు వున్నాయి, దాన్ని మీకు పంపిస్తున్నాను. ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించడం జరిగింది. )

శ్రీ టి . వెంకటేశ్వర్లు (బూర్గంపహడ్) : అధ్యక్షా, రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో తునికాకు సీజన్ మొదలైంది. ఈవిషయానికి సంబంధించి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ పిటిషన్‌లో తెలియజేయడం జరిగింది. కావున దీనికి సంబంధించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ఈ పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించడం జరిగింది.)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో పని చేస్తున్నటువంటి సెక్యూరిటీ గార్డులకు కమిషనర్ ఆఫ్ లేబర్, హైదరాబాదు వారి గజిట్ నోటిఫికేషన్ నెం . 263 ప్రకారం తమకు కనీస వేతనాలు ఇప్పించవలసిందిగా కోరుతూ వారు ఈ పిటిషన్‌ను ఇచ్చారు. దీన్ని మీకు పంపిస్తున్నాను. ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి వారికి కనీస వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

( గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించడం జరిగింది.)

డా.ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డిః అధ్యక్షా, ఇది ప్రైమరీ స్కూల్స్‌కు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కు సంబంధించిన సమస్య . మహబూబ్‌నగర్ జిల్లాలో 1985వ సంవత్సరంలో 14 స్కూల్స్ రికగ్నైజ్ అయ్యాయి. ఈవిషయం సంబంధిత అధికారులకు కూడా ఫార్‌వర్డ్ అయింది. కావున దీనికి సంబంధించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ఆ స్కూల్స్ వారు పెట్టుకున్న పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించడం జరిగింది.)

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఎన్.ఎం .ఆర్. లకు సంబంధించి హైకోర్టు ఒక తీర్పు ఇచ్చింది. అయితే దానిమీద ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లడం వల్ల వేలాది మందికి ఇబ్బంది కలుగుతోంది. కావున ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ, ఎన్.ఎం .ఆర్ .లు పెట్టుకున్న పిటిషన్‌ను పంపిస్తున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించడం జరిగింది.)

డా. జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటు వారు 1600 పారా మెడికల్ పోస్టులను భర్తీ చేయడం కోసం నవంబర్‌లో నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. కేవలం క్వాలిఫైయింగ్ ఎగ్జామినేషన్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా కాకుండా రిటెన్ టెస్టు పెట్టి అందులో వచ్చిన మార్కుల ఆధారంగా పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ కొంతమంది పిటిషన్ ఇచ్చారు, దాన్ని మీకు పంపిస్తున్నాను. దయచేసి ప్రభుత్వం ఈవిషయంపై ఆలోచించి, రిటెన్ టెస్ట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించడం జరిగింది.)

శ్రీ జి.వెంకటరెడ్డి (దుగ్గిరాల) ః అధ్యక్షా, ఇది అగ్రికల్చర్ మినిస్టర్‌కు సంబంధించిన విషయం . తెనాలిలో ఎ.డి. గా పనిచేస్తు న్న పి. వెంకటేశ్వర్లును ఎసిబి వారు ట్రాప్ చేసి న తర్వాత సస్పెండ్ చేయడం జరిగింది. అయితే మళ్లీ నాలుగు రోజుల్లోనే అతనికి అక్కడే పోస్టింగ్ ఇచ్చారు. కావున ఈవిషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ, దీనికి సంబంధించిన పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించడం జరిగింది.)

డా .కె.లక్ష్మణ్ (ముషీరాబాద్) ః మేడమ్, విజయవాడలోని శ్రీ హఠయోగి గోవింద బాబాజీ ఆశ్రమంలో వుండే కొన్ని శిలాశాసనాలు, శిలాఫలకాలు అక్రమంగా తొలగించబడ్డాయి. అదేవిధంగా ఆ స్థలం కూడా ఆక్రమణకు గురవుతోంది. ఆ శిలా

ఫలకాలను, శాసనాలను తిరిగి అదే స్థానంలో వుంచడానికి సంబంధించి పిటిషన్ ఇచ్చారు. కావున వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించడం జరిగింది.)

శ్రీ వి. వరద రామారావు (తెర్లాం) : మేడమ్, ఒక ఇండివిడ్యువల్‌కు ఎక్సైజ్ డిపార్టుమెంటు తరపున డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌వారు రూ. 8లక్షల బ్యాంకు గ్యారంటీ ఇచ్చారు. అది ఆ ఇండివిడ్యువల్ నుంచి రికవరీ కాలేదు. అన్ని వివరాలున్న ఈ పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను. ఈవిషయానికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించడం జరిగింది.)

## ప్రభుత్వ బిల్లు

## 2001, ఆంధ్ర ప్రదేశ్ సహకార స్పిన్నింగ్ మిల్లుల (క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు

SRI P.BHUMANNA : Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Spinning Mills (Regulation) (Amendment) Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Spinning Mills (Regulation) (Amendment) Bill, 2001."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## 2001-2002 సం. నకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

### గ్రాంట్ల కొరకు అభ్యర్థన ---రెండవ రోజు

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం . | **XXXIII** | -- | అల్పసంఖ్యాకవర్గాల సంక్షేమం |
| అభ్యర్థన నెం . | **XXX** | -- | సాంఘిక సంక్షేమం |
| అభ్యర్థన నెం . | **XXXV** | -- | మహిళా, శిశు సంక్షేమం |
| అభ్యర్థన నెం . | **XXXI** | -- | గిరిజన సంక్షేమం |
| అభ్యర్థన నెం . | **XXXIV** | -- | వికలాంగుల సంక్షేమం |
| అభ్యర్థన నెం . | **XXXII** | -- | వెనుకబడిన తరగతుల |

SRI B.V.MOHAN REDDY, (Deputising the Minister for Municipal Administration, Urban Development and Minorities Welfare): Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.34,39,56,000/- under Demand No.XXXIII - Minority Welfare."

SMT.K.PUSHPALEELA : Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.597,87,50,000/- under Demand No.XXX - Social Welfare."

SMT.S.SARASWATHI : Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.313,22,02,000/- under Demand No.XXXV - Women and Child Welfare."

SMT.M.MANI KUMARI : Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.320,85,62,000/- under Demand No. XXXI - Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.21,76,95,000/- under Demand No. XXXIV - Disabled Welfare."

SRI N.NARSIMHA RAO : Madam Speaker, I beg to move

:

"That the Government be granted a sum not exceeding Rs.292,74,73,000/- under Demand No. XXXII - Backward Classes Welfare."

MADAM SPEAKER: Demands moved. Cut Motion Nos.90 to 206 are deemed to have been moved.

## సభా కార్యక్రమము

డా. ఎం .వి .మైసూరారెడ్డిః మేడమ్ స్పీకర్, కామినేని ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్‌కు ఎసెన్షియాలిటీ సర్టిఫికేట్ ఇచ్చిన విషయానికి సంబంధించి మొన్న జరిగిన డిస్కషన్‌లో కొన్ని విషయాలను మేము సభా దృష్టికి తీసుకొచ్చినపుడు, ఈ సభలో ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ, హైకోర్టు ఆదేశం మేరకు ఎసెన్షియాలిటీ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. కాని వాస్తవానికి ఈ ఎసెన్షియాలిటీ సర్టిఫికేట్‌కు సంబంధించి కోర్టు ఆదేశం ఏముందంటే, I direct third and fourth respondents (third respondent is N.T.R.University of Health Sciences and the fourth respondent is Chairman, Medical Council of India) herein to evaluate the application submitted by the petitioner dated 27-04-1998 with regard to establishment of a private medical college at Narketpalli, Nalgonda District without awaiting the essentiality certificate pending consideration of the same by the Government and pending further orders in the writ petition అని ఇచ్చారు. గవర్నమెంటుకు హైకోర్టు నుంచి ఎటువంటి ఆదేశం లేకపోయినా, ప్రభుత్వం వారు మారుతీ కమిటీకి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. అది మేము తప్పని మేమంటే, ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చామని నేను చెప్పలేదు, కేవలం రెఫర్ చేశామని ముఖ్యమంత్రిగారు అన్నారు. హైకోర్టు ఆదేశాలు లేవు, ఆ విషయాన్ని కేబినెట్‌లో డిస్కస్ చేసి ఆ విషయాన్ని మారుతీ కమిటీకి పంపించవలసిన అవసరమూ లేదు. లేకపోయినా గాని, నేను ఊరకే రెఫర్ చేశానని ముఖ్యమంత్రిగారు అన్నారు. కాని జాయింట్ సెక్రటరీ, మెడికల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైకోర్టులో ఒక అఫిడవిట్ ఫైల్ చేశారు. అందులో In pursuance of the instructions of the Government, Justice S.V.Maruti Committee have inspected the proposed Medical College at Narketpalli on 20-12-1998 and made its recommendation for grant of essentiality certificate." ఏదైతే ఊరకే రెఫర్ చేశామని చెప్పారో, అది పూర్తిగా ఈ సభను తప్పుదోవ పట్టించే విధంగా వుంది. వాళ్లు హైకోర్టులో కూడా సారీ చెప్పడం జరిగింది. I respectfully submit that in obedience to the orders of this Hon'ble Court, essentiality certificate was issued. I also respectfully submit that the entire batch of writ petitions were directed to be listed for final hearing and counters to be filed in the above batch of cases. A number of counters were prepared simultaneously. The above mistake crept in. I respectfully submit that the mistake stating "in obedience to" is not wilful or

deliberate. It is not my intention to mislead this Hon'ble Court. I express my unconditional apology for the mistake.
ఉ.11.00

ఇచ్చిన తరువాత కూడా మేము అడిగిన విషయాన్ని, ఈ సభలో తప్పుదోవ పట్టించే విధంగా ఉంది. అందులో మేము మీకు ముందే మనవి చేశాము. హైకోర్టు జస్టిస్ సిద్దప్పగారు తమ జడ్జిమెంటులో ఏమన్నారో చూడండి. Directions were given to the Committee. Now the High Court Judge has to follow the judgment of the Government. To follow the directions of the Government and in a way, it shows that the Judge has become subservant to the Government. And this is in no way in his submission upkeeping the dignity of the high office of the Judge of the High Court. I am not inclined to accept this contention అంటే ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారనే దాని గురించి. టు ఫాలో ది ఇన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ది కంటెన్షన్ అని కూడా చెప్పారు. ఆ జి.ఒ. చెల్లదన్నారు. మారుతి కమిటీని అపాయింట్ చేస్తూ ఇచ్చిన జిఒను చెల్లదని అన్నారు. హైకోర్టుకు వెళితే అప్పీల్ చేస్తే కనుక లోయర్ కోర్టు జడ్జిమెంటును అప్‌హోల్డ్ చేశారు. ఎస్సెన్షియాలిటీ సర్టిఫికెట్ కోసం కొత్త కమిటీ ఫార్మ్ చేయాలి. ఫార్మ్ చేసిన తరువాత మరల ఫ్రెష్ అప్లికేషన్సు ఇచ్చి ఎస్సెన్షియాలిటీ సర్టిఫికెట్ ఇవ్వవలసి ఉంటుంది. అటువంటి సమగ్రమైన సమాచారం ప్రశ్నోత్తరాల సమయంలో వచ్చినపుడు శాసనసభా నాయకుడైన ముఖ్యమంత్రిగారు శాసనసభను ఈ విధంగా తప్పుదోవ పట్టించడం, మిస్‌లీడింగ్ చేస్తూ డెలిబరేట్‌గా ఇన్ఫర్మేషన్ ఇచ్చినట్టు అవుతుంది. కాబట్టి ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయాలని, ఆ విధంగా దీనిని అడ్మిట్ చేయాలని నేను మీకు సబ్‌మిషన్ చేసుకుంటున్నాను.

శ్రీ కాగిత వెంకట్రావ్ (మళ్లేశ్వరం) : అధ్యక్షా, దక్కన్ క్రానికల్‌లో ఏడవ పేజీలో మిమ్ములను .........

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః అధ్యక్షా, నేను అడిగిన దాని మీద రూలింగు ఇవ్వండి.

MADAM SPEAKER: Yes, I know. I will give a ruling.

SRI Y.RAMAKRISHNUDU: Whenever any Member raises any particular issue, it will be raised on the Floor of the House. If he has any objection, he has every right to raise the issue again. చేసినప్పుడు గవర్నమెంట్ తరపున చెప్పుకునే అవకాశం ఉంటుంది. దానికి రిప్లై కూడా మా హోమ్ మినిస్టరుగారు చెబుతారు. ముఖ్యమంత్రిగారు ఇంకా రాలేదు కాబట్టి హోమ్ మినిస్టరుగారు రిప్లై చెబుతారు. ఇక్కడిచ్చిన నోటీసు చూస్తే ఐ హావ్ గాట్ సమ్ పాయింట్స్ అండ్ రూల్స్. ఎప్పుడైనా నోటీసు ఇచ్చినప్పుడు నోటీసుతోబాటు స్పెసిఫిక్‌గా డాక్యుమెంట్ కూడా ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. అతెంటికేటెడ్ డాక్యుమెంట్ ఉండాలి. Paper clipping cannot be a document according to our system. It can only be a source. For that, there is no objection. But the same cannot be taken as a document. అథెంటికేటెడ్ డాక్యుమెంటుతో నోటీసు ఇవ్వవలసి ఉంది. రెండవది కంపారిటివ్ స్టడీ గురించి కూడా ఇవ్వవలసి ఉంది. The Hon'ble Member should have gone into the proceedings as to what exactly the Government said on that day. Then while comparing the proceedings, he can quote his documents which are available with him. Then only in a comparative study, we can come to know as to whether the Government is right or wrong. ఆ విధంగా వారు సబ్‌మిట్ చేయలేదు. అదేవిధంగా ఇప్పుడు చెబుతున్నారు. We are also entitled to know as to what the Hon'ble Member is likely to raise the issue so that we can analyse or correct the thing or we may rebut the thing. B yéMæü$ÅÐðþ$…sŒý CÐèþÓÌôý§æþ$.

MADAM SPEAKER: Do you have any authenticated document with you?

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః అధ్యక్షా, నేను నా నోటీసుతోపాటు పేపర్ క్లిప్పింగ్, మరియు అతెంటికేటెడ్ డాక్యుమెంట్ కూడా పెట్టాను. నేను దానికి రెస్పాన్సిబిలిటీ తీసుకుంటాను. దానికి కావలసిన అతెంటికేటెడ్ డాక్యుమెంట్సు అన్నీ పంపిస్తాను

SRI Y.RAMAKRISHNUDU: I have no objection so far as to what has been raised by the Hon'ble Member on the Floor of the House. We will counter it. We will explain to that. But whenever a Member gives a notice under privilege, the same has to be supported by the authenticated document and not by a paper clipping. That is my point. Also, whenever the Government makes a statement, the Hon'ble Members have to take a copy of the proceedings. They can see as to what is the difference between the statement made on the Floor of the House and in the information in the documents they have and how it varies from the statement. Anyway, the Hon'ble Minister for Home is ready to answer on the subject.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః నేను ఇచ్చిన నోటీసు ప్రివిలేజ్‌కి సంబంధించింది. క్లియర్‌గా మీ డిస్క్రిషన్‌కి సంబంధించిన విషయం . ఇది ఖచ్చితంగా బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అని చెప్పాను . డెలిబరేట్‌గా ఈ సబ్జక్టును మిస్‌లీడ్ చేశారు . దీనిగురించి కౌల్ అండ్ షక్దర్‌లో ఉంది. First paragraph of Page 291. "The incorrect statements made by a Minister cannot make any basis for a breach of privilege. I accept it. It is only a deliberate lie, if it can be substantiated, that would certainly bring the offence within the meaning of breach of privilege." తప్పకుండా దానికి సంబంధించినవన్నీ ప్రభుత్వ రికార్డులలో ఉంటాయి. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న డిబేట్సును, వారు చూసుకొని వచ్చి చెప్పాలి. ప్రతిపక్షంలో ఉన్న వారిని డాక్యుమెంట్ అడగడం సమంజసం కాదు. ఇందులో ప్రభుత్వం రిప్లై ఇవ్వాలంటే , దాని గురించి డిబేటు జరిగిన తరువాత, మంత్రిగారు ఒప్పుకుంటే ఇది ప్రివిలేజ్ క్రిందకు వస్తుంది. లేదా మేడమ్, మీరు డైరెక్టుగా ప్రివిలేజ్ కమిటీకి పంపించవచ్చు. మీరు శాటిస్‌ఫై కావాలంటే 25 మంది సభ్యులు లేచి నిలబడినా కూడా ప్రివిలేజ్ కమిటీకి పంపించవచ్చు. I want to quote first paragraph of page 298 of Kaul and Shakdher. "However, in cases where the House finds that the matter is too trivial or that the offender, (that is not connected to us)......... The House itself disposes of the matter by deciding to proceed. " కాబట్టి డిస్కషన్ అలా చేసి సభలోనే డిసైడ్ చేస్తామంటె మాకు అభ్యంతరం లేదు. మంత్రిగారు సమాధానం చెప్పడానికి అవకాశం ఉంటుంది. ప్రెస్ కటింగ్ ఇచ్చాను. అందులో ఇచ్చినవన్నీ అతెంటికేటెడ్ డాక్యుమెంట్సు . మంత్రిగారు ప్రభుత్వాన్ని చేతిలో పెట్టుకొని, ప్రభుత్వ యంత్రాంగాన్ని పెట్టుకొని , వారు డాక్యుమెంట్సు చూసుకోకుండా వచ్చి, సమాధానాలు చెప్పి, సభను మిస్‌లీడ్ చేసి నన్ను డాక్యుమెంట్సు అడగడం న్యాయమా? ఇది సభను తప్పుదోవ పట్టించడం కాదా? అని అడుగుతున్నాను. నేను అతెంటికేటెడ్ డాక్యుమెంట్ ఇచ్చానని రూలింగ్ ఇవ్వండి. అడ్మిట్ చేస్తున్నారా లేదా అనే దాని మీద కూడా రూలింగ్ ఇవ్వాలి. మంత్రిగారు సమాధానం చెబుతూ ప్రతి విషయంలోనూ లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరు బిజినెస్ నడపవచ్చు కాని సభను నడుపుతానంటే ఎలా? మీ స్థానం మీద నమ్మకం ఉంది. మీ స్థానం అత్యున్నతమైనది.

మేడమ్ స్పీకర్ః నేను మీకు అవకాశం ఇచ్చాను. అదే విధంగా లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరుగారికి కూడా అవకాశం ఇచ్చాను.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః ఇది ప్రివిలేజా, కాదా అనేది చెప్పాలి . డెలిబరేట్‌గా ముఖ్యమంత్రిగారు ఈ హౌస్‌ను మిస్‌లీడ్ చేశారు. కామినేని మెడికల్ కాలేజికి సంబంధించిన సమాధానం చెప్పడంలో , సమాచారం చెప్పడంలో సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

MADAM SPEAKER: It is not like that. Minister for Legislative Affairs wants to say something. Let me give opportunity to him.
ఉ. 11.10

SRI Y.RAMAKRISHNUDU: The duty of the Minister for Legislative Affairs Minister is to guide and assist the House. There are 294 M.L.As., in the House and they are likely to raise so many issues. From my side, I have to respond to them in relation to various rules and traditions. So I am discharging

my duty but not obstructing the Hon'ble Member to raise the issue. I am bringing to the notice of the Hon'ble Member as to what is there in the record. డాగ్యుమెంటు గురించి చెప్పాను . ఎలా చే స్తారా, చేయరా, ఎలా చేయడానికి డిమాండు చేస్తున్నారని కాదు . I am not talking upon that issue.

డా .ఎం .వి . మైసూరారెడ్డి ః మీరు ఇప్పుడే సమాధానం చెప్పుతూ ఇది -- ప్రివిలెజ్ మోషన్ మీద మీరు డెసిషన్ తీసుకోవాలి . తప్పకుండా డాక్యుమెంటు కావాలంటె ఇస్తాను . ఈ విషయంలో ఇప్పుడు లెజిస్లేచరు అఫేయిర్స్ మినిష్టరుగారు – మా హోం మినిష్టరుగారు సమాధానం చెప్పుతారు అన్నారు . డాక్యుమెంటు ఇస్తే కంపేర్ చేసుకుంటాము, చేసుకుని మా హోం మినిష్టరుగారు – ముఖ్యమంత్రిగారు లేరు కాబట్టి జవాబు చెప్పుతారు అన్నారు . అది ఇంటర్‌ఫియరెన్సు అవుతుంద కాదా?

మేడమ్ స్పీకర్ ః మీకు అవకాశం ఇచ్చినట్లు వారికి కూడా ఇస్తాను and he will give his reply. It is my discretion to give opportunity to a Member or not.

డా . ఎం .వి . మైసూరారెడ్డి ః ఈ ఇష్యూకు సంబంధించి ఒక పాయింటు వుంది . డెలిబరేట్‌గా మిస్‌లీడ్ చేశారా లేదాయని మీరు విచక్షణ ద్వారా చేయాలి . డెలిబరేట్‌గా చేశారని అంటున్నాను . సమాధానం కింద – కోట్లలో వచ్చినవి . కేబినెట్‌కు పోయిన తరువాత ముఖ్యమంత్రిగారికి తెలియకుండా వుండదు . ఇక్కడ ఇది ఏమి వున్నది అని చూస్తారు . సభలో ముందుగానే సమాధానం కోసం వేసిన ప్రశ్న – దాని మీద సమాధానదం చెప్పేటప్పుడు ముఖ్యమంత్రిగారు, మంత్రిగారుగాని హోంవర్కు చేసి రావాలి . సభను మిస్‌లీడ్‌చేయకుండా వుండాలి . చూసుకుని వచ్చారు – సమాధానం ఇచ్చారు కాబట్టి, చూసుకురాకుండా పోయే పరిస్థితి లేదు . రీడ్ చేయకుండా వుండె ప్రశ్న లేదు . సభలో అడిగినప్పుడు ఇది మిస్‌లీడింగు కింద వస్తుంది .

శ్రీ వై . రామకృష్ణుడు ః నేను చెప్పింది – డాక్యుమెంటు గురించి చెప్పాను . ఇప్పుడు మీరు ఎలా చేస్తున్నారు అని లేదు అని నేను చెప్పలేదు . In page 295 of the Kaul and Shakdhar it is clearly stated that " If the question of a privilege is based on a document, the notice must be accompanied by the document. " So every privilege notice has to be accompanied by the document and unless that document is there along with the notice then it may not be admitted or allowed. మీరు ఇచ్చిన నోటీసుకు – దానికి డాక్యుమెంటు లేదని నా ఫస్టు పాయింటు . రెండవ పాయింటు I have already told that paper clipping is not an official document but it can be used as a reference. థర్డు పాయింటుకు వస్తే, రూలు 148 దగ్గర నుంచి ప్రివిలెజెస్ మూవ్ అవుతాయి . 4 – 5 రూల్సు వున్నాయి . 151– 2 కింద ఒకవేళ స్పీకరుగారుగాని, ఇచ్చినవ నోటీసునుగాని లీవు గ్రాంటు చేయకపోతే, అప్పుడు ఎందుకు లీవు గ్రాంటు చేయలేదని అడుగవచ్చు . ఇప్పుడు ఆ స్టేజి రాలేదు . లేచి నోటీసు గురించి చెప్పుతున్నారు . మీరు పర్మిషన్ ఇచ్చారు . వారు చెప్పారు . సబ్జెక్టు అంతా చెప్పారు . సబ్జెక్టు అంతా చెప్పినప్పుడు మేము చెప్పుకునేది చెప్పుతాము . అప్పుడు ఏమి చెప్పింది చెప్పుతాము . This House is entitled to know and the people are entitled to know. దీంట్లో ఇట్లా వుంది, అక్కడ అది వుంది . కోర్టు డైరెక్షన్ అని చెప్పారు . We are entitled to say to the House as to what we have said on that day. You cannot prevent me. After hearing that the Chair can take a decision.

డా . ఎం .వి . మైసూరారెడ్డి ః మేడమ్ ...

మేడమ్ స్పీకర్ః వినండి: Let us do one thing.

డా . ఎం .వి . మైసూరారెడ్డి : 151 – 2 ప్రొవిజన్ కింద, నేను అన్నది కూడా -- ఆ స్టేజి రాలేదు అంటున్నారు . డిస్ఎలౌ చేశారు అన్నారు అది మర్చిపోయి, దాని మీద నేను మిమ్మిల్ని అడిగి స్పెషల్‌గా మెన్షన్ చేస్తాను ---

మేడమ్ స్పీకర్ : ప్లీజ్, నేను డిస్ఎలౌ చేయడం జరిగింది . డిస్ఎలౌ చేసిన తరువాత మీరు నాకు రూలు 151 – 2 కింద మాట్లాడతాను ఎలౌ చేయండని అన్నారు . ఒకవేళ స్పీకరుగారు ఎలౌ చేయకపోతే అప్పుడు ఏవిధంగా వుండాలని అనేది మాకు వుంది . 151 – 2 కింద the Minister for Legislative Affairs wants to say. ఎలౌ చేశాను మికు – మీరు మెన్షన్ చేయడం జరిగింది . Then the Government will give reply. మీరు అడిగేది కాదు . మేము చెప్పడానికి అని అన్నారు . మీరు మాట్లాండి – గవర్నమెంటు రిప్లయి ఇస్తుంది .

డా .ఎం .వి . మైసూరారెడ్డి : రిప్లయి ఎలౌ చేస్తున్నారా మేడమ్?

శ్రీ వై . రాముకృష్ణుడు : వారు చెప్పినట్లుగానే వారు ఇన్‌సిస్టు చేసినప్పుడు అబ్జెక్షన్ ఇచ్చారు అంటున్నారు . రిజెక్టు చేశారని చెప్పారు – మీరు కూడా చెప్పారు – రిజెక్టు చేసిన తరువాత 1151 కింది ఇంప్రెస్ చేయడానికి టేకప్ చేయడానికి అది అంతా వుంది . The Hon'ble Speaker has permitted the Member to raise it under rule 151. The Government should clarify and that is why we are pleading for opportunity. ఒకసారి రేజ్ చేసిన తరువాత if permission under rule 151 is granted then the House must know about the issue and can come to a decision. This House is entitled to come to a conclusion after discussion. Let him say whatever he wants, from our side we will say and the House will come to a conclusion.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : ప్రివిలెజ్ మోషన్ ఎలౌ చేశారా లేదా? నోటీసు మీ డిస్కషన్ అంటే ---

మేడమ్ స్పీకర్ : వారికి కూడా ఎలౌ చేశాను .... మైసూరారెడ్డిగారు ....

డా . ఎం .వి . మైసూరారెడ్డి: కామినేని ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్‌కు సంబంధించింది . మొన్న కూడా ప్రశ్నోత్తరాల సందర్భంగా , క్వశ్చన్ అవర్‌లో ఈ కామినేని ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్‌కు

SRI Y.RAMAKRISHNUDU: He cannot go into the details. Whatever he has said in the privilege notice should only be allowed to be discussed. We will clarify whether it is correct or not.

డా . ఎం .వి . మైసూరారెడ్డి : 10 మందికి తెలియక కాదు అధ్యక్షా . నేను క్వశ్చన్ అవర్‌లో ఎస్సెన్షియాలిటి సర్టిఫికెట్స్ ఇచ్చినప్పుడు , ఈ కామినేని ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్‌కు ఏ విధంగా ఇచ్చినారు, ప్రభుత్వం మారుతి కమిటికి ఇచ్చిన జీవోలో, నల్లగొండ జిల్లానే లేదు. నోటిఫికేషన్ చేసినప్పుడు లేనప్పుడు ఎందుకు ఇచ్చారు అని అన్నప్పుడు హైకోర్టు ఆదేశాలు మేరకు కెబినెట్‌లో డిస్కస్‌చేసి మారుతి కమిటికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారని అన్నారు . అన్న తరువాత, నేను అభ్యంతరం చెప్పాను . ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి అంటె, మారుతి కమిటిలో ఇంటర్‌ఫియర్ అయినప్పుడు ముఖ్య మంత్రిగారు నేను ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వలేదు – రెఫర్ చేశాను అన్నారు . మళ్లీ సబ్‌మిట్ చేసేది ఏమిటంటె, ఆనరబుల్ జస్టిస్ రాజగోపాల్ గారు జడ్జిమెంటులో – ఆ పేరా చదివి వినిపిస్తాను అధ్యక్షా . I will read out the operational para. " I direct the third and fourth respondent i.e., the third respondent is N.T.R. University of Health Sciences and fourth respondent is the Chairman for Medical Council of India to evaluate the application submitted by the petitioner dated 27-04-1998 for the establishment of private medical college at Narketpally, Nalgonda

district without awaiting for the essentiality certificate, pending consideration of the same by the Government, pending further orders in the writ petition." వారికి ఏమి డైరెక్షన్ ఇచ్చారంటే, ఎవాల్యుయేట్ చేశామన్నారు అధ్యక్షా. రిట్‌పిటిషన్ విత్‌డ్రా చేసుకున్నారు. అంటె, ఇది – ఇంటీరిమ్ ఆర్డర్ ఇన్‌వాలిడ్ అవుతుంది – ఇన్‌ఫక్చ్యుస్ అవుతుంది. గవర్నమెంటు ఇంతవరకు నొటిఫికేషన్ ఇవ్వలేదు.
ఉ 11.20

చేయలేదు కాబట్టి సభను తప్పుదోవ పట్టించడం క్రిందకు వస్తుంది. ఎందుకు వస్తుంది అంటే నేను ఏదో ఒక స్టేట్‌మెంట్ ప్లేస్ చేసినప్పుడు పొరపాటున స్టేట్‌మెంట్ ఇచ్చాను అంటే బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ కాదు కాని దాదాపు 1998 లో క్యాబినెట్‌కి వచ్చింది డిస్కషన్ చేశాము అని చెప్పి ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు – ఈ సభ లోనే ఒప్పుకున్నారు. కాబట్టి ఇవన్నీ కూలంకషంగా చర్చించి ఉంటారు. చర్చించి ఉంటారు కాబట్టి, హైకోర్టులో లేదు కాబట్టి, హైకోర్టు ఆదేశాల మేరకు అన్నారు కాబట్టి సభను తప్పుదోవ పట్టించినట్లు అవుతుంది. ఆ పేపర్లు కూడా మీకు పంపిస్తాను. ఇంకొకరు కోర్టుకి వెళ్లినప్పుడు ఏ పద్ధతిలో అక్కడ ఇచ్చారో ఆ పద్ధతిలోనే మాకు కాలేజీ ఇవ్వమని చెప్పినప్పుడు జాయింట్ సెక్రటరీ, హెల్త్ డిపార్ట్‌మెంట్, సత్యనారాయణ గారు ఒక అఫిడవిట్ ఫైల్ చేశారు. ఆ అఫిడవిట్ ఫైల్ చేసినప్పుడు ఆయన క్లియర్‌గా అన్నారు. " In pursuance of the instructions of the Government, Justice S.V.Maruthi Committee have inspected the proposed medical college at Narketpally on 20-12-1998 and made its recommendation for grant of essentiality certificate. Accordingly, the Government in G.O.Ms.No.32, dated 25-01-1999 have issued essentiality certificate to the said petitioner. " అని అంటే క్రింద కూడా సారీ చెప్పారు అధ్యక్షా. " I respectfully submit that in earlier counter affidavit filed by me, by mistake it was stated that in obedience to the orders of the Hon'ble High Court essentiality certificate was issued. I respectfully submit that the entire batch of writ petitions were directed to be listed for final hearing. As a number of counters were prepared simultaneously mistake crept in. I further respectfully submit that the mistake stated to be ' in obedience ' is not wilfull or deliberate. " బాగానే ఉంది ఆ దినానికి. It is not my intention to mislead this Hon'ble High Court. I express my unconditional apology for the mistake that was crept in and this Hon'ble High Court may be pleased to accept the same. " అంటే అధ్యక్షా, ఇది దాదాపు 1999 కి ముందర జరిగింది. ఈ రిట్ పిటిషన్ డిస్పోజల్ 1999 లో ఉంది. ఏ తేదీనో ఉంది. " I further submit that subsequently there was no interim direction granted by the Hon'ble High Court on 19-08-1998 directing to issue a feasibility certificate. " అని కూడా ఇచ్చారు కౌంటర్ అఫిడవిట్‌లో. ఇది ఎప్పుడో 1999 లో జరిగితే 2001 లో ఇప్పుడు ఈ సమావేశాలలో చెప్పారంటే, దాదాపు ఒకటి, రెండు సంవత్సరాల తరువాత ముఖ్యమంత్రి గారు నిజంగా, డెలిబరేట్‌గా హౌస్‌ను మిస్‌లీడ్ చేసినట్లు కాదా? తరువాత ఈ కౌంటర్ అఫిడవిట్ కూడా మీకు పంపిస్తాను.

నిన్న గాక మొన్న ప్రెస్ స్టేట్‌మెంట్ అంటే ఒప్పుకోరు కాని – డెక్కన్ క్రానికల్‌లో సప్లిమెంట్‌లో బోలో బాస్ అనే ఐటెమ్‌లో హెల్త్ మినిస్టర్ గారు ఒక ఐటెమ్ ఇచ్చారు. ఇది 2.3.2001 అంటే నిన్న. ఏమి ఇచ్చారు అంటే " Was there any violation of norms in granting permission to Kamineni? అని మళ్లీ కూడా చెప్పారు. మేము తెలియక చెప్పాము అంటే సరే. మంత్రి గారు మార్చి 2 వ తేదీన కూడా చెప్పారు అంటే నిన్న What was wrong on our part? We have rejected the proposal of Kamineni because it was not among the areas identified by us. True, on the direction of the court, we asked Maruthi Commission to find out whether we can give an essentiality certificate. Only after the Commission headed by the sitting judge, which has certified that it had all the requirements set up. అందుకోసమే నేను ఈ పేపర్ కటింగ్ లో ఇంటర్‌వ్యూ ఇచ్చింది చెబుతున్నాను. క్రింద కూడా చెప్పారు. The opposition says kickbacks were involved in striking the deal. క్వశ్చన్ తప్పేమో కాని, కిక్‌బ్యాక్స్ అని అనలేదు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం అన్నాము. వారే క్వశ్చన్ వేసుకున్నారు నాకు సంబంధించిన సమస్య. యువర్ కామెంట్స్ అంటే it is rubbish. How can we dictate terms to a judicial commission? We are totally transparent . అని చెప్పి

చెప్పారు. ఇక్కడ కౌంటర్ అఫిడవిట్ ఫైల్ చేసేటప్పుడు ఇన్‌స్ట్రక్షన్స్ ఇష్యూ చేశారు అని జాయింట్ సెక్రటరీ టు గవర్నమెంట్ చెప్పారు. పోనీ ఇప్పటికి అయినా ఎసెన్షియల్ సర్టిఫికెట్ లేదు అని మా మెంబర్స్ అన్నప్పుడు లేదు లేదు దానికి కూడా ఎసెన్షియల్ సర్టిఫికెట్ ఇచ్చారు అని చెప్పారు. జడ్జిమెంట్‌లోనే చెప్పారు. " Having record, we declare herein that fresh notification should be issued by the State Government calling for applications and on receipt of applications, all the applications including the existing one should be considered denova for the purpose of grant of essentiality certificate. The recommendations already made by the Committee constituted vide G.O.Ms.No.128, dated 30-04-1998 under the Chairmanship of Justice S.V.Maruthi would no longer be operational followed by any such recommendation as a live issue to be considered by this Court. " అని లిబ్రహాన్, హైకోర్టు జస్టిస్ అపోజ్ చేశారు – సిద్దప్ప గారి జడ్జిమెంట్‌ని. కాని ఇక్కడ కూడా జస్టిస్ సిద్దప్ప గారు కూడా చెల్లదు మారుతీ కమిటీ, మళ్లీ డీనోవా పిలవాలని అంటే మళ్లీ అపీల్‌కు పోయారు. అపీల్‌కు పోతే మళ్లీ అపీల్ కూడా అపోజ్ చేశారు. అంటే ఇప్పుడు యదార్థంగా పని చేస్తున్న డెంటల్ కాలేజీలు కాని, మెడికల్ కాలేజీలు కాని ఎసెన్షియల్ సర్టిఫికెట్స్ ఇచ్చినవి చెల్లవు అని మేము అన్నాము. చెల్లవు అని మేము అంటే లేదు లేదు చెల్లుతాయి అని చెప్పి ముఖ్యమంత్రి గారు చెప్పారు. మంత్రి గారు కుడా చెప్పారని అనుకుంటున్నాను. దీనిలో I may be missed. ఈ దినం ఇటువంటి పరిస్థితి ఏర్పడింది. అంటే ఆ కాలేజీలో విద్యార్థులకు ఏ విధంగా సర్టిఫికెట్స్ ఇస్తున్నారు? ఏ విధంగా రికగ్నిషన్ ఇచ్చారు? ట్రాన్స్పరన్సీ అని చెబుతున్న ప్రభుత్వంలో అవకతవకలు – ఆ పార్ట్‌లోకి పోవడం లేదు. ఇవన్నీ ఎప్పుడో జరిగిన విషయాలు. ఈ జరిగిన విషయాలు కూడా మేము నిన్న సమాధానం అడిగితే, రెండు సంవత్సరాల తరువాత అవన్నీ ఏవైతే అడిగామో సభను తప్పుదోవను పట్టించి డెలిబరేట్‌గా అంతే కాకుండా కామినేని మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌కి ఇచ్చిన దాని మీద ఈ కోర్టు సమాచారం ఇచ్చింది. ఇవ్వకపోతే ఇది నడిచేది కాదు. కాబట్టి ఒక ఇన్‌స్టిట్యూట్‌కు ఎసెన్షియల్ సర్టిఫికెట్ ఇవ్వడానికి ఇంత తతంగం నడిచింది. ప్రభుత్వ ధనం లక్షలు ఖర్చు అయ్యింది. మళ్లీ సుప్రీం కోర్టులో కూడా అపీల్ చేశారు. కాని ఇంటెరిమ్ ఆర్డర్స్ కూడా లేవు. పెండింగ్ ఉంది అంతే. కాని ఇవన్నీ జరుగుతున్నాయి. కారణం ఏమంటే ఆ కామినేని ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్‌కు ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతితో కాలేజీ ఇచ్చినందువల్ల దాదాపు రెండు, మూడు సంవత్సరాల నుంచి ఇవన్నీ జరుగుతున్నాయి. ఇది అంతా తెలిసి కుడా ఈ సభను తప్పు దోవ పట్టించడం తప్పకుండా ప్రివిలేజ్ అవుతుంది.

శ్రీ వై. రామకృష్ణుడు:– గవర్నమెంట్ విల్ క్లారిఫై. అయితే క్లారిఫై చేసే ముందు ఒక మాట. మిస్‌లీడ్ కాని, లేకపోతే ప్రాపర్‌గా చెప్పిన దానిని కాని ... It is relating to three important documents. (1) The affidavit filed in Kamineni case. (2) The affidavit filed in W.P.No.2810/99. ఇక్కడ బ్యాచ్ ఆఫ్ పిటిషన్స్ ఉన్నాయి. ఇంకొక రిట్ పిటిషన్ ఉంది. దానిలో గల రిట్ పిటిషన్స్‌ను గౌరవ సభ్యులు సబ్మిట్ చెయ్యలేదు. దీనిలో మాత్రం కన్ఫ్యూజన్ ఉందనే ఉద్దేశంలో రెండవ కౌంటర్ అఫిడవిట్‌లో మెన్షన్ చేశారు. దీనిలో చెప్పారు కానీ ఆ అఫిడవిట్ కాపీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. దాంతో పాటు అసెంబ్లీ ప్రొసీడింగ్స్. దాని గురించి మంత్రిగారు చెబుతారు. Whenever we raise an issue, the burden of proof lies on the Member who had raised it. Another affidavit has to be filed before the House.

ఉ.11.30

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః హోం మంత్రిగారు చెప్పేముందు, ఇప్పుడు ఎన్ని కేసులు, ఎన్ని పిటిషన్స్ ఉన్నాయనేది నాకు తెలీదు. నా వద్ద ప్రభుత్వ యంత్రాంగం లేదు. కోర్టుల చుట్టూ తిరిగేది లేదు. స్పష్టంగా సమగ్రంగా సమాధానం చెప్పాలని చెప్పాము. అప్పుడే పెట్టి ఉండవలసింది. ఆ రోజునే పెట్టి ఉంటే ఈ సమస్య ఉత్పన్నం అయ్యేది కాదు. సమగ్ర సమాచారం పూర్తిగా పెట్టమని అడిగాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః మొన్న జరిగిన ఈ చర్చ సందర్భంగా వచ్చిన దానిపై గౌరవ సభ్యులు ప్రివిలేజ్ ఇచ్చారు. ఆ చర్చలోకి, చర్చ అంశాలలోకి నేను పోదలుచుకోలేదు. సభా సమయం వృధా చెయ్యదలుచుకోలేదు. స్పెసిఫిక్ పాయింట్ అడిగారు.

దాని గురించే కన్‌ఫైన్ అయితే టైం సేవ్ అవుతుంది. ప్రివిలేజ్ నోటీసులో వారు మెన్షన్ చేసింది ఇది. Chief Minister has misled the House by giving incorrect information regarding the notification of Maruthi Committee and High Court proceedings with regard to the Kamineni Medical college at Narketpally, Nalgonda district. It is the only specific point raised by the Hon'ble Member. మిస్‌లీడ్ చేశారు, దీనిలో హైకోర్టు డెసిషన్ ఉంది అని చెప్పారు. అయితే, I think, that is the only point. కోర్టు డైరెక్షన్ లేదు, అని వారు చెబుతూ డైరెక్షన్ లేకుండా క్యాబినెట్‌లో ఎందుకు చర్చించ వలసి వచ్చింది, ఎందుకు హెల్త్ యూనివర్సిటీ వారు పంపారు, ఎందుకు మారుతీ కమిటీకి పంపారు అని అన్నారు. That is the only specific point which I understand from the Member's point of view. క్రోనలాజికల్‌గా చూస్తే, ఎప్పుడయితే 5 మెడికల్ కాలేజీలకు నోటికిఫికేషన్ ఇచ్చారో, అప్పుడు కామినేని వారు అప్లయ్ చేసుకున్నారు. " మేము కూడా నల్గొండలో పెడతాము" అని అన్నారు. Government says that it is not possible because it is not notified. Aggrieved by this, Kamineni filed a Writ Petition in the High Court of Andhra Pradesh and the High Court in its order dt. 2/7/1998 directed the NTR Univiersity Of Health Sciences and Medical Council of India to evaluate the application submitted by the Kamineni Educational Society at Narketpally without waiting about the Essentiality Certificate. This is the direction they had given to third and fourth respondents.

SRI J.C.DIWAKAR REDDY: In the absence of the Government Pleader.

SRI T. DEVENDER GOUD: Whatever it may be.

SRI J.C. DIWAKAR REDDY: You say that also. You have also not filed affidavit.

SRI T. DEVENDER GOUD: I am not aware what went on in High Court. Just relevant portion I am reading.

SRI J.C.DIWAKAR REDDY: You should not read in between lines. ముందు, వెనుకా కూడా చెప్పండి.

SRI T. DEVENDER GOUD: Here, the NTR University of Health Sciences, the third respondent in the writ petition brought to the notice of the Government in order to grant consent letter for affiliation. The Society has to apply to the NTR University in prescribed form duly enclosing the Essentiality Certificate issued by the State Government and other relevant documents. That is the procedure. The NTR University of Health Sciences sought the clarification from the State Government regarding the further course of action to be taken because NTR University. ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీకి హైకోర్టు డెరెక్షన్ ఇచ్చింది. NTR University in its turn asked the Government. ఈ విధంగా హైకోర్టు డైరెక్షన్ వచ్చింది కనుకనే గవర్నమెంట్‌ను వారు అడగడం జరిగింది. ఆ సందర్భంలో దానిని గురించి క్యాబినెట్‌లో చర్చించి, మారుతీ కమిటీకి పంపడం జరిగింది. That is the only point we made on that date. కోర్టు డైరెక్షన్ ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీకి వచ్చింది. ఆ సందర్భంగా వారు గవర్నమెంట్‌ను అడిగినప్పుడు, చర్చించాము. అదే కౌంటర్ అఫిడవిట్‌లో ఇచ్చాము. కోర్టు డైరెక్షన్ లేదని ప్రతిపక్ష సభ్యులు అంటున్నారు. కోర్టు డైరెక్షన్ ఉంది. ఎన్.టి.ఆర్ యూనివర్సిటీ వారు మమ్మల్ని అడిగారు, ఈ విధంగా వచ్చింది, ఏం చెయ్యాలి అని అడిగారు. ఆ డైరెక్షన్‌ను బేస్ చేసుకునే అడిగారు.

SRI J.C.DIWAKAR REDDY: The Court never issued any advice to the University. The University never asked the Government.

SRI T. DEVENDER GOUD: NTR University of Health Sciences has asked us. కౌంటర్ అఫిడవిట్‌లో క్లియర్‌గా ఉంది. మేము కూడా మెన్షన్ చేశాము. In view of the above direction of the Hon'ble High Court, the NTR University of Health Sciences, Vijaywada ie., the third respondent in the above petition has

brought to the notice of the Government in order to grant consent letter for affiliation. The Society has to apply to the University in the prescribed form duly enclosing the Essentiality Certificate issued by the State Government and other relevant documents.

(INTERRUPTIONS)

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః ఇంత వాల్యుబుల్ టైం వేస్ట్ చేసే బదులు ఆ రికార్డ్ పెడితే చూసుకునేవారం కదా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, వారు ఏదయినా మాట్లాడవచ్చు కానీ మేము క్లారిఫై చెయ్యకూడదు అంటే ఎట్లా? In view of the direction of the High Court, the NTR University of Health Sciences sought clarification from the State Government regarding further course of action to be taken on the direction of the Hon'ble High Court. They have clearly referred it to the Government and the Government in its turn discussed in the Cabinet. ఆ విధంగా క్యాబినెట్ డిస్కషన్‌కి వచ్చింది. ఆ క్లారిఫికేషన్ ప్రధానమైనది. దీనికి కారణం హైకోర్టు వారికి డైరెక్షన్ ఇచ్చింది కనుక This is the cause of action. This is nothing wrong. Nothing privilege is involved అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

DR. M.V.MYSOORA REDDY: Clarification. .... Show cause notice before admission. ...

(INTERRUPTIONS)

SRI T.DEVENDER GOUD: What is the privilege?. Let him mention. One line privilege which he has mentioned here. Let him confine to it only. Why should we waste the time of the House? What is the cause of action for the Government to discuss in the Cabinet. That is the point. వారు ఆ విధంగా చెప్పిన దానికి క్లియర్‌గా నేను చెప్పాను. I told it. కాజ్ ఆఫ్ యాక్షన్ అనేది చెప్పాము. హెల్త్ యూనివర్సిటీ మా నోటీసుకు తెచ్చింది కనుక We have to tell something to the University. That is what we told. Except that there is nothing privilege involved, Madam.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః ఇక్కడ ప్రివిలేజ్ అనేది '' మేము కోర్టు ఉత్తర్వుల మేరకే యాక్ట్ చేశాము''

(అధికార పార్టీ సభ్యుల నుండిఅంతరాయం)

Petitioners - Kamineni Education Society and Sri K. Suryanarayana. Respondents are (1) Government of AP represented by its Secretary, Health, Medical and Family Welfare Department (2) Director of Medical Education (3) NTR University of Health Sciences (4) Medical Council of India, Government of India . వీరు రెస్పాండెంట్స్. కానీ గౌరవ జస్టిస్ రాజగోపాల రెడ్డిగారు ఇంటిరం ఆర్డర్‌లో చెప్పారు అన్నారు. నేను అడిగేది ఏమంటే, ఫస్ట్ రెస్పాండెంట్ ఉండగా, వారిని అవాయిడ్ చేసి, మూడు, నాలుగవ రెస్పాండెంట్స్‌ను ఎందుకు అడిగారు? మూడవ రెస్పాండెంట్ మమ్మల్ని అడిగితే మేము చెప్పామని మంత్రిగారు అంటున్నారు. హైకోర్టు అడగలేదు. మూడవ రెస్పాండెంట్ మెడికల్ యూనివర్సిటీ కదా? ప్రత్యేకంగా శాసన సభలో కోర్టు ఆదేశాల ప్రకారం అనే మాట చెప్పారు. మెడికల్ యూనివర్సిటీ వారు క్లారిఫికేషన్ అడిగారు అంటే మేము ఏమీ అనేది లేదు కదా? అది వాస్తవం కాదా? మిస్‌లీడ్ చేశారా, లేదా?

ఉ.11.40

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, కోర్టు ఎవరికి డైరెక్షన్ యివ్వాలనేది ఇట్ ఈజ్ ఫర్ ది కోర్ట్ . వారు ఫస్ట్ రెస్పాండెంట్‌కి యివ్వాలో, సెకండ్ రెస్పాండెంట్‌కు యివ్వాలో, ఎవరికివ్వాలో, ఇట్ ఈజ్ ఫర్ ది కోర్ట్. వారిని అడిగే అధికారం మనకు లేదు. If we go through the record, it will be evident that we said that there was a direction from the Court. అధ్యక్షా, ఒక విషయం చెబుతున్నాను. కోర్టు డైరెక్షన్ అనేది ప్రభుత్వానికే వచ్చింది. కోర్టు డైరెక్షన్ ప్రభుత్వానికి వచ్చింది కనుక చర్చిస్తామని అనలేదు. కోర్టు డైరెక్షన్ ప్రభుత్వానికే వుంది. ప్రభుత్వం మాకు డైరెక్షన్ యిచ్చింది కాబట్టి యాక్ట్ చేస్తామని అనలేదు. యూనివర్సిటీ కూడా పార్ట్ ఆఫ్ గవర్నమెంట్. Though it is an automonous Body, it always insists for Essentiality Certificate from the Government. The University is a Regulatory Body only. ఆ విధంగా వారిని అడుగుతే , వారు మమ్మల్ని క్లారిఫికేషన్ అడిగారు. Where is the question of privilege here?

డా. యం . వి. మైసూరారెడ్డి: మేము చెప్పేది మేము చెప్పాము. కోర్టు సమాచారం వారి దగ్గర వున్నంత మా దగ్గర వుండదు. మీ యిష్టం, మీ యిష్టానికే వదలివేస్తున్నాను.

మేడం స్పీకర్: హోం మినిష్టర్ గారు క్లారిఫై చేశారు. He is satisfied. Now let us go to 304. Before going to 304, tea break for 15 minutes.

(Then the House adjourned for tea at 11.43 AM.)

( సభ తిరిగి మ. **12.02** ని.లకు ప్రారంభమయినది )

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

## సంతాప ప్రతిపాదన

### ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ అహ్మద్ షరీఫ్‌గారి మృతిపట్ల

మేడమ్ స్పీకర్‌: ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ అహ్మద్ షరీఫ్‌గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ అహ్మద్ షరీఫ్‌గారు 1978-83 మరియు 1983-85 సంవత్సరాలలో రంగారెడ్డి జిల్లా పరిగి నియోజక వర్గానికి శాసనసభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి మరియు శ్రీ అంజయ్యగార్ల మంత్రివర్గాల్లో వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు. వీరు గుండెజబ్బుతో బాధపడుతూ, 2001, జనవరి 26వ తేదీన మరణించారు. వీరి వయస్సు 73 సంవత్సరాలు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషములపాటు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిముషముల పాటు మౌనం పాటించింది)

శ్రీ కాగిత వెంకటరావు : ప్రివిలేజ్ నోటీస్ ఇచ్చాను..........

MADAM SPEAKER: I will examine it. Now, let us go to the first issue under Rule 304.

# 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
# రాష్ట్రంలో నాఫ్తా ఆధారిత ఐ.పి.పిల నుండి ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేసినందు వల్ల ఎపిజెన్‌కో ఎ.పి. ట్రాన్స్‌కోలకు వచ్చిన నష్టాలను గురించి (కొనసాగింపు)

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, నిన్న 304 జరుగుతూ, చివరకు కొద్దిగా ఇబ్బందులవల్ల సడన్‌గా సభ అడ్జర్న్ అయ్యింది. మేము నిన్ననే గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖరరెడ్డిగారు మాట్లాడిన దానికి అపాలజీ చెప్పమని డిమాండ్ చేశాము. అందుచేత, Once again I request Dr. Y.S. Rajashekar Reddy, through you Madam Speaker, to apologize to this august House for having reffered to the names of the non-members of this House.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, నిన్న నేను high cost of Naptha power గురించి మాట్లాడాను. విపరీతంగా అధిక ధరలు చెల్లిస్తున్నారని, దాని గురించి మాట్లాడుతున్న సంధర్భంగా లోక్‌సభ స్పీకర్ బాలయోగిగారి పేరును ప్రస్తావించినప్పుడు, కోనసీమ పవర్‌అని ఒక ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూజర్‌కి ఫ్రంట్‌మాన్‌గా శ్రీ ఎం.వి.వి.ఎస్. మూర్తిగారు ఉన్నారు. దీనికి సంబంధించి men behind the screen one Sr G.M.C. Balayogi, Hon'ble Speaker of Lok Sabha and Sri Nara Chandrababu Naidu, Hon'ble Chief Minister of Andhra Pradesh అన్నప్పుడు నన్ను క్షమాపణ చెప్పాలని చాలా గట్టిగా మంత్రులు, శాసనసభ్యులు డిమాండ్ చేశారు. I submit to you, నాకయితే లోక్‌సభ స్పీకర్‌గారి స్థానం అన్నా, ప్రత్యేకంగా బాలయోగిగారన్నా వ్యక్తిగతంగా చాలా మంచి అభిప్రాయం ఉంది. అభిమానం ఉంది. మేము ఇద్దరమూ కనబడినప్పుడల్లా చాలా బాగా మాట్లాడుకుంటాము. లోక్‌సభలో ఉన్నప్పుడు కూడా we used to maintain very good relations. ఆయనంటే ఏ విధమయినా దురభిప్రాయం, మరొకటి లేదు.

నా బాధల్లా ప్రజలకు సంబంధించిన ఇబ్బందులు వచ్చినప్పుడు ఆ ఇబ్బందుల గురించి మాట్లాడవలసి వచ్చినప్పుడు ప్రతిపక్షపార్టీకి సంబంధించిన శాసనసభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా నేను చేయవలసిన విద్యుక్తధర్మాన్ని నేను నిర్వర్తిస్తున్నానా, లేదాఅని నా ఆత్మను అడిగినప్పుడు, ఆత్మ తృప్తి ప్రకారంగా వ్యవహరిస్తున్నాను తప్ప మరొకటి కాదని సవినయంగా మనవిచేస్తున్నాను. ఇప్పుడుకూడా ఆ పాయింట్‌కి వస్తాను. ఈ సభ, మీరు, అందరూ కలిసి నన్ను ఏ విధమయిన నిర్ణయం తీసుకోమంటే, తప్పకుండా ఆ విధమయిన నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. నిన్న నన్ను క్షమాపణ చెప్పమని కోరారు. అసలు నాకు పూర్తిగా మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు. తెలుగుదేశం పార్టీ సభ్యులు సభలో ఎక్కువగా ఉన్నారు. వారు ఎక్కువ గట్టిగా మాట్లాడగలరు. సభలో చాలా గట్టిగా అంతరాయం కల్పించగలరు. ఎప్పుడయినా, ఏ దోషినయినా కూడా, అతన్ని దోషిగా నిర్ధారించిన తరువాత, ఆ దోషికి ఉరిశిక్ష అమలు చేసే సమయంలో ఏమయినా మాట్లాడాలనుకొంటున్నావాఅని పది మందికి, ప్రపంచానికి చెప్పాలని అనుకుంటున్నావాఅని అడుగుతారు. అలా చెప్పే అవకాశం మాకు ఇవ్వండని కోరుతున్నాను. సభ్యులు ఎక్కువ మంది గట్టిగా గొడవ చేస్తే, సభ జరగదు.

కాని అవసరం వచ్చినప్పుడు మా పాయింట్ ఆఫ్ వ్యూ సభకూ, ప్రపంచానికి , ప్రజలకు చెప్పే అవకాశం దయచేసి ఆపవద్దనీ, మా గొంతులు నొక్కవద్దని, ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యల గురించి మాట్లాడేటప్పుడు ఆ సమస్య యొక్క తీవ్రత గురించి ఆలోచించాలని కోరుతున్నాను. టెక్నికాలిటీస్‌లోకి పోవద్దనీ, ఇష్యూని డైవర్ట్ చేయవద్దని కోరుతున్నాను. శ్రీహరిగారు మాట్లాడేటప్పుడు, దళిత ఆంగిల్‌లో మాట్లాడారు. దాని గురించి నిన్న మనం అనుకున్నట్లుగా శంకరరావుగారు మాట్లాడతారు. నేను వ్యక్తిగతంగా దళితులంటే ప్రత్యేకమయిన అభిమానం ఉన్నవాడిని. దళితులు వ్యక్తిగతంగా నాకు బంధువులుగా ఉన్నారు. ఒక అగ్రవర్ణానికి సంబంధించిన వాడిననే ఉద్దేశ్యం నాలో ఏ ఒక్కరోజూ కలగలేదు. లోక్‌సభ స్పీకర్ బాలయోగిగారి గురించి

మాట్లాడాను అంటే, ఆయన దళితుడు కాబట్టే మాట్లాడానని ఏ ఒక్కరయినా అంటే, అనుకుంటే అది చాలా తప్పుఅని మనవిచేస్తున్నాను.

మ.12.10

శ్రీహరి గారు మాట్లాడుతూ, మా ముఖ్యమంత్రిగారు ఒక దళితుడిని లోక్‌సభ స్పీకర్‌గాగాను, మరొక దళితురాలిని అసెంబ్లీ స్పీకర్‌గాగాను చేశారు, దళితులకు చాల మంచి చేశారన్నారు. శ్రీహరిగారూ, ఒక దళిత కులానికి చెందిన వారైనందునే వారందరూ స్పీకర్స్ అయ్యారనుకోవద్దండీ. ఇక్కడి స్పీకర్‌గారు, కేవలం దళితురాలైనందువల్లనే అసెంబ్లీ స్పీకర్ అయ్యారని నేను అనుకోవడం లేదు. ఆమె ప్రతిభా భారతి. ఆమె యొక్క ప్రతిభ వల్లనే అసెంబ్లీ స్పీకర్ అయ్యారని నేను అనుకొంటున్నాను. అట్లాగే బాలయోగిగారు తాను దళితుడు కావడం వల్లనే లోక్‌సభ స్పీకర్ అయ్యారని నేను అనుకోవడం లేదు. బాలియోగిగారికి వర్త్ ఉంది కాబట్టే ఎం.పి. అయ్యారు, ఎం .పి అయినందుకే వారు లోక్‌సభ స్పీకర్ కాగలిగారు. కాబట్టి దయచేసి కాస్ట్ యాంగిల్స్ మానుకోవలసిందిగా కోరుతున్నాను. Let us rise above this. ప్రతి దానిని మనం కాస్ట్ అనే న్యారో లైన్స్‌లో మాట్లాడి, మనల్ని మనం డివైడ్ చేసుకొంటున్నామని అనుకొంటున్నాను.

అధ్యక్షా, ప్రపంచంలో ఎక్కడయినా గాని మనిషి నోరు నొక్కే ప్రక్రియ ఎక్కడా చేయవదని మనవి చేస్తున్నాను. మీరు చరిత్ర చూడండి. ప్రతి చోట ఎవరికైనా శిక్ష విధించాలనుకొన్నప్పుడు ఆ శిక్ష పడిన వాడు తాను చెప్పుకోవలసింది చెప్పుకోవడానికి తప్పకుండా అవకాశం ఇస్తారు. Age old history reveals this.

ఈ రాష్ట్ర అసెంబ్లీలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ను గాని, ప్రైమ్ మినిస్టర్‌ను గాని, వైస్ ప్రెసిడెంట్‌ను గాని, గవర్నర్‌ను గాని, లేక సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీలను గాని, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియాను గాని, ఎలక్షన్ కమీషనర్‌ను గాని, ముఖ్యమంత్రిని గాని వీలైనంతవరకు సభలో మెన్షన్ చేయకూడదని , వారిని గురించి డెరోగేటరీగా మాట్లాడకూడదని, వారు ఏ విధమైన నిర్ణయాలు in due discharge of their duties తీసుకొన్నా విమర్శించకూడదని అన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీలు ఇచ్చిన జడ్జిమెంట్స్ ఒకవేళ మనకు తప్పు అనిపించినా, బాధాకరమైనా, ఆ జడ్జిమెంట్ గురించి తప్పుడు జడ్జిమెంట్ అని ఈ సభలో మాట్లాడానికి అవకాశం లేదు. అదే విధంగా ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఒక ఎలక్షన్‌కు సంబంధించి పలానా అభ్యర్థి గెలిచాడని, పలానా పార్టీ గెలిచిందని ప్రకటిస్తే, వాటి గురించి ఈ సభలో మాట్లాడకూడదు. కాని టెక్నికాలిటీస్‌ను అడ్డం పెట్టుకుని ఎంత గొప్ప వాడైనా , ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అయినా, అంత కంటె పెద్ద వారైనా in due discharge of their duties కాకుండా మిగిలిన విషయాల్లో ఎటువంటి పొరపాట్లు చేసినా వాటి గురించి ఈ సభలో మాట్లాడేందుకు పూర్తిగా హక్కు ఉంది నోటీసు ఇచ్చిన తరువాత. మేము అయితే నోటీసు ఇచ్చాం . ఆ నోటీసు ప్రకారం మాట్లాడుతున్నాం కాని, నోటీసు లేకుండా చాలసార్లు ఈ సభలో ఈ విధంగా పెద్దల గురించి మాట్లాడారు. అధ్యక్షా, చాలసార్లు ఈ సభలో మాట్లాడినపుడు తొలగించారు. కనీసం కొన్నిసార్లయినా మాట్లాడినపుడు తొలగించకుండా రికార్డుల్లోనే ఉండిపోయాయి. తొలగించిన విషయాలు రికార్డుల్లో లేవు కాని రికార్డుల్లో ఉన్న కొన్ని విషయాల గురించి మాత్రం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

16 డిసెంబరు, 1992వ తేదీన అప్పటి ప్రతిపక్షనాయకులు ఎన్.టి.రామారావుగారు రాజస్థాన్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలను రద్దు గురించి జరిగిన చర్చలో మాట్లాడుతూ అప్పటి ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు గురించి మాట్లాడుతూ, ప్రధానమంత్రే దీనికి బాధ్యత తీసుకోవాలని.... బాబ్రీ మసీదు డిమాలిషన్ విషయమై అనుకొంటూ.... 'ప్రధానమంత్రి దీనికి బాధ్యత తీసుకోవాలి. ప్రధానమంత్రి దీనికి కారకుడు.. ఏ దేశంలో అనర్థం జరిగినా ప్రధానమంత్రి అసమర్థుడు అవుతాడు కాని మరొకరి మీద ఈ కారణం చెప్పడం మంచిది కాదని మీకు మనవి చేస్తున్నాను. Let the Prime Minister own the responsibility. We are demanding that he has no right to rule the country."

మళ్లీ రామారావుగారు మాట్లాడుతూ, 'అధ్యక్షా, 1984వ సంవత్సరం ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. ఈ దేశంలో మీరే చిచ్చు పెట్టారు. ఇంకా ఏ ముఖం పెట్టుకుని మాట్లాడతారని అడుగుతున్నాను. ఈ రోజు ప్రధానమంత్రి రాజీనామ చేయాలి. We demand resignation of the Prime Minister of India." అన్నారు. అధ్యక్షా, అదే రోజున రామారావుగారు మాట్లాడుతూ, ' అధ్యక్షా, ఈ రోజు అధికారం నిలబెట్టుకోవడానికి తన ఆత్మను తాకట్టు పెట్టుకొని ప్రధానమంత్రి వ్యవహరించారని మనవి చేస్తున్నాను. మేము ఎన్నో సంవత్సరాల నుండి పోరాడుతున్నప్పటికీ ప్రజాస్వామ్యాన్ని అలక్ష్యం చేసి ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఈ రోజున స్వార్థం కోసం తన ప్రధానమంత్రి పదవి నిలుపుకోవడానికి ఈనాడు చేశారని మేము తీవ్రంగా చెబుతున్నామని మనవి చేస్తున్నాను.' అని అన్నారు.

మరుసటి రోజు అంటే 17, డిసెంబరు,1992న చంద్రబాబునాయుడుగారు అంటే ఇప్పటి ముఖ్యమంత్రి, మాట్లాడుతూ అధ్యక్షా, మీరు అయోధ్య విషయం మీద మాట్లాడమన్నారు .........

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా ......

DR. Y.S.RAJASEKHARA REDDY: Any point of order? If it is a point of order, I will yield. Otherwise I am not yielding.

మేడమ్ స్పీకర్ : రాజశేఖర్‌రెడ్డిగారు, ఒక్క నిమిషం . కౌల్ అండ్ షక్దర్, పేజీ నంబర్ 916 చూడండి. దయచేసి చూడండి. ఇందులో క్లియర్ కట్‌గా ఉంది. "The conduct of high dignitaries cannot be questioned incidentally in the course of a speech by a member on a Bill, motion, resolution or any other form of discussion. The Constitution provides for discussion on the conduct of some of the authorities in the manner indicated therein, e.g., President, Vice-President, Speaker, Deputy Speaker, Judges of the Supreme Court and High Court and Comptroller and Auditor General, Chief Election Commissioner etc., హై డిగ్నటరీస్ అని చెపుతూ namely Governor, Ministers నేమ్స్ ఇవ్వడం జరిగింది. నేను ఏమంటున్నాను అంటే, అది కూడ with the permission of the Speaker. Can you understand my point? "With permission of the Speaker" కౌల్ అండ్ షక్దర్‌లో పార్లమెంటరీ ప్రాక్టీస్‌కు సంబంధించి "with permission of the Speaker" అని వ్రాయడం జరిగింది.

(శ్రీ డి.నాగేందర్ నుండి అంతరాయం)

MADAM SPEAKER: Please listen.. "With permission of the Speaker" అని క్లియర్‌కట్‌గా ఉంది. హై డిగ్నటరీస్ ఎవరయితే ఉన్నారో, ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీస్ గురించి మాట్లాడకూడదని కౌల్ అండ్ షక్దర్‌లో ఉంది .నేను ఇందాకే క్లియర్‌గా చెప్పాను. ఇక్కడ ఆవేశకావేశాలు వస్తున్నాయి. ఒకరు ఒకటి మాట్లాడితే, ఇంకొకరు ఇంకొకటి మాట్లాడటం జరుగుతున్నది. అడ్మినిస్ట్రేషన్ నడిపే ముఖ్యమంత్రులు కానివ్వండి, మంత్రులు కానివ్వండి, ప్రైమ్ మినిస్టర్ కానివ్వండి వారి గురించి మాట్లాడవలసి వస్తే, మీరు నోటీసు ఇచ్చి అడగవచ్చు, ఆ తరువాత స్పీకర్ పర్మిషన్ ఇవ్వవచ్చు. గవర్నమెంట్ తరఫున వారు చెప్పుకోవలసింది చెప్పుకోవచ్చు.డిఫెండ్ చేసుకోవచ్చు. కాని ఎవరయితే హై డిగ్నటరీస్ ఉన్నారో, వారి మీద మాట్లాడితే, వారు ఈ హౌజ్‌లో చెప్పుకొనే దానికి అవకాశం ఉండదు. So we have to give respect to them. నేను ఇంతకు ముందే చెప్పాను రికార్డుల్లోకి వెళ్లవద్దని. నేను రూలింగ్ ఇస్తానని చెప్పాను. అందుకే ఇప్పటికైనా సరే దయచేసి వినండి, నేను రూలింగ్ ఇస్తాను, సబ్జెక్టులోకి రండి.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా ...

MADAM SPEAKER: No, I will not allow anybody. I want to give a ruling in this regard. రాజశేఖర్‌రెడ్డిగారూ, దయచేసి 304 సబ్జెక్టులోకి రండి. నిన్న మనం ఈ సబ్జెక్టును 10.30 గంటలకు స్టార్ట్ చేశాం . మధ్యలో ఇంటరప్షన్స్‌తో 11.50 వరకు మాట్లాడటం జరిగింది. మనం టైమ్‌ను కూడ చూసుకోవాలి. ఇప్పుడు 12.20 అయింది. మీరు మాట్లాడాలి, ఇంకా ఇతర సభ్యులు మాట్లాడాలి. గవర్నమెంట్ తరపున మినిస్టర్ రిప్లయ్ ఇవ్వవలసి ఉంది. కాబట్టి 304 మీద మాట్లాడండి. రాజశేఖర్‌రెడ్డిగారు దయచేసి సబ్జెక్టు మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

నేను అందరికీ టైమ్ ఇస్తాను. రాజశేఖర్‌రెడ్డిగారు సబ్జెక్టులోకి రండి. పది నిముషాల్లో పూర్తి చేయండి.

మ.12.20

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మేమైతే గడచిన 4 సంవత్సరాలుగా చాలాసార్లు అంటూనే ఉన్నాము. ఈ విధంగా హయ్యస్టు కాస్టుతో నాఫ్తాకి పోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాము. ఫిబ్రవరి 1999లో మేము రిలీజు చేసిన శ్వేతపత్రం గురించి రెండు పేరాగ్రాఫులు చదువుతాను. 1997-98లో ఎపిఎస్ఇబి 28,058 మిలియన్ యూనిట్సు విద్యుత్‌ను అమ్మి రూ.4,713 కోట్ల ఆదాయం పొందారు. సగటున ఒక్కొక్క యూనిట్టు రూ.1.88 చొప్పున అమ్మేరు. ప్రాజెక్ట్సు అన్నీ ఉత్పత్తి ప్రారంభించి, అనుకున్న దానిలో 80 శాతం మేరకు ఉత్పత్తి ప్రారంభించినా ప్రతి ఏటా మరో 11,107 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. 1995-96లో ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం ఈ విద్యుత్ ఖరీదు చేయడానికి ప్రభుత్వానికి రూ.2,781 కోట్లు ఖర్చు అవుతుంది. అయితే మారిన డాలర్ విలువ ప్రకారం 1-1-1999 నాటికి ఆ ఖర్చు రూ.3,800 కోట్లకు పెరిగింది. ప్రభుత్వ నివేదిక ప్రకారం 32 శాతం ట్రాన్స్‌మిషన్ లాసెస్ మినహాయిస్తే 7,552 మిలియన్ యూనిట్సు, ప్రభుత్వం ప్రజలకు అమ్మగలిగితే అంటే ఒక్కొక్క యూనిట్టు రూ.5.03 కొనుగోలుకు ఖర్చు పెట్టాలి. ఇక ఏ రేటుకి అమ్మగలుగుతారు? రూ.1.85 అమ్మకం రేటయితే నడుస్తున్న ఎలక్ట్రిసిటీ బోర్డు రూ.5.03 లకు కరెంటు కొనాలన్నమాట. రాబోయే రోజులలో కరెంటు రేటు ఎంతవుతుందో ఆలోచించండి. ఇటువంటి అనాలోచిత ప్రాజెక్టుల ద్వారా త్వరగా కరెంటు రావాలని ప్రారంభించి, పర్యవసానంగా ఎలక్ట్రిసిటీ బోర్డును గాని, రాష్ట్రప్రభుత్వాన్ని గాని దివాళా తీయించకుండా, కాంట్రాక్టు ఎగ్రిమెంటు ప్రకారం పని ప్రారంభించాలి. ఈ నిర్ణయాన్ని తీసుకుని తప్పుడు ప్రాజెక్ట్సు కేటాయింపును వెంటనే రద్దు చేయించవలసినదని ఈ వైట్ పేపరును we had published on behalf of the Congress Party in February, 1999, Madam.

అధ్యక్షా, ఈవేళ సమస్యల్లా ఏమంటే, ప్రభుత్వ పక్షం చెబుతోంది, మేము కోనసీమ ఒక్వెల్ పవర్‌ను 93 పైసలకు కొనే ఏర్పాటు చేస్తున్నామని. మిగిలిన ఐ.పి.పి.ల కంటే నాఫ్తా ఐ.పి.పి.ల కంటే ఇది ఇంకా తక్కువ ధరకుకొనే ఏర్పాటు చేస్తున్నామంటున్నారు. నిజంగా ఎ.పి.జి.పి.సి.ఎల్. ఒక్కొక్క మెగావాట్ పవర్ ఉత్పత్తి చేయడానికి వారికైన ఖర్చు రూ.2.25 కోట్లు అయితే, ఈ ఒక్వెల్ కంపెనీ వారు ఒక రిజాయండర్ ఇచ్చింది, వీరికి రూ.2.70 కోట్లు పెర్ మెగావాట్‌కని. Definitely it is on the higher side. ఒకసారి నాఫ్తా నుంచి గ్యాస్‌కు ఛేంజ్ చేసినపుడు కనీసం పెర్ మెగావాట్ రూ.50 లక్షలు సేవింగ్ అవుతుంది. కాబట్టి 93 పైసలకు ఫిక్స్‌డ్ కాస్టుతో కరెంటు కొనుగోలు చేసే కార్యక్రమం చేస్తున్నాము, వేరియబుల్ కాస్టు కాకుండా ప్రభుత్వం చెప్పే ఆర్గ్యుమెంటులో it does not hold any water.

అధ్యక్షా, మొత్తం విషయానికి వస్తే ఈ ప్రాజెక్టులో చెప్పిన మేరకు ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టు కాలేదు కాబట్టి, అనుకున్న సమయానికి అనుకున్న మేర ప్రారంభించలేదు కాబట్టి, ఉత్పత్తి ప్రారంభించని ప్రాజెక్టు లన్నింటిపైన లిక్విడేటెడ్ డ్యామేజెస్ కలెక్టు చేయాల్సింది ప్రభుత్వం. కాని కలెక్టు చేయలేదు. ఏ.పి. జెన్కో రెకమెండేషను పైన ప్రాజెక్టు ప్రారంభంలోకి వస్తుంది. కొండపల్లి పవర్‌కు తప్పనిసరిగా గ్యాస్ ఎలొకేషను ప్రయారిటీ మీద చేయాలని, జెన్కో వారు లెటర్ రాస్తే ప్రభుత్వం యాక్ట్ చేయకుండా పూర్తిగా 7 నెలల పాటు తొక్కిపెట్టింది. ఇది చాలా క్షమించరాని పెద్ద నేరం. ఆ విధంగా తొక్కిపెట్టారు కాబట్టే ఈవేళ కొండపల్లి మటుకు పవర్‌కు రూ.400 కోట్లు అదనంగా పే చేయాల్సి వస్తోంది. ఇప్పటికి కూడా కొండపల్లి గ్యాస్ ఎలొకేషన్ 65 శాతం మాత్రమే. ఇది ఘోరమైన విషయం. Bombay Suburban Electric Supply Company are in the thick of construction activity. వారికి సంబంధించి ఒక్కొక్క మెగావాట్‌కి గ్యాస్ ఎలొకేషన్ చేయాలి. వారు ప్రొడక్షనులోకి రాబోతున్నారు. నాఫ్తాకి సంబంధించి అధికమైన ధరలు రాష్ట్రప్రభుత్వం పే చేయాల్సి వస్తుంది. మరొక రూ.400 కోట్లు ఎక్కువగా పే చేయాల్సి వస్తుంది. దయచేసి ఆలోచన చేయండి. మొత్తం మీద చేయవలసినంత వరకూ చేయలేదు. కాని కోనసీమ ఓక్వెల్ వారి విషయంలో మాత్రం విపరీతమైన అధికార దుర్వినియోగం జరిగింది. ఆశ్రిత పక్షపాతం జరిగింది. ఇది తేటతెల్లం. ఆశ్రితపక్షపాతం, అధికార దుర్వినియోగం జరిగాయి. Without going through the Gas Linkage Committee అసలు ప్రాజెక్టు లైసెన్సు లేకుండానే గ్యాస్ లింకేజీ ఇవ్వడం. ఈ ప్రాజెక్టు కేవలం థర్డ్ పార్టీ సేల్ కోసం ఉద్దేశించిన ప్రాజెక్టు . ఎలక్ట్రిసిటీ బోర్డుకి సంబంధించి అబద్ధాలు చెబితే నిజమని నమ్మి, అధ్యక్షా, ఈ కోనసీమ ప్రాజెక్టు ఓక్వెల్‌తో కలపడానికి ప్రయత్నం చేసినపుడు, ఓక్వెల్‌కి సంబంధించిన రెండు 100 మెగావాట్ల ప్రాజెక్టులను మెర్జి చేయడానికి ఒప్పుకోవడం; ఈ రెండు ప్రాజెక్టులూ సముద్రంలో ఎక్కడో కాకినాడ అవతల ఉంటే, వాటిని భూమి మీదకు తేవడానికి ఒప్పుకోవడం;దానికి సంబంధించిన ఫ్యూయెల్ డీసెల్ అయితే దానిని గ్యాస్‌గా మార్చడం; దానికి సంబంధించి ప్రొడక్షన్ 13 నెలలో రావాలని ఉంటే, దానికి టైము ఎక్స్‌టెండ్ చేయడం; దానికి సంబంధించి ఒరిజినల్‌గా 200 మెగావాట్లు అయితే గ్యాస్ ఎలొకేట్ చేయడం తప్పు అయితే, దానిని 359 మెగావాట్లుగా మళ్లీ పంపించడం; Without going through the Gas Linkage Committee టెండరు కండిషన్ ప్రకారం ఎట్టి పరిస్థితులలోను 5 శాతం కంటే ఎక్కడా మార్చడానికి లేకపోతే 200 నుంచి 359 మెగావాట్లకు పెంచడం; మళ్లీ 359 కు సరిపడా వాళ్లు మెషినరీ లేదు కాబట్టి, దానికి సరిపడా 445 మెగావాట్లకు కావలసిన గ్యాస్‌ను రికమెండ్ చేయడం కోసం డైరెక్టుగా ముఖ్యమంత్రి గారు లెటర్ రాశారు. సంపత్ గారే కాదు, ముఖ్యమంత్రి గారు కూడా రాశారు. వారు రాసిన లెటర్ ప్రకారం మళ్లీ 445 మెగావాట్లకు ఇవ్వడం వంటి ఇన్ని రకాల ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి. ఇంతకు ముందు చెప్పిన ఇర్రెగ్యులారిటీస్, extra payment to G.V.K.Spectrum in spite of C.A.G. categorically asking the Government to re-negotiate the agreement. వాళ్లకు సంబంధించిన ప్రొడ్యూస్ ఆన్‌ద అదర్ హేండ్ వాళ్లు ఉత్పత్తి చేసిన పవర్‌ను ఎన్‌టిపిసి నుంచి రూ.1.85 కి కొంటారు. వాళ్ల క్యాప్టివ్ జనరేషన్ ఎలక్ట్రిసిటీ బోర్డు రూ.2.50 కి కొంటారు. చాలా గొప్పగా ఉంది. ప్రభుత్వానికి దీని వల్ల కనీసం సంవత్సరానికి రూ.1300 కోట్లు నష్టం వస్తుంది. హిందూజాస్ గాని, బిపిఎల్ గాని, కృష్ణపట్నం జివికె, బిబిఐ గాని గడచిన 7 – 8 సంవత్సరాలుగా ఇంప్లిమెంటు చేయాల్సిన ప్రాజెక్టులను ఇంప్లిమెంటు చేయకపోతే వాటిని గురించి పట్టించుకోలేదు. దానికి సంబంధించిన లిక్విడేటెడ్ డ్యామేజెస్ వసూలు చేయలేదు. దయచేసి ఆలోచించండి. ఈ సంవత్సరానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం రూ.1686 కోట్ల సబ్సిడీ ఇస్తామని అంటోంది. కాని ఎలక్ట్రిసిటీ బోర్డుకి సంబంధించి షార్టేజిని రూ.2,400 కోట్లుంటున్నాయి. మరి ఈ రూ.800 కోట్లు ఈ విధంగా డౌన్ ద డ్రెయిన్ డబ్బు పోకుండా ఆపగలిగితే మళ్లీ ప్రజలపైన టాక్సులు డైరెక్టుగా లేకుండా, కరెంటు రేట్సు పెంచకుండా ఉంటుందా? మీరీ విధంగా ఎక్కడపడితే అక్కడ రంధ్రాల వల్ల స్క్యాండ్రింగ్ వల్ల డబ్బులు పోతూ వుంటే రాష్ట్రప్రభుత్వం, ఎలక్ట్రిసిటీ బోర్డు నష్టాల ఊబిలో కూరుకుపోతూ ఉంటే, అధికమైన ధరలు పెంచి ప్రజలపై భారం మోపడం న్యాయమా? ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పోయిన సంవత్సరం పెంచిన ధరలతోనే ఇబ్బందులు పడుతూ వుంటే ఈ సంవత్సరం మరొక రూ.800 కోట్లు నష్టం వస్తే ఎట్లా? అందుకే అధ్యక్షా, అన్నిటికంటే ముఖ్యంగా ఈ రాష్ట్రం నిలవాలి రాష్ట్ర ప్రజలకు మేళ్లు జరగాలి నేను ఇంతకు ముందు చెప్పినట్లు ఎలక్ట్రిసిటీ బోర్డులో జనరేషనుకు సంబంధించి ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి డిస్ట్రిబ్యూషనుకు సంబంధించి, ట్రాన్స్‌మిషనుకు సంబంధించి సొమ్ములు చాలా అధికంగా

చెల్లిస్తున్నారు. ఇంతకు ముందు చెప్పాను, మళ్లీ చెబుతున్నాను. ఈ విధంగా ఎక్కడపడితే అక్కడ మిస్ఎప్రాప్రియేషన్, అవినీతి, అధికార దుర్వినియోగం జరుగుతోంది. చాలా పెద్దపెద్దవాళ్ల పేర్లు వస్తున్నాయి. కాబట్టి దీని నిగ్గు తేల్చవలసిన అవరం ఉంది.
మ.12.30

ఇంతకుముందు మేము చెప్పిన యిర్రెగ్యులారిటీస్‌కి సంబంధించి సుప్రీంకోర్ట్ సిట్టింగ్ జడ్జ్‌తో ఎంక్వయిరీ చేయించండి. అన్ని రకాలయిన ఎలిగేషన్స్‌ను ఈ కమిటీకి రిఫర్ చేయండి. ఐ యాం క్వయిట్ షూర్, పెద్ద పెద్ద వారి పేర్లు వున్నందున, తప్పకుండా వారు అవినీతి లేదు అని ఋజువు చేసుకోవలసిన అవసరం వుంది. Ceaser's wife should be above suspicion.దయచేసి ఆ రకమైన ఎంక్వయిరీ జరపండి. ఆ ఎంక్వయిరీ కమిషన్ వారు ఏ రకమైన లోపాలు లేవు అంటే, ఏవిధమైన యిర్రెగ్యులారిటీస్ జరగలేదంటే, ఎలక్ట్రిసిటీ , పవర్ సవ్యంగా, సక్రమంగా చేస్తున్నారని సుప్రీంకోర్ట్ జడ్జ్ ఫైండింగ్ యిస్తే ఈ హౌస్‌కే కాదు, మొత్తం ఆంధ్ర రాష్ట్రానికి, భారతదేశానికి క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా వున్నానని మనవి చేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

మన రాష్ట్ర ప్రజలు బాగుపడాలి. మా ఆవేదన అంతా రాష్ట్ర ప్రజల కోసం . వారి యిబ్బందులను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలి. అవసరమైన మేరకు సుప్రీంకోర్టు జడ్జ్‌తో ఎంక్వయిరీ చేయించండి. '' లోక్‌సభ స్పీకర్‌ను గురించి ఇక్కడ ఎందుకు మాట్లాడారు? కాంగ్రెస్ ఎంపిలు లోక్‌సభలో ఎందుకు మాట్లాడలేదు''అని వారన్నారు. లోక్‌సభ స్పీకర్‌ను గురించి మాట్లాడడం తప్పయితే అక్కడ టిడిపి పార్లమెంట్ సభ్యులు వున్నారు. నామీద ప్రివిలేజ్ మోషన్ పార్లమెంట్‌లో యివ్వమని చెప్పండి. నాకు అభ్యంతరం లేదు. I am ready to face. ఆవిషయంలో I am not going back on that. దీనికి సంబంధించి The issue is more important.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ప్రివిలేజ్ మోషన్ కానివ్వండి, కాన్‌స్టిట్యూషనల్ హక్కులు కానివ్వండి ఒక హౌస్‌లో మూవ్ చేయవలసింది మరొక హౌస్‌లో మూవ్ చేయడానికి వీలులేదు. గౌరవసభ్యులు తెలుసుకోవాలి. పార్లమెంట్‌లో మూవ్ చేయవలసింది యిక్కడ మూవ్ చేయడానికి వుండదు. That is why, we have every privilege under our Constitution. Our point of view cannot be questioned. But, at the same time, there are certain formalities, which we have to observe.

మేడమ్ స్పీకర్: అందుకే నేను రూలింగ్ యిస్తానని చెప్పాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: నేను హౌస్‌లోనే కాదు, బాలయోగి గారి గురించి బయట కూడా మాట్లాడడం జరిగింది.

మేడమ్ స్పీకర్: నేను రూలింగ్ యిస్తానని చెప్పాను. రాజశేఖరరెడ్డిగారూ, రీటరేట్ చేయకండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: బయట కూడా మాట్లాడాను. లోక్‌సభ స్పీకర్ గారు ముఖ్యమంత్రికి ఉత్తరం వ్రాశానంటున్నారు. ఆ ఉత్తరంతో Now, I feel that the cat is out of bag. డెఫినెట్‌గా సంబంధం వుందని, యింకా ఎక్కువగా వుందని అంటున్నాను. The cloud of the suspicion is cleared. It has become absolutely necessary for the Government to come forward for Supreme Court Judge enquiry. Thanks a lot.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ (తాడికొండ) : మేడం స్పీకర్, మార్చి 31, 2000 సంవత్సరం నాడు ఈ హౌస్‌లో ఒక చర్చ జరిగింది.

డా. పి. శంకరరావు (షాద్‌నగర్) : అధ్యక్షా, నాకు ఎప్పుడు అవకాశం యిస్తారు?

మేడమ్ స్పీకర్: ఇది కరెక్ట్ కాదు, దయచేసి కూర్చోండి. శ్రీహరి గారు మాట్లాడింది ఆయనకు, మీకు, మీయిద్దరికి సంబంధించిన విషయం కాదు. మీ యిద్దరి మధ్య యాస్పిరేషన్స్ కాదు. శ్రీహరిగారు చెప్పిన దాని మీద రాజశేఖరరెడ్డిగారు వివరణ యిచ్చారు. దాని మీద మళ్లీ మాట్లాడడం ఏమిటండీ?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: మేడం స్పీకర్, 2000 సంవత్సరం మార్చి 31 నాడు ఈ శాసనసభలో ప్రైవేట్ పవర్ ప్రాజెక్ట్స్ మీద ఒక చర్చ జరిగింది. గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డిగారు మాట్లాడడం జరిగింది. అదే మాదిరిగా ట్రెజరీ బెంచెస్ వైపు నుండి నేను చర్చలో పాల్గొనడం జరిగింది.

(At this juncture, Dr.M.V. Krishna Rao took the Chair.)

SRI ASADUDDIN OWAISI (Charminar) : Does this House belong to Congress and TDP? What is the purpose of sitting of other Members here? What those conventions? The Leader of the Opposition should speak first and the Government have to give reply.

CHAIRMAN: You will get y our chance. Please resume your seat.

SRI ASADUDDIN OWAISI: The Leader of the Opposition should speak first and the Government should give answer and it is the convention.

CHAIRMAN: He (Sri J.R. Pushpa Raj) is also one of the signatories. Let him speak. You will get your chance.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, దీనికి ఒక టైమ్ ఫిక్స్ చేయండి. ఒక 304 కోసం రెండు రోజులు పోతే ఎలా? ఇంపార్టెంట్ పబ్లిక్ యిష్యూస్, డిమాండ్స్ వున్నాయి. ఒంటిగంట వరకో, ఒకటిం బావు గంట వరకో టైమ్ ఫిక్స్ చేసుకుంటే బాగుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మా ప్రతిపక్షాల వారికి ముందుగా అవకాశం యివ్వాలి. ఆ కండిషన్స్‌ను తమరు వయొలేట్ చేస్తున్నారు.

SRI Y. RAMAKRISHNUDU: In this House particularly, except the Congress and the BJP there are no floor leaders. అందువల్ల కర్టెసీగా యిస్తున్నారు, యివ్వండి. మాకు అభ్యంతరం లేదు. సాంప్రదాయం ప్రకారం వారికి పర్మిషన్ యిచ్చి, టైమ్ లిమిట్ యివ్వండి. కొన్ని పార్టీస్‌కు యివ్వకుండా ముందు వారికి అవకాశం యివ్వమనడం సమంజసం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య:మేము కూడా సిగ్నెటరీస్‌మే. మాది రీజనల్ పార్టీ కాదు.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: గౌరవసభ్యుల దృష్టికి ఒక విషయం తమ ద్వారా తీసుకువస్తున్నాను. మార్చ్ 31, 2000 సంవత్సరం నాడు ఈ శాసనసభలో సవివరమైన చర్చ జరిగింది. ప్రైవేట్ పవర్ ప్రాజెక్ట్స్ గురించి రాజశేఖరరెడ్డిగారు, ట్రెజరీ బెంచెస్ నుండి నేను మాట్లాడడం జరిగింది. ఆరోజు రాజశేఖరరెడ్డిగారు రూల్ 281 క్రింద నోటీసు యిచ్చారు.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : వారు సిగ్నెటరీనా?

SRI ASADUDDIN OWAISI: Is he signatory? Where is the need for him to raise the name of Dr. M.V. Mysoora Reddy?

చైర్మన్: ముందు మీరు కూర్చోండి. Why do you get up? You will get your opportunity and then you can speak.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: ఆ రోజు కూడా రూల్ 281 క్రింద రాజశేఖరరెడ్డిగారు, మరికొంతమంది శాసనసభ్యులు, అదే మాదిరిగా నేను కూడా నోటీసు యివ్వడం జరిగింది. ఆరోజు జరిగిన చర్చను, ఇప్పుడు జరిగిన చర్చను గమనిస్తే , మార్చ్ 31, 2000 సంవత్సరం నాడు రాజశేఖరరెడ్డిగారు చేసిన ఉపన్యాసాన్ని ఈనాడు రిపీట్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. బాలయోగి గారి పేరు ఒక్కటి మాత్రం యాడ్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ శాసనసభను వేదికగా చేసుకొని, అమూల్యమైన శాసనసభ సమయాన్ని వృధా చేస్తూ వారు రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు. ఆవిధంగా ప్రయత్నం చేయడం మంచిది కాదని మాత్రం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆ రోజు జరిగిన చర్చ వివరాలు చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్. మేము మాట్లాడితే సబ్జెక్ట్ మాట్లాడమంటారు. ఇప్పుడు ఆయన ఏమి మాట్లాడుతున్నారు?

చైర్మన్: వారికి కూడా అదే చెబుతాను.
మ.12.40

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్ : అధ్యక్షా, నిన్న 304 మీద వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు ఉపన్యాసం ప్రారంభించినపుడు నేను జోక్యం చేసుకుని 304 సబ్జక్ట్‌కే కన్‌ఫైన్ అవమని చెప్పినపుడు ఎంతో అవమానకరంగా మాట్లాడడం జరిగింది.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

ఛైర్మన్ : పుష్పరాజ్‌గారూ, మీరు సబ్జక్ట్‌కే కన్‌ఫైన్ అవండి.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్ : అధ్యక్షా, రాజశేఖర రెడ్డిగారు అన్నదానికి నా అభ్యంతరాన్ని మాత్రమే తెలియజేస్తున్నాను. ''మిస్టర్ పుష్పరాజ్, నీ దగ్గర నేను తెలుసుకోవలసిన అవసరం లేదు, ఆ స్టేజ్‌లో నేను లేను'' అని చెప్పడం జరిగిందని నేను ఈ సందర్భంగా సబ్మిట్ చేస్తున్నాను.

SRI K.R. SURESH REDDY: I am on a point of order. I am quoting rule 281. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, he has cast aspersions on the Leader of the Opposition. Under Rule 281 it is clear.

CHAIRMAN: I have asked the Member to speak on the subject.

SRI K.R. SURESH REDDY: He is speaking against the Leader of the Opposition without giving any notice. You kindly direct him.

SRI J.R. PUSHPARAJ: I am not criticising him. నేను నా అభ్యంతరాన్ని మాత్రమే తెలియజేస్తున్నాను. వారు "నీ దగ్గర నుంచి తెలుసుకోవలసిన అవసరం లేదని" అవమాన పరిచే ధోరణిలో మాట్లాడడం జరిగింది.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

నేను ఈ సందర్భంలో మనవి చేసేదేమిటంటే, ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం, 25 సంవత్సరాలు నిండిన వ్యక్తి అసెంబ్లీకి ఎన్నిక కావడానికి అర్హుడు. 25 సంవత్సరాలు వచ్చిన తరువాత అతి చిన్న వయసులో ఈ శాసన సభలో అడుగుపెట్టిన వ్యక్తిని నేను. At the age of 25 years I became a Member in this august House. I am the youngest Minister in the State. అని మనవి చేస్తున్నాను. రాజశేఖర రెడ్డిగారితో పోలిక వున్న వ్యక్తిని నేను. 1983 లో రాజశేఖర రెడ్డిగారు ఎం.ఎల్.ఏ.గా వున్నారు. ఆయన నా కంటె వయస్సులో పెద్దవారు కాబట్టి ఆయన ఒక టెర్మ్ ఎక్కువగా వున్నారు కాని అంత కంటె అదనపు అర్హతలు ఆయనకేమీ లేవు. అందువల్ల నన్ను అవమాన పరిచే విధంగా మాట్లాడడం సభ్యత కాదని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

సర్, నేను సబ్జక్ట్‌లోకి వస్తున్నాను.

శ్రీ డి.నాగేందర్ : ఇదేమిటి సర్, ఆయన సబ్జక్ట్ కాకుండా ఏమిటేమిటో మాట్లాడుతున్నారు, మీరు డైరక్షన్ ఇవ్వండి.

డా. పి.శంకర రావు : అట్లా అయితే మేము కూడా మాట్లాడతాము.

CHAIRMAN: you please come to the subject. పుష్పరాజ్ గారూ, మీరు 304 సబ్జక్ట్ మీద మాట్లాడండి.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్ : సర్, మనకు తెలియంది కాదు, ఈ రాష్ట్రంలో కాని, దేశంలో కాని, విద్యుదుత్పాదన, వినియోగం మధ్య తీవ్రమైన అంతరాయం ఏర్పడినపుడు, వినియోగదారులకు మేలైన విద్యుత్‌ను సరఫరా చేసే దిశగా ఆనాడు, 1995-96 ప్రాంతాలలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా ఒక నిర్ణయం తీసున్నది. షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజక్ట్‌లు ఈ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా రావాలని నిర్ణయం తీసుకున్నపుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం నాఫ్తా బేస్డ్ షార్ట్ జెస్టేషన్ ప్రాజక్ట్‌లు ఈ రాష్ట్రంలో కూడా రావాలని ఆ రోజు తీవ్రంగా ప్రయత్నం చేసిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

నాకు చాలా బాగా గుర్తుంది. దేవెగౌడ గారు ఈ దేశ ప్రధానమంత్రిగా వున్నపుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారితో కొట్లాడి, మీరు అన్‌డ్యూ ఫేవరిటిజమ్ కర్ణాటకవైపు చూపిస్తున్నారు, ఆ విధంగా కాకుండా, ఈ రాష్ట్రానికి నాఫ్తా బేస్డ్ పవర్ ప్రాజక్ట్స్ రావాలని కొట్లాడి, ఆ రోజు 1500 మె.వా.ఉత్పాదనా శక్తి కలిగిన నాఫ్తా బేస్డ్ షార్ట్ పవర్ జెస్టేషన్ ప్రాజక్ట్‌లు ఈ రాష్ట్రానికి రావాలని సాధించిన విషయాన్ని ఈ రాష్ట్ర ప్రజలు మరచి పోరని మనవి చేస్తున్నాను.

ఈ సందర్భంలో ఒకటి తెలియజేయాలి. ఆ రోజు, ఈ దేశంలో వున్న ఇతర రాష్ట్రాలు కాని, ప్రపంచ వ్యాప్తంగా కాని, నాఫ్తా బేస్డ్ పవర్ ప్రాజెక్ట్స్ మీద దృష్టి సారించిన విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. ఆ రోజు ఒక టన్ను నాఫ్తా ఖరీదు రు.8,000.00 వుంటే, 1999 వచ్చేసరికి రు.20,000.00 లకు పెరిగితే, ఈనాడు ఆ ధర రు.16,000.00 వద్ద వున్న విషయాన్ని మరచిపోకూడదు. ఎందుకంటే, మనకందరికీ తెలుసు, ఒక రు.1,000.00 ధర పెరిగితే, ఈ వేరియబుల్ కాస్ట్‌లో 0.18 పైసలు ఇన్‌క్రీజ్ వుంటుంది. అందుకని, ఈనాడు నాఫ్తా బేస్డ్ పవర్ ప్రాజెక్ట్‌లను మనం తెచ్చుకోవాలంటే, దానికి అత్యధికమైన మొత్తాన్ని చెల్లించవలసిన అవసరం వుంది కాబట్టి, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని తీసుకుని, నాఫ్తా బేస్డ్ పవర్ ప్రాజెక్ట్‌లు అన్నిటినీ కూడా నాచురల్ గ్యాస్ ఆధారంగా ఉత్పాదన చేసే పవర్ ప్రాజెక్ట్‌లుగా మార్చడానికి చర్యలు తీసుకున్నది.

1997 లో, 8 పి.పి.ఎ.లకు రీచ్ అవడం జరిగింది. ఆరుగురు డెవలపర్స్ 8 నాఫ్తా బేస్డ్ షార్ట్ జెస్టేషన్ ప్రాజెక్ట్‌ల కోసం అప్లయ్ చేసిన విషయం ఈ సందర్భంగా మనం మరచిపోకూడదు. ఈనాడు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందించవలసిన అవసరం వుంది. ఎందుకంటే, మనం వివరాలలోకి వెళ్లి చూసినట్లయితే, కొండపల్లి 'లాంకో' సంస్థ నుంచి నాఫ్తా ఆధారిత విద్యుత్‌ను ఎ.పి.ట్రాన్స్‌కో కొనుగోలు చేసింది. మరి ఏ ఇతర పవర్ ప్రాజెక్ట్ కూడా ఈనాడు నాఫ్తా మీద పనిచేయడం లేదు. ఈ నేపధ్యంలో, ఈ రాష్ట్రంలో వున్న అన్ని రకాల విద్యుత్ ప్రాజెక్ట్‌లనూ కూడా గ్యాస్ ఆధారిత ప్రాజెక్ట్‌లుగా కన్వర్ట్ చేయడంలో ఈ ప్రభుత్వం విజయం సాధించింది, అందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఇంకొక ప్రధానమైన అంశం ఏమిటంటే, ఇంటర్నేషనల్ కాంపిటీటివ్ బిడ్‌లో గౌతమీ పవర్ కార్పొరేషన్ వారు ఫిక్స్డ్ కాస్ట్ పెర్ యూనిట్‌ను రు.0.98 గా ఫిక్స్ చేసినపుడు ఈ రాష్ట్రంలో వున్న ఐ.పి.పి.లు అన్నిటినీ ఆ ధరకు వచ్చేలా ఒప్పించడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం విజయం సాధించిన అంశాన్ని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇక్కడ ప్రధానంగా చర్చ అంతా రెండు ఐ.పి.పి.ల మీదనే జరుగుతోంది. ఒకటి, లాంకో సంస్థ, కొండపల్లి, రెండవది, కోనసీమ ఓక్‌వెల్ పవర్ ప్రాజెక్ట్. ఇక్కడ ఒక విషయం మనవి చేయాలి. లాంకో, కొండపల్లి ఒకటే నాఫ్తా మీద పనిచేస్తున్న పవర్ ప్రాజెక్ట్. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో, అంటే, 2000-01 లో యాన్యువల్ యాగ్రిగేట్ రెవిన్యూ రిక్వైర్‌మెంట్ స్టేట్‌మెంట్ ప్రకారం చూసినా, మన ఎ.పి.ఇ.ఆర్.సి. అలౌ చేసిన ఎ.ఆర్.ఆర్. ప్రకారం 735 మిలియన్ యూనిట్లను ఈ ఆర్థిక సంవత్సరంలో కొనుగోలు చేస్తున్నాము. ఒక్కొక్క యూనిట్‌ను రు.4.93 లకు కొనుగోలు చేసినపుడు అది పవర్ ప్రాజెక్ట్స్ విషయంలో కేవలం 5.1% గా వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా మనం వివరాలలోకి వెళ్లి చూసినట్లయితే, 2000-01 ఆర్థిక సంవత్సరంలో ఎ.పి.ఇ.ఆర్.సి. అలౌ చేసిన టారిఫ్ ఆర్డర్ ప్రకారం మనం లాంకో, కొండపల్లి నుంచి పర్చేజ్ చేస్తున్నాము. అలా పూర్తిగా కొనుగోలు చేసిన మొత్తం చూసినట్లయితే, 41,839 మిలియన్ యూనిట్లను మన ట్రాన్స్‌కో కొనుగోలు చేసినట్లయితే, అది కేవలం 1.75% మాత్రమే. అదే విధంగా .......

(బెల్)

సర్, తమరు అలౌ చేయాలి. వారు రెండు గంటలు మాట్లాడితే, నాకు 15 నిమిషాల సమయం మాత్రమే ఇస్తే ఎట్లా?

మ. 12.50

అదే విధంగా కాస్ట్ వైజ్ చూసినట్లయితే, రు.7,117 కోట్లు విలువ చేసే విద్యుచ్ఛక్తిని ఈ ఏ.పి.ట్రాన్స్‌కో కొనుగోలు చేస్తే, అందులో లాన్‌కో , కొండపల్లి కొనుగోలు చేసింది 5.1 శాతం అంటే రు.360 కోట్లు మాత్రమేనని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈనాడు ఈ లాన్‌కో, కొండపల్లి వచ్చే ఆర్థిక సంవత్సరానికి అంటే 2001-02 సంవత్సరానికి ఏపిఇఆర్‌సి వద్ద వారు ఏఆర్ స్టేట్‌మెంట్ ఫైల్ చేయడం జరిగింది. ఇక్కడ మనం రెండు అంశాలు చెప్పవలసినవి ఉన్నాయి. లాన్‌కో పవర్ ప్రాజెక్ట్ ఉంది. ఈనాడు నాఫ్తా బేస్డ్ నుండి అటు గ్యాస్ ఆధారమయిన ప్రాజెక్ట్ మీద కన్‌వర్ట్ అవుతున్న నేపథ్యంలో కేవలం నాలుగు నెలలు మాత్రమే ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి జూలై వరకు నాలుగు నెలలు మాత్రమే నాఫ్తా ఆధారంతో విద్యుత్‌ని కొనుగోలు చేయడం జరుగుతుంది. ఆ తరువాత, 8 నెలల్లో అంటే, ఆగష్టు నుండి మార్చి 2002 వరకూ గ్యాస్ ఆధారమయిన ఉత్పాదనపై పోతుంది. కాబట్టి ఈ నాలుగు నెలలు నాఫ్తా మీద ఉత్పత్తి అయిన విద్యుత్‌ని కొనుగోలు చేయవలసిన అవసరం ఉంది. ఏపి ట్రాన్స్ కో ప్రైసెస్ చూస్తే, 240 మిలియన్ యూనిట్స్ నాఫ్తా విద్యుత్‌ని ఈ నాలుగు నెలల్లో కొనుగోలు చేస్తే, వేరియబుల్ కాస్ట్ యూనిట్‌కి రు.2.80 , ఫిక్స్ కాస్ట్ పర్ యూనిట్ రు.1.23 వెరసి కాస్ట్ పర్ యూనిట్ రు.4.10 పైసలని మనవిచేస్తున్నాను.

అదే విధంగా, ఒకసారి నాఫ్తా నుండి న్యాచురల్ గ్యాస్‌కి పోయినట్లయితే, అక్కడ వేర్యబుల్ కాస్ట్ 91 పైసలు, ఫిక్స్‌డ్ కాస్ట్ పర్ యూనిట్ రు.1.23 పైసలు వెరసి కాస్ట్ ఉత్పాదన యూనిట్‌కి రు.2.21 పైసలు అవుతుందని మనవిచేస్తున్నాను. ఫిక్స్‌డ్ కాస్ట్ మన అగ్రిమెంట్ ప్రకారంగా చెల్లించవలసిన అవసరం ఉంటుంది. తీసుకున్న లోన్స్ మీద, దాని మీద ఉన్న వడ్డీ, అదే విధంగా ఒ.యం మొత్తం ఛార్జెస్ ఈ ఫిక్స్‌డ్ కాస్ట్ ఉంటే, ఈ వేరియబుల్ కాస్ట్ మనం వినియోగించే ఫ్యూయల్ మీద ఆధారపడుతుంది. అది చూసినట్లయితే, చాలా చీపెస్ట్ రేట్‌లో మన వేర్యబుల్ కాస్ట్ ఉంటుందని ఈ సంధర్భంగా మనవిచేస్తున్నాను. వచ్చే ఆర్థిక సంవత్సరంలో నాలుగు నెలలపాటు నాఫ్తాది కొనుగోలు చేయవలసిన అవశ్యకత మనం తీసుకున్న అగ్రిమెంట్ ప్రకారంగా ఉంటుందని ఈ సంధర్భంగా మనవిచేస్తున్నాను. ఈ దిశగా దాదాపుస రు.503 కోట్లు నాఫ్తా కానివ్వండి, గ్యాస్‌తో కూడా కలిసి దాదాపు 1,327 మిలియన్ యూనిట్స్‌ని ఈ ప్రభుత్వం కొనుగోలు చేయవలసిన అవసరం ఉందని ఈ సంధర్భంగా తెలియచేస్తున్నాను.

ఒక్కసారి గమనించినట్లయితే, నాఫ్తా బేస్డ్ పవర్ కొనడంవల్ల ఏపి జన్‌కో, ట్రాన్స్‌కోకి అపారమయిన నష్టాలు వస్తున్నాయని అంటే, అది ఇంకా నాలుగు నెలలు బరాయించకతప్పదు. అప్పటికీ ఈ నాఫ్తామీద పవర్ కొనుగోలు చేసేది మొత్తం పవర్ పర్‌చేజస్‌లో కేవలం .057 మాత్రమేనని ఈ సంధర్భంగా మనవిచేస్తున్నాను. అది కాస్ట్ వాల్యూలో అయితే, 2.73 శాతం మాత్రమేఅని ఈ సంధర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఒకసారి నాఫ్తా నుండి మనం షిఫ్ట్ అయిన తరువాత ఈ ప్రొడక్షన్ కాస్ట్ చాలా తగ్గుతుంది. మనం పరిశీలించినట్లయితే, ఇంకో ప్రధానమయిన ఇష్యూ లాన్‌కో, కొండపల్లి తరువాత, కోనసీమ ఓక్‌వెల్ గురించి కొన్ని ఆరోపణలు చేయడం జరిగింది. అది చాలా దురదృష్టకరము. ఆ నాడు ముఖ్యమంత్రి, అదే విధంగా యం .ఎస్. మూర్తిగారి మీద అన్నారు.

ఇందాక చెప్పినట్లు, మార్చి 31,2000 నాడు 281 నోటీస్ ఇచ్చి ఆరోపణ చేస్తె, దురదృష్టం ఏమిటంటే, నిన్న జరిగిన చర్చలో ఎలాంటి తేడా లేకపోయినా వారు చేసిన ప్రయత్నాలు ఏమంటే కేవలం బాలయోగిగారి పేరు వారి చర్చలో తేవడం జరిగింది. ఈనాడు తెలుగుదేశం ప్రజా ప్రతినిధులు వారు ఎంఎల్ఏలు కానివ్వండీ, ఎంపీలు కానివ్వండి . వారి వారి నియోజక సమగ్ర అభివృ ద్ధి కోసం కృషి చేస్తున్నారు. కాబట్టి అండర్‌ది ఏబుల్ లీడర్ షిప్ ఆఫ్‌ది నారా చంద్రబాబునాయుడుగారు. మేమంతా ప్రజల

ఆమోదం పొందుతా ఉన్నాము. ఈ హౌజ్‌కి తిరిగి వస్తున్నాముఅని ఈ సంధర్భంగా తెలియచేస్తున్నాను. కోనసీమలో కృష్ణా, గోదావరి బేసిన్‌లో ఒఎన్‌జీసి ఆపరేషన్స్ అన్నీ కాన్‌సన్‌ట్రేట్‌అయి ఉన్నాయని మనవిచేస్తున్నాను. న్యాచురల్ గ్యాస్ మాత్రం అమలాపురం నియోజకవర్గంలో ఎక్కువగా వస్తున్న నేపధ్యంలో ఒక ప్రజాప్రతినిధిగా తన నియోజకవర్గంలో ఉత్పత్తి అవుతున్న ఈ న్యాచురల్ గ్యాస్ ఇతర ప్రదేశాలలో పవర్ ప్రాజెక్ట్‌లు పెట్టడానికి వినియోగిస్తున్న నేపధ్యంలో తన నియోజక వర్గ అభివృద్ధి కోసం బాలయోగిగారు అక్కడ పవర్ ప్రాజెక్ట్ రావాలని కోరండంలో తప్పు ఏమీ లేదని మనవిచేస్తున్నాను. అటువంటి ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తిని ఒక వివాదాస్పద వ్యక్తిగా ఈ శాసనసభలో చర్చ జరపడం చాలా దురదృష్టకరము. ఈ పద్ధతి ఇక అయినా మానుకోవాలని ఈ సంధర్భంగా మనవిచేస్తున్నాను.

ఈ కోనసీమ ఓక్‌వెల్ ప్రాజెక్ట్ గురించి మొట్టమొదటగా 200 మెగావాట్ల శక్తి సామర్థ్యంతో కేవలం ఫర్‌నెస్ ఆయిల్ ఫ్యూయల్‌గా ఓక్‌వెల్ సంస్థకి అనుమతి ఇస్తే, తరువాత 1999 మార్చ్‌లో ఈ 4 సంస్థలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి పొందడం జరిగింది. అది కూడా చదివి వినిపిస్తాను. జూలై 99లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 4 సంస్థలకు గ్యాస్‌ని అలాట్ చేయడం జరిగింది. కోనసీమ ఓక్‌వెల్‌కి .910 ఎంసిఎండి, జీవికె స్టేజ్ టూకి 1100 ఎంసిఎండి, స్పెక్ట్రమ్ స్టేజ్ టూకి .710 ఎంసిఎండి., ఏపి పవర్ ప్రాజెక్ట్ .500 ఎంసిఎండి ఈ విధంగా అలోకేట్ చేసిన నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వ పారదర్శకత మనకు అర్థమవుతుంది. ఒక పక్కన ఓక్‌వెల్‌లో 2,000 మెగావాట్ల శక్తికి దానికి పర్మిషన్ వస్తె, ఒక వైపు కోనసీమ పవర్ కార్పొరేషన్‌కి అటు న్యాచురల్ గ్యాస్ అలాట్ అయితే, వారిద్దరూ కలిసి ఈ ప్రభుత్వానికి పర్మిషన్ ఇవ్వమన్న నేపధ్యంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో న్యాచురల్ గ్యాస్, ఈ కోనసీమ ఓక్‌వెల్‌కి అలాట్ చేసినప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వకుండా ఫిక్స్‌డ్ కాస్ట్‌అయిన గౌతమి పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ స్థాయికి తగ్గించిన తరువాత అప్పుడు కోట్ చేసినవి నా వద్ద ఫిగర్స్ ఉన్నాయి.

ఈ కోనసీమ పవర్ ప్రాజెక్ట్‌వారు ప్రభుత్వానికి కోట్ చేసినవి ఫిక్స్‌డ్ ఛార్జ్ రు.1.50 పైసలు ఎట్ లెవలైజ్డ్ రేట్స్. కరెంట్ ఎకైజ్ రేట్స్‌లో రు.1.87 పైసలు కోట్ చేయడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం నిగోషియేట్ చేసి ఇంకా ఎక్కువ మొత్తంలో ఫిక్స్‌డ్ ఛార్జెస్ ఉండడానికి వీలు లేదని వారితో నిగోషియేట్ చేసి ఏదయితే గౌతమీ పవర్ ప్రాజెక్ట్‌వారు ఒప్పుకున్నారో దానిని 96 పైసలకు తగ్గించిన తరువాతేఈ కాస్ట్ అలాట్‌మెంట్ చేయమని ప్రభుత్వానికి రెకమెండ్ చేసిందంటే ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో, ఎంత నిష్పక్షపాతంగా వ్యవహరించిందో తెలుసుకోవలసిన అవసరం ఉందని ఈ సంధర్భంగా మనవిచేస్తున్నాను.

మ. 1.00

అదే మాదిరిగా, ఎక్కడా వివక్షత చూపించడం లేదు. ఈ రాష్ట్రములో అనేక పవర్ ప్రాజక్టులు, మినీ హైడల్ ప్రాజక్టులు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వమే గనక నిస్పక్షపాతముగా వ్యవహరించి ఉండకపోతే...... ఉన్న మినీ హైడల్ ప్రాజక్టుల్లో , తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఇద్దరున్నారే తప్ప మిగతా వారంతా కాంగ్రేస్ పార్టీకి చెందిన నాయకుల కుమారులకో, అల్లుళ్లకో తప్ప వేరే వారికి రాలేదని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. మెరిట్ ఆధారముగా ఈ ప్రభుత్వం వెళ్లింది. ఈనాడు గ్యాస్ ఎలాట్ చేసే విషయంలో ప్రభుత్వం ఎటువంటి వివక్షత చూపలేదు. కోనసీమ ఓక్‌వెల్‌కి ముందు గ్యాస్ ఆధారిత ప్రాజక్టులను రికమండ్ చేసి, తరువాత కొండ పల్లి పవర్ ప్రాజక్టు కి ఇచ్చారని గౌరవసభ్యులు ఉపన్యాసం చేయడం దురదృష్టకరమని మనవి చేస్తున్నాను. కోనసీమ పవర్ ప్రాజక్టు కానీ, గౌతమీ పవర్ ప్రాజక్టు కానీ 19-3-2000 సంవత్సరంలో గ్యాస్ ఆధారముగా అలకేట్ చీయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వము రికమండ్ చేసింది. కోనసీమ ఓక్‌వెల్ కానీ, ఇతర పవర్ ప్రాజక్టుని కానీ చూస్తే 27-5-2000 సంవత్సరానికి గ్యాస్ అలాట్ చేయాలని రికమండ్ చేయడం జరిగింది. దాదాపు రెండు నెలల ముందుగా ఈ ప్రాజక్టుకి అలాట్ చేయాలని ప్రభుత్వం రికమండ్ చేస్తే, ఈ ప్రభుత్వానికి దురుద్ధేశ్యం ఆపాదించడం దురదృష్టకరమని మనవి చేస్తున్నాను. ఈ చర్చ సంవత్సరం క్రితమే అయిపోయింది. వారు (కాంగ్రేస్) అనేక ఉద్యమాలు చేశారు. అనేక వేదికలపై మాట్లాడారు. అయినప్పటికీ, ఈ శాసనసభని వేదికగా చేసుకొని సభని దుర్వినియోగం చేసి ప్రజలను తప్పుద్రోవ పట్టించడం దురదృష్టకరమని

తెలియజేస్తున్నాను. ఇకనైనా ఇటువంటి పద్ధతులు విడనాడాలని కోరుతున్నాను. వ్యక్తిగతంగా రాజశేఖరరెడ్డి గారంటే నాకు హయ్యెస్ట్ రిగార్డ్ ఉంది. ఆయనతోబాటు మేమూ ఎమ్.ఎల్.ఏలు గా ఉన్నాము. మొదట ఆయన చాలా బాగా మాట్లాడేవారు. రాను రాను పరిణతి చెందాల్సినది పోయి, ఆయన ఎంతో దిగజారుతున్నారు. ఆయన మారాలి. మంచి మార్పులు రా కుండా ఆయన గ్రోత్ అంతా నెగెటివ్‌సైడ్ వస్తుంది. అది మానుకోవాలి.

( కాంగ్రేస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఛైర్మన్ :- నిన్న మీరంతా కూడా గుర్తించాల్సి ఉండేది. దయచేసి కూర్చోండి.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :- అధ్యక్ష, ఇప్పుడు అక్కడ లేచి నిలబడిన వారిలో చాలా మంది అప్పుడు ఎమ్.ఎల్.ఏలు గా లేరు. నేను సభలో ఆకాలం లో రాజశేఖరరెడ్డి గారు మాట్లాడుతుంటే చూశాను. కాబట్టే చెపుతున్నాను. అప్పుడు బాగా మాట్లాడేవారు. మరి, ఇప్పుడేమయ్యిందో నాకు తెలియడం లేదు. నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, విద్యుత్ సమస్య మన రాష్ట్రములో రోజు రోజుకి పెరుగుతోంది. దానిని అధిగమించడానికి గాను విద్యుత్‌ని జనరేట్ చేస్తున్నట్లు ప్రభుత్వం చెప్పింది. గత 5,6 సంవత్సరాల నుండి ఇండిపెండెంట్ పవర్ ప్రాజక్టులు (ఐ.పి.పి.) తీసుకువచ్చి 1999-2000 సంవత్సరం నాటికి రెండు వేల మేగావాట్లు ఉత్పత్తి చేస్తామని చెప్పారు. కానీ, అనుకొన్న ప్రొడక్షన్ మాత్రం రాలేదు. దాని వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతింది. రైతులు ప్రత్యేకముగా ఇబ్బంది పడుతున్నారని ఈ సందర్భముగా చెప్పదలచుకొన్నాను. దీనిని అధిగమించడానికి గాను, ఆ రోజు ఇండిపెండెంట్ పవర్ ప్రాజక్టులకు లైసెన్సులు ఇచ్చేప్పుడు ' నాఫ్తా ' బేస్డ్ ప్రాజక్టులనే అలౌ చేశారు. అలా అలౌ చేసినప్పుడు వారి వద్ద నుండి విద్యుత్ బోర్డే ఖచ్చితంగా కొనాలి. కొని మిగతా వారికి సప్లయి చేస్తామనే పద్ధతికి వచ్చినప్పుడు, మేము ప్రొడ్యూస్ చేసిన కరెంటు ఖచ్చితంగా కొనాలనే అగ్రిమెంట్ ఏదైతే ఉందో ఆ అగ్రిమెంటే బేసిక్ ప్రాబ్లంగా తయారైంది. కానీ దాని బదులు క్యాప్టివ్ జనరేషన్‌ని ఎక్కువగా అలౌ చేసినట్లయితే కొంత వరకు సమస్య తగ్గేది. మన కొరకే, స్టేట్ ఎలక్ట్రిసిటీ కొరకే జనరేట్ చేసే ఈ ప్రాజక్టులను ఖచ్చితంగా ఇంత పర్సెంట్ కొనాలన్నప్పుడు అవి కొననట్లయితే, ఎంత పే చేయాలన్నప్పుడు, మినిమం ఆ ఫ్యాక్టరీ ఇంట్రస్ట్, మెయిన్‌టెనెన్స్ కాస్ట్ తదితరాలు పే చేయాలనే సిస్టమ్ ఆ అగ్రిమెంట్‌లో వచ్చింది. ఈ అగ్రిమెంట్ ఏప్పుడైతే వచ్చిందో, మనకు యూనిట్‌కి రూ.7.92 లు పడిందా, 10 రూపాయలు పడిందా అనే క్వశ్చన్ రాదు. ఎంత తక్కువ తీసుకొంటే అంత ఎక్కువ గా కాస్ట్ పర్ యూనిట్ అవుతుంది. ఒక్క యూనిట్ తీసుకొంటే మనం తక్కువ యునిట్స్‌ని పది పర్సెంటో, 5 పర్సెంటో మాదిరిగా యూనిట్స్ తీసుకొంటే It may go even upto Rs. 100/- per unit. మన అవసరాలను బట్టి ఎంతా తీసుకొంటామనే దానిని ఆలోచించాలి. కొన్నిసార్లు ఈ యూనిట్స్ విషయమై ఈ సిస్టమ్ లో వెళ్లినప్పుడు, మనగ్రామీణ భాషలో వ్యవసాయదారుడు మాట్లాడినప్పుడు చేస్తే 3 నష్టము, చేయకపోతే 6 నష్టము అంటూ ఉంటాడు. ఈ ప్రాజక్టు ప్రొడ్యూస్ చేసేది ఎక్కువ మొత్తములో తీసుకొంటే మనకు యూనిట్ కాస్ట్ తగ్గుతుంది. కానీ, ఓవరాల్‌గా చూసినప్పుడు ఎక్కువ పే చేయాల్సిన అవసరం వస్తుంది. కాబట్టి, ఫిక్స్‌డ్ కాస్ట్ అనేది ఇక్కడ ముఖ్యం కాదు. నేను హౌజ్ కమిటిలో ఉన్నప్పుడు మిగతా రాష్ట్రాలలో పర్యటించినప్పుడు కొన్ని ప్రాంతాలలో డీజిల్ జనరేటర్స్ పెట్టి పీక్ అవర్స్‌లో విద్యుత్‌ని సరఫరా చేసేవారు. ఈ పీక్ అవర్స్‌లోని డిమాండ్ తట్టుకొనేందుకు వారు పెట్టే జనరేటర్స్ ద్వారా రూ.7.92 పైసలకు కాక 8, 10 రూపాయలకో , కాక ఇంకా ఎక్కువకో వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. కాబట్టి మనకున్న డిమాండ్ నుంచి ఏ విధంగా ఈ డిమాండ్‌ని మీట్ అవ్వాలనే ఇస్యూ వచ్చినప్పుడు ఇది ముఖ్యం కాదని నా ఉద్దేశ్యం. అయితే అదే సమయంలో మనకంత కంటే చీప్ రేటు వస్తే అది పర్చేజ్ చేయాలి. అది పర్చేజ్ చేస్తున్నామా? లేదా ? అనేది ఈ సందర్భముగా మనం గమనించాల్సిన అవసరం ఉంది. అందుకని,

బెంగాల్ ఈస్ట్రన్ సైడ్ ఉంది. అక్కడ కరెంటు చీప్ రేటుగా ఉంది. అక్కడ నుండి తెచ్చుకోవాలంటే కావాల్సిన లైన్స్ లేవు. కాబట్టి ఆ లైన్స్ వేసి అక్కడ ఉత్పత్తి అవుతున్న చీప్ రేటుకి వచ్చే ఎలక్ట్రిసిటీని మనము ్రడా చేసుకోవాలని కమిటీ రిపోర్టులో చెప్పడం జరిగిందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. 'నాఫ్తా' బేస్డ్ పరిశ్రమలు ఏవైతే ఉన్నాయో, వాటి కాస్ట్, ఫిక్స్‌డ్ కాస్ట్, వేరియబుల్ కాస్ట్‌తో, కొన్నా కొనకపోయినా, ఫిక్స్‌డ్ కాస్ట్ ఇవ్వాల్సి ఉంది. అది నాఫ్తా బేస్డ్ దాంట్లో ఫిక్స్‌డ్‌గా ఉంది. వేరియబుల్ కాస్ట్ ఏదైతే ఉందో దీంటో పెట్టే ఇన్‌పుట్స్ ఏవైతే ఉన్నాయో వాటి కాస్ట్ 'నాఫ్తా' కైతే ఎక్కువగా ఉంటుంది. గ్యాస్ ఆధారముగా అయితే తక్కువగా ఉంటుంది. 'నాఫ్తా'ని బయట నుండి కొనేప్పుడు బయట రేటు పెరిగితే మనం ఇక్కడ ఎక్కువ రెటు ఇవ్వాలి. బయట తగ్గితే ఇక్కడ తగ్గిన రేటు ఇవ్వాలని చెప్పాము. కానీ 'నాఫ్తా' రెటు ఆ రోజు నుండి నేటి వరకు పెరుగుతూనే వస్తోంది. తగ్గిన పరిస్థితి లేదు.

మ.1.10

నాఫ్తా బేస్డ్ ఇండస్ట్రీస్ మనకు వైబల్ కావు. వెంటనే వాటిని గ్యాస్ కన్‌వర్షన్ తీసుకొన్నట్లయితే మనకు గ్యాస్ ఎవైల్‌బుల్ ఉంది కాబట్టి వాటిని మార్చాలని చెప్పాము. వాటిని మార్చినప్పుడు మనకు చీపర్ రేట్సుకు వస్తాయి అని చెప్పాము. ఇండిపెండెంటు పవర్ ప్రాజెక్ట్సు ను వెంటనే గ్యాస్‌లోకి కన్‌వర్షన్ చేయాలి . కన్‌వర్షన్ చేయడం కొరకు మనం వారి మీద ప్రెజర్ చేయలేదని నా అభిప్రాయం . ఇప్పటికైనా సరే నాఫ్తాబేస్డ్ ఇండస్ట్రీస్‌ను ఫోర్సుబుల్ అయినా సరే వారితో మాట్లాడి గ్యాస్ కన్‌వర్షన్‌కు వచ్చినట్లయితే మనకు చీపర్ రేటులో పర్చేజ్ చేయగల్గుతాము చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. నాఫ్తాబేస్డ్ ఇండస్ట్రీస్‌ను వెంటనే గ్యాస్ బేస్‌డు ఇండస్ట్రీస్ క్రిందకు కనవర్షన్ చేయాలని చెప్పి నేను మనవిచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం మనకు కావలసినంత గ్యాస్ పర్మిషన్ ఇచ్చింది , ఆ గ్యాస్‌ను ఎంత ఎక్కువ యుటిలైజ్ చేయగల్గితే రాష్ట్ర ప్రభుత్వానికి అంత లాభదాయకంగా ఉంటుంది.

ఇదే సందర్భంలో పవర్‌టారిఫ్ కమిటితో వెళ్లినప్పుడు నాకు బాగా అర్థం అయినటువంటిది ఐపిపిలను వాళ్లు చెప్పిన టైములో ప్రాజెక్టు పూర్తి చేయడం లేదు. పూర్తి చేయకుండా డిలే అయితే దానికి ఇంటరెస్టు పెరుగుతుంది మిగతా వాటికి కాస్టు పెరుగుతూపోతుంది. అందుకని మాయొక్క కమిటీ రిపోర్టులో కూడా చెప్పాము. ఈ యొక్క ఫైనాన్షియల్ క్లోజర్ అతి తొందరగా క్లోజ్ చేయాలి. ఒకసారి ఫైనాన్షియల్ క్లోజర్ పూర్తి అయినట్లయితే ఆ యొక్క ఇండస్ట్రీస్ మీద పెట్టుబడి ఎక్స్‌ట్రా యాడ్ అయ్యే ప్రశ్నరాదు. ఇప్పటికైనాసరే ఫైనాన్షియల్ క్లోజరు వెంటనే చేయాలని చెప్పి ఒకవేళ చేయనటువంటివి ఏమైనా ఉన్నట్లయితే వాటికి ఫిక్స్‌డ్ డేట్ ఇచ్చి చేసినట్లయితే రాష్ట్రానికి లాభం చేకూర్చేవాళ్లం అవుతాము చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రాజశేఖరరెడ్డిగారు పవర్ ఇంటెన్‌సివ్ గురించి మాట్లాడారు. పవర్ ఇంటెన్‌సివ్ యూనిట్ ఎక్స్‌పోర్టు విషయంలో సెంట్రల్ గవర్నమెంటు పవర్ యూనిట్స్‌కి డైరక్టుగా పవర్ సప్లయి చేస్తుంది. దానిని మనం యాక్సెప్టు చేయాలన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆల్ పార్టీ మీటింగ్‌కు పిలిచింది. కాంగ్రేస్ పార్టీ వాళ్లు కూడా మీటింగ్‌లో ఉన్నారు.

ఆ రోజున అందరు కూడా యునాన్‌మస్‌గా ఇది రాష్ట్రానికి వస్తునటువంటి అడ్వాంటేజ్,ఎన్.టి.పి.సి.లో ఉండే మన కోటా కాకుండా వాళ్ల కోటాలో ఉన్నటువంటి 15 శాతం, ఆ 15 శాతం నుంచి మనకు ఫిక్స్‌డ్ దాంట్లో వస్తుంది. కాబట్టి మనం దాంట్లో అడ్వాంటేజ్ తీసుకుంటాము. దీని వల్ల మనకు రాబోయే రోజుల్లో ఇతరత్రా ఇబ్బంది లేకుండా ఉంటుందని చెప్పాము.

మళ్లీ తిరిగి ఇది వాళ్లు ఎక్స్‌పోర్టు చేయడం లేదు పవర్ ఇంటెన్‌సివ్‌కి పవర్ ఇస్తున్నారు చెప్పడం ఇది సరైనది కాదు. ఇదే సందర్భంలో క్యాప్టివ్ జనరేషన్ విషయంలో ఎంకరేజ్ చేయాలని ఆల్ పార్టీ మీటింగ్‌లో చెప్పడం జరిగింది. ఇండస్ట్రీస్‌కు విద్యుత్ సప్లయి చేయడమే కాకుండా మధ్య మధ్యలో షార్టేజ్ ఉన్నట్లయితే లేదా మనం ఇస్తునటువంటి పవర్ సరిపోదు అనుకున్నప్పుడు 30, 35 శాతం కాంపిటెటివ్ జనరేషన్ ఎలౌ చేసినట్లయితే వాళ్ల ఇండస్ట్రీస్ దెబ్బతినకుండా ఉంటుంది. అంతేకాకుండా అవసరమైనట్లయితే మన పవర్ వాడుకోవడమే కాకుండా మనకు అవసరమైనప్పుడు వాళ్ల దగ్గర కొనుక్కొనే అవకాశం ఉంటుంది అని ఆ రోజు చెప్పడం జరిగింది. క్యాప్టివ్ జనరేషన్ వాళ్ల దగ్గర తిరిగి కొనుక్కొనేటప్పుడు బయట ఐపిపిలు నుంచి

కొనుకొనెటటువంటి పవర్ ఉంటుందో దాని కంటే చీప్ ఉంటుంది. ఈ యొక్క ఇన్‌స్టాలేషన్ చార్జీస్ వాటి మీద మిగతా ఐపిపిలలో ఫిక్సుడ్ కాస్టు అంటున్నాము. ఫిక్సుడ్ కాస్టు అక్కడ ఉండదు కాబట్టి వేరియబుల్ కాస్టు కాప్టివ్ జనరేషన్ నుంచి మనం కొనుకున్నప్పుడు చేపర్ రేట్లో వస్తుంది. మోర్ అండ్ మోర్ ఈ కాప్టీవ్ జనరేషన్సు యూనిట్సును మనం ఎలా చేయాలని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కమిటిలో చాలా రాష్ట్రాలు తిరిగాను ఆ రాష్ట్రాంలో కూడా ఐపిపిలు ఉన్నాయి. ఐపిపిలు గ్యాస్ బేస్డ్ దాంట్లో ఎంత పర్చేజ్ చేస్తున్నారు. నాఫ్తా బేస్డ్ దాంట్లో ఎంత పర్చేజ్ చేస్తున్నారు. అదే రకంగా పిఎల్‌ఎఫ్ లోడ్సు మనకు ఉన్న స్టాటిస్టిక్సు ప్రకారం అన్నిటి కంటే తక్కువ ఉన్నాము. అన్నీ చూసిన తరువాత లాట్‌గా చూసినట్లయితే ఇండివిడ్యువల్ ప్యారా మీటర్సులో నెం .1లో ఉన్నాము. కుమ్యులేటివ్ దాంట్లో వచ్చేటప్పటికల్లా జిరోలోకి వస్తున్నాము. ఇవి అన్నీ కూడా పవర్ ట్యారిఫ్ కమిటీలో చెప్పాము. ఇండివిడ్యువల్ పారామీటర్సులో బాగా ఉన్నప్పుడు కుమ్యులేటివ్ దాంట్లో వెనుక్కుపోతున్నాము ఎందుకంటే ట్రాన్సుమిషన్, కమర్షియల్ లాసెస్ ఉన్నాయి దీనిని మనం కంట్రోల్ చేయలేకపోతున్నాము. ఈ డిపార్టుమెంటులో ఉండే కొంతమంది కరప్టు ఆఫీసర్సును కంట్రోల్ చేయలేకపోతున్నాము. దొంగతనాన్ని కంట్రోల్ చేయలేకపోతున్నాము. కాబట్టి ఆ దిశలో మనం ప్రయత్నం చేసినట్లయితే ఖచ్చింతంగా దీనిని ముందుకు తీసుకొనిరాగల్గుతాము. నాయొక్క డిమాండ్సును ప్రభుత్వానికి చెప్పదల్చుకున్నాను.

ముఖ్యంగా ఐపిపిలు ఉన్నటువంటి నాఫ్తా బేస్డ్ ఇండస్ట్రీస్‌ను రినెగోషియేట్ చేయాలి. రినెగోషియేట్ చేసి వాటిని గ్యాస్ క్రింద కన్‌వర్టు చేయాలి . ఉన్నటువంటి రేట్సును తగ్గించడానికి మనం ప్రయత్న ం చేయాలి, అదే రకంగా కరప్షన్‌ను తగ్గించాలి టెక్నికల్, కమర్షియల్ లాసెస్‌ను తగ్గించాలి. ఆ రకంగా ఇవి అన్నీ చేస్తూ ప్రయివేటు సైడ్‌లో ఇచ్చినటువంటి ఐపిపిలను అన్నిటిని వెంటనే కాప్టివ్ జనరేషన్‌లోకి తీసుకురావాలని మీద్వారా తెలియచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఉండేటటువంటి షార్టేజ్ ఆఫ్ కరెంట్‌ను నివారించాలని అప్పుడు మాత్రమే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతులకు సరైనటువంటి, సక్రమమైనట్టి కరెంటు ఇచ్చి ఆదుకోగల్గుతామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. పాజిటివ్‌గా ఈ ప్రభుత్వం స్పందిస్తుందని చెప్పి ఆశతో సెలవు తీసుకుంటున్నాను.

మ. 1.20

**SRI ASADUDDIN OWAISI:** Chairman Sir, I thank you for giving me this opportunity. During the last month, APTRANSCO has submitted its Statement of Annual Revenue Requirement, wherein they have assured the Electricity Regulatory Commission that they will bring down the power purchase bill from Rs.7041 crores in 2000-2001 to Rs.6982 crores by 2001-2002. According to them they will have to reduce the purchases from the existing 42628 M.U. to 41000 M.Us. The total purchase bill of APGENCO alone accounts for Rs.3785.86 crores i.e., 27221 million units while the other payers are central generating stations of Rs.1606.99 crores for 9930 million units, other states and grid is Rs.284.66 crores at 1502 million units and I.P.Ps, is Rs.1130.55 crores at 3885 million units.

On 31st March, 1997 six naphtha based short gestation power projects were signed by the State Government. What was their commercial operation date? As far as I know they have come into operation in the year 1999. Let the Hon'ble Chief Minister clarify it. More over, the projects were given 80% fuel linkage by the Ministry of Petroleum on 27th July, 1997. According to the union ministry also the fuel linkage would expire for all the projects which did not achieve financial closure by 31-12-1999. But even before the naphtha linkage lapsed, the State Government ensured that they would get gas linkage. As per the power purchase agreements, the commercial operation date is 1999. Since they have failed, what steps did the Government take so far? The Government claimed in its answer that no loss has been incurred by APTRANSCO. I want to know categorically from the Government that as to what steps have they taken to levy liquidated damages. According to the power purchase agreements they are @ Rs.60000 per day for every 100 MW, part thereof in the first six months and Rs.3.00 lakhs after six months. Instead of penalizing these private power projects, this Government recommended for converting them into gas based projects. Their contention is that gas projects are cheaper than naptha. I do agree with it. But as per the PPAs., which the Government entered into, why don't they levy liquidated damages? More over, they have given time to all these six short gestation power

projects to take over. For example; N.C.C.-Gowthami merged and Konaseema-Oakwell projects have also merged. They have increased the completion schedule to 27 months. Whether this Government levied liquidated damages or not? Whether I am right or wrong, the PPAs itself have given scope for using any mode of fuel. If I am wrong, let the Chief Minister clarify it and table all those PPAs in the House so that all the Members of the House can go through them.

The answer given by the Power Minister is a clever device to cover the real facts. The cost of power supplied by Lanko, which is naphtha based power project, is exorbitantly high. The power purchased by APTRANSCO, from Central Government through the eastern grid is less than Rs.2 ie., Rs.1.75 to Rs.1.80. According to the answer, the power is purchased from Lanko @ Rs.4.10 per k.w/hour, which includes variable cost per unit of Rs.2.87 and fixed charge at Rs.1.23 per k.w. /hour. The APTRANSCO is going to purchase 240 M.U. against the committed units of 817 M.Us., at 80% P.L.F. It is very surprising as to why this Government is not buying 817 million units produced by Lanko at Rs.4.10. Whey are they only purchasing 240 million units? For the remaining 577 million units APTRANSCO has to pay the fixed charges. The power generated by the I.P.P. cannot be stored like water. It has to be consumed. Why are they allowing Lanko Group to avail this facility? They can run one gas turbine and claim the entire fixed charge.

I want to know from this Government, at what rate they are purchasing power from Lanko with naptha as fuel? Is it Rs.4.10 per unit or Rs.7.93 per unit. The Hon'ble Chief Minister is present here, let him clarify. If they buy the entire quantum of 817 million units it will become Rs.4.10 per unit but if they are purchasing only 240 million units then it would cost Rs.7.92 per unit. The power generating capacity of Lanko group is 1327 MWs, which includes 1000 MWs under gas. Is this called good economics? If the Government pays an additional amount of Rs.145 crores, the Government can get the entire quantum of 817 million units. I want to know from the Hon'ble Chief Minister as to what is the average cost they are paying to Lanko, as far as naphtha is concerned.

More over, I want to bring to the notice of the august House that I was a Member of the House Committee on Power Tariff. The Committee was furnished documents under the heading "Material for the House Committee on Power Tariff for its third meeting, dt.28-10-2000" In page eight, it was clearly stated that 250 million units were purchased in the year 2000-2001 and the cost per unit is Rs.5.41. Is it left to the whims of the Government? They are changing the price over night. Now, in the answer the Government is saying that it is Rs.4.10 per unit but in the document given to the House Committee it was stated as Rs.5.41 per unit. What is the exact figure? Is it left to the Government to change the price of Lanko? It is not at all called good economics. Such things will be detrimental to the interest of TRANSCO.

In my opinion, it is a clear-cut case of cheating and the regulators should take note of this, the Comptroller and Auditor General should take note of this. The Government is claiming that they are saving money. If they buy power of 817 million units then it will come to Rs.4.10 per unit, whereas they are only buying 240 million units and paying Rs.7.92 per unit. Is this is the fiscal prudence which the Hon'ble Chief Minister is practicing? So much of money is being used over the years for buying power at such rate. There is a conspiracy. This is a clear-cut case of favoritism shown to the Lanko Group. It is not that this short gestation power project developer belonged to which party. Let him belong to Congress party or Telugudesam party. The people should not suffer. I am saying with a sense of responsibility that because of this sort of policies, the burden is going to be put on the people. Ultimately, it is going to happen.

I want to know from the Hon'ble Chief Minister as to why he has shown favoritism to Lanko Group? I once again reiterate why don't the Government purchase 817 million units for the span of April-July? The State experienced power shortage during that period. Had they purchased power, the same would have enabled supply of nine hours-uninterrupted power to the farmers of Andhra Pradesh.

I request the Hon'ble Chief Minister to purchase the entire quantum of 817 million units. Further, this has to be probed by a House Committee. Let the Government constitute a House Committee, let the facts come out. As far as I am concerned, as far my party is concerned, as far as the people of Andhra Pradesh are concerned, they do not want to know as to who are the owners of this power project. We are really interested at what rate the Government is buying power and how are they showing favoritism to them.

మ 1.30

There is one saying in Urdu چوراں چوراں مل کرکہ گاؤں باٹ لئے

As far as people are concerned, it is a case of پھنس گئی رضیہ غنڈوں میں

As far as Hon'ble Chief Minister is concerned, he is not at all concerned about this problem. There is a very famous saying in Urdu, خلیل خاں فاختے اڑا رئیں

This is happening here. I request, I demand that a House Committee .....

(INTERRUPTIONS)

I demand that a House Committee be formed. This is a fit case for House Committee to probe into and for Comptroller & Auditor General to look into. This is a clear-cut case of favoritism. This is bad economics. This will be a drain on the Exchequer. Moreover, they are going to borrow to support their Plan Outlay. Out of Rs.8,000 coures how much is the plan outlay for power sector? If they pay Rs.145.00 crores you will get 577 Million Units. I don't know what sort of fiscal policy the Chief Minister is pursuing? I hope that he will understand the rationale behind the point which I had put forward. I demand that a House Committee be formed to probe into whatever charges that are being given to LANCO as far as fixed rate is concerned, variable cost is concerned and average cost is concerned.

I thank you for giving me this opportunity.

**SRI T. DEVENDER GOUD:**

اردو میں تین مرتبہ بتائے ہیں صاحب انہوں

There is one more saying,

چڑی اڑی بولے تو بھینس اڑی وہ لوگ بولے ویسا آپ بھی بول رہے ہیں

SRI ASADUDDIN OWAISI: I have said one thing. He did not understand. May be because he does not know how to read Urdu and understand that saying. He has formed his opinion. I will make him understand. If troubles are happening around him and devastation is occurring, a responsible person just stands like this. So, in Urdu what they call him.

خلیل خاں فاختے اڑا رئیں

That is the real meaning.

میں ہمارے ہوم منسٹر صاحب کے سامنے بات رکھنا چاہوں گا آپ، میں جو مسلوں کو اٹھایا ہوں اس کا مطالعہ کیجئے - آپ اس کو کھلے ذہن سے سوچئیے آپ کو خود فرق معلوم ہو جائے گا- میں کیا بولا اور دوسرے لوگاں کیا بولے، آپ کو تمام چیزیں معلوم ہو جائیں گے - میری تقریر میں جو میں issues کو اٹھایا ہوں وہ کتنے صحیح ہے کتنے غلط ہیں- آپ ایک Responsible آدمی ہیں، قابل آدمی ہیں میں تو قابل نہیں ہوں اسلئے آپ ہوم منسٹر بنے- اسلئے آپ اسکا مطالعہ کیجئے-

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మాకు సంబంధించినంత వరకు ఒక చిన్న సమస్య ఏమంటే మా మైకులు క్లియర్‌గా లేకపోవడం వల్ల 27వ తారీఖున మనమందరమూ ప్రజలను మోసం చేస్తున్నట్లు వినిపిస్తోంది, మా వైపు నుంచి పోయే సౌండ్ క్లియర్‌గా లేదు. దాన్ని పరిశీలించవలసివుంది. ఆవిధంగా క్లియర్‌గా లేకపోతే అది మాకు డెఫమేటరీగా వుంటుంది. అధ్యక్షా, విద్యుత్‌కు సంబంధించినంత వరకు మేము గతంలో ఎన్నో సార్లు చెప్పాం . గత సంవత్సరం నాలుగు రోజులు ఉధృతమైన పోరాటం చేసినపుడు ముగ్గురు చనిపోయారు, 28మంది గాయాలపాలయ్యారు, అనేక వేలమంది కేసుల్లో ఇరుక్కున్నారు. విద్యుత్ అన్నది ఈనాడు ప్రాణప్రదమైనది. 1999-2000 సంవత్సరంలో ట్రాన్స్‌కో కొన్నటువంటి విద్యుత్ 40590 మిల్లియన్ యూనిట్స్ . అదేవిధంగా ఐపిపి లకు ఇచ్చిన డబ్బు ఎంతంటే, 1999-2000 లో సుమారుగా 3192 మిల్లియన్ యూనిట్లు కొని రూ.677.12కోట్లు ఇచ్చారు, 2000-2001 సంవత్సరంలో 3994 మిల్లియన్ యూనిట్లు ఖరీదు చేసి రూ. 1152.52కోట్లు ఇచ్చారు. 2001-2002 సంవత్సరానికి సంబంధించి 4620 మిల్లియన్ యూనిట్లు కొని రూ. రూ.1358.17కోట్లు ఇస్తున్నారు. ఏటేటా ఏవిధంగా ఈ విద్యుత్‌పై అమౌంట్ పెరుగుతోందో ఒకసారి ఆలోచించాలి. పండిన పంటంతా సేతపాలుకు పోయే పరిస్థితి వుంది. ప్రజలకు ఏమీ మిగలని పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యమంత్రిగారు సలహాలు కావాలని అంటున్నారు కాబట్టి నేను కోరేదేమంటే, క్యాలిఫోర్నియాలో విద్యుత్ ఎమర్జెన్సీ వస్తే, ఏమి కామెంట్ చేశారు, ఏమి పునరాలోచనలో పడ్డారో అనే విషయాన్ని ఆలోచించమని కోరుతున్నాను. మహారాష్ట్రలో ఎన్‌రాన్ కంపెనీకి ప్రభుత్వం డబ్బులు చెల్లింకలేక చాలా ఇబ్బంది పడుతోంది. అధ్యక్షా, నిన్ననే ఈనాడు దినపత్రికలో విద్యుత్‌కు సంబంధించి ఎడిటోరియల్ వచ్చింది, దాన్ని ముఖ్యమంత్రిగారు తెప్పించుకుని చూడవలసిన అవసరం ఎంతైనా వుంది. అప్పుడైనా వారు సరైన పద్ధతిలో పోవడానికి అవకాశం వుంటుంది. ఎ.పి.ట్రాన్స్‌కోకు సంబంధించినంత వరకు పర్ యూనిట్‌కు ఇస్తున్నటువంటి కాస్ట్ చూస్తే అది రూ.1.43పైసలు జి.వి.కె. కు రూ.2.94 పైసలు, స్పెక్ట్రమ్ కు రూ.2.58 పైసలు, కొండపల్లి ప్రాజెక్టుకు సంబంధించి రూ. 7.94పైసలు, బిఎస్ఇఎస్ కు రూ. 5.47పైసలు . ఇవన్నీ నేను ఎందుకు చెబుతున్నానంటే ఈ పవర్ ప్రాజక్టుల ద్వారా విపరీతమైన ధరలకు పవర్‌ను ఖరీదు చేయడం వల్ల అనేక రకాలైన లోపాలు చోటు చేసుకుంటున్నాయి, ప్రజల మీద మోయలేని భారం పడుతోంది. గత సంవత్సరం రూ.2700 కోట్ల పైచిలుకు ప్రజల మీద భారం వేసినా ఇంకా ఇబ్బందులు ఎదొర్కుంటున్నామని ట్రాన్స్‌కో వారు చెబుతున్నారు. దుబారా ఎక్కడ జరుగుతోంది, ఏవిధంగా దాన్ని అరికట్టాలనే విషయం గురించి పాలక వర్గం చిత్తశుద్ధితో ఆలోచించాలనే గాని ఆవేశాలకు పోయి వాళ్లను, వీళ్లను అనడం కాదు. ప్రజల కోసం ఆలోచించవలసిన అవసరం వుందని ఈసందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి 1997లో, అదేవిధంగా 1998లో కూడా ప్రత్యేకించి అనేక రకాలుగా కాగ్ రిమార్క్స్ పాస్ చేసింది. వీటిని ఒకసారి పరిశీలన చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఈనాడు విద్యుత్పత్తికి సిద్ధంగా వున్నప్పటికీ కొండపల్లి కంపెనీకి గ్యాస్ కటాయించటంలో విపరీతమైన జాప్యం జరిగింది. ఆ కంపెనీకి గ్యాస్‌ను ఇవ్వడంలో నిర్లక్ష్యం చేశారు, ఆవిధంగా నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రభుత్వానికి సుమారు రూ.450కోట్లు నష్టం వాటిల్లింది. ఆవిధంగా ఎందుకు నిర్లక్ష్యం చోటు చేసుకున్నదో విచారణ చేయవలసిన అవసరం వున్నది. ఉత్పత్తి ప్రారంభం కాని కోనసీమ ప్రాజెక్టుకు గ్యాస్ కేటాయించినట్లు చెబుతున్నారు. అసలు ఉత్పత్తే ప్రారంభం చేయని కంపెనీకి ఏవిధంగా గ్యాస్‌ను కేటాయిస్తారు? ఇదేలా వుందంటే, ఆ ఇంటికి తడక లేదు, ఈ ఇంటికి మూత లేదన్నట్లుగా వుంది. వ్యక్తులు ఎవరైనా సరే, 172 మెగావాట్ల విద్యుత్‌కు సంబంధించి ఉత్పత్తి చేసే పరిస్థితిలో లేనపుడు, గ్యాస్ కేటాయించవలసిన అవసరం ఎందుకు వచ్చింది? దీన్ని పరిశీలించవలసిన

అవసరం వుంది. ఈ ఓక్వెల్ విద్యుత్ కంపెనీ కోనసీమ ప్రాజెక్టులో కలిసిన తర్వాత 200 మెగావాట్ల విద్యుత్పుత్తికి సంబంధించి గ్యాస్ కేటాయించమని కోరగా, ఆ విషయంలో కూడా నిర్లక్ష్యం జరిగింది. ఉత్పత్తి చేసే వారికి మనం కొంత జాగ్రత్తగా వ్యవహరించి గ్యాస్ ఇవ్వకపోవడం వల్ల, నిర్లక్ష్యం చేయడం వల్ల నష్టం జరుగుతోందన్న విషయ వాస్తవం కాదా? అని అడుగుతున్నాను. ఈ విద్యుత్ వల్ల నష్టం జరుగుతున్నట్లుగా కాగ్ రిపోర్టులు వున్నాయి. ఈ రిపోర్టులు ప్రభుత్వం దగ్గర లేవని నేననుకోవడం లేదు, వారి దగ్గర పూర్తి వివరాలున్నాయి. అయినా నేను కొన్ని విషయాలు చెప్పదలుచుకున్నాను. ఇప్పటివరకు గత సంవత్సరం గాని, ఈ సంవత్సరం గాని సంవత్సరాల వారీగా ఎపి ట్రాన్స్‌కో కు సంబంధించిన మొత్తం విద్యుత్ ఎంత? మనం ఈ పిపిఏ ల ద్వారా కొనుగోలు చేసిన విద్యుత్ ఎంత? దీనికి ఎంత కాస్ట్ వచ్చింది, దానికెంత కాస్ట్ వచ్చిందని ఒకసారి చూసుకుంటే ప్రజాధనాన్ని ఎంత లూటీ చేస్తున్నామో వివరంగా అర్థం అవుతోంది. దీనికి సంబంధించి కాగ్ రిమార్క్స్ పాస్ చేసింది. వాటిని ఈ సందర్భంగా తెలియజేయదలుచుకున్నాను. విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో పరస్పర విరుద్ధ నిబంధనలు పొందుపరచారని, ప్రోత్సాహం కోసం పిఎల్ఎఫ్‌లో లెక్కకట్టినపుడు ఇది వివాదానికి తావు ఇస్తుందని కాగ్ నివేదికలో వివరించారు. జివికె ఇండస్ట్రీస్‌తో విద్యున్మండలి చేసుకున్న ఒప్పందంలో వున్న ఇలాంటి వైరుధ్యాన్ని కాగ్ తన నివేదికలో ఎత్తి చూపింది. కావున మనం ఈవిషయాన్ని పునరాలోచించాలి. మరొక విషయం ఏమంటే, ముప్పై ఏళ్ల కోసం చేసుకున్నటువంటి యూనిట్ కంబైన్డ్ ఆపరేషన్‌కు సంబంధించి 15,18 సంవత్సరాలకు పరస్పరం అంగీకరించిన దాన్ని రెన్యువల్ చేసుకోనందువల్ల , టైము తగ్గించడం వల్ల విద్యున్మండలి మీద అదనపు భారం పడుతుందని కాగ్ రిపోర్టులో తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం దీన్ని గురించి ఆలోచించాలా? వద్దా?

మ.1.40

అధ్యక్షా, కొనుగోలు ఒప్పందాన్ని కొన్ని చర్యలు కేంద్ర మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా లేక ఆర్థిక ఔచిత్యాలకు విరుద్ధంగా ఉన్నాయి. అందువల్ల కొనుగోలు చేసిన విద్యుత్ ప్రియంగా ఉంటుందని కాగ్ నివేదికలో పేర్కొంది. ఈ విషయంలోకి సంబంధించినప్పుడు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం, మరొక వైపు ప్రజల కోసం చేస్తున్నామని అంటున్నారు. ప్రభుత్వం చేస్తుంది నిజమే., ప్రజలు చూస్తున్నారనేది నిజమే. ఒకసారి మనం ఆలోచిస్తే ప్రజలు క్రికెట్ చూస్తూ, చూస్తూ ఎంత మోస పోయారో మ్యాచ్ ఫిక్సింగ్‌లో మనం అర్థం చేసుకున్నాము. ఆ విధంగా విద్యుత్‌కు సంబంధించిన ఒప్పందాలలో కూడా వాటికి సంబంధించినంత వరకు అనేక రకాల తప్పిదాలున్నాయి. ప్రజల మీద భారం పడుతుంది. ప్రజలు చూసినా, అవి వారికి అర్థం కాకుండా ఉంది. అందుకని తమరి ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేది రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి అనేక రకాలుగా లింకు అయినట్టుగా మనకు అర్థమౌతుంది. అందుకని దీనిని సుప్రీంకోర్టు జడ్జి ద్వారా విచారణ చేయడంలో తప్పు లేదు. హౌస్ కమిటీ అంటే It is within the purview of Andhra Pradesh Government. సుప్రీంకోర్టు జడ్జి ద్వారా పూర్తి వివరాలు పరిశీలించి, ప్రజలకు మనం ఏ రకంగా మేలు చేస్తున్నామని అంటున్నామో, ఆ విధంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారిని కోరేది, ఈ రోజు ఉన్న విద్యుత్ పరిస్థితి గురించి ఆలోచిస్తే భయంకరమైన పరిస్థితి ఉంది. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారు చిమ్మచీకటితో ఉన్న పరిస్థితి ఉంది. దీనిని పునరాలోచించాలని చెబుతున్నాను. ఈ సంస్కరణల వల్లనే రోజు రోజుకు దిగజారి, ట్రాన్స్‌కో దివాల తీస్తుందని మనవి చేస్తున్నాను. ఇందుకోసం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎక్కడైనా ఇల్లు కాలుతుంటే, పేలాలు ఏరుకుతినటమనేది ఎంత దుర్మార్గమైన పరిస్థితి. ఒక వైపు ప్రజలకు ప్రాణప్రథమైన విద్యుత్ పోతుంది. దీని కోసం చాలా సీరియస్ ఎఫర్ట్స్ తీసుకోవాలి. అన్ని రకాలుగా అమెరికాలో చూసిన అనుభవాలను తీసుకోవాలసిన అవసరం లేదా? స్వయంగా ఏ రకంగా విద్యుత్‌ను తయారు చేస్తే ఉపయోగంగా ఉంటుంది? ఆ రకంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందనేది చెప్పాలి. ఇప్పటికైనా మేము చెప్పే సూచనలతోబాటు, ఈనాడులో వచ్చిన ఎడిటోరియల్‌ను ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించండి. దాని ద్వారా కొంత మేలు చేసిన వారౌతారు. దయచేసి ఈ రకమైన తప్పిదాలు ఎక్కడున్నా ప్రజల మీద భారం పడుతుంది. ఎవరి అల్లుళ్లు, ఎవరి మేనమామలైనా ఉండనివ్వండి. ప్రజలకు అన్యాయం జరుగుతుంది. ప్రజల సొమ్ము దుర్వినియోగం జరుగుతుంది. ఈ విషయంలో గమనించాలని కోరుతూ,

దీనికి సంబంధించి తమరి ద్వారా కోరేది సుప్రీంకోర్టు జడ్జి చేత విచారణ చేయించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ రోజు మరల మామూలుగానే సబ్జక్టు కంటే రాజకీయానికి ప్రాధాన్యత ఇస్తూ, చర్చించిన సబ్జక్టునే మరల తీసుకురావడం జరిగింది. అదే విధంగా ఫ్లోర్‌లీడర్సు మాట్లాడడం చూస్తే నలుగురు మాట్లాడారు. వారు నాలుగు విషయాలు ప్రొజక్టు చేశారు. వారు ఏ విధంగా ప్రొజక్టు చేశారని చూస్తే స్పష్టంగా అర్థం అవుతుంది. దీనిని బట్టి చూస్తే వారు ఏ అద్దాలు పెట్టుకొని చూస్తే ఆ కలర్ కనిపిస్తుంది. అదే ఎక్కువగా కనిపిస్తుంది. నర్సింహయ్యగారు ఒక విషయం మాట్లాడారు. ఒవైసీగారు ల్యాంకో గురించి మాట్లాడారు. ఇంద్రసేనారెడ్డిగారు పాజిటివ్‌గా చెప్పారు. ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, తాము వేరే రాష్ట్రాలకు వెళ్లి వచ్చామని, ఆ రాష్ట్రాలకు వీరు రాలేదని, అన్ని రాష్ట్రాల కంటే ఇక్కడ పరిస్థితి బాగుందని చెప్పారు.. కాంగ్రెసు పార్టీ వారు ఎక్కడికీ పోరు. ఎక్కడా చూడరు .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః బాగలేనిది కూడా చెప్పాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః థెఫ్ట్, ట్రాన్స్‌మిషన్ లాసెస్ గురించి కూడా చెప్పారు. అది ఎక్కడెక్కడ ఉందో కూడా చూస్తే, అపోజిషన్ పార్టీ ఎమ్.ఎల్.ఎలు ఉన్న చోట ఎక్కువ థెఫ్ట్ ఉంది. అది కూడా పబ్లిసైజ్ చేసే అవకాశాలుంటాయి. ఎవరు ఎంకరేజ్ చేశారనే వాస్తవాలు కూడా ఉన్నాయి. పవర్ అనేది చాలా ముఖ్యం . విద్యుచ్ఛక్తి లేకపోతే అభివృద్ధి లేదు. దీని మీద ఆల్ చీఫ్ మినిస్టర్లు పవర్ సెక్టార్ రిఫార్మ్స్‌కు వెళ్లాలని మీటింగ్ పెట్టారు. ఆ విధంగా ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు.15వేల కోట్లు పెంచారు. అంతేకాకుండా పవర్‌సెక్టార్‌లో ముందుకు వెళ్లిన రాష్ట్రాలకు ఆర్థిక సహాయం చేయాలని చెప్పి నిర్ణయం తీసుకున్నారు. ఈ రోజు ఆ మీటింగుకు విద్యాధర్‌రావుగారిని పంపించాము. ఇక్కడున్న వాటి మీద ముఖ్యమంత్రులందరికీ ఏకాభిప్రాయం ఉంది. కాంగ్రెస్ చీఫ్ మినిస్టర్, బిజెపి చీఫ్ మినిస్టరు, నర్సింహయ్యగారు చెప్పిన సిపిఎమ్ చీఫ్ మినిస్టరు కూడా పవర్ రిఫార్మ్స్ గురించి మాట్లాడే పరిస్థితికి వచ్చారు. వెస్ట్ బెంగాల్‌లో బుద్ధదేవ భట్టాచార్యగారు న్యు వర్క్ కల్చర్ గురించి, రిఫార్మ్స్ గురించి, మోడ్రనైజేషన్ గురించి మనం చెప్పిన మాటలు పదే పదే చెబుతున్నారు. వారు చెప్పినా కూడా మీకు అర్థం కావడం లేదు. ఇదే పెద్ద సమస్య. అదేమాదిరిగా ఒవైసీగారికి ఎక్కడా చీఫ్ మినిస్టరు లేరు. ఆయన గమ్మున కూర్చోవచ్చు. మీకు ఆ సమస్య లేదు.

SRI ASADUDDIN OWAISI: We don't have Chief Minister, but we will participate in making Chief Minister.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః నౌ దటీజ్ గుడ్. మీరు ఒకటే మాటతో ఉన్నారని ప్రజలు అర్థం చేసుకుంటారు. ఇక్కడుండే సిపిఎమ్ నాయకులు, బిజెపి నాయకులు, ముఖ్యంగా కాంగ్రెసు పార్టీ వారు అక్కడొకటి, ఇక్కడొకటి మాట్లాడితే స్పష్టంగా అర్థం చేసుకుంటారు. ఇది డ్యుయల్ స్టాండర్డ్. ఇది ద్వంద్వ వైఖరని అర్థం చేసుకునే పరిస్థితి ఉంది.వేరే రాష్ట్రాల ముఖ్యమంత్రులు మేము కాంపిటీషన్‌తో ముందుకు పోతున్నామని అన్నారు. మీరు ఎందుకు విటిపిఎస్, కెటిపిఎస్‌కు ఇవ్వలేదు? ఎందుకు ఇవ్వరు? రాష్ట్రానికి చేశామని మాట్లాడుతుంటేచ ఇది ద్వంద వైఖరి కాదా అని అడుగుతున్నాను. ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉంది. ఎన్ని ఇబ్బందులు పడినా, ఎంత రాజకీయం చేసినా, రిఫార్మ్స్ తప్పవని, రిపార్మ్స్‌కు తీసుకుపోతున్నాము. దీనికి హయ్యెస్టు ప్రియారిటీ ఇస్తున్నాము. ఈ రాష్ట్రంలో క్వాలిటీ ఆఫ్ పవర్, క్వాంటిటీ ఆఫ్ పవర్ ఇవ్వాలని చూస్తున్నాము. ఎక్కడా కూడా పవర్‌కట్ లేకుండా , విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసి, ఆ విధంగా ఆదుకోవాలని, ఆ విధంగా అభివృద్ధి చేయాలని ముందుకుపోతున్నాము. ఈ రాష్ట్రంలో వినియోగదారుడికి లాభం జరగాలని, ప్రజలకు మేలు జరగాలని రాష్ట్రం అభివృద్ధి కావాలని అన్ని విధాల ఆలోచించుకుంటూ పోతున్నాము. ఈ రోజు మనం చూస్తే వేసిన ప్రశ్న నాఫ్తా గురించి. కాని అడిగిన సప్లమెంటరీలు చూస్తే గంటల తరబడి ఉపన్యాసం చూస్తే రాజకీయాల గురించి మాట్లాడారు. ఆ విధంగా వారు పేదవారి గురించి ఎవరూ

మాట్లాడలేదు. పవర్ అభివృద్ధి గురించి మాట్లాడలేదు. బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారు. ఫాల్స్ ఎలిగేషన్సు చేస్తున్నారు. ప్రాజెక్ట్సు డిలే చేయాలని చూస్తున్నారు. రిపీటెడ్‌గా చెప్పిందే చెపితే ప్రజలు నమ్ముతారని చూస్తున్నారు. ఎలక్షన్లలో చెప్పారు. పవర్ హైక్ వచ్చినప్పుడు, ఇటీవల గౌతమి ప్రాజెక్ట్ డిస్కషన్‌కు వచ్చినపుడు ఇదే హౌస్‌లో ఆరోజు చెప్పారు. అదే మరల చెప్పే పరిస్థితికి వచ్చారు. పూర్తిగా ప్రభుత్వాన్ని మెలైన్ చేయాలని పదే పదే బురద చల్లితే ఎప్పుడో ఒకసారి అంటుకోకుండా ఉండదని తప్ప ఇంకొకటి కాదని తెలియచేస్తున్నాను. మీరు మమ్ములను కూడా ప్రొటెక్ట్ చేయాలి. ఈ హౌస్ అంటే ఏ ఐదు మందో, పది మందో కూర్చుని హైజాక్ చేస్తామో, మా ఇష్టం వచ్చినట్టు, మేము చెప్పిందే రూల్, మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి హౌస్ నడిపించుకోవాలి కాబట్టి మేము చెప్పినట్టు మీరు వినాలంటే, మీరు మా హక్కులు కాపాడకపోతే చాలా నష్టం వస్తుందని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక విషయం కోరుతున్నాను. ఎనిమిది రోజుల నుంచి అపోజిషన్ పార్టీవారు అసెంబ్లీకి వచ్చారు. ఎనిమిది రోజుల నుంచి కాలిక్యులేట్ చేశాము. 47గంటల 36 నిమిషాలు అసెంబ్లీ జరిగింది.

(అంతరాయం )

ఇవన్నీ కూడా సబ్జక్ట్. సబ్జక్ట్‌కే వస్తున్నాను. గంటల తరబడి మాట్లాడారు. ఆయామ్ కమింగ్ టు సబ్జక్ట్. మీరెంత సమయం మాట్లాడారో చూస్తే నిన్న ఒక్క రోజున నాలుగు గంటల యాభై నిమిషాలు సభ జరిగితే ఒక గంట నలభై తొమ్మిది నిమిషాలు మీరే తీసుకున్నారు. ఒక్క ప్రతిపక్ష నాయకుడు మాత్రం యాభై మూడు నిమిషాలు తీసుకున్నారు.

మ. 1 .50

తెలుగు దేశం పార్టీ మొత్తం తీసుకున్నది 16 నిముషాలు . మొత్తం సభలో 47 .30 నిముషాల్లో కాంగ్రెసు పార్టీ 17 గంటలు తీసుకున్నది . తెలుగు దేశం పార్టీ 5 గంటల 56 నిముషాలు తీసుకుంది . ఒక్క అపొజిషన్ లీడర్ 5 . 35 నిముషాలు తీసుకున్నారు . ఇది సబబా? ఇది అసెంబ్లియాయని అడుగుతున్నాను . ప్రజలు వాచ్ చేస్తున్నారు . రాష్ట్రం మొత్తం ఆలోచించాలి . నేను 10 నిముషాలు మాట్లాడాను . ఆరోపణలు చేయడం లేదు నేను . వాస్తవాలు చెప్పుతున్నాను .

(అంతరాయం )

వాస్తవలు చెప్పితే వినరు మీరు . మిమ్మల్ని ఎవర్ని బ్లేమ్ చేయలేదు . వాస్తవాలు చెప్పాను .

డా. పి . శంకరరావు : సబ్జెక్టు డివియేట్ అవుతున్నారు – ప్రజల గురించి చెప్పాలి .

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు : వీరందరూ ప్రజలు కారా? మీ రే ప్రజలా? మీరే ప్రజలకోసం వుంటె, తెలుగుదేశం పార్టీని రెండవ సారి ఎన్నుకున్నారు . మూడవసారి కూడా ఎన్నుకుంటారు . నిన్న కూడా బై ఎలక్షన్స్‌లో తెలుగు దేశం పార్టీని గెలిపించారు . మిమ్మల్ని చిత్తు చిత్తుగా ఓడించారు . అది గుర్తు పెట్టుకోవాలి . వాస్తవాలు మాట్లాడితే భరించలేరు . అసెంబ్లిని స్టాల్ చేయడం తప్ప ఇంకో ఆలోచన మీకు లేదు . నేను ఒకటే కోరుతున్నాను . ఇలాంటి విషయాలను కండెం చేయాల్సిందిగా కోరుచున్నాను . రాష్ట్రంలో ప్రజలు చూస్తున్నారు . టి .వి . చూస్తున్నారు . ప్రజలందరూ ఆలోచించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను . ఏమి మాట్లాడుతున్నాము – ఎంత సమయం తీసుకుంటున్నాము – దౌర్జన్యాలు ఎలా చేసున్నాము అని ప్రజలు ఆలోచించాలి . నిన్న చూశారు . ఇదే సభలో బాలయోగిగారిపై అభియోగాలు చేశారు . ఒకటి ఆలోచించాలి . చెప్పే ముందు ఆ వ్యక్తి సమర్థించుకోగలుగుతారా, క్లారిఫికేషన్ ఇవ్వగలుగుతారా అని కూడా ...

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, మీరు రూలింగు ఇవ్వండి? మీరు రూలింగు ఇస్తామంటె ఊరుకున్నాం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : వారు ఆరోపణలు చేశారు. నేను సమాధానం చెప్పుతున్నాను. మీకే వదలి పెడుతున్నాము. ఈ హౌసు ను నడపాలా లేదాయనేది మీ విజ్ఞతకే వదిలిపెడుతున్నాను. మీ రూలింగుకు ఎబైడ్ అవుతున్నాము. అందుకే గమ్మున వున్నాం. అందుకని ఈ హౌసులో ఈరోజు చూశారు. ఆంధ్ర రాష్ట్రం ఒక్కటే కాదు, భారతదేశం మొత్తం మీద రిఫామ్స్ కు పోయారు. విద్యుత్ జనరేషన్‌కు పోయారు. పోయినప్పుడు 12 వేల మెగావాట్లు అదనంగా విద్యుత్‌శాఖ జనరేషన్ చేయాలని అంటె, ఫ్యూయల్ లేదు కాబట్టి, నాఫ్తా బేస్డ్ కింద షార్టు జనరేషన్ కింద ఉపయోగించుకుని 12 వేల మె.వా. జనరేషన్ చేయాలని, ముందుకు పోయాం. 1750 మె.వా. కు పోయాం. 2815 మె.వా. కు మాత్రమే ముందుకు వచ్చాయి. మిగతా వి అన్ని బ్లాకు అయ్యాయి. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో – మొత్తం భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రంలోనే షార్టు జస్టేషన్ ప్రాజెక్ట్సు వచ్చాయి. ఆరోజు నేషనల్ ఫ్రంటు గవర్నమెంటులో దీనికోసం పోరాడాము. కర్ణాటకలో దేవెగౌడగారు ప్రధానమంత్రిగా వుంటె, నాఫ్తా ఎక్కువ కట్టాము, తక్కువగా ఇస్తున్నారని ఎక్కువ కావాలని పోరాడాము. కాని నాఫ్తా కాస్టు పెరిగిపోయింది. వయబుల్ కాదని తేలింది. అందరు కూడా అన్ని రాష్ట్రాలలో వెనుకకు పోయారు. 2815 మె.వా. మాత్ర ం వచ్చే అవకాశం వుంది. వేరియస్ స్టేజిలో వుంది. మహారాష్ట్రలో 355 మె.వా. మాత్రమే ముందుకు పోయారు. మిగతా రాష్ట్రాల వారు ఫైనాన్షియల్ పొజిషన్‌కు కూడా పోలేదు. ఈరోజు లాంగ్ జస్టేషన్ కోల్ వుంది. దానికి 3 సంవత్సరాలు పడుతుంది. షార్టుజస్టేషన్‌కు 16 – 18 నెలల్లో కంప్లీట్ చేస్తారని ముందుకు పోయాం. ఈ లాంకో ––ఆలోచించుకున్న తరువాత వీరంతా దివాళా అయిపోయారని –– కాయంకులం ప్రాజెక్టు కేరళలో 350 మె.వా. గ్రౌండు వర్కు చేసుకోలేదు. మనం వాస్తవాలు చెప్పితే అర్థం చేసుకొని సరిగా స్పంధిస్తారని చెప్పుతున్నాను. దయచేసి ఆలోచించాలి ఇది. కాయంకులం ప్రాజెక్టు 350 మె.వా. 144 పైసలు ఫిక్సుడు కాస్టు వుంది. వేరియబుల్ కాస్టు 2.87 పైసలు – యూనిట్ కాస్సు మొత్తం 4.31 పైసలు వుంది. ఈరోజు ఇవన్ని చూస్తే మొత్తం రాష్ట్రంలో ఫిక్సుడు కాస్టు, అంటె, మెషినరిపై ఇన్‌వెస్టుమెంటు అవుతుంది. వెరియబుల్ కాస్టు అంటె, ఫ్యుయల్ మీద పడుతుంది. నాఫ్తా కంటె ఎల్ అండ్ జి. తమిళనాడులో వస్తుంది. 1850 మె.వా. 143 పైసలు ఫిక్సుడు కాస్టు – 107 పైసలు వేరియబుల్ కాస్టు 24 పైసలు ట్రాన్సుమిషన్ కాస్టు – మూడు కలుపుతే 2.74 పైసలు యూనిట్ కాస్టు అవుతుంది. 1850 మె.వా. మీరు చూస్తే, 1.88 పైసలు ఫిక్సుడు కాస్టు – 5.60 పైసలు యూనిట్ కాస్టు – ఇది కూడా చేశాము. కాంగ్రేసు గవర్నమెంటు అధికారంలో వున్న ఈ దబోల్ – ఎన్‌రాన్ ప్రాజెక్టు మీరు చూశారు. విధిలేని పరిస్థితిలో బిజెపి వారు చేశారు. ఇప్పుడు మహారాష్ట్ర గవర్నమెంటు మూసివేసే పరిస్థితి వుంది ఇ. అది కూడా మనదే. అది కూడా కాంగ్రెసు గవర్నమెంటు తప్పే. మీ గర్నమెంటు వున్నప్పుడు చేశారు. మీరు వున్నప్పుడు ప్రారంభించారు మహానుభావా ... మీరు దుమ్ము చల్లె ముందు, బురద వేసినప్పుడు, ఉమ్మి వేసేటప్పుడు, తిరిగి మనమీదే పడుతుందనే విషయం ఆలోచిస్తే బాగుంటుంది అని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకసారి ఇన్‌వెస్టిగేషన్ చేయండి మీరు. ఎవరు చేశారని కూడా అవగాహన వస్తుంది. ఈరోజు మహారాష్ట్రలో మీరు చూస్తే, గ్యాసు బేస్డు పవర్‌కు 98 పైసలు ఫిక్సుడు కాస్టు యూనిట్‌కు, 77 పైసలు వేరియబుల్ కాస్టు – రెండూ కలిపితే 1.75 పైసలు అవుతుందని మళ్లి మళ్లి చెప్పుతున్నాను. ఈ హౌసులో మీద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి చెప్పుతున్నాను. ఈరోజు గ్యాసు బేస్డు చూస్తే 228 నురచి 525 మె. వా. కు వచ్చాము. అందులో 98 పైసలు ఫిక్సుడు కాస్టు. అందులో ఎవరికి ఎగ్జంప్షన్ లేదు. అందరికి యూనిఫామ్‌గా ఇస్తున్నాము. అన్ని ప్రాజెక్టులకు కూడా క్లియర్‌గా ఇచ్చి 95 పైసలు ఫిక్సుడు కాస్టు పెట్టి, 77 పైసలు వేరియబుల్ కాస్టు పెడుతూ 1.75 పైసలు – this fixed price is the cheapest one in India, which is being appreciated by the Government of India. ఆంధ్రప్రదేశ్‌లో మంచి రేటుకు వచ్చింది. అక్కడ చేశారు – ఇక్కడ ఎందుకు చేయలేదని వారి రాష్ట్రాలో మన పరిస్థితి చూసి గర్వపడుతున్నారు. భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లో చూసి నేర్చుకోవాలని అంటె, మనం గర్వపడే పరిస్థితి వచ్చింది. వేరే రాష్ట్రాలు అంటె, ప్రక్కన వున్న

కర్నాటక రాష్ట్రం చూడండి? అక్కడ ఈ రోజుకు కూడా ఆల్టర్‌నేటివ్ కరెంటు ఇస్తున్నారు . ఎక్కడ ఇస్తున్నారు 9 గంటలు కరెంటు? 9 గంటలు కరెంటు ఇచ్చిన ఘనత కూడా ఆంధ్ర రాష్ట్రానికే దక్కిందని గర్విస్తున్నాము . మీరు ఫీల్డు లోకి రండి, ఏ –ఊరిలో 9 గంటలు కరెంటు ఇవ్వలేదో చెప్పండి? సమాధానం చెప్తుతాను . ఈరోజు 4600 ఫీడర్స్‌కు మీటర్లు పెట్టాము . ఊరికే రాజకీయాలు మాట్లాడవద్దు . వెబ్‌సైట్ – ఇంటర్‌నెట్‌లో చూడండి? 4,600 ఫీడర్సు లో 9 గంటలు కరెంటు ఇచ్చాము . ఏ ఏ టైమ్‌లో ఇచ్చాము – ఎంత ఓల్టేజి ఇచ్చాము – ఎంత క్వాంటిటి ఇచ్చాము స్పష్టంగా వుంది . ఎక్కడెక్కడ కరెంటు ఇచ్చామో వెంటనే ఇన్‌ఫర్‌మేషన్ తెప్పిస్తున్నాము .
మ. 2.00

ఊరికే వారు రాజకీయాలు మాట్లాడుతారనే ఉద్దేశంతో ఇంటర్‌నెట్‌లో కూడా పెట్టాము. ఎవరయినా డిస్‌ఎప్రూవ్ చేస్తే, ఫీల్డ్స్‌కు తీసుకుపోతాము, వారు కూడా రావచ్చు, అక్కడే రైతులతో మాట్లాడిస్తాము. దీనిలో ఏ మాత్రం వెనక్కి పోయే సమస్య లేదు. రాబోయే 5, 6 నెలలలో 4600 ఫీడర్స్ ఇచ్చి, ఆన్ లైన్ పెడతాము. ఇంటర్నెట్‌లో ఆ సమాచారం వస్తే, హైదరాబాదులోని కంట్రోల్ రూమ్‌లో కూర్చుంటే, 4,600 ఫీడర్స్ నుంచి కూడా ఏ టైములో ఎంత పవర్ పోతుంది, ఎంత వోల్టేజి ఉంది, ఎంత పవర్ కట్ అవుతోంది, టోటల్‌గా ఎంత పవర్ పోతున్నది అనేదంతా ఇక్కడే కూర్చుని తెలుసుకోవచ్చు. It is the establishment we are doing. వాయిస్ లేదు కాబట్టి ఏం మాట్లాడలేకపోతున్నారు కాబట్టి ఏదో బురద జల్లాలి అనే కార్యక్రమం ప్రధానంగా పెట్టుకుని ప్రతి రోజు బురద వేస్తే అంటుకుంటుందనే ఆలోచన చేస్తున్నారు తప్ప మరేం కాదు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఏం కాదు. వారి ఆత్మకు తెలుసు. మనసుకు తెలుసు. మనస్సాక్షిగా వారు మాట్లాడలేకపోతున్నారు. తెలిసే రాజకీయం కోసం మాట్లాడుతున్నారు తప్ప మరొకటి కాదు. ఈ రోజున మాట్లాడుతుంటే నాకు బాధగా ఉంది. వారూ, ఒకప్పుడు అధికారంలో ఉన్నారు.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్: బాధ అనేది కోపంగా చెప్పడం ఎందుకు?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: నాగేందర్‌గారూ, మంచి పని చేస్తుంటే, బురద జల్లుతున్నారనే బాధతో చెబుతున్నాను తప్ప నాకు కోపం లేదు. మీ మీద కోపం తెచ్చుకునే సమస్య లేదు. నాకు ఎవరి మీదా కోపం లేదు. మంచి పని చేస్తుంటే , బురద జల్లుతున్నారనే తప్ప మరేం కాదు. బాధతో, ఆవేదనతో చెబుతున్నాను. ఇన్ని మాట్లాడుతున్నారే. '' ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మొత్తం అంతా అన్యాయం జరిగింది, రాష్ట్రమంతా ఏదో అయిపోయింది, అన్ని పవర్ ప్రాజెక్టులను వారి ఇష్టప్రకారంగా ఇచ్చుకున్నారు '' అని ఏదేదో మాట్లాడుతున్నారు. నేను ముఖ్యమంత్రిని అయిన తరువాత ఎన్.టి.పి.సి సింహాద్రి ఉంది, మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌కు 1000 మెగావాట్ల కరెంటును కేంద్రంతో పోరాడి, మనకే పరిమితం చేస్తూ, తెచ్చుకున్నాము. మామూలుగా ఎన్.టి.పి.సి స్టేట్స్‌వైజ్‌గా తీసుకుంటారు. అన్ని రాష్ట్రాలకూ షేర్ చేస్తారు. ఆ రోజున దేవెగౌడ గారు, ఫైనాన్స్ మినిస్టర్‌గా చిదంబరంగారు ఉన్నారు. వారు కర్నాటక, తమిళనాడులకు చెందిన వారు. వారన్నారు. '' మాకు రాకుండా నీవే తీసుకుంటే ఎట్లా'' అంటే '' ఈ ప్రాజెక్టుకు మాకు పర్మిషన్ వచ్చింది, పెట్టి తీరాలి'' అని 1000 మెగావాట్లను తెచ్చాము. ఆ వెయ్యి మెగావాట్లకు రు. 2.42 పైసలు పడుతుంది. కోల్‌తో చేస్తారు కనుక రు. 2.42 పైసలతో ఇవ్వబోతున్నారు. రాబోయే జనవరికి 500 మెగావాట్లు, మార్చి, ఏప్రెల్ నాటికి 500 మెగావాట్లు వస్తుంది. ఆ విధంగా 1000 మెగావాట్లు 2002 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు రాబోతోంది. ఈ రోజున శ్రీశైలంలో రివర్సబుల్ పంప్స్ పెట్టారు. దానికి కూడా విపరీతంగా ఇన్వెస్ట్ చెయ్యడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో పెట్టారు. ఆ ఘనత వారికే దక్కింది. ఇదే హవుస్‌లో సభ్యులను అక్కడికి పంపాము. ఏమీ చెయ్యలేని పరిస్థితిలో దానిని కంటిన్యూ చేస్తున్నాము. శ్రీశైలంలో క్రిందగా వాటర్ పోతోందని, దానిని పైకి లిఫ్ట్ చెయ్యాలని పెట్టారు. దాని వల్ల యూనిట్స్ అదనంగా రావు కానీ హై పవర్ కాస్ట్ వస్తుంది. డబ్బు పెట్టాము కనుక పీక్ పీరియడ్‌లో కొంత అడ్జస్ట్‌మెంట్‌కు

పనికి వస్తుంది. తొందరలో 500 మెగావాట్లు వస్తే, ప్రతి నెలా 150 మెగావాట్లు శ్రీశైలంలో వస్తుంది కనుక, 4,5 నెలల్లో 150 మెగావాట్లు వస్తుంది. 2 సంవత్సరాలలో కంప్లీట్ అవుతుంది. బి.ఎస్.ఇ.ఎస్ కూడా డిసెంబర్‌లో వచ్చే అవకాశాలు ఉన్నాయి. పవర్ కట్ లేకుండా చేస్తున్నాము. ఒకటే హామీ ఇస్తున్నాను. రెండు నెలలు సమ్మర్ తరువాత, వింటర్‌లో అంత సమస్య ఉండదు, జనవరిలోనే ఇవన్నీ వస్తాయి. రాబోయే సంవత్సరం నుంచీ ఆంధ్రప్రదేశ్‌లో కరెంటు కొరత లేకుండా, కట్ లేకుండా కరెంటు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నేను ఎనౌన్స్ చేస్తున్నాను. 2002 నాటికి మన రాష్ట్రాన్ని భారతదేశంలోనే పవర్‌లో సర్‌ప్లస్‌గా తయారు చేయబోతున్నాము. అవసరమయితే వేరే రాష్ట్రాలకు కూడా ఇచ్చే అవకాశం ఉంది. This is the determination. వారి లాగా బురద జల్లే కార్యక్రమం పెట్టుకుని ముందుకు పోవడం కాదు. ఇవన్నీ జరుగుతాయి కాబట్టి భరించలేరు. ఏ విధంగానయినా సరే అడ్డం పడి, ఏ ప్రాజెక్టు రాకుండా ఉంటే, వారికి మంచి జరుగుతుందని, రాజకీయ లబ్ది కోసం మాట్లాడుతున్నారు. ఆ రకంగా ఆలోచిస్తున్నారు తప్ప మరొకటి కాదు. రు. 1.75 పైసలకు యూనిట్ వచ్చి, రు. 2.42 పైసలకు యూనిట్ వచ్చినట్లయితే, రెండూ వస్తే, టోటల్‌గా వేరే రాష్ట్రాల నుంచి పవర్ కొనే పని ఉండదు. ఇప్పుడు వేరే రాష్ట్రాల నుంచి కొంటున్నాము. కొన్ని రాష్ట్రాల నుంచి రు. 3.00 లకు కొంటున్నాము. కొన్ని రాష్ట్రాలు, చత్తీస్‌ఘడ్ నుంచి రు. 3.00 లకు కొంటున్నాము. ప్రక్కన గల ఒరిస్సా నుండి రు. 2.28 పైసలకు కొంటున్నాము. ఈస్టర్న్ గ్రిడ్ నుంచి రు. 2.26 పైసలకు కొంటున్నాము. మనకు వచ్చే వాటి ద్వారా రు. 1.75 పైసలకు వస్తే, రు. 2.42 పైసలకు వస్తే, ఓవరాల్‌గా కాస్ట్ తగ్గే అవకాశం ఉంది. అదే విధంగా ఈ పవర్ కొంత డొమెస్టిక్, కమర్షియల్, కొంత ఇండస్ట్రీస్‌కు ఉపయోగిస్తే, ఇండస్ట్రియలైజేషన్ వస్తుంది. వ్యవసాయానికి కూడా మెరుగయిన కరెంటును ఇవ్వగలుగుతాము. చాలా వరకూ పంప్‌సెట్స్ కాలిపోకుండా రైతులను ఆదుకునే అవకాశం ఉంటుంది. ఆ విధంగా మనం ముందుకు పోతున్నాము. విషయానికి వస్తే, ఏ విధంగా గ్యాస్‌కి ఇచ్చారని అడిగారు. వాస్తవాలు తెలుసుకోవాలి. గ్యాస్ కి ఇచ్చే అధికారం రాష్ట్రానికి లేదు. గ్యాస్ కేంద్ర పెట్రోలియం శాఖ క్రింద ఉంటుంది. వారు ఎలొకేషన్ చేస్తారు. మొదటిసారిగా జులై, 99లో కోనసీమలో పవర్ ప్రాజెక్ట్ ఇచ్చారు. 0.91 ఎం.సి.ఎం.డి ఇచ్చారు. జి.వి.కెకు స్టేజ్ 11కి 1.10 ఎం .సి.ఎం .డి ఇచ్చారు. ఎ.పి పవర్ ప్రాజెక్టుకు 0.5 0 ఎం .సి.ఎం .డి ఇచ్చారు. నాకు ఆ రోజున తెలియగానే నేను అబ్జెక్ట్ చేశాను. చేసి, మేము షార్ట్ జెస్టేషన్ ప్రాజెక్ట్స్ పెట్టాము. వాటికి ఇవ్వండి అని, ట్యారిఫ్ ఫైనలైజ్ చేశాము, మేము నెగోషియేట్ చేస్తున్నాము అని, మాకు ఇవ్వాలి అని అడ్డం పెడితే, 98 పైసలు, 75 పైసలకు ఎవరు ఇస్తారో, వారిని ఫైనలైజ్ చేశాము. ఎవరు ముందుకు వస్తే, వారిని రమ్మని చెప్పాము. వచ్చిన వారికి మార్చి 2000 నుంచి, రికమెండ్ చెయ్యడం మొదలు పెట్టాము. ఫస్ట్ టైం రికమెండ్ చేస్తే, గౌతమి లోయెస్ట్ రేట్‌ను ఇచ్చింది. అందరికంటే తక్కువ ఇచ్చింది. మొదట దానికి ఎలాట్ చేశాము. ఈ రోజున అందరూ ఆలోచించాలి. ఈ ఇష్యూ మాట్లాడుతున్నాము. చాలా సార్లు మాట్లాడారు కనుక చెబుతున్నాను. ఇదే ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ చెప్పారు. గౌతమి రేటు మిగతా వాటి కంటే తక్కువగా ఉంది, 18 సంవత్సరాల ప్రాజెక్ట్ అగ్రిమెంట్ పీరియెడ్‌లో తక్కువగా ఉన్నారు కనుక 4,500 కోట్ల రూపాయలు తేడా వస్తుంది. కనుక సంవత్సరానికి రు. 300 కోట్లు తేడా కనుక ఎవరికయితే ఇంకా ఫైనాన్షియల్ క్లోజర్ కాలేదో, వారిని తప్పకుండా గౌతమి రేటుకు ఒప్పించండి అని చెప్పారు.అదే చెప్పాను. ఆ రేటుకు వారిని ఒప్పిస్తే, వారు ఒప్పుకున్నారు. ఈ రోజున మాట్లాడుతున్నారు. '' మీరు ఎందుకు తీసుకోలేదు, వి.టి.పి.ఎస్ ఎందుకు తీసుకోలేదు, కె.టి.పి.ఎస్ ఎందుకు తీసుకోలేదు, ఎందుకు ఇచ్చారు'' అని మాట్లాడితే ఏం చెప్పాలి? ఇదంతా రాజకీయం కోసం కాదా అని అడుగుతున్నాను. ఫస్ట్ రికమెండ్ చేసింది గౌతమికి. తరువాత ల్యాంకోకి రికమెండ్ చేశాము. ముందే చెప్పాను. 2000 మెగావాట్లు పవర్ జనరేషన్‌కి వెళ్లారు, భారత దేశం మొత్తం, అందులో 355 మెగావాట్లు మన రాష్ట్రంలో ల్యాంకోది. కానీ వారి ఫిక్స్డ్ కాస్ట్ రు. 1.23 పైసలు. మళ్లీ చెబుతున్నాను కాస్ట్ రు. 1.23 పైసలు. మిగతా వారికి 98 పైసలు. దానికి కారణం ల్యాంకో వారు ఫైనాన్షియల్ క్లోజర్ ముందు పూర్తి చేసుకున్నారు. సి.వొ.డిని ముందు కంప్లీట్ చేశారు. అడ్వాన్స్ స్టేజిలో ఉన్నారు కనుక వారి రేటు రు. 1. 23 పైసలు. మిగతా వారిది తక్కువ.వారికి గట్టిగా చెప్పి, వెంటనే ముందుకు రాకపోతే ప్రాజెక్టులను క్యాన్సిల్ చేస్తామని చెప్పి, తీసుకువచ్చాము. 98 పైసలకు తెచ్చాము. వేరియబుల్ కాస్ట్ రు. 2.87 పైసలు ఇప్పుడు ఉంది. నాఫ్తా గ్యాస్ 16 వేల ఎం.టి ఉంది. దీంతో కాలిక్యులేట్ చేస్తే, రు. 2.87 పైసలు పడింది. అంటే మొత్తం కలసి రు. 4.10 పైసలు ఇప్పటికి కొంటున్నాము.

ము. 2-20

అక్కడ కూడా ఏ మాత్రం కాంప్రమైజ్ లేదని తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు ఇక్కడ స్పెక్ట్రమ్ గురించి మరియు జి.వి.కె. గురించి మాట్లాడారు. 1993వ సంవత్సరం నవంబర్ నెలలో జి.వి.కె. యూనిట్ 827 కోట్ల రూపాయల నుంచి 816 కోట్ల రూపాయల వరకు తగ్గించాము. అంటే 25 కోట్ల రూపాయలు సంవత్సరానికి బెనిఫిట్ వచ్చింది. ఇది సి.ఎ.జి.లో చాలా క్లియర్‌గా మెన్షన్ చేయడం జరిగింది. ఆ విధంగా మెన్షన్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వలన తగ్గిందని చెప్పడం జరిగింది. అదే మాదిరిగ 1997వ సంవత్సరం జనవరి నెలలో ఆ స్పెక్ట్రమ్ పి.పి.ఎ.లో రూ. 10లు తగ్గించాము. ఆ విధంగా తగ్గించిన దాని వలన అది కూడా తగ్గిందని చెప్పారు. అదే విధంగా జేగురుపాడు కానీ, కాకినాడ కానీ ఇవన్నీ కూడా 3 కోట్ల 50 లక్షల మిలియన్ యూనిట్లు వచ్చాయని సి.ఎ.జి.ని అప్రిషియేట్ చేశారు. ఈ రిపోర్ట్స్ అన్నీ వస్తున్నాయి. అదీ గాకుండా ఈ రోజు జి.వి.కె.కు మేము ఒక్కటే చెప్పాము. 'మీ యూనిట్ ఎస్టాబ్లిష్ అయింది. ఫిక్సెడ్ కాస్ట్ ఫర్‌దర్‌గా తగ్గించాలి. 98 పైసల నుంచి పర్‌దర్‌గా 3 పైసలు తగ్గించండి. అప్పుడు మీ దగ్గర తీసుకుంటామని ' జి.వి.కె.కు, స్పెక్ట్రమ్‌కు 95 పైసలకు ఇవ్వాలని మా క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నది. ఆ విధంగా 95 పైసలకు వీళ్లకు ఇచ్చాము. 98 పైసలకు వాళ్లకు ఇచ్చాము. రాబోయే రోజులలో గ్యాస్ బాగా వస్తే , ఇంకా ఎవ్వరైనా ముందుకు వచ్చి ఇంకా తక్కువగా చేయగలిగితే వాళ్లనే ప్రోత్సహిస్తామని తెలియజేసుకుంటున్నాను. వాస్తవాలు ఈ విధంగా వుంటే ఈ రోజు చాలా మంది మాట్లాడారు. ఓవైసీగారు లేక ఇంకొకరు మాట్లాడుతూ మీరు ఎందుకు పెనాల్టీలు వేయలేదన్నారు. పెనాల్టీలు మనం వేసి వుంటే 6 వందల 60 కోట్ల రూపాయలు వచ్చేవి. ఈ రోజు పెనాల్టీలు వేయకుండా ఫిక్సెడ్ కాస్ట్ తగ్గించాము కాబట్టి 15 సంవత్సరాలలో 3 వేల 6 వందల 42 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదా అయింది. ఓవైసీగారు మరల రిపీట్ చేస్తునాను. 660 కోట్ల రూపాయలకు 50 వేల రూపాయల చొప్పున పెనాల్టీ వస్తే 660 కోట్ల రూపాయలు ఈ రోజు మనం చేశాము. ఎన్‌రాన్ మాదిరిగా మనం కూడా ముందుకు వెళ్లి వుంటే మొత్తం మునిగిపోయి వుండే వాళ్లం.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- వారు చేసిన పనే గదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వారు చేయడం వలన వేరే రాష్ట్రాలు మునిగి పోయాయి. అది కూడా మర్చిపోతే ఏలా? ఇది మునిగిపోకుండా కాపాడుకోగలిగామని నేను చెబుతున్నాను. ఈ రోజు వేరియబుల్ కాస్ట్ చూస్తే షార్ట్ జెస్టేషన్ ప్రాజెక్టులన్నిటిలో సంవత్సరానికి 3 వేల 241 కోట్ల రూపాయలు నాఫ్తాకు పోతున్నది. ఈ రోజు గ్యాస్‌కు కన్వర్ట్ చేస్తే 8 వందల 10 కోట్ల రూపాయలు అయింది. డిఫరెన్స్ మొత్తం చూసుకుంటే 2 వేల 431 కోట్ల రూపాయలు సంవత్సరానికి ఆదా చేశాము. దీని వలన 36 వేల 465 కోట్ల రూపాయలు ఓవర్ పీరియడ్ ఆఫ్ 15 సంవత్సరాలలో రేట్లు కాలుక్యులేట్ చేసి చెబుతున్నాను. మొత్తం మారిపోయిందని నేను చెప్పలేదు. నాఫ్తా పెరిగి ఆ రోజు 6 వేలు, 7 వేల రూపాయలు వున్నది 20 వేల రూపాయలకు పోయింది. ఈ రోజు 16 వేల రూపాయలకు వచ్చింది. నేను కాలుక్యులేట్ చేసి చెప్పింది ఈ రోజు నాఫ్తా కాస్ట్. ఈ రోజు గ్యాస్ కనెక్షన్ పి.పి.ఎ. పిరియడ్‌కు 15 సంవత్సరాలు ......

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ఇంకో 15 సంవత్సరాలకు చెప్పండి. నాప్తాకు ఇచ్చింది ఎవరని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఆల్ ఇండియా లెవల్‌లో అందరం వెళ్లాము. మేము ఒక్కరమే కాదు. వారి ప్రభుత్వం అక్కడ మహారాష్ట్ర మొత్తాన్నిముంచి వేసింది. ఇక్కడ అదృష్టం కలిసి వచ్చి బైట పడ్డాము. నేను ఈ ఫిగర్స్ చెప్పింది ఏదో నేను మార్చి వేశాను అని కానీ, ఏదో తగ్గించాను అని కానీ చెప్పలేదు. ఈ రాష్ట్రంలో నాఫ్తాతోని వెళ్లి వుంటే సంవత్సరానికి 3 వేల 240 కోట్ల రూపాయలు ఈ రోజు రేటు ప్రకారం అయ్యేది. అదే మాదిరి ఈ రేటు ప్రకారం గ్యాస్ చూస్తే 810 కోట్ల రూపాయల వ్యత్యాసం వచ్చింది. ఇలాగే వుంటాయని నేను చెప్పలేదు. గ్యాస్ పెరగవచ్చు, నాఫ్తా తగ్గవచ్చు, నాఫ్తా పెరగవచ్చు, గ్యాస్ తగ్గవచ్చు. రకరకాల అభ్యంతరాలు వస్తాయి. ఈ రోజు కాలుక్యులేషన్ చెప్పాను. వాస్తవాలు ఈ విధంగా వుంటే ఏదో బురద చల్లే కార్యక్రమాన్ని పెట్టుకుని , ఎట్టి పరిస్థితులలో ఈ ప్రాజెక్టులు రాకూడదని వున్నారు. ఏదీ వారి వలన కాదు. వారి నియోజక వర్గాలకు వెళ్లి కనుక్కొని రావచ్చు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు మాట్లాడే భాషను, దౌర్జన్యాలను ప్రజలు అప్రిషియేట్ చేస్తారనుకుంటే అవి ఇక్కడ చెల్లవు. ప్రజాస్వామ్యంలో వున్నాం, ప్రజాస్వామ్యంలో మాట్లాడే భాష కాని, ప్రవర్తించే తీరు గాని, లీడ్ చేసే విధానం గానీ చాలా ముఖ్యం . రాజకీయ నాయకులు ప్రజలకు ఆదర్శంగా వుండాలి. ప్రజలు మనల్ని చూసి చెడు భాష, , చెడు ప్రవర్తన నేర్చుకోవడం, లేకపోతే ఇంకొక విధంగా పోవడం మంచిది కాదు. హుందా తనాన్ని తెచ్చుకోవాలి. ఏదన్నా చెప్పాలనుకున్నపుడు ఒక పద్ధతి ప్రకారం పోవాలి, దుర్భాషలాడే పరిస్థితికి రాకూడదని మరొకసారి ఈ సభలో వుండే ప్రతి ఒక్కరినీ కోరుకుంటున్నాను. ఇవన్నీ మేము రాష్ట్ర ప్రయోజనాల కోసం చేశాం, ఇంకొకటి కాదు కాబట్టి ఏ విచారణ అవసరం లేదు. ఇప్పటికే మీరు ఎక్కువగా లేనిపోని అనుమానాలు వచ్చే విధంగా మాట్లాడుతున్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా మేము చేసిన దానికి అధికార యంత్రాంగాన్ని, అధికార పార్టీని మీరు అభినందించాల్సి పోయి లేనిపోని విధంగా మాట్లాడుతున్నారు. మీకు తెలియకపోతే వేరే రాష్ట్రాలకు వెళ్లి ఒకసారి చూసి వచ్చి తర్వాతైనా నేర్చుకుని మంచి మాట మాట్లాడండి. మీకు చేత కాకపోతే వదలేయండి, కాని దుమ్మెత్తి పోసే కార్యక్రమం చేయవద్దని మరొకసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా .ఎం .వి .మైసూరారెడ్డిః అధ్యక్షా, 304 లో నాపేరు కూడా వున్నది . క్లారిఫికేషన్స్‌కు కొంచెం ఎక్కువ సమయం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ః ఇప్పటికే గం .2.35 అయింది.

డా .ఎం .వి. మైసూరారెడ్డిః మన రాష్ట్రానికి సంబంధించిన సమస్య కాబట్టి మాకు భోజనం లేకపోయినా ఏమీ ఇబ్బంది వుండదు. మనం ఎన్నో మిలియన్ యూనిట్స్ కొని యుటిలైజ్ చేస్తున్నాం, అందులో కేవలం కొండపల్లి నుంచి రూ.7.20 పైసలకు కొంటున్నాం, ఇదేమీ పెద్ద నష్టం కాదన్నారు. అందుకే 2000-2001 కూడా ఇచ్చారు. అంతా నాఫ్తా క్రిందకు వస్తుంది కాబట్టి కిలోవాట్ పవర్ రూ. 4.93 పైసలకు కొంటున్నాం, 2001-2002 సంవత్సరానికి వచ్చేసరికి దాని కాస్ట్ తగ్గుతుంది. జూలై వరకు ఒక రేటు, ఆ తర్వాత మరొక రేటు, బాగానే వున్నది. ఇది ఎలా వుందంటే '' తానే తుమ్మి తానే తథాస్తు'' అనుకున్నట్లుంది . ఙ జీటఙ్హా ఛౌటట్చఛ్ఛి. ముఖ్యమంత్రిగారు ఇప్పుడే చెప్పారు, నాఫ్తా నుంచి గ్యాస్‌కు కన్వర్ట్ చేస్తున్నాం, ఇది కొండపల్లి ప్రాజెక్టా లేక కోనసీమ ప్రాజెక్టా అన్నది సమస్య కాదు. వాళ్లంతా ఎవరనే సత్యం అందరికీ జగద్విదితం . నేను మరలా ఆ మాట అని ఇక్కడ ఒక భూకంపం సృష్టించవలసిన అవసరం లేదు. ఎపి ట్రాన్స్‌కో సిఎండి 16.8.99 న wrote a letter to the Secretary to

the Government, Ministry of Petroleum and Natural Gas. అందులో ఒక విషయం మెన్షన్ చేశారు. Under these circumstances, APTRANSCO is of the opinion that ONGC should have offered avaiable gas to APTRANSCO and APGENCO. On their refusal to accept the gas, ONGC should have offered to IPPs since gas allocation is on firm basis. అది వాస్తవమా, కాదా? అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

Under the Constitution, కోల్‌గాని, గ్యాస్ గాని స్టేట్ లిస్టులో వున్నాయి, సెంట్రల్ లిస్టులో కాదు. అంతా నేను గ్యాస్ చెప్పడం లేదు, విషయమంతా గ్యాస్ చుట్టే తిరుగుతున్నది.

మ.2.30

ఇవి స్టేట్ లిస్టులో వున్నాయి కాబట్టి కేంద్రప్రభుత్వం కాని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాని . . . .

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: కృష్ణా , గోదావరి బేసిన్‌లో ఎక్కువ గ్యాస్ వస్తుంది అంటున్నారు. మనకు అధికారం వుంది. I will be very happy. కేంద్రప్రభుత్వానికి వ్రాద్దాము. అది వస్తే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి అవుతుంది. I will take over immediately. I will be very happy for that.

డా. యం . వి. మైసూరారెడ్డి: గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు రాష్ట్ర ప్రభుత్వాలను గ్యాస్ ఎలకేషన్ గురించి అడిగారు. గతంలో భానుప్రకాష్ గారు చైర్మన్‌గా , తెలుగుదేశం నాయకుడుగా యన్. టి. రామారావు గారు వున్నప్పుడు ఎలకేషన్స్ గురించి అడిగారు.

(Interruptions from Dr. N. Janardhan Reddy)

నువ్వు కూర్చొని కామెంట్ చేయడానికే పనికి వస్తావు. ఇది రాష్ట్రానికి సంబంధించిన సమస్య. నేను స్పీకర్ గారి అనుమతి కోరాను. కూర్చోని కామెంట్స్ చేయడం మర్చిపోండి మంత్రిగారూ. మంచి సలహాలు చెబితే వింటామని మీ నాయకుడు అన్నారు. అధ్యక్షా, ఈ పేపర్స్ తమ పరిశీలనకు పంపుతాను. ఈ రాష్ట్ర ఎనర్జీ సెక్రటరీగా సంపత్ గారు వున్నప్పుడు ఒక నోట్ యిచ్చారు అధ్యక్షా. 19.9.2000 సంవత్సరం నాడు .. .... అసెంబ్లీ రికార్డ్స్ పర్పస్ కొరకు చెబుతున్నాను. 19.9.2000 సంవత్సరం నాడు ఒక నోట్ చేశారు ఫైల్‌లో. అందులో ఏమన్నారంటే . .. ..

( ఆకలి అవుతోంది, త్వరగా ముగించండి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి కామెంట్స్)

అలా అవుతే పోదాం పదండి. ఇది పేదప్రజల సొత్తు, నాది, మీది కాదు. కాస్తో, కూస్తో ఓపిక లేకపోతే మనం ప్రజా ప్రతినిధులం ఎలా అవుతాము? ప్రజల కోసం ఏమి కష్టపడతాము?

శ్రీ పై. రామకృష్ణుడు: మొన్న 304 వచ్చినప్పుడు నేను, మైసూరారెడ్డిగారు కూడా పార్టీకి ఒకరితో మాట్లాడించిన తరువాత, క్లారిఫికేషన్స్ అడుగుతే బాగుంటుందనుకున్నాము. మైసూరారెడ్డిగారు లేచి అదీ, ఇదీ తిరగేస్తూ పది నిముషాలు చేశారు. వారు ఒక్క క్లారిఫికేషన్ అడిగినట్లు కనబడలేదు. మాకు వారు ఏమి క్లారిఫికేషన్ అడిగారో అర్థం కాలేదు. అందుచేత ఏదయినా వుంటే సూటిగా అడగండి. ఇప్పటికే రెండున్నర గంటల సమయం అయింది. ఈబుక్, ఆ బుక్, ఈ పేపర్, ఆ పేపర్ చూస్తూ వున్నారు. సబ్జెక్ట్‌లో థరోగా వుంటే ఈజీగా వుంటుంది క్లారిఫికేషన్ అడగడానికి.

డా. యం . వి. మైసూరారెడ్డి: నాకు లేకనే యిబ్బంది. మీకు సబ్జెక్ట్ వుంది. నేను ఎప్పుడు లేచినా మీకు యిబ్బందికరంగా వుండి అభ్యంతరం చెబుతారు. 304కి సంబంధించి ఆమాదిరి ప్రొసీజర్ మొదటి నుండి ఫాలో అవుతే బాగుండేది. ఇప్పటివరకు ముఖ్యమంత్రిగారు కోనసీమకు యిచ్చామన్నారు. పర్మిషన్స్ విషయం నోట్‌లో వుంది. 100 మెగావాట్ల నుండి 200 మెగావాట్లు చేయడం, 200 మెగావాట్ల నుండి 350 మెగావాట్లు చేయడం This, itself, was a special dispensation. While some of the approved short gestation projects got gas allocation and one such project none at all.19. 9.2000 నాటినోట్‌లో ఆయనే యింకొక మాట కూడా అన్నారు. Further violations of Government decision are there. The Government is accepting 358.9 MW land based project. It is learnt that VBC group has been quitely attending to make further far-reaching changes thereby taking the Government for granted, అని, దిస్ యిన్క్లూడ్స్ అని చాలా యిచ్చారు. ఇవన్నీ అన్నం, ఆకలి అని బాధపడుతున్నారని చెప్పలేదు. అన్ని మాటలు వ్రాసినసెక్రటరీ గారు తరువాత యిమీడియేట్‌గా అదనంగా గ్యాస్ పంపించడానికి 18.12.2000 సంవత్సరంలో సెక్రటరీ టు గవర్నమెంట్, పెట్రోలియం అండ్ న్యాచురల్ గ్యాస్ గారికి లెటర్ వ్రాశారు అధ్యక్షా. 359 మెగావాట్ల నుండి 455 మెగావాట్లు కావాలంటే అదనంగా గ్యాస్ కావాలని, 18.12.2000 సంవత్సరంలో లెటర్ వ్రాశారు.ఈ ప్రాజెక్టులో యిన్ని తప్పులు పట్టిన అదే సెక్రటరీ గారు డిసెంబర్ 18 నాడు ఆ రకంగా ఎందుకు వ్రాశారని అడుగుతున్నాను. అన్ని లొసుగులు వుంటే ఈ కంపెనీని ఎలా సపోర్టు చేస్తున్నారు ఈ దినం? ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ 96 పైసలకు ఎవరు వచ్చినా నేను యివ్వడానికి సిద్ధంగా వున్నానని అన్నారు. ఎందుకంటే నాఫ్తా బేస్డ్ అవుతే యిన్ని కోట్ల నష్టం వచ్చి వుండేది, ఇప్పుడు యిన్ని కోట్ల నష్టం తగ్గుతుంది. ఇప్పుడు 96 పైసలకు వచ్చిందని అన్నారు. 96 పైసలు అంటూ మీరు చేసిన నిర్ణయం గురించి ఒక మాటచెప్పాలి. APGPCL offered to extend at fixed charge of 80 Paise and GVK expansion stage fixed charge is at 92 Paise.ఇంత తక్కువ ధరలు వున్నప్పుడు 96 పైసలు తక్కువ ధర అంటున్నారు ఏమిటి? టెక్నికల్ సబ్జెక్ట్ కాబట్టి చదివి వినిపిస్తాను. 96 పైసలంటూ అరగంట చెప్పారు ముఖ్యమంత్రి. ఇదే పరిస్థితి వుంటే The tenability for the capacity changes hinges on the fact that the project should create to match the lowest quotation being 96 Paise. When the project quoting the lowest increrase its capacity the economies of scales should permit reduction in fixed charges. But, this has not happened. Then the fact that the fixed charge is at still 96 Paise for 360 W capacity implies that the return on the incremental capacity would be about 60 - 70% as against 20 - 30% in the initial capacity. The reason being that the project cost per M.W is not linear function of the installed capacity. It is as simple as an arthematical explanation. If the project is increased from 360 to 445 M.W, suppose the difference in the capacity of 85 M.W may be meaning an additional cost of one crore per M.W and not a cost of three crore per M.W to be incurred on original 360 M.W. This would mean that the enhanced capacity would involve an investment of Rs.85 crores. However, the revenue is a constant of 96 Paise per KWhr. At this tariff the additional revenue at 85 PLF would be Rs.63 crores per annum. This would mean a return of 75 on the additional investment alone. చాలావరకు అర్థం కాకపోవచ్చు. అర్థం అయ్యే వారికి అర్థం అవుతుంది. Normal experience shows return of investment to service, ONM, debt and quality should be in range of 25 to 27.5% in the above example. If it decreases the additional revenue incurring would be Rs.40 crores approximately per annum. If one means this additional amount over the entire capacity of 80% PLF it would mean an addition to the tariff of 130 Paise per Kwhr.అని అడుగుతున్నాను. ఒక బాయిలర్‌ను 5 మెగావాట్ల కోసం వెయ్యి రూపాయలకు కొన్నామని అనుకుందాము. అదే బాయిలర్ సైజును పెంచి రెండు వేల రూపాయలు ఖర్చు పెడితే 20 మెగావాట్లు వస్తుంది. అంటే కాస్ట్ తగ్గుతుంది. ఇక్కడ ఎందుకు తగ్గడం లేదని అడుగుతున్నాను.

మ.2.40

This shows that the tariff is 96 KWhr.ఇది సీరియస్ మ్యాటర్. ఇది రాష్ట్ర ఆర్థిక భవిష్యత్ కు సంబంధించినది. ఏడు కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్ ఈ ఒక్క విషయంలోనే ఇమిడి ఉంది. కాబట్టి దీని గురించి ఒక్క అయిదు నిమిషాలైనా కేటాయించకపోతే ఎట్లా? ఇక్కడ క్రూషియల్ పాయింట్ ఉంది. ఎందుకంటే ఇన్ని వేల మెగా యూనిట్ల విద్యుత్ కొనుగోలులో ఎంతో నష్టం వస్తుంది. ముఖ్యమంత్రిగారు ఒకసారి అర్థం చేసుకోండి.It is not correctly described by the Government. It

really means that the tariff is Rs.1.095 Paise per KWhr. This is a flagrant violation of IPP norms. It has also thrown the commercial principles to the wind. Even one reveals the extent to the logic of 96 Paise has been applied it would be similarly meaning any capacity. So the thousand MW is permissible not only this any road side developer can walk and ask for rate of development and rights for the tariff also. The economic losses to the State Exchequer on this account should be Rs.250 crores per annum. Hence, without going into further project ఈ గొడవ అంతా ఎందుకు అధ్యక్షా, ఆయన పూర్ణచంద్రుడు , మేమే ఆయన మీద బురద చల్లుతున్నామన్నారు. ఆయన్ని బాగా పూర్ణచంద్రుడులాగానే ఉండమనండి. ఆయన మీద మచ్చలు ఉండకూడదు, బాగా ప్రకాశవంతంగానే ఉండి, పది కాలాలపాటు ఈ రాష్ట్రాన్ని ఏలాలి అనుకొంటే అలాగే ఉండమనండి మాకేమి బాధలేదు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నందుకు. కాని ఒక్కటే అడుగుతున్నాను, ఈ విధమైన టెండరింగ్ ప్రాసెస్ కాని, రేటు ఫిక్సేషన్ విషయంలో కాని మీకు మీరే బెంచ్ మార్క్‌లాగా 96 పైసలు అని పెట్టుకున్న విధానం బాగా లేదని ప్రజానీకం బాధపడుతున్నారు. మీకు మీరే 96 పైసలు అని అనుకొంటే ఎట్లా? ట్రాన్సుపరెన్సీ ఉండాలి. పది మందికి తెలియాలి...

(శ్రీ ఇ.దయాకర్‌రావు నుండి అంతరాయం)

అయ్యా దేశం గురించి నాకు అనవసరం . నేను ఈ రాష్ట్ర శాసనసభకు ఎన్నికయిన ప్రజాప్రతినిధిని. ఇక్కడ కూర్చోవడానికి ప్రజల చేత ఎన్నికయిన వాడిని. కాబట్టి ఈ రాష్ట్రంలో జరిగిన లాభ నష్టాల గురించి మాత్రమే అడుగుతాను. దేశం గురించి అడిగే వాళ్లు చాల మంది ఉన్నారు. ఎందుకు ఈ గొడవ అంతా. సరే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కొన్ని లేటెస్ట్ నార్మ్స్ పెట్టింది. దాని ప్రకారం మీకు చీపెస్ట్‌గా ఎవరయితే ఇస్తారని అనుకొంటారో, వెంటనే రీ-టెండరింగ్ చేయవచ్చు కదా! ఫైనాన్షియల్ క్లోజర్ అయిన ప్రాజెక్టులు గురించి నేనేమి అడగడటం లేదు. క్లోజర్ కాని ప్రాజెక్టుల విషయంలో ఎందుకు ఏమి చేయకుండా ఉన్నావు? రీ-టెండరింగ్ చేయవచ్చు కదా! అది చెప్పకుండా, నేను అన్ని కోట్లు తగ్గించాను, నాఫ్తా వల్ల ఇన్ని కోట్ల రూ.లు తగ్గించాను అని చెప్పడం ఏమి అవసరం . తీసేయ్. 18 నెలల్లో పూర్తి కావలసిన షార్ట్ జెస్టేషన్ ప్రాజెక్ట్సు 68 నెలలు అయినా రాకపోతే ఎందుకు ఇవ్వాలి? ఆ డెవలపరనే పట్టుకొని ఊగలాడవలసిన అవసరం లేదు కదా! ఈ ప్రాజెక్టుల వల్ల ఈ రాష్ట్రానికి నష్టం జరిగింది. ఐ.పి.పి. డెవలపర్స్ వల్ల ఈ రాష్ట్రానికి ఎనలేని తీరని నష్టం జరిగింది. కాబట్టి వాళ్లకు ఉరిశిక్ష వేసినా గాని న్యాయం జరగదు ఈ ప్రజల నుండి. ఎందుకంటే 18 నెలలో షార్ట్ జెస్టేషన్ ప్రాజెక్ట్సు తెస్తామని చెప్పి, 68 నెలలు అయినా తేకపోతే ఈ ప్రభుత్వానికి దానిని క్యాన్సిల్ చేసే హక్కు ఉంది. ఆ హక్కు ఉందా లేదా అని ప్రభుత్వం అడ్వకేట్ జనరల్‌ను కూడ ఓపీనియన్ అడిగితే, ఉందని ఎ.జి. చెప్పారు. కావాలంటే చూడమనండి. అటువంటి హక్కు పెట్టుకొని కూడ ఐ.పి.పి.లను ఎందుకు క్యాన్సిల్ చేయకుండా ఉన్నారు. దానికి జవాబు చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ : ఇంద్రసేనారెడ్డిగారూ,

డా.ఎం .వి.మైసురారెడ్డి: ఒక్క సెకండ్ మేడమ్ ...

మేడమ్ స్పీకర్ : ఎన్ని క్లారిఫికేషన్స్‌ండీ. I have given you sufficient time.

డా.ఎం.వి.మైసురారెడ్డి: ఈ షార్ట్ జెస్టేషన్ ప్రాజెక్టులన్నీ మెర్జర్ విషయంలో అయితేనేమి, కెపాసిటీ విషయంలో అయితేనేమి, ఫైనాన్షియల్ పొజిషన్‌లో అయితేనేమి ఎన్ని నిబంధనలను ఉల్లంఘించాలో అన్ని నిబంధనలను ఉల్లంఘించారు. కాబట్టి ఫైనాన్షియల్ క్లోజర్ కాని ప్రాజెక్టులను క్యాన్సిల్ చేయమని చెపుతున్నాను.

(అంతరాయం)

రీ-టెండరింగ్ పిలవండి. ఏ మగాళ్లు లేరా? కాంగ్రెస్ వాళ్లవే దండిగా ఉన్నాయంటున్నారు. క్యాన్సిల్ చేయండి. మేము బాధపడం . మీకు ఎందుకు అంత బాధ ? ....

(బెల్)

ఒక్క రెండు నిమిషాలు మేడమ్....

MADAM SPEAKER: I have already given sufficient time to you.

డా.ఎం.వి. మైసురారెడ్డి : గ్యాస్ అలోకేషన్ విషయంలో కూడ ఫ్యూయల్ కమిటీలను ఫార్మ్ చేయలేదు. కేంద్రంలో మీ సపోర్ట్ తో నడుస్తున్న ప్రభుత్వమే ఉంది కదా, ఫ్యూయల్ కమిటీలను ఫార్మ్ చేసి వాటి ద్వారా అక్కడ ఫ్యూయల్ అలొకేట్ చేసి ఉండవలసింది. అది చేయకుండా ఇప్పుడు చేతులు కాలాక ఆకులు పట్టుకొంటే ఏమి ప్రయోజనం? The State Government also did not immediately make recommendation. అది వాస్తవం కాదా?

MADAM SPEAKER: How much time do you want to take? You have already taken sufficient time.

డా.ఎం.వి.మైసురారెడ్డి : రెండు నిమిషాలు మేడమ్. ఫైనల్‌గా, The State Government is recommending. ...

మేడమ్ స్పీకర్ : ఇట్లా అయితే ఎట్లాగండీ? మిగతా మెంబర్స్ కూడ క్లారిఫికేషన్స్ అడగాలి.

డా.ఎం.వి.మైసురారెడ్డి : వారు గంటల తరబడి మాట్లాడితే మేము విన్నాం కదా మేడమ్. ఈ 304 ను స్టార్ట్ చేసినపుడే మీరు నిబంధనలు పెట్టి ఉండవలసింది. నేను నిబంధనలకు వ్యతిరేకంగా పోయే వాడిని కాదు.

మేడమ్ స్పీకర్ : మీరు క్లారిఫికేషన్స్ అన్నారని ఇచ్చాను.

డా.ఎం.వి.మైసురారెడ్డి : అవునండీ. నిబంధనల ప్రకారమే ఈ శాసనసభ పోతున్నదా? లేదే..

మేడమ్ స్పీకర్ : మోర్ దేన్ 15 నిమిషాలు క్లారిఫికేషన్స్ అడిగారుకదండీ. I have given you the opportunity. I have given you fifteen times' time to you.

డా.ఎం.వి.మైసురారెడ్డి : వారు ఎక్కడ నుండి ఎక్కడకు మాట్లాడారు మేడమ్. ఎలక్ట్రిసిటీ రిఫామ్స్ నుండి మొదలుపెట్టి మాట్లాడారు...

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : మైసూరారెడ్డిగారు ఒక్క నిమిషం కూర్చోండి. ఇక్కడ ఫ్లోర్ లీడర్స్ అంతా ఉన్నారు. బి.ఎ.సి.లో మనం అనుకున్నాం . మీరు కూడ 1.30 కి కాకపోయినా, కనీసం 1.40 గంటలకు క్లోజ్ చేస్తామన్నారు. ఈరోజు మీరే చూస్తున్నారు. గంటల తరబడి చర్చ జరుగుతున్నది. గంటల కాదు, రెండు, మూడు రోజుల నుండి జరుగుతున్నది. అయినా కూడ ఎవరికీ స్యాటిస్‌ఫ్యాక్షన్ లేదు. కనీసం ఈ హౌజ్‌లో అయినా ఒక డిబేట్ పెడదాం . ఈ హౌజ్‌ను ఎట్లా రన్ చేయాలి, మేము ఎట్లా డిసిప్లేన్‌గా ఉండాలి, ఫ్లోర్ లీడర్స్ ఏ విధంగా ప్రవర్తించాలి, ఏ బిజినెస్ ఎట్లా జరుపుకోవాలి అనే దాని మీద డిబేట్ పెట్టండి. బిఏసిలో అనుకొనేది ఒకటి, ఇక్కడకు వచ్చిన తరువాత కాంట్రరీగా మేము పోతున్నాం . మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాం . కాబట్టి

డిబేట్ పెట్టండి, ప్రజానీకానికి కూడ తెలుస్తుంది. మీరు ఒక టైమ్ పెట్టండి. ఆ టైమ్ తరువాత ఎవరు మాట్లాడినా , మేము ఎవరమైనా డిస్ఒబే చేసినా, వయలేట్ చేసినా మీరు మా మీద ఎటువంటి చర్య అయినా తీసుకోండి. మళ్లీ ఒకసారి చెపుతున్నాను టైమ్ మాత్రం మేయిన్‌టేయిన్ చేయాలి.

MADAM SPEAKER: I will maintain the time.

డా.ఎం.వి.మైసురారెడ్డి: నేను ఒకరి దగ్గర నుండి నిబంధనలు చెప్పించుకోవలసిన అవసరం లేదు. మీరు ఈ 304 ను ఏ ముక్కాల గంటకో ముగించమని అంటే, నేను ఇన్ని క్లారిఫికేషన్స్ అడిగి ఉండేవాడిని కాదు. కాని రెండు రోజులు తీసుకున్నారు. నాకూ సమస్యలు ఉంటాయి. కాని వారు ఇంత సమయం తీసుకొన్నాక, నన్ను మాత్రం 5 నిమిషాల్లోనే ముగించమని నిబంధనలు పెట్టడం చాల అన్యాయం, దురదృష్టకరం కూడ. పోన్లెండి సమస్యను వారికే వదిలిపెడతాను. మేడమ్ స్పీకర్, నేను ఒకటే అడుగుతున్నాను, ఫైనాన్షియల్ క్లోజర్ కాని ఈ షార్ట్ జెస్టేషన్ ప్రాజెక్టులను క్యాన్సిల్ చేసి, రీ-టెండరింగ్ పెడతారా?రెండవది, లేకపోతే, నేను చేసింది స్వచ్ఛమైనది , మేమే బురద చల్లుతున్నాం అని ఆయన బాధ పడవలసిన పని లేదు. మేము ఆల్‌రెడీ డిమాండ్ చేసినట్లుగా ఈ షార్ట్ జెస్టేషన్ ప్రాజెక్టుల మీద సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేయించి, ఆరోపణలు తొలగించుకోమనండి, మాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: ఐ.పి.పి. ప్రాజెక్టుల తో రీ-నెగోషియేట్ చేయడానికి ఏమైన టైమ్ ఫిక్స్ చేస్తారా?రెండవది, ఫైనాన్షియల్ క్లోజర్ విషయంలో స్పెసిఫిక్ డేట్ పెట్టి ఆ డేట్ లోపల క్లోజ్ చేయాలని స్పెసిఫిక్‌గా టైమ్ ఇస్తారా? నేను ఇంతకు ముందే చెప్పాను ఓవరాల్‌గా కరప్షన్, టెక్నికల్ లాసెస్, కమర్షియల్ లాసెస్ విషయంలో ఏ రకంగా చర్యలు తీసుకొంటున్నారో ముఖ్యమంత్రిగారు చెప్పలేదు. ఈ వివరాలు చెప్పాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I have three points which I would like the Chief Minister to clarify. In the Annual Revenue Requirement which has been submitted by the AP TRANSCO for this year when compared to last year the three IPPs including the Spectrum, GVK and Kondapalli have contributed 90 per cent of electricity and an amount of Rs.1035 crores was paid for 3885 million units.

మ.2.50

Why is it that now there is an increase of Rs.128 crores?

Madam Speaker, the second point is that according to P.P.As. the Government has entered into with these Companies the Government has no right to increase the installed capacity of a plant by more than 5%. Why have they increased the capacity by 50%? Hasn't the Government itself violated the PPAs?

Madam, thirdly is the Government not purchasing 577 mu at the cost of Rs.4.10 from LANCO? Isn't this Government showing favouritism towards LANCO group? Is it'nt it cheating and is'nt it a fit case for the House Committee to probe into? What is the fiscal prudence here? Why is the favouritism shown to that Group? Let the Hon'ble Chief Minister spefifically reply on these points raised by me.

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారుచెప్పిన విషయాలు చూస్తే, పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు గాని, కంపెనీస్‌కు సంబంధించి గాని, ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయని చెప్పడానికి వారొప్పుకోవడం లేదు. వారికి మచ్చ కాకూడదు కాబట్టి, సిటింగ్ సుప్రీంకోర్టు జడ్జి చేత విచారణ చేయిస్తే మంచి పేరు వస్తుంది . వారి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి.

రైతుల విషయంలో వారు చెప్పింది, 9 గంటల కరెంటు ఇస్తున్నామని. తమద్వారా ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను. మా దగ్గర సర్కిల్‌కు సంబంధించి ఒక ఫీడర్‌కు మీటర్ ఎరెక్ట్ చేసి, రీడింగు తీసుకుని ట్రాన్స్‌కో వారు అనాథరైజ్డ్ సర్వీసెస్ ఎన్ని వచ్చాయో వాటినన్నింటినీ కాలిక్యులేట్ చేసుకుని 9 గంటలు కాదు, 5 గంటల చిల్లర మాత్రమే విద్యుత్ వస్తోందని తేల్చారు. దయచేసి ట్రాన్స్‌కో వారిని అడగండి నేను వారిని అడిగి తెలుసుకున్న సమాచారం ఇది. మళ్లీ మీరు తెలుసుకోండి కావాలంటే.

చివరగా ముఖ్యమంత్రి గారు చెప్పారు, బెంగాల్ గురించి మన హౌసు కమిటీ రిపోర్టు ఉందని. మన హౌస్ కమిటీ రిపోర్టు ప్రకారం, అబ్జర్వేషను ఏమిటంటే, "There is no power shortage and no power cut in the State." But they are facing low frequency probem during the peak loads. మరొకటి, regarding reforms. "They are of the view that more breaking of the Electricity Board into separate companies may not serve the purpose and they have their own views on that, he said." నా సబ్మిషన్ ఏమిటంటే ముఖ్యమంత్రి గారు హౌస్ కమిటీ రిపోర్టు పూర్తిగా చదివే వుంటారు. వాస్తవాలు, అవాస్తవాలు వారి విజ్ఞతకే వదలిపెడుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ః- అధ్యక్షా, వారందరికీ అవకాశం ఇచ్చారు. నేను ముందుగానే చెప్పాను. ఒక టైమింగ్, పార్టీకి డిసిప్లిన్ గాని ఉండాలి. మేమందరం 304 మాట్లాడతాం గంటల తరబడి ,అనడం కరెక్టు కాదు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. వాళ్ల పార్టీలో ప్రయారిటీస్ డిసైడ్ చేసుకోవాలి.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః- అధ్యక్షా, ఆయనగారు ఆలస్యంగా వచ్చారు హౌసుకి. మేము ఉదయం నుంచీ ఇక్కడే ఉన్నాము. ఆయనగారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారు. మేము మాట్లాడితే..

మేడమ్ స్పీకర్ ః- క్లారిఫికేషన్ అడగండి. టైము ఇస్తే కూడా ఉపయోగించుకోకపోతే ఎట్లా?

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః- దయచేసి వినండి. ముఖ్యమంత్రి గారు 9 గంటలు పవర్ ఇస్తున్నామని అంటున్నారు మన రాష్ట్రంలో. మీరు as of now, హౌస్ అడ్జర్ను చేసి మీ ఇష్టం వచ్చిన చోటుకి పోదాం. అగ్రికల్చర్ పవర్ 9 గంటలు ఉందేమో చెక్ చేయడానికి మీరు సిద్ధమా?

వచ్చే 15 సంవత్సరాలలో రూ.36 వేల కోట్ల లాభాలు వస్తాయని చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితి మటుకు రూ.3,600 కోట్లు మేరకు నష్టాలు వస్తున్నాయి. ఇన్ని నష్టాలు రావడానికి కారణం ఈ విధమైన ఇర్రెగ్యులారిటీస్. ముఖ్యమంత్రి గారిని దేశమంతా పొగుడుతున్నా ఇటువంటి నష్టాలు మాత్రం పెద్ద ఎత్తున వస్తున్నాయి. మేము ఖచ్చితంగా అంటున్నాము, మీరు ఇన్ని ఇర్రెగ్యులారిటీస్ చేస్తున్నందు వల్లనే, వందల వందల కోట్లు ఒక్కొక్క ప్రాజెక్టుకు ఎక్కువ చెల్లిస్తున్నందువల్లనే ఇన్ని నష్టాలు వస్తున్నాయి. ఈ నష్టాలకు బాధ్యులు కారని చెప్పుకోవడం కోసం మీరు సుప్రీంకోర్టు సిటింగ్ జడ్జి చేత ఎంక్వయిరీకి సిద్ధం కావాలి. ఇంతకు ముందు కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నపుడు ఇటువంటి ఎలిగేషన్సు వస్తే, జుడీషియల్ ఎంక్వయిరీ అడిగితే కోనేరు రంగారావు గారు మునిసిపల్ ప్లాన్ అప్రూవల్ విషయంలో వేశాము.

మేడమ్ స్పీకర్ ః- క్లారిఫికేషను అడగండి.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః- కె.బాపిరాజు గారికి సంబంధించి స్కాము ఎలిగేషనులో జుడిషియల్ ఎంక్వయిరీ వేశాము. బాపిరాజు గారు మినిస్టరు పదవికే కాదు, ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేశారు. Ceaser's wife should be above suspicion. This Government should be above board.

MADAM SPEAKER: This is not clarification.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- దయచేసి రుజువు చేసుకోండి. సుప్రీం కోర్టు సిటింగ్ జడ్జితో ఎంక్వయిరీ వేయించండి. మిమ్మల్ని మీరు పారదర్శకంగా పరిపాలన చేస్తున్నట్లు రుజువు చేసుకోండి. సుప్రీంకోర్టు జడ్జి చేత ఎంక్వయిరీకి ఒప్పుకోండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, నిన్న ఢిల్లీలో ఇంటర్ స్టేట్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. ఒక స్మాల్ సబ్మిషన్. నిన్న మీటింగ్‌కి దిగ్విజయ్‌సింగ్, పంజాబ్ సిం.ఎం. వాళ్లు వచ్చేరు. దిగ్విజయ్ సింగ్ అడిగేరు, Yesterday he was enquiring with me whether our Chief Minister is coming to attend the power meeting. అందరు సి.ఎం.లూ వస్తున్నారు,'' మీ సింఎం గారు కూడా వస్తున్నారా '' అని అడిగేరు. ''రావడం లేదు, అసెంబ్లీ ఉందని'' చెప్పాను. '' మాకూ ఉంది అసెంబ్లీ, వారు రావాలి కదా'' అన్నారు. He is the leader. In reforms he got lot of experience. He can contribute a lot. రిఫారమ్స్‌తో ముందుకు వెడుతున్నారు. చాలా చక్కగా చేస్తున్నారు అన్నారు. దేశం అంతా ఒకవైపు చూస్తూ వుంటే మీరు మాత్రం సుప్రీంకోర్టు జడ్జి అని ఏదో అంటున్నారు. ఏం మాట్లాడుతున్నారో డిసైడ్ చేసుకోవాలి It is they who must decide it.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, మైసూరారెడ్డి గారు చాలా చదివి డీటెయిల్సు చెప్పారు. అయితే ఒకటి, మైసూరారెడ్డి గారు కంపేర్ చేసింది మీ లెటర్సు కాదు. కాయంతుల కేరళ 350 మెగావాట్సు ఫిక్స్‌డ్ కాస్టు రూ.1.44 పైసలు. ఎన్నూర్ ఎల్ఎంజి తమిళనాడు 1850 మెగావాట్లు. మీరు చెప్పినట్లు 500 – 600 కాదు. 1850 మెగావాట్సుతో రూ.1.43 పైసలు. దాబోల్ ఎన్రాన్ ప్రాజెక్టు 1850, రూ.1.88 పైసలు. మేము 98 పైసలకు వచ్చిందంటే, దేశంలో అన్నిటికంటే లోయస్టు అంటే, ఏదో అయిపోయిందని, మీరు మళ్లీ టెండర్లు పిలుస్తారా అని, కాన్సిల్ చేస్తారా అని అంటే, మాకు ఏ ప్రాజెక్టులూ రాకూడదనే ఆలోచన తప్ప మరొకటి కనపడదు.

రెండవది, షార్ట్ ప్రాజెక్టులు 220 మెగావాట్సు కంటే తక్కువ ఉంటే మామూలుగా పిఎల్ఎఫ్ 80 శాతం ఎలవ్ చేస్తున్నాము. వారికి మాత్రం 85 శాతం ఎలవ్ చేశాము. అదే మాదిరిగా హీట్ రేట్ చూస్తే 1900 కిలో కేలరీస్ పెర్ యూనిట్ ఎలవ్ చేస్తే మిగిలిన వారికి 1850 ఎలవ్ చేస్తున్నాము. ఆ విధంగా 220 మెగావాట్సు తక్కువ ఉంటే ఈ రెండు కన్సెషన్స్ ఇచ్చాము. హీట్ రేట్ వచ్చి 1850 –1900 కిలోకేలరీస్ పెర్ యూనిట్. Heat rate 1900 kilo caleries and also 80% బదులు 85 శాతం పిఎల్ఎఫ్ ఇచ్చాము. జస్టిఫికేషను కరెక్టుగా ఉంది. మీరు చెప్పినట్లు 1850 మెగావాట్లకు పోతే ఎంత పెరిగిందో మీరు చూశారు. మీరు చెప్పినట్లు 50 పైసలు రావలసింది రూ.2 అయింది. కాబట్టి కంపేరిజన్ ఎప్పుడూ మీ తెలివి తేటలతో కాకుండా ఏ విధంగా ఎన్విరాన్‌మెంట్ ఉందో ఆ విధంగా చూడాలి ఇన్‌వెస్టర్సు హౌసులో వారు కాదు, బయట ఉన్నారు.

మ . 3 .00

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఇన్వెస్టర్లు ఏవిధంగా ఆలోచిస్తారో కూడా చూడాల్సిన అవసరం ఉంది . ఈరోజు .....

డా . ఎం వి మైసూరారెడ్డి : మేడమ్ ఒక్క నిముషం ....

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ముందు నన్ను క్లారిఫై చేయనివ్వండి . No, no. I want to clarify first. రెండవ విషయం కూడా నేను ఇంతకుముందే చెప్పాను . గ్యాస్ ఎలోకేషన్ వచ్చింది . అది వచ్చేవరకు మనకు తెలియదు . వచ్చిన తరువాత ఇమీడియట్‌గా రెస్పాండ్ అయ్యాము . ఎవరెవరికి రావాలో వారందరికి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము . ప్యూయల్ కమిటీలు ఫాం చేయమన్నారు . మీరు చేసినదానికంటే ఇంకా ట్రాన్స్‌పరెంట్‌గా ఎవరెవరికి ఆ ప్రాజెక్టులు వస్తునాయో వారికే ఇవ్వడానికి ముందుకు పోయాము అని తెలియజేస్తున్నాను . ఒక షార్ట్ జెస్టేషన్ , 98 పైసలకు దేశంలో ఎక్కడయినా వస్తే మీరు చెప్పండి . నేను ఒప్పుకుంటాను . Don't show letter. మా ఎంఎల్ఏలను అందరిని తీసుకుని పోదాము . Don't talk of a report. You can go anywhere. ఎవరయినా ముందుకు వస్తే చెప్పండి .

డా . ఎంవి మైసూరా రెడ్డి : మైక్ అడ్డం పెట్టుకుని మాట్లాడడం కాదు . మైక్ ఇవ్వండి చెబుతారు .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఈరోజు ఇంద్రసేనా రెడ్డిగారు మాట్లాడుతూ ఫైనాన్సియల్ ఇయర్ క్లోజర్ గురించి అడిగారు .

DR. M.V.MYSOORA REDDY: I am on a point of order,Madam.

మేడమ్ స్పీకర్ : మైసూరా రెడ్డిగారూ, మీకు 15 నిముషాలు టైం ఇచ్చాను . వారు తిరిగి రిప్లయి చెప్పాలి కదండీ .

డా . ఎం . వి మైసూరా రెడ్డి : మేడమ్, వారు నా పేరుచెప్పి ఎక్కడయినా చూపించమని అంటున్నారు . నేను పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాలి కదా ? అది మినిమం కర్టసీ అని అడుగుతున్నాను . ఎపిజిపిసిఎల్‌కు సంబంధించిన కార్పొరేషన్ ......

శ్రీ వై రామకృష్ణుడు : పాయింటాఫ్ ఆర్డర్ మేడమ్, if there is a deviation from the rules or if there is a deviation from the Constitution or if there is a deviation from any tradition, then only point of order can be raised. This is not a point of order. He is only replying to the queries raised by the members. So, let him complete. If he wants to ask any questions, he can ask later.

DR. M.V.MYSOORA REDDY: APGPCL has offered. ఎందుకండి భయపడుతున్నారు? బాధపడుతున్నారు . ముఖ్యమంత్రిగారు అడిగారు . ఆఫర్ ఇస్తాను, తీసుకోండి .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : ఇంద్రసేనా రెడ్డిగారు మాట్లాడుతూ ఫైనాన్షియల్ ఇయర్ క్లోజర్ ఎప్పుడు పెడతారు అని అడిగారు . దానికి టైం బౌండ్ ప్రోగ్రాం ఏదయినా ఉందా అని అడిగారు . కేంద్రప్రభుత్వం దీనిని వర్కవుట్ చేయడం జరుగుతోంది .

డా . ఎంవి మైసూరా రెడ్డి : మీము సంఘీభావంతో అడిగినదానికి జవాబు చెప్పలేదు .

శ్రి ఎన్ చంద్రబాబు నాయుడు : మైసూరా రెడ్డిగారు చెప్పింది అంతా విన్నాము .

మేడమ్ స్పీకర్ : మీరు చెప్పింది విన్నాను . వారిని కంప్లీట్ చేయనివ్వండి . మళ్లీ మీకు అవకాశం ఇస్తాను . కూర్చోండి .

డా . ఎంవి మైసూరా రెడ్డి : ఛాలెంజి చేసి మైసూరా రెడ్డిగారిని చెప్పమని అంటే చెప్పకుండా ఉంటే ఎట్లా ? నా నేమ్ తీసుకున్నారు . అనవద్దా ?

మేడమ్ స్పీకర్: ముఖ్యమంత్రిగారిని కంప్లీట్ చేయనివ్వండి . తరువాత అవకాశం ఇస్తాను .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : నన్ను కంప్లీట్ చేయనివ్వండి . అడిగింది మీరు . కంప్లీట్ చేయకుండా ఎలా ?

మేడమ్ స్పీకర్ : మైసూరా రెడ్డిగారూ, ఆపర్చ్యునిటీ ఇస్తానన్నాను కదా ?

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఆయన ఛాలెంజ్ చేశారు .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : వాళ్లు నలుగురు అడిగారు . అడిగిన దానికి సమాధానం చెబుతున్నాను . వినే ఓపిక లేకపోతే ఎట్లా ?

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారిని ముందు పూర్తి చేయనివ్వండి . ఆయన కంప్లీట్ చేస్తే .. మీ నే మ్ తీసుకున్నారు కదా ? నేను మీకు అవకాశం ఇస్తాను .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : నన్ను కంప్లీట్ చేయనివ్వండి . కావాలంటే తరువాత చెబుతాను . ముందు నన్ను కంప్లీట్ చేయనివ్వండి .

మేడమ్ స్పీకర్ : నేను అవకాశం ఇస్తాను కూర్చోండి .

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అది పద్ధతి కాదు . వాళ్లే అడిగారు.. సమాధానం చెప్పబోతే అడ్డు పడుతున్నారు . మీరు అడిగిన దానికి సమాధానం చెబుతున్నాను . ప్రజలు మనలను వాచ్ చేస్తున్నారు . మధ్యలో ఏమిటండీ ఇది ?

డా ఎం వి మైసూరా రెడ్డి : ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి

మేడమ్ స్పీకర్ : నేను మీకు అవకాశం ఇస్తానండీ .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఇంద్రసేనా రెడ్డిగారు మాట్లాడుతూ ఫైనాన్షియల్ ఇయర్ ఎప్పుడు క్లోజ్ చేస్తారు ఒక టైం పెడతారా ? అని అడిగారు . గవర్నమెంటాఫ్ ఇండియా దీనిని నిన్న ఈరోజు డిస్కస్ చేయడం జరిగింది . ఈ ప్రాజెక్టులన్నింటికీ వీలయినంత త్వరగా ఫైనాన్సియల్ యియర్ క్లోజర్ పెట్టాలనీ, వీలయితే మార్చి లోపల వస్తుందని వర్కవుట్ చేస్తున్నారు . మొదట ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు ఫైనాన్షియల్ క్లోజర్ డేటు వచ్చే అవకాశం ఉంది . ఇది కూడా వర్కవుట్ చేస్తున్నాను . ట్రాన్స్‌మిషన్ లాసెస్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్, టెక్నికల్ లాసెస్, కమర్షియల్ లాసెస్ కు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని అడిగారు . ఇది చాలా బాధాకరం . చాలా ముఖ్యమైనది . పర్చేజ్ నుండి ఐబిపి గాని, కొన్న తరువాత జెన్‌కో నుండి 220 కెవి, 400 కెవి, 133 కెవి, 33 కెవి, 11 కెవి అదే మాదిరిగా క్రింది ఫీడర్స్‌కు, చివరకు ట్రాన్స్‌ఫార్మర్లకు కూడా మీటర్లు పెడుతున్నాము . ట్రాన్స్‌మిషన్ లాస్ ఎంత వస్తుంది ? ఏ లైన్‌నుండి వస్తున్నది అనేది గమనించి స్ట్రెంగ్తెన్ చేయడానికి, రెక్టిఫై చేయడానికి అవకాశం ఉంటుంది . ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర నుండి ఫీడర్ దగ్గర నుండి 117 టౌన్లకు ఎనర్జీ ఆడిటింగ్‌లో ఒకప్పుడు 20–25 శాతం ఉంటే ఇప్పుడు 10 నుండి 15 శాతం వరకు ఉంది . దీనిని 5 శాతం లోకి తేవాలని చేస్తున్నాము . లాసెస్ తగ్గించేదానికి ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసుకొని దాని ప్రకారం ఎక్స్‌పెడిషస్ కంప్లీట్ చేస్తున్నాము .

ఒవైసీగారికి మొన్నకూడా చాలా స్పష్టంగా చెప్పాను . ల్యాంకో కు గానీ ఎవరికిగాని ఫేవర్ చేసే సమస్య లేదు . ఈరోజు చేస్తున్న ఎన్‌రాన్ వారు ఎగ్రిమెంట నాటికే ప్రొడక్షన్‌లో వున్నారు కాబట్టి ఆరేటు వారికి ఇవ్వకపోతే కోర్టుకు వెళ్లే పరిస్థితి ఉంది . ఇలాంటి సమస్యలు వస్తున్నాయి . అది కూడా ఎడ్వాన్స్డ్ స్టేజిలో వుంది . ఈరోజు రు 1 . 25 పైసలు ఫిక్స్‌డ్ కాస్ట్‌లో ఉంది . ఎన్‌రాన్‌కు గానీ, ఎల్ అండ్ జి గాని, నాఫ్టాకు గాని వేరే అవకాశం లేదు . మనకు అదృష్టం కలిసివచ్చి గ్యాస్ వచ్చింది . జూలై వరకు ఈ రేటు వుంటుంది . మూడు రాష్ట్రాలకు ఛత్తీస్‌ఘడ్ నుండి తెస్తున్నాము . ఈస్టరన్ గిడ్, ఒరిస్సా నుండి కూడా వర్కవుట్ చేసుకుంటున్నాము . దానికంటే తక్కువగా గ్యాస్ వస్తే ఎవరిదగ్గర చౌకగా వస్తే అక్కడే తీసుకుంటున్నాము, ఓవరాల్‌గా బ్యాలెన్స్ చేస్తున్నాము తప్ప ఎవరినీ ఫేవర్ చేసే సమస్య లేదు . ఈ విధంగా నెలనెలా ఆలోచించుకుని ముందుకు పోతున్నాము . ఈ సంవత్సరం ఐడిటి రు 2 .90 పైసలు పడింది . రాబోయే సంవత్సరంలో రు 2 .89 పైసలు పడుతుంది . 2001 – నుండి 2002 కు మూడు పైసలు యావరేజ్‌గా ఐడిటిలో తగ్గుతుంది .

అగ్రికల్చర్‌కు 9 గంటలు ఇవ్వడంలేదు కావాలంటే ప్రూవ్ చేస్తామని అడుగుతున్నారు . ఏ సబ్ స్టేషన్, ఏ ఫీడర్ 9 గంటలు ఇవ్వలేదో చెప్పండి నేను ఆ సమాచారం తెప్పించి మీముందు పెడతాను . కావాలంటే వెంటనే యాక్షన్ తీసుకుంటాను . నేను చాలా స్పష్టమయిన ఆదేశాలు ఇవ్వడం జరిగింది .
మ.3.10

ఏ గంటలో వచ్చింది, ఎంత ఓల్టేజ్ వచ్చింది, ఎంత క్వాంటిటీ వచ్చింది, ఎంత క్వాంటిటీ పోయింది అనేది టోటల్ డిటెయిల్స్ ఇస్తాను. అదే మాదిరిగా నర్సింహయ్య కూడా చెప్పారు. ఆ డిటెయిల్స్ కూడా నేను తెప్పిస్తాను. ప్రతి స్టేషను, ప్రతి ఫీడర్, మీరు చెప్పండి, ఆ ఫీడర్ దగ్గర డిటెయిల్స్ అన్నీ తెప్పించి ఇస్తాను. నక్రేకల్ గురించి చెప్పారు, ఆ ఇన్‌ఫర్మేషన్ గురించి కూడా తెప్పించి ఇస్తాను. మళ్లీ మళ్లీ ఒకసారి ఆలోచిస్తే, మైసూరా రెడ్డిగారు మాట్లాడుతూ, ఇవన్నీ చూస్తుంటే, 'ఉరి వేసుకోవలసి వస్తుందని అంటున్నాడు మమ్మల్ని. మేము కాదు, వేసుకోవలసింది ........

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : మిమ్మల్ని కాదు, ఐ.పి.పి. డవలపర్స్‌ని అన్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః ఐ.పి.పి. డవలపర్స్‌నా, ఒ.కె. ఈ సౌండ్‌లో వినపడలేదు. ఈ రోజు మార్నింగ్ కూడా కాంగ్రెస్ చీఫ్ మినిస్టర్లు నాతో మాట్లాడారు. అందరమూ ఒకటే ఆలోచిస్తున్నాము. ఇక్కడ రాజకీయాలు పెట్టుకుంటే మనం మునిగిపోతాము, కేంద్రంతో మాట్లాడదాము, మీరు కూడా రండి, మనం రిఫార్మ్స్‌కు పోదాము, రిఫార్మ్స్‌కు పోయి అందరమూ ఏ విధంగా ముందుకు పోవాలో, కేంద్రం ఏ విధంగా సహాయం చేయాలో మాట్లాడదామని మీ సి.ఎం.లు కూడా నాతో మాట్లాడారు.

ఇక్కడ రాజకీయం లేదు. మీరు ఒక్కటే ఆలోచించుకోవాలి. ఇది దేశంలో ఒక ఆనవాయితీ అయిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంటే రిఫార్మ్స్‌కు పోతారు. బి.జె.పి. అధికారంలో వుంటే, కాంగ్రెస్ పార్టీ అపోజ్ చేస్తారు. ఇక్కడ మేము అధికారంలో వుంటే, కాంగ్రెస్ పార్టీ టోటల్‌గా రిఫార్మ్స్‌ను అపోజ్ చేస్తారు. అన్నిటికంటె తక్కువ రేట్లకు ఇస్తే దానికి మాట్లాడరు కాని మీరు చేస్తున్నది తప్పు, మేము కండెమ్ చేస్తున్నామని కండెమ్ చేస్తారు. నేను ఒకటే చెబుతున్నాను. మీరు రాజకీయాలు ఒదిలిపెట్టండి. ఇటువంటి వాటివల్ల మీకు లాభం లేదు. మీరు అనవసరంగా రాజకీయాలు చేసి, ఒక కలుషితమైన వాతావరణాన్ని క్రియేట్ చేయాలని, రాష్ట్రంలో పవర్ ప్రాజక్ట్‌లు రాకూడదని చూస్తున్నారు.

ఇప్పుడు మైసూరా రెడ్డిగారు అడిగారు, అన్నీ క్యాన్సిల్ చేసెయ్యమని అన్నారు. ఇంకొక ప్రక్క అంటున్నారు, అగ్రికల్చర్‌కు 9 గంటలు ఇవ్వడం లేదని. ఇక్కడ పవర్ రాకపోతే యాజిటేషన్ చేయవచ్చు, ఆందోళనలు చేయవచ్చు. పవర్ పూర్తిగా వస్తే, మీరు యాజిటేషన్స్ చేయలేరు, ఆందోళనలు చేయలేరు, ప్రజలు ఆనందంగా వుంటారు, మీరు చూసి ఓర్వలేరు. అది పెద్ద సమస్య. మేము అధికారంలో వున్నాము. మంచి చెడ్డలను బేరీజు వేసుకుంటున్నాము. ఆత్మ సాక్షిగా పనిచేస్తున్నాము. మనస్సాక్షిగా పనిచేస్తున్నాము. మీరు మంచి సూచనలను ఇస్తే, మీ సూచనలను తీసుకుంటాము. మీరు దురుద్దేశ్యంతో జుడిషియల్ ఎంక్వైరీ వేయండి, క్యాన్సిల్ చేయండి, ఈ రాష్ట్రంలో ఇంకేమీ రాకూడదంటే మీరు చెప్పినా, ఎవరు చెప్పినా, వినే సమస్య లేదు, ఈ రాష్ట్రాభివృద్ధిని చేసి తీరతాం, అభివృద్ధి కోసం ముందుకు పోతామని తెలియజేసుకుంటున్నాను. జుడిషియల్ ఎంక్వైరీ అవసరం లేదు, క్యాన్సిలేషన్ అవసరం లేదని తెలియజేసుకుంటూ, ఇప్పటికైనా దయచేసి కోపరేట్ చేయమని కోరుకుంటున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

MADAM SPEAKER: Now, I will not allow any body. The second subject posted under rule 304 and the calling attentions are postponed.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః అధ్యక్షా, స్పెషల్ పర్మిషన్ ఇచ్చినందుకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఎక్కడైనా దేశంలో వుంటే చూపించమని అన్నారు. దేశంలో ఎక్కడో వుండేవి కాదు కాని, నేను చెప్పేది ముఖ్యమంత్రిగారు కొంచం వినమని కోరుతున్నాను. మీరు 96 పైసలు అంటున్నారు.....

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః జి.వి.కె.స్పెక్ట్రమ్ వారు ఒక్కరే 0.95 పైసలు, వారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వుంది కాబట్టి, మిగతా అన్ని షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజక్ట్స్ 0.98 పైసలే.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః ఎ.పి.జి.పి.సి.ఎల్. మన ఎ.పి.ఎస్.ఇ.బి. కార్పొరేషన్. వారు ఆఫర్ చేసింది 0.80 పైసలకే కదా?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : ఎ.పి.జి.పి.సి.ఎల్. మనకు అలా ఇచ్చారు అంటే, కాప్టివ్ జనరేషన్ చేసి తీసుకుంటున్నారు తప్ప మరొకటి కాదు. గౌతమి, ఎ.పి.జి.పి.సి.ఎల్. కలసి చేస్తామంటేనే మనం ఆలోచించి, వారు కలసి పెట్టుకున్నా బాధ లేదు, 0.98 పైసలు వుండాలని ఆ రోజు డిసైడ్ చేసాము. That is the origin for that.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : మీది కోటెడ్ ప్రైస్ 0.96 పైసలు అన్నపుడు 0.6 యు.ఎస్. సెంట్స్ ప్లస్ 69.9 paise was relevant in 1995 when the existing rate for one U.S. dollar was Rs.43.50. అంటే, 1995 ఎక్స్‌చేంజ్ రేటులో ఈచ్ డాలర్ రు.43.5 వుంటే, ఈ రోజు 2000 లో మీరు అదే రేటు కంపేర్ చేయడం న్యాయమా చెప్పండి. మీకు అర్థం కాదు లెండి.

డా.పి.శంకర రావు : అధ్యక్షా, పవర్ మినిస్టర్ గారికి అర్థం కాక సి.ఎం.ను అడుగుతున్నారు, సి.ఎం.కు అర్థం కాక ఆఫీసర్స్‌ను అడుగుతున్నారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : మీ మాదిరిగా నేను బృహస్పతిని కాదు. మైసూరా రెడ్డిగారు చెబితే, ఏదో పెద్ద అర్థమైపోయినట్లుగా శంకరరావు చెబుతున్నాడు. నీకేమి అర్థమైందో నాకు తెలియదు. ఆయన ఏమి చెప్పాడో చెప్పు పోనీ.

(అంతరాయం)

శంకర రావుగారూ తమరికి ఏమి అర్థమైందో చెప్పండి. నువ్వు డాక్టర్ చదివావు, మైసూరారెడ్డిగారు ఏమి చెప్పారో నీకేమైనా అర్థమైందా?

డా. పి.శంకర రావు : అర్థమైంది.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను 0.98 పైసలు ఫిక్స్డ్ కాస్ట్ వుందని చెప్పాను. వారు అడిగింది, డివేల్యువేషన్ కాని, డాలర్ ఫ్లక్చువేషన్స్ కాని వుంటే ఏమి చేస్తారని. నేను ఆ కండిషన్స్ వున్నాయా అని అడిగినపుడు తప్పు లేదు. దానికే పెద్ద ఇష్యూ చేస్తున్నారు. కాలిక్యులేట్ చేసింది ఏమిటంటే, డాలర్‌కు రు.46.50 తీసుకున్నాము. సెంట్స్ 0.6 తీసుకుని, 27.6 పైసలు పెట్టుకుని, రుపీ కంపొనెంట్ పెట్టుకుని, 70గా తీసుకున్నపుడు 97.6 పైసలు వస్తుంది కాబట్టి దానిని 0.98 పైసలుగా డిసైడ్ చేసాము. ఆ విధంగా ఐ.పి.పి.లు అన్నీ ఇస్తున్నాము. ఇంకా మీకు డిటెయిల్స్ ఇస్తాను. ఇందులో దాపరికం లేదు. దయచేసి మంచి పనులకు సహకరించమని మైసూరా రెడ్డిగారిని కోరుతున్నాను.

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

MADAM SPEAKER: I will not allow any body. The second subject posted under rule 304 and the calling attentions are postponed.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I have requested this Government for constituting a House Committee so as probe into the dealings of Lanko because it is a clear cut case where favouritism is being shown. There is a loss to the exchequer and if the House Committee is formed, it can be proved. Since the Government is not agreeing for the probe by a House Committee, my party is staging a walk out.

(Hon'ble Members belonging to M.I.M. Party staged a walk out)

(డా. పి.శంకర రావుచే తీవ్ర అంతరాయం)

మేడమ్ స్పీకర్ : 304 ల మీద డిస్కషన్ అయిపోయింది. స్టిల్, క్లారిఫికేషన్స్ అంటే, I won't give opportunity to any body.

DR.Y.S.RAJASEKHARA REDDY: Ultimately, our major demand stands that మీరు పూర్తిగా ట్రాన్స్‌పరెన్సీకి సంబంధించిన వారు, ట్రాన్స్‌పరెన్సీ ముందు పుట్టింది, తరువాత మీరు పుట్టారు అనుకుందాము. మీ పేరే చంద్రబాబు. మచ్చలేని చంద్రుడని ప్రూవ్ చేసుకోండి. విపరీతమైన అలిగేషన్స్ వున్నాయి. వందల, వేల కోట్ల రూపాయలు దోచుకు తింటున్నారు. రిఫార్మ్స్‌కు మేము వ్యతిరేకం కాదు. మీ దోపిడీకి వ్యతిరేకం. ఆ దోపిడీ లేదని రుజువు చేసుకోవడానికి, ఒక సిట్టింగ్ సుప్రీం కోర్టు జడ్జితో, under Commission of Enquiry Act ఎంక్వైరీ చేయించండి. మీరు ఎందుకు భయపడుతున్నారు? కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు మేము ఇంతకు ముందు వేసాము. అన్ని రకాలుగా మీరు చాలా గొప్ప వారని అనుకుందాము. మీరు ఎక్కడా తప్పు చేయలేదు, గ్యాస్ ఎలొకేషన్స్‌లో ఎక్కడా పొరపాట్లు చేయలేదు, అన్నీ కరెక్టే చేసారని అనుకుందాం.

ము.3.20

అన్నీ కరెక్ట్‌గానే చేశారని సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జ్‌తో రుజువు చేయించుకోమనండి. మేము ఇంతకుముందే చెప్పాము. ఆ విధంగా రుజువు చేయించుకోమనండి. నేను ఈ హౌజ్‌కి కాదు, బాలయోగికి కాదు, మొత్తం ఆంధ్రరాష్ట్రానికి, మొత్తం భారతదేశానికి క్షమాపణ చెబుతానన్నా.......

( అంతరాయం )

దయచేసి చెప్పమనండి. వారిది ట్రాన్సపరెన్సీ గవర్నమెంట్‌అని అంటున్నారు. అది రుజువు చేసుకోమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః నేను చాలా స్పష్టంగా చెప్పాను.......

(Interruptions)

MADAM SPEAKER: I will not allow any body.

డా. పి. శంకరరావుః నేను ఒక దళితుడినని అవమానపరుస్తునానరు. నా పేరు తీశారు......

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః నిన్నటివరకూ, హైకోర్ట్‌అనీ, ఇప్పుడు సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జ్‌అనీ చెబుతున్నారు. ఇది కావాలనే దురుద్దేశం తప్ప మరొకటి కాదు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. భారతదేశంలో ఎక్కడ లేనటువంటి తక్కువ ధరతో వచ్చింది. ఇది క్యాన్సిల్ చేయడం కాదు, జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరగదు. వారు కావాలనే ఇదంతా చేస్తున్నారుఅంటె రాజకీయ దురుద్దేశ్యం తప్ప ఇంకొకటి కాదు. దీనికి ఎంక్వయిరీ అవసరం లేదని తెలియచేస్తున్నాను.

డా. పి. శంకరరావుః  నా పేరు తీశారు.  కించపరచే విధంగా అన్నారు..... ఇది చాలా అన్యాయం .....

( అంతరాయం )

నేను ఒక దళితుడిని.  నన్ను కించపరచే విధంగా, ' మీకు ఏమి తెలుసు'అని అన్నారు.  డాలర్ రేటు పెరుగుతూ ఉంటుంది. ఇప్పుడున్న డాలర్ రేట్‌కి,  కొంత కాలం అయిన తరువాత  డాలర్ రేట్‌కి వ్యత్యాసం ఉంటుంది.  వారు చెప్పింది ఇప్పుడున్న రేట్. డిఫరెన్స్ ఉంటుంది.  వారు రిఫార్మ్స్ అన్న పేరు మీద ప్రజలను దోచుకుంటున్నారనే విషయం ప్రజలకు తెలియాలనే నేను అడుగుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః  గౌరవ ముఖ్యమంత్రిగారు విషయం చెప్పారు.  అవకతవకలు లేవు,పునీతులమని అనుకుంటే, బాగుండదు.  మనకు ఇప్పటివరకూ జరిగిన పి.పి.ఏ అగ్రిమెంట్‌లో అనేక అవకతవకలు ఉండడంవల్ల,  ఈ ట్రాన్స్‌కోకి నష్టాలు ఉండే పరిస్థితి వాస్తవంగా ఉంది. అందుకుగాను సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జ్‌తో పూర్తి విచారణ జరిపించి వాస్తవాలను వెలికితీస్తే, అప్పుడు ప్రభుత్వం వైపు నుండి మేము తప్పిదం చేయడం లేదని రుజువు అయ్యేది.  ప్రతీ సంవత్సరం, సంవత్సరమూ పెరుగుతూ ఉంటాయి.  వాస్తవాలు మరుగుపరచే విధంగా ప్రభుత్వం నడుస్తోంది.  దీనికి సంబంధించి మేము స్పెసిఫిక్‌గా చెప్పాము. సబ్‌స్టేషన్ నక్రేకల్, చందంపల్లిలలో రైతులకు 9 గంటలు కరెంటు రావడం లేదని చెప్పాము.  కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం మరుగుపరుస్తున్నందున మా పార్టీ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాము.

( గౌరవ సి.పి.ఐ(యం) శాసనసభ్యులు వాకౌట్ చేశారు )

(At this juncture, the Hon'ble Members from Congress Party rose and shouted slogans, " We Demand Enquiry " )

MADAM SPEAKER: The second subject posted under rule 304 and the calling attentions are postponed.

శ్రీ డి. నాగేందర్ః  మేము ప్రొటెస్ట్ చేయరాదా?

మేడమ్ స్పీకర్ః  ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు.  మీరు,  మీ డిమాండ్ అడిగారు.  వారు ఒప్పుకోవడం లేదు.  మీరు ప్రొటెస్ట్ చేస్తామని అడిగితే నేను అవకాశం ఇస్తాను.  అసలు మీరు ఎక్కడ అడిగారు?  మీరు అడిగితే నేను అవకాశం ఇస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః  నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను.  ఇది ప్రజాస్వామ్యం .  ఇంతకుముందు రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ ఒక్కటే అన్నారు.  నేను వచ్చిన తరువాతనే, అంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతే ధర ఎక్కువ అయ్యిందని అన్నారు.  ఏ ప్రాజెక్టులయితే వచ్చాయో అవన్నీ ముందు ప్రాజెక్ట్‌లేనని అన్నారు.  ఎన్.టి.పి.సి వచ్చే సంవత్సరం వస్తుంది.  అది రు. 2.41 పైసలకి వస్తుంది.  ఐ.పి.పిలన్నీ రు.1.75 పైసలకి వస్తాయి.  ఇవన్నీ భారతదేశంలో అన్నిటికన్నా తక్కువ ధరతోనే వస్తున్నాయి.  ఈ విధంగా మంచి చేస్తే,  నేనేదో రాష్ట్రాన్ని ముంచేశానని మాట్లాడుతున్నారు.  డిమాక్రసీలో దీనిని అర్థం చేసుకోవాలి.  ఇప్పుడు మీరు చూశారు.  వారు అడిగారు.  నేను సమాధానం ఓపికతో చెప్పాను.  ఇప్పుడు సమయం మూడున్నర అయ్యింది.  అయినా సమాధానం చెప్పాను.  ఈనాడు యం .ఐ.యం, సి.పి.యం వారు వాకౌట్ చేశారు.  ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య పద్ధతులు ఉన్నాయి.  కానీ నేను చెప్పిందే జరగాలి లేనట్లయితే ఈ హౌజ్‌ని రన్ చేయము, మిమ్ములను కదలనీయం, పోనివ్వంఅనే రౌడీయిజం చేయడం అంత మంచిది కాదని తమ ద్వారా వారికి తెలియచేస్తున్నాను.

( అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః మేము రాష్ట్ర ప్రయోజనాలను గురించి రాష్ట్రానికి ఉన్న ఇబ్బందుల గురించి ఎప్పుడు మాట్లాడినా చేయి ఇలా పెడతాము. అడుక్కుంటాము ( చేతులు చాచి ). కానీ, ఆయన ఎప్పుడు మాట్లాడినా, చేయి ఇలా పెడతారు, వేలు (పాయింటింగ్) ఇలా చూపిస్తారు. మేము ఇలా ( చేతులు చాచి ) అడుక్కుంటాము, రిక్వెస్ట్ చేసుకుంటాము. కానీ దయచేసి గమనించండి, ఆయన ఎప్పుడయినప్పటికీ ఇలా వేలు పెడతారు (పాయింటింగ్). నా సంగతి తేలుస్తామంటారు. అసలు ఆయన డిక్టేటరా, ఆయన రౌడీనా, నేను రౌడీనా? ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు. దయచేసి ఇప్పుడు కూడా మేము అడుగుతున్నాము. ప్రాధేయపడి అడుగుతున్నాము. వారి పారదర్శకతను పూర్తిగా నిరూపించుకోమనండి. మంచి అవకాశం వచ్చింది. గడచిన నాలుగైదు సంవత్సరాలుగా వేల, కోట్ల రూపాయలు ఎలక్ట్రిసిటీ బోర్ట్‌కి నష్టాలు వచ్చాయి, వస్తున్నాయి. కేవలం దానికి వారి నిర్వాకమే కారణమని అంటున్నాము. ప్రతి రోజు చెబుతూ ఉంటారు. నిన్న కూడా 2,000 ఫీడర్స్ చెక్ చేశారట. మొత్తం రాష్ట్రంలోని 4,000 ఫీడర్‌లలో కరెంటు ఎక్కడా తక్కువ రావడం లేదట. వారే అన్నారు. రెండవ తేదీ వార్త పేపర్‌లో ' విద్యుత్ కోతకు రైతుల వ్యధ 'అని రిపోర్ట్ మెదక్ జిల్లాకు సంబంధించింది వచ్చింది. పక్కనే ఉంది కదా, కావాలంటే అక్కడికి పోదాము, వారిని రమ్మనమనండి. చూసివద్దామని చెప్పండి.

ఈనాడు రాష్ట్రంలో రైతులు వారి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎంతో అన్యాయం జరుగుతోంది. రైతులు నాశనమవుతున్నారు. ఎలక్ట్రిసిటి బోర్డ్, వేల, కోట్లాది రూపాయల నష్టాలలో కూరుకుపోయింది. దయచేసి ఒక సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జ్‌తో ఎంక్వయిరీ వేయించమనండి. ఎందుకు వారు భయపడుతున్నారు. ఎందుకు భయపడుతున్నారంటే, వారు చేస్తున్న అవినీతి బయటకు వస్తుందనే భయపడుతున్నారు, అంతేగానీ మరొకటి కాదు. ధైర్యం ఉంటే.......

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః నేను చాలా ఓపికతో చెప్పవలసినదంతా చెప్పాను. వారు చెప్పిందే పదే పదే చెప్పాలని అంటున్నారు. దీనికన్నా ఎక్కువగా చెప్పవలసింది ఏమీ లేదు. ఎంక్వయిరీకి ఎక్కడా ఒప్పుకోవడం లేదు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. భారతదేశంలో, అన్ని రాష్ట్రాలకన్నా తక్కువ ఖర్చుతో ఈ ప్రాజెక్టులు వస్తున్నాయి. వారు ఇంతవరకూ ప్రాజెక్ట్ రాలేదు. అప్పుడే రాష్ట్రం మునిగిపోయిందని మాట్లాడుతున్నారు. అక్కడ లాన్‌కో వచ్చింది. వచ్చే మూడు నెలల్లో రు.1.75 పైసల వేరియస్ కాస్ట్‌కి వస్తుంది. గ్యాస్ ఇస్తున్నాము. ఇవన్నీ అవుతూ ఉంటే వారు ఇలా మాట్లాడడం కరెక్ట్ కాదు. తమ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియచేసేది ఏమంటే, ప్రభుత్వం చాలా సిన్సియర్‌గా ఉంది. ఎట్టి పరిస్థితిలో అయినా ఈ రాష్ట్రంలో పవర్ రావాలనే ఉద్ధేశ్యంతో ఉన్నాము. విద్యుచ్ఛక్తి కొరత రాకూడదు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నాము. దయచేసి, అపోజిషన్ పార్టీ కోఆపరేట్ చేయాలనీ, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రవర్తించాలని మరొక్కసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ః ఇది ఏమి పద్ధతి. వారు ఒప్పుకోవడం లేదు కదా. మీరు ఏమయినా ప్రొటెస్ట్ చేస్తారా, చెప్పండి, లేదనుకుంటే కూర్చోండి నేను హౌజ్ అడ్జ ర్న్ చేయాలి. ..... ఇది ఏమి పద్ధతి. వారు ఒప్పుకోవడం లేదు. .....

( అంతరాయం )

SRI P.LAKSHMAIAH (Jangoan) : We have every right to demand for enquiry.

MADAM SPEAKER: Now, the discussion on the 304 is over. The second subject posted under rule 304 and the calling attentions are postponed.

(Interruptions)

What is this? The Government is not agreeing for the enquiry.

(Interruptions)

The Government is not coming forward. The second 304 and calling attention are postponed.

Now the House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 12th March, 2001.

(The House then adjourned at 3.30 PM to meet again at 8.30 a.m. on Monday, the 12th March, 2001.)